# తెలుగు క్రైస్తవ కీర్తనలు

"ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను
ప్రార్థనచేతును, ఆత్మతో పాడుదును, మనస్సుతోను
పాడుదును" 1కొరింథి. 14:15.

రచన :

**యం. దేవదాసు అయ్యగారు**

గుంటూరు - 2026 చందా : రూ. 60.00

Bible Mission HQ Guntur

గుంటూరు నందు

| | | | | |
|---|---|---|---|---|
| ప్రథమ | ముద్రణ | 1954 | ప్రతులు | 1000 |
| రెండవ | ముద్రణ | 1960 | ప్రతులు | 1000 |
| మూడవ | ముద్రణ | 1966 | ప్రతులు | 2000 |
| నాల్గవ | ముద్రణ | 1969 | ప్రతులు | 2000 |
| ఐదవ | ముద్రణ | 1972 | ప్రతులు | 2000 |
| ఆరవ | ముద్రణ | 1974 | ప్రతులు | 2000 |
| ఏడవ | ముద్రణ | 1977 | ప్రతులు | 2000 |
| ఎనిమిదవ | ముద్రణ | 1979 | ప్రతులు | 2000 |
| తొమ్మిదవ | ముద్రణ | 1981 | ప్రతులు | 4000 |
| పదవ | ముద్రణ | 1982 | ప్రతులు | 5000 |
| పదకొండవ | ముద్రణ | 1984 | ప్రతులు | 6000 |
| పన్నెండవ | ముద్రణ | 1987 | ప్రతులు | 10000 |
| పదమూడవ | ముద్రణ | 1990 | ప్రతులు | 10000 |
| పద్నాలుగవ | ముద్రణ | 1992 | ప్రతులు | 10000 |
| పదిహేనవ | ముద్రణ | 1994 | ప్రతులు | 10000 |
| పదహారవ | ముద్రణ | 1996 | ప్రతులు | 10000 |
| పదిహేడవ | ముద్రణ | 1997 | ప్రతులు | 10000 |
| పద్దెనిమిదవ | ముద్రణ | 1999 | ప్రతులు | 15000 |
| పందొమ్మిదవ | ముద్రణ | 2000 | ప్రతులు | 15000 |
| ఇరువదవ | ముద్రణ | 2003 | ప్రతులు | 20000 |
| ఇరువైఒకటవ | ముద్రణ | 2005 | ప్రతులు | 20000 |
| ఇరువై రెండవ | ముద్రణ | 2008 | ప్రతులు | 17000 |
| ఇరువై మూడవ | ముద్రణ | 2009 | ప్రతులు | 10000 |
| ఇరువై నాల్గవ | ముద్రణ | 2010 | ప్రతులు | 10000 |
| ఇరువై ఐదవ | ముద్రణ | 2011 | ప్రతులు | 20000 |
| ఇరువై ఆరవ | ముద్రణ | 2012 | ప్రతులు | 10000 |
| ఇరువై ఏడవ | ముద్రణ | 2013 | ప్రతులు | 20000 |
| ఇరువై ఎనిమిదవ | ముద్రణ | 2014 | ప్రతులు | 10000 |
| ఇరువై తొమ్మిదవ | ముద్రణ | 2015 | ప్రతులు | 20000 |
| ముప్పదవ | ముద్రణ | 2016 | ప్రతులు | 20000 |
| ముప్పది ఒకటవ | ముద్రణ | 2017 | ప్రతులు | 5000 |
| ముప్పది రెండవ | ముద్రణ | 2018 | ప్రతులు | 10000 |
| ముప్పది మూడవ | ముద్రణ | 2019 | ప్రతులు | 10000 |
| ముప్పది నాల్గవ | ముద్రణ | 2020 | ప్రతులు | 10000 |
| ముప్పది ఐదవ | ముద్రణ | 2021 | ప్రతులు | 8000 |
| ముప్పది ఆరవ | ముద్రణ | 2022 | ప్రతులు | 21000 |
| ముప్పది ఏడవ | ముద్రణ | 2023 | ప్రతులు | 5000 |
| ముప్పది ఎనిమిదవ | ముద్రణ | 2024 | ప్రతులు | 8000 |
| ముప్పది తొమ్మిదవ | ముద్రణ | 2025 | ప్రతులు | 5000 |
| నలుబదియవ | ముద్రణ | 2026 | ప్రతులు | 5000 |

ఇది దేవుడు, యం. దేవదాసు అయ్యగారికి బైలుపరచిన

**బైబిలుమిషను**

బైబిలుమిషను ప్రెస్, పెదకాకాని, గుంటూరు-522509

**ఫోన్: 9949121777.**

Bible Mission HQ Guntur

# విషయసూచిక


| అంశము | పాటల సంఖ్య |
|---|---|
| అబ్రాహాము దర్శనమందు | |
| అందించిన అంశము | 69 |
| ఆనందకరమైన బ్రతుకు | 65 |
| ఈస్టరు | 36, 37 |
| ఎందుకింత చింత చింత | 115 |
| కానుకల పండుగ | 78, 79 |
| క్రిస్మస్ | 16-25; 107,108 |
| క్రీస్తు ప్రభుని చరిత్ర | 28, 29 |
| క్రీస్తు ప్రభుని పునర్వాక్కులు | 72 |
| క్రీస్తే విశ్వాసికి ప్రోత్సాహము | 62 |
| జయ కీర్తనలు | 70, 71 |
| దావీదు కీర్తన 23 | 59 |
| దేవుడు కలుగ జేయనివి | 74 |
| దేవుడు న్యాయస్థుడు | 73 |
| దైవిక స్వస్థత | 48-52 |
| దేవుడే నా పక్షము | 61 |
| దైవ స్తుతి, ఆరాధన | 1-15, 109 |
| పది యాజ్ఞలు | 101 |
| పల్లవులు | 118-124 |
| పట్టు పాట | 68 |
| పశ్చాత్తాపము | 53 |
| పాపమును గూర్చిన కీర్తన | 102 |
| ప్రార్థన | 54, 55 |
| ప్రభువు ప్రార్థన | 57 |
| ప్రజాపతి కీర్తన | 26 |
| పెంతెకొస్తు | 38 |
| బూర వాడునప్పడు | 103-105 |

| అంశము | పాటల సంఖ్య |
|---|---|
| బాప్తిస్మము | 80 |
| బైబిలు మిషను పాట | 110 |
| బైబిలు | 39-41 |
| మెళకువగా నుండండి | 106 |
| యోబు చరిత్ర | 63 |
| యేసు నామ స్మరణ | 66 |
| యేసు నామ ధారులు | 67 |
| యేసు ప్రభువు చేసిన బోధ | 30 |
| యేసు చూపు సేవ | 44 |
| యేసే విశ్వాసికి ఆధారము | 60 |
| క్రీస్తు నీ కొరకే | 95 |
| యేసు నన్ను విడిపించును | 96 |
| రెండవ రాకడ | 97-100 |
| విశ్వాసికి ఆదరణ | 75 |
| వివాహ కీర్తనలు | 84-94 |
| శరీర మరణము లేదు | 117 |
| సిలువ | 31-35 |
| సువార్త | 42, 43 |
| సంఘము | 45-47 |
| సమర్పణ | 56 |
| సన్నిధి | 76, 77 |
| సంస్కార భోజనము | 81 |
| సంవత్సరాద్యంతములు | 82, 83 |
| స్థిమితము లేని బ్రతుకు | 64 |
| సృష్టిలోని దేవుని మహిమ | 111 |
| హల్లెలూయ | 27 |
| హృదయశుద్ధి | 58 |


Bible Mission HQ Guntur

# ఆదోక్తి

ఈ కీర్తనలు దేవుడు, బైబిలుమిషనును బైలుపరచిన యం. దేవదాసు అయ్యగారు రచించినవి. ఇవి సుళువైన భాషలో వ్యాకరణ తప్పులు లేకుండగాను, కీర్తనల కుండవలసిన లక్షణములతోను, క్రమము ననుసరించి చేయబడినవి. ఇందు ప్రభువు అందించిన కీర్తనలు, పరలోక పరిశుద్ధులు అందించిన కీర్తనలు, దైవాత్మ ప్రేరేపణ వలన వ్రాయబడిన కీర్తనలు గలవు. గ్రంథకర్త ఒక అంశమును గూర్చి ప్రార్థించినప్పుడు ఆ ప్రార్థనకు జవాబుగా ప్రభువు కీర్తన అందించెడివారు. గ్రంథకర్త ఆయనకున్న సమస్తమును ప్రభువు కొరకే వినియోగించెను. వారికి గల పాండిత్యము కూడ ప్రభువు మహిమ కొరకు ఉపయోగించెనని యీ కీర్తనల వలన తెలిసికొనగలరు. ఈ పాటలకు రాగములు రాకపోయినను చదివిన యెడల సంగతులు తెలియును. శ్రీ. యం. దేవదాసు అయ్యగారు ఈ కీర్తనలయందు దేవుని స్తుతించుట, సమర్పణ, శ్రమలలో ఆనందించుట, పెండ్లికుమార్తె సంఘము, రెండవ రాకడ మొదలగు అంశములు మృదు మధురమైన శైలిలో రచించిరి. స్వస్థతను గురించిన పాటలు ధ్యానముతో పాడిన స్వస్థత లభించును. అంతరంగ విశ్వాసమును బలపరచు గొప్ప మర్మములు ఈ కీర్తనలలో గలవు. దైవ ధ్యానపరులు దైవసన్నిధి గలవారు ఆ మర్మములు గ్రహించి ప్రభువును స్తుతింపగలరు. ఈ కీర్తనల మూలమున ప్రభునకు కీర్తియు, ప్రజల శరీర ఆత్మీయ జీవనమునకు ఉపయోగమును, పరిశుద్ధాత్మయందలి ఆనందమును లభించుగాక! ఈ పుస్తకమును మరల అచ్చు వేయుటకు వీలు కలిగించిన ప్రభువునకు స్తోత్రములు.

**ఇట్లు**

**త్వరగా రానైయున్న ప్రభువునందలి**

**రెవ. జె. శామ్యేల్ కిరణ్,**

**ప్రెసిడెంట్, బైబిలు మిషను.**

**బేతేలు గృహము,**

**రైలుపేట, గుంటూరు,**

**2026.**

# సంఘారాధన

**(దేవాలయములోనికి వచ్చినవారు నిశ్శబ్దముగా మనోనిదానము కలిగియుండవలెను).**

కీర్తన

**(సంఘము లేచి చివరి చరణము పాడుచుండగా బోధకుడు లోపలికి రావలెను).**

**బోధకుడు:** తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామమున ఆమేన్.

**బో: (స్తుతి ప్రార్థన)** ఓ దేవా! తండ్రివి గాను, కుమారుడవు గాను, పరిశుద్ధాత్మవు గాను ప్రత్యక్షమైన తండ్రీ! నీ ప్రత్యక్షత నిమిత్తమై నీకు అనేక స్తోత్రములు. ఇప్పుడు నిన్ను ఆరాధించు కృపా సమయము దయచేసినందుకు వందనములు. దూతలు, పరలోక పరిశుద్ధులు నిన్ను స్తుతించుచున్నప్పటికిని మా స్తుతులు కూడ కోరుకొనుచున్న నీ కనేక స్తుతులు. నీవు కలుగ జేసిన సమస్త సృష్టిని బట్టి నీకు ఘనత కలుగుచున్నది. సృష్టి అంతటితో బాటు మేము నీకు నమస్కరించుచున్నాము. ఆరాధన పొడుగున నీకు కీర్తి కలుగునట్లు యిక్కడి విషయములన్నిటిని దీవించుమని ప్రభువు ద్వారా వేడుకొను చున్నాము. ఆమేన్.

**బో:** ప్రియులారా! ప్రభువునందు ప్రియులారా! మనము అతి పరిశుద్ధుడైన దేవుని సన్నిధికి వచ్చునప్పుడు పూర్తిగా సర్వారాధనలో ప్రవేశింపక పూర్వము మన పాపస్థితిని ఒప్పుకొని క్షమాపణ పొందుట మనకెంతో మేలు. మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల ఆయనను అబద్ధికునిగా చేయువారమౌదుము. ఆయన వాక్యము మనలో నుండదు. తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు, తన పాపమునకు ప్రాయశ్చిత్తము పొందినవాడు ధన్యుడు. యెహోవా చేత నిర్దోషి యని యెంచబడినవాడు, ఆత్మలో కపటము లేనివాడు ధన్యుడు.

**బో:** మన పాపము లొప్పుకొందము.

**(సంఘము బోధకునితో కలసి చెప్పవలెను)**

**బో మరియు సం:** పరిశుద్ధుడవైన ఓ దేవా! మేము మా జన్మమును బట్టియు, నైజమును బట్టియు పాపులమై యున్నాము. తలంపులను బట్టియు,

చూపును బట్టియు పాపులమై యున్నాము. వినుటను బట్టియు, మాటను బట్టియు పాపులమై యున్నాము. ప్రవర్తనను బట్టియు, క్రియలను బట్టియు పాపులమై యున్నాము. నీ కృపను పొందుటకు మేము అయోగ్యులము. మమ్మును క్షమించుమని నీ కుమారుని పరిముఖముగా వేడుకొనుచున్నాము. ఆమెన్.

**బో:** ప్రియులారా! తండ్రి తన అపరిమితమైన ప్రేమను బట్టి విశ్వాసులందరి అన్ని పాపములు క్షమించుచున్నాడు. శిక్షించుటకు యిష్టపడడు. మన పాపములను జ్ఞాపకము చేసికొనడు. అట్టి తండ్రిని నిత్యము స్తుతించుదము.

**బో:** ఓ తండ్రీ! నీవు పరిశుద్ధుడవై యున్నందున పాపులను అసహ్యంచుకొనవలసినది గాని అట్లు చేయక చేరదీసి క్షమించు చున్నావు. గనుక నీ కనేక వందనములు. ఆమెన్.

**(సంఘము కూర్చుండ వచ్చును)**

(తండ్రి పాపములు క్షమించెనను విశ్వాసముతో)

కీర్తన : దేవ సంస్తుతి

**(పల్లవి 6,7,8 చరణములు పాడ వలెను)**

(వాక్యము చదువుటకు ముందు, దేవుని వాక్యమును గౌరవించు నిమిత్తము సంఘము లేచి నిలువ బడవలెను.)

**బో:** తండ్రియైన దేవుని తలంచుకొనుచు (పాత నిబంధనలోని పాఠము చదువవలెను)

కుమారుడైన తండ్రిని తలంచుకొనుచు (సువార్తలలోని పాఠము చదువవలెను)

పరిశుద్ధాత్మ తండ్రిని తలంచుకొనుచు (పత్రికలోని పాఠము చదువలెను)

**వాక్యమిచ్చిన తండ్రికి స్తుతి**

బో: త్రియేక దేవుడవైన దేవా! భూమి, యాకాశముల కంటెను, వెండి బంగారముల కంటెను, గొప్ప దానమగు నీ గ్రంధమును మాకు దయ చేసినావు. కాబట్టి నీ కనేక కృతజ్ఞతా స్తోత్రములు. నీవు స్వయముగా మాకు చెప్పవలసిన మాటలన్నియు ఈ పుస్తకములో ఇమిడ్చినావు. గనుక నీకు మా వందనములు సమర్పించుకొనుచున్నాము. ఆమేన్.

బో: మన విశ్వాసమును ఒప్పుకొందము.

**(అందరు విశ్వాస ప్రమాణము చెప్పవలెను)**

బో మరియు సం: దేవుడు ఆది అంతము లేని దేవుడని నేను నమ్ముచున్నాను. ఆయన ప్రేమ, న్యాయము, పరిశుద్ధత, శక్తి, జ్ఞానము, జీవము, స్వతంత్రత, సర్వవ్యాపకత్వము యీ మొదలైన శుభ లక్షణములతో నిత్యము మహా తేజోమయముగా ప్రకాశించు చున్నాడని నమ్ముచున్నాను.

యేసు క్రీస్తు ప్రభువు రూపమునకు మనుష్యుడుగాను, అనాది స్థితినిబట్టి దేవుడుగాను సంచరించుచు, దివ్యబోధల మూలముగాను, అద్భుతమగు ఉపకారముల మూలముగాను, నా పాపములు, నా వ్యాధులు, నా శిక్షలు తన సిలువ మ్రానుపై వేసికొని మరణమౌట మూలముగాను, ఆయన సమాధిలో నుండి మూడవనాడు వెలుపలికి వచ్చి పరలోకమునకు వెళ్ళుట మూలముగాను, తన నిజ దేవ స్థితిని, ప్రేమను వెల్లడించినాడని నమ్ముచున్నాను. ఇప్పుడు అందరి నిమిత్తమై విజ్ఞాపన ప్రార్ధన చేయుచున్నాడనియు, ఆయన రెండవ మారు సంఘమును కొనిపోవుటకు మేఘాసీనుడై వచ్చుననియు, మిగిలిన వారికి యేడేండ్ల శ్రమ కలుగుననియు, తర్వాత అంతెక్రీస్తునకును క్రీస్తునకును జరుగు యుద్ధములో అంతెక్రీస్తు, అబద్ధ ప్రవక్త నరకములో వేయబడుదురనియు, సాతాను పాతాళములో వెయ్యి యేండ్లు బంధింపబడుననియు, ఆ తర్వాత ప్రభువు భూమి మీద వెయ్యి యేండ్లు పరిపాలన చేయుననియు, తర్వాత ఆయన సజీవులకును మృతులకును తీర్పు తీర్చుననియు నమ్ముచున్నాను.

క్రీస్తు ప్రభువు పాతాళములోని సాతానును విడిపింపగా అతడు భూమి మీదకి వచ్చి, గోగు మాగోగు అను పేరులు గల సైన్యములను యేర్పరచు కొనుననియు, అతడు దేవునితో యుద్ధము చేసి ఓడిపోవుననియు, క్రీస్తు అతనిని నరకములో పడవేయుననియు నమ్ముచున్నాను. అటు తర్వాత ఆయన అందరకును తీర్పు విధించు ననియు, అవిశ్వాసులను నరకములోనికి పంపి వేయుననియు నమ్ముచున్నాను. తుదకు భూమి మీదనున్న పరిశుద్ధులందరు యేక సంఘముగా నుండుట వలన భూమి పరలోకములో ఒక భాగమగు ననియు, క్రీస్తు ప్రభువు పరలోకములోను, భూలోకములోను ఉండుననియు నమ్ముచున్నాను.

నేను పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను. ఈయన తండ్రితోను, కుమారునితోను, యేక దేవుడుగానే యుండి పని చేయుచున్నాడనియు, ఈయన ఆవేశమువలననే దైవ గ్రంథము వ్రాతలోనికి వచ్చినదనియు, ఈయన వెలిగింపును బట్టియే ఆ గ్రంథము అర్థమగుననియు, తండ్రి ఉద్దేశించిన రక్షణ అనగా కుమారుడు తన అమూల్యమైన రక్తము వలన గడించి పెట్టిన రక్షణ, పరిశుద్ధాత్మయే విశ్వాసికి అందించుననియు నమ్ముచున్నాను. తండ్రి, కుమారులతో పాటు ఈయన కూడ సమానముగా ఆరాధన నొందదగు దేవుడనియు నమ్ముచున్నాను. పరిశుద్ధుల సహవాసమును, పునరుత్థానమును, నిత్యజీవమును గలవని నమ్ముచున్నాను.

## కీర్తన

## (ప్రసంగ పాఠము చదువవలెను)

**ప్రసంగ ప్రార్థన: బో:** వాక్యము అనుగ్రహించిన దేవా! మేము నీ వాక్యమును యిప్పుడు వివరించుకొనబోవు చున్నాము. ప్రతి వారికి కావలసిన వర్తమానము అందించుము. మా జ్ఞానము వెలుగునట్లు నీ ఆత్మ సహాయ మిమ్మని విన్నవించుచున్నాము. ఆమెన్.

## ప్రసంగము

**ప్రసంగాంత ప్రార్థన: బో:** ఓ ప్రభువా! నీ వాక్యము మాలో, నీ మహిమార్థమై ఫలించునట్లు చేయుమని వేడుకొనుచున్నాము. ఆమెన్.

## కానుకలు

కీర్తన: (ఆ సమయములో చందాపట్టుట.)

(అందరు నిలువబడియుండగా బోధకుడు చందాను గూర్చి ప్రార్థించుట)

**బో:** ఓ తండ్రీ! నీవే మాకు అన్నియు ఇచ్చుచుండగా మేము నీకు యేమి ఇయ్యగలము. నీ విచ్చినవే మేము నీకు చందాగా ఇచ్చుచున్నాము. ఇవి నీ సేవలో వాడుకొనుము. ఆమేన్.

ప్రకటనలు

## ముగింపు ప్రార్థన

**బో:** సర్వవ్యాప్తివైన ఓ దేవా! సర్వలోకమునకు నీ సువార్త అందించుము. సర్వమతముల వారికి నీ శుభవార్త అందించుము. నీ సంఘము తాను నేర్చుకొనుచున్న

విశ్వాసములో మాదిరిగా లోకము యెదుట నిలువబడగల శక్తి దయచేయుము. మత తర్కములు, మిషను వివాదములు, తప్పుడు బోధలు, పాపశోధనలు, పాపము వలన కలుగు నష్టములు, వీటన్నిటి నుండి మమ్మును తప్పించుము.

కరువు కాలములో, వ్యాధి కాలములో, అజ్ఞాన కాలములో వాటి మూలముగా మానవులను నీ తట్టు త్రిప్పుము. లోకమునకు ఉపకారములుగా యేర్పడుచున్న అన్ని పనుల మీద నీ దీవెన కుమ్మరించుము. విశ్వాసులను నీ పరిశుద్ధాత్మతో నింపి ప్రభు యేసు యొక్క రెండవ రాకకు సిద్ధపర్చుము

ప్రతి కుటుంబములోని వారిని, బీదలను, పాఠశాలలను, వైద్యశాలలను, అనాధశాలలను, బైబిలు సొసైటీని, ట్రాక్టు సొసైటీని, అన్ని వృత్తులను, నీటి మీదను, మెట్ట మీదను, నిర్జన ప్రదేశములలోను, గాలిలోను, ప్రయాణము చేయు ప్రయాణీకులను, ప్రభుత్వము వారి ఏర్పాటులను కాపుదల గల నీ స్వాధీనమందు వర్థిల్ల చేయుము.

జ్యోతుల మీదను, పక్షుల మీదను, పశ్వాదుల మీదను, వృక్షాదుల మీదను, పంటల మీదను అనగా నీ యావత్తు సృష్టి మీదను నిత్యము కరుణా దృష్టిని ప్రకాశింపజేయు చుండుము. ఆ వస్తువును, ఈ జీవిని దేవుడు దీవింపలేదు అను నేరము నీ మీదకు రానీయకుము.

అన్యాయము, అవమానము, దోపిడీలు, హత్యలు, నిరాశలు, దుర్మరణములు, భూకంపములు, యుద్ధములు, ఆకస్మికముగా రానైయున్న అపాయములు మొదలగు గండముల నుండి ప్రజలను విమోచింపుము.

యంత్రముల యొద్దను, అగ్ని యొద్దను పనిచేయువారిని, కత్తులు చేయు వారిని, ఉపయోగకరమైన పనులు చేయువారిని, మట్టితోను, రాగితోను, కంచు మొదలగు లోహములతోను పాత్రలు, పనిముట్లు చేయువారిని, కఱ్ఱతో పని చేయువారిని, వస్త్రములు చేయువారిని, వర్తకము చేయువారిని, పశువులను, మందలను కాయువారిని కాపాడుము. ఇండ్లు, గోపురములు, మేడలు, దేవాలయములు మొదలగు కట్టడములు కట్టువారిని దీవించుము. మంచి మంచి పుస్తకములు, పత్రికాదులు ప్రచురించు వారిని, చిక్కులలో నున్నవారికి మంచి సలహాలిచ్చు వారికి కావలసిన జ్ఞానము, ఉపాయము, దీర్ఘాలోచన, పరిశీలనాశక్తి

అనుగ్రహించుము. మనుష్యులతో పాటు వ్యాధులను, దెబ్బలను, దినాహారమును గలిగియున్న పశ్వాదులను, పక్షులను కనికరించుము. లోకములోనున్న ప్రార్ధనా పరులందరికీ తరచుగా సర్వాంశములు జ్ఞాపకము చేసి, వారిచేత పట్టుదల గల ప్రార్థనలు చేయించుము. ఎట్టివారిని గురించి యైనను, ఎటువంటి వారిని గురించియైనను, మరువక ప్రార్థించునట్లు వారిని ప్రేరేపించుము. ఆయా వృత్తులకును, ఉద్యోగములకును, అనేకులు ఏర్పడియున్నట్లు, ప్రత్యేకముగా ప్రార్థనోద్యోగము మీద కూడ కొందరిని ఏర్పరచుమని వేడుకొనుచున్నాము.

యంత్రములలోను, గనులలోను, సొరంగములలోను, నీటి యడుగునను పని చేయువారిని కాపాడుము. విషపురుగుల నుండియు, క్రూరమృగముల నుండియు, దుర్జనుల నుండియు మమ్ములను తప్పించుము. ఏ అంశ ప్రార్థన మేము మరచిపోతిమో అదియు నీకు సమర్పించు చున్నాము.

మేము అడుగు వాటన్నిటి కంటెను, ఊహించు వాటన్నిటి కంటెను అత్యధికముగా చేయజూచుచున్న ఓ తండ్రీ! మా అంతరంగ ప్రార్థనలు, మా బహిరంగ ప్రార్థనలు యుక్త కాలమందు నెరవేరునట్లు మా ప్రార్థనా స్తుతులను త్వరగా రానైయున్న యేసు ప్రభువు ద్వారా ఆలకించుమని వేడుకొను చున్నాము. ఆమెన్.

## ప్రభువు ప్రార్థన

**బో మరియు సం:** పరలోకమందున్న మా తండ్రీ! నీ నామము పరిశుద్ధ పరచబడు గాక. నీ రాజ్యము వచ్చు గాక. నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరును గాక. మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములను క్షమించుము. మమ్మును శోధనలోకి తేక కీడు నుండి తప్పించుము. రాజ్యము, బలము, మహిమయు నిరంతరము నీవైయున్నవి. ఆమెన్.

## దీవెన

**బో:** యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక! యెహోవా నీపై తన సన్నిధి కాంతి ప్రకాశింపజేసి నిన్ను కరుణించును గాక! యెహోవా నీ మీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగ జేయును గాక!

**బో:** ప్రభువైన యేసు క్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు, పరిశుద్ధాత్మ సహవాసమును మీ కందరికిని తోడైయుండును గాక! ఆమేన్.

# స్తుతి కీర్తనలు

## 1. త్రియేక దేవునికి స్తుతి

రా: జంఝూట్ తా: ఏక

[1]శుభాకరా! శుద్ధాకరా! వి - శుద్ధ వందనమ్ = [2]నభానభూమి సర్వో-
న్నత్య వందనమ్ ॥శుభా॥

1. యెహోవ! [3]స్రష్ట! జనక! నీకు - నెంతయు [4]ప్రణుతి =[5]మహోన్నతుండ!
దివ్యుడ ఘన! - మహిమ సంస్తుతి ॥శుభా॥

2. విమోచకా! [6]పిత్రాత్మజుండ! - విజయ మంగళమ్ = సమస్త సృష్టి
సాధనంబ! [7]సవ్య మంగళమ్ ॥శుభా॥

3. వరాత్మ! [8]పితాపుత్ర [9]నిర్గమ - పరుడ! స్తోత్రము = [10]వరప్రదుండ!
భక్తహృదయ - వాస! స్తోత్రము ॥శుభా॥

## 2. తండ్రియైన దేవుడు

అనాది పురుషుండైన దేవుని - ఆరాధించండి = అనాది దేవుండే -
[11]అనంత దేవుడై యుండె - [12]అనాదిని ॥అనాది॥

1. ఒక్కండే దేవుండు-ఒంటరిగానె యుండె-అనాదిని =ఎక్కువ మందియైన
- ఎవరిని గొల్వవలెనో తెలియదు - ఆందోళం ॥అనాది॥

2. పాపంబు నరులకు - పరమాత్ముని మరుగు చేసెను - అయ్యయ్యో =
పాపు లందుచేత-పలువిధ దేవుండ్లను కల్పించిరి-విచారం ॥అనాది॥

3. గనుక సర్వంబునకు - కర్తయైన ఏక దేవున్ -కనుగొనుడి = కనుగొని
మ్రొక్కండి - అని బోధించు చున్నాము - శుభవార్త ॥అనాది॥

4. ఆకాశము భూమియు - లేకముందే కాలము-దూతలు = లేక ముందే
దేవు - డేక దేవుండై యుండె - గంభీరం ॥అనాది॥

---

**1. శుభమునకు ఉనికి పట్టు. 2. ఆకాశమందు. 3. సృష్టికర్త. 4. స్తుతి. 5. మహా ఉన్నతమైనవాడు. 6. తండ్రి యొక్క కుమారుడా! 7. సబబైన, సరియైన. 8. తండ్రి నుండియు కుమారుని నుండియు బయలు దేరిన దేవా! 9. బయలుదేరుట. 10. వరములు ప్రసాదించువాడా! 11. ఆది, అంతము లేనివాడు. 12. సృష్టి కలుగజేయబడక ముందు.**

# 3. సర్వాంశ స్తుతి కీర్తన

రా: సింహేంద్రియ మధ్యమము తా: ఆట

దేవా తండ్రీ నీకు - దిన దిన స్తుతులు = నా విన్నపము విన్న -నాథా సంస్తుతులు ॥దేవా॥

1. అపవిత్రాత్మల దర్శన - మాపియున్నావు = ఎపుడైనా అవి నా - కేసి రానీయవు ॥దేవా॥

2. చెడ్డ ఆత్మల మాటల్ - చెవిని బడనీయవు = [1]గడ్డ పలుకుల నోళ్ళు - గట్టి యున్నావు ॥దేవా॥

3. చెడు [2]తలంపులు పుట్టిం - చెడి దుష్టాత్మలను నా = [3]కడకు రానీయవు - కదలనీయవు ॥దేవా॥

4. పాపంబులను దూర - పరచియున్నావు = పాపంబులను గెల్చు - బలమిచ్చినావు ॥దేవా॥

5. పాప ఫలితము లెల్ల - పారదోలితివి = శాప సాధనములు - ఆపి వేసితివి ॥దేవా॥

6. [4]దురిత నైజపు వేరు - [5]పెరికియున్నావు = పరిశుద్ధ నైజ సం- పద యిచ్చినావు ॥దేవా॥

7. ప్రతి వ్యాధినిన్ స్వస్థ - పరచియున్నావు = మతికి ఆత్మకును నె-మ్మది యిచ్చినావు ॥దేవా॥

8. అన్న వస్త్రాదుల - కాధార మీవె = అన్ని [6]చిక్కులలో స - హాయుండ వీవె ॥దేవా॥

9. [7]ననుగావ గల దూత - లను నుంచినావు = నిను నమ్ము విశ్వాస-మును నిచ్చినావు ॥దేవా॥

10. సైతాను క్రియలకు-సర్వ నాశనము = నీ తలంపుల కెల్ల - నెరవేర్పు నిజము ॥దేవా॥

---

**1. కఠినమైన. 2. ఆలోచనలు 3. సమీపమునకు. 4. పాప లక్షణపు, చెడు ప్రవర్తన. 5. వేరుతో సహ తొలగించి వేసి యున్నావు. 6. సమస్యలలో. 7. నన్ను కాపాడ.**

11. సాతాను ఆటలిక - సాగనియ్యవు = పాతాళాగ్ని కతని - పంపి వేసెదవు ॥దేవా॥

12. అన్ని ప్రార్థనలు నీ - [1]వాలించి యున్నావు = అన్నిటిలో మహిమ - అందుకొన్నావు ॥దేవా॥

13. సర్వంబులో నీవు-సర్వమై యున్నావు = నిర్వహించితివి నా -[2] నిఖిల కార్యములు ॥దేవా॥

14. హల్లెలూయ హల్లెలూయ - హల్లెలూయ తండ్రీ = కల కాలమున్నట్టి- హల్లెలూయ తండ్రీ! ॥దేవా॥

15. జనక కుమారాత్మ - లను త్రైకుడొందు = [3]ఘనత కీర్తి మహిమ-[4]తనువు నా యందు ॥దేవా॥

## 4. దేవ సంస్తుతి (103 దావీదు కీర్తన)

రా: ఆనందభైరవి తా: త్రిపుట

దేవ [5]సంస్తుతి చేయవే మనసా- శ్రీమంతుడగు యె -హోవ సంస్తుతి చేయవే మనసా = దేవసంస్తుతి చేయుమా నా - జీవమా యెహోవా దేవుని -[6]పావన నా-మము నుతింపుమా- నా [7]యంతరంగము- లో [8]వసించు - నో సమస్తమా ॥దేవ॥

1. జీవమా యెహోవా నీకు - జేసిన మేళ్ళన్ మరువకు = నీవు జేసిన [9]పాతకంబులను - మన్నించి జబ్బు - లేవియున్ లేకుండ జేయును - ఆ కారణముచే ॥దేవ॥

2. చావుగోతి నుండి నిన్ను - లేవనెత్తి దయను కృపను = జీవ కిరీటముగ వేయును - నీ శిరసుమీద - జీవ కిరీటముగ వేయును - ఆ కారణముచే ॥దేవ॥

3. యౌవనంబు పక్షిరాజు - యౌవనంబు వలెనె క్రొత్త = యౌవనంబై [10]వెలయు నట్లుగ - మేలిచ్చి నీదు - [11]భావమును సంతుష్టి పరచునుగా - ఆ కారణముచే ॥దేవ॥

---

**1.** విని. **2.** సమస్త పనులు. **3.** గొప్ప. **4.** శరీరం. **5.** హృదయపూర్వకమైన స్తుతి. **6.** పవిత్రమైన. **7.** హృదయము, మనస్సు. **8.** జీవించు. **9.** పాపములను, దోషములను. **10.** ఆవిర్భవించు, ఉద్భవించు. **11.** ఆలోచన.

Bible Mission HQ Guntur

4. ప్రభువు నీతి పనులు చేయున్ – బాధితులకు న్యాయ మీయున్ = [1]విభుడు మార్గము తెలిపె మోషేకు – తన కార్యములను – [2]విప్పె ఇశ్రాయేలు జనమునకు – ఆ కారణముచే ॥దేవ॥

5. అత్యధిక ప్రేమాస్వరూపి – యైన దీర్ఘశాంతపరుడు =నిత్యము [3]వ్యాజ్యంబు చేయడు – ఆ [4]కృపోన్నతుడు – నీ పై నెపుడు కోపముంచడు – ఆ కారణముచే ॥దేవ॥

6. [5]పామరులమని [6]ప్రత్యపకార–ప్రతిఫలంబుల్ పంపలేదు = భూమి కన్న నాకసంబున్న – యెత్తుండు దైవ – ప్రేమ భక్త జనుల యందున ఆ కారణముచే ॥దేవ॥

7. పడమటికి తూర్పెంత [7]యెడమో – పాపములకున్ మనకు నంత = యెడము కలుగజేసి యున్నాడు–మన పాపములను–నెడముగానే చేసి యున్నాడు – ఆ కారణముచే ॥దేవ॥

8. కొడుకులపై తండ్రి జాలి – పడు విధముగా భక్తిపరుల = యెడల జాలిపడును దేవుండు – తన భక్తిపరుల – యెడల జాలిపడును దేవుండు – ఆ కారణముచే ॥దేవ॥

9. మనము [8]నిర్మితమైనరీతి – తనకు దెలిసియున్న సంగతి = మనము [9]మంటి వార మంచును – జ్ఞాపకముచేసి – కొనుచు [10]స్మరణ చేయు చుండును – ఆ కారణముచే ॥దేవ॥

10. పూసిగాలి వీవ నెగిరి – పోయి [11]బసకు దెలియని [12]వన= వాస పుష్పము వలెనె నరుడుండు – [13]నరునాయువు [14]తృణ–ప్రాయము శ్రీ దేవ కృప మెండు – ఆ కారణముచే ॥దేవ॥

11. పరమదేవ [15]నిబంధనాజ్ఞల్ – భక్తితో గైకొను జనులకు = [16]నిరతమును కృప నిలిచి యుండును – యెహోవ నీతి – తరముల పిల్లలకు నుండును – ఆ కారణముచే ॥దేవ॥

12. దేవుడాకాశమున [17]గద్దె – స్థిరపరచుకొని సర్వమేలున్ = దేవదూతలారా! దైవాజ్ఞ – విని వాక్యము నడుపు – [18]దిట్టమైన శూరులారా! స్తోత్రంబు చేయుడి ॥దేవ॥

---

1. తండ్రి నాధా, నాధుడు, ప్రభువు. 2. తెలియపరిచె. 3. దోషారోపణ. 4. కృపలో ఉన్నతమైనవాడు. 5. చదువు లేనివారని, గ్రహింపు లేనివారని, జ్ఞానం లేనివారని. 6. కీడు చేసిన. 7. దూరము. 8. కలుగజేసిన విధము. 9. మన్ను, మట్టి. 10. జ్ఞప్తి, గుర్తు. 11. నివాసము . 12. తోట. 13. మానవుని ప్రాణము. 14. కొద్దిపాటి స్వల్పం. 15. కట్టడలను, విధులను. 16. ఎల్లప్పుడు. 17. సింహాసనము. 18. గొప్పవారైన యాజకులారా!

Bible Mission HQ Guntur

13. దేవ సైన్యములారా! ఆయన – [1]దివ్య చిత్తము నడుపునట్టి = [2]సేవకావళు లారా! దేవుని – పరిపాలనచోట్ల – లో వసించు కార్యములారా – వందనము చేయుడి ॥దేవ॥

## 5. సృష్టికర్తకు స్తుతి

రా: మోహన (ఛాయ : యేసుని సేవింప) తా: ఆది

స్తోత్రము చేయుము సృష్టికర్తకు – ఓ దేవ నరుడా! – స్తోత్రము చేయుము సృష్టికర్తకు= స్తోత్రము చేయుము [3]శుభకర మతితో– [4]ధాత్రికి [5]గడువిడు – దయగల తండ్రికి ॥స్తోత్రము॥

1. పాపపు బ్రతుకెడబాయు [6]నిమిత్తమై – ఆపద వేళల కడ్డము బెట్టక–ఆపద మ్రొక్కులు అవి [7]గైచేయక =నీ పై సత్ కృప–జూ పెడు తండ్రికి ॥స్తోత్రము॥

2. యేసు ప్రభువుతో నెగిరిపోవ భూ–వాసులు సిద్ధపడు నిమిత్తమై –ఈ సమయంబున – ఎంతయు ఆత్మను = పోసి [8]ఉద్రేకము– [9]పొడమించు తండ్రికి ॥స్తోత్రము॥

## 6. రక్షకుని స్తుతి

రా: తోడి (ఛాయ : మంగళమే యేసునకు) తా: ఆది

[10]మంగళ స్తోత్రార్పణలు–మహనీయ దేవునికి=[11]హంగున్న లేకున్న – అంతము లేని స్తుతులు – మంగళార్చ ॥ మంగళ ॥

1. ఎట్టివారినైన – ఏ స్థలమునందైన = పట్టి రక్షించుటకై – [12]పాట్లొందు తండ్రికి – మంగళార్చ ॥ మంగళ ॥

2. యేసుక్రీస్తై వచ్చి – యిల మానవుల మధ్య = వాసంబు జేసిన –పరమ దేవునికి మంగళార్చ ॥మంగళ ॥

3. నరులకు తండ్రిగా – వర రక్షపుత్రుడుగా = పరిశుద్ధాత్ముండుగా – [13]బైలైన దేవునికి – మంగళార్చ ॥ మంగళ ॥

---

**1.** పవిత్రమైన ఆజ్ఞ. **2.** సేవకుల యొక్క వరుస. **3.** మంచి, శుభమైన. **4.** లోకమునకు. **5.** సమయమిచ్చు. **6.** కారణము. **7.** లెక్కింపక. **8.** ఆవేశము. **9.** కలిగించు. **10.** శుభమైన. **11.** ఆర్భాటము. **12.** శ్రమలుపొందు. **13.** బయలు పరచబడిన.

## 7. సభావరునికి సంస్తుతి

రా: హిందుస్థాని కాపి తా: ఆది

శ్రీ సభా[1]వధూవరాయు! నమః–కృపాపూర్ణుడా! =[2]భాసురంబైన
సిం–హాసనంబును మా– కోసము వీడి వచ్చితి–[3]తదర్థమై ॥శ్రీ సభా॥

1. [4]పథము దప్పిన సంఘ – వధువును వెదుక మోక్ష = [5]పథమై వేం – చేసినావు – తదర్థమై ॥శ్రీ సభా॥

2. నిను గూర్చియే మాకెపుడు –ఘున మోక్షపు బెండ్లి [6]మోద=మును [7]హిత వ – త్సరమునాయె – తదర్థమై ॥శ్రీ సభా॥

## 8. స్తుతి గీతము ( దా॥ కీర్తనలు 148, 150 అధ్యా॥)

దేవ యెహోవా! స్తుతి పాత్రుండ!–పరిశుద్ధాలయ పరమ నివాసా!
॥దేవ॥

1. బలమును, కీర్తియు శక్తి ప్రసిద్ధత – సర్వము నీవే = సకల ప్రాణులు స్తుతి చెల్లించగ – సర్వద నిను [8]స్తుతు – లొనరించగనున్న ॥దేవ॥

2. నీదు పరాక్రమ కార్యము లన్నియు – నిరతము నీవే = నీదు ప్రభావ మహాత్యము లన్నియు–నిత్యము పొగడగ – నిరతము స్తోత్రములే ॥దేవ॥

3. స్వరమండల సితారలతోను–బూరల ధ్వనితో = తంబురలతో నాట్యము లాడుచు – నిను స్తుతియించుచు– స్తోత్రము జేసెదము ॥దేవ॥

4. తంతి వాద్య పిల్లన గ్రోవి – మ్రోగెడు తాళము = గంభీర ధ్వని గల తాళములతో –ఘునుడగు దేవుని – కీర్తించను రారే ॥దేవ॥

5. పరమాకాశపు దూతల సేనలు – పొగడగ మీరు = ప్రేమ మయుని స్తోత్రము చేయగ–పరమానందుని – [9]వేగ స్మరించను రారే ॥దేవ॥

---

**1.వధువును వరించుట కొరకు వచ్చిన వరుడు. 2. ప్రకాశమానమైన. 3. భూత, భవిష్యత్, వర్తమాన కాలములో ఏకరీతిగా ఉండి జరిగించుచున్న నీ క్రియ అందు నిమిత్తమై నిన్ను స్తుతించుచున్నాను. 4. దారి. 5. మార్గము. 6. సంతోషము. 7. సునాద సంవత్సరము. 8. స్తుతులు చెల్లించగనున్న. 9. త్వరగా తలంచుకొనుటకు.**

6. [1]సూర్యచంద్ర నక్షత్రంబు - గోళములారా! = పర్వతమున్నగు వృక్షములారా!-పశువులారా! - [2]ప్రణుతించను రారే ॥దేవ॥

7. అగ్నియు మంచును సముద్ర [3]ద్వీప - [4]కల్పములారా! = హిమమా వాయువు తుఫానులారా!-మేఘములారా!-మహిమపరచ రారె ॥దేవ॥

8. సకల జలచర సర్వ స - మూహములారా! = ఓ ప్రజలారా! [5]భూపతులారా!-మహనీయుండగు-దేవుని స్తుతి చేయన్ ॥దేవ॥

## 9. పరిశుద్ధాత్మ వశీకరణ కీర్తన

రా: మోహన తా: ఆది

దైవాత్మా రమ్ము - నా తనువున [6]వ్రాలుము - నా = జీవమంతయు నీతో నిండ - జేరి వసింపుము ॥దైవాత్మా॥

1. స్వంత బుద్ధితోను-యేసు-ప్రభుని నెఱుగలేను - నే = నెంతగ నాలో చించిన [7]విభుని - నెరిగి చూడలేను ॥దైవాత్మా॥

2. స్వంత శక్తితోను-యేసు - స్వామి జేరలేను -నే =నెంత నడచిన ప్రభుని కలిసికొని-[8]చెంత జేరలేను ॥దైవాత్మా॥

3. పాప స్థలము నుండి - నీ సు - వార్త కడకు నన్ను - భువి నో = పరమాత్మా! నడుపు చుండుము - [9]ఉత్తమ స్థలమునకు ॥దైవాత్మా॥

4. పాపములో మరల - నన్ను-పడకుండగ జేసి - ఆ నీ = పరిశుద్ధమైన రెక్కల - నీడను కాపాడు ॥దైవాత్మా॥

5. పరిశుద్ధుని జేసి - నీ - వరములు దయచేసి - నీ= పరిశుద్ధ సన్నిధిని జూపుమా -పావురమా! వినుమా ॥దైవాత్మా॥

6. తెలివిని గలిగించు - నన్ను - [10]దివ్వెగ వెలిగించు నీ = కలిగిన భాగ్యములన్నిటిని నా - కంటికి జూపించు ॥దైవాత్మా॥

7. నన్నును భక్తులను - యే - నాడును కృపతోను-నిల = మన్నించుము మా [11]పాప రాసులను - మాపి వేయు దేవా ॥దైవాత్మా॥

---

**1.** సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు మొదలైనవన్ని. **2.** వందనము చేయుట. **3.** నాలుగు వైపులా నీటితో ఆవరింపబడిన ప్రదేశము. **4.** ప్రపంచము. **5.** భూమిని పరిపాలించే వారు (రాజులు). **6.** దిగుము, ఆవరించుము. **7.** నాథుడు (యేసు). **8.** దగ్గరకు. **9.** పరలోకమునకు. **10.** జ్యోతిగ. **11.** అనేకమైన పాపములను.

8. వందనములు నీకు - శుభ - వందనములు నీకు - ఆ = నందముతో
కూడిన నా హృదయ - వందనములు నీకు ॥దైవాత్మా॥

## 10. స్తుతి గానము

రా: ఖరహర ప్రియ తా: ఆది

స్తుతిజేతుము నీకు -దేవ - స్తుతి జేతుము నీకు = గతియించెను
కీడెల్లను గాన - స్తుతి గానము జేయుదుమో తండ్రీ ॥స్తుతి॥

1. వేడుకొనక ముందే - ప్రార్ధన - వినియుంటివి దేవా = నేడును రేపును
ఎల్లప్పుడు [1]సమ-కూడును స్తుతిగానము నీకిలలో ॥స్తుతి॥

2. మనసును నాలుకయు - నీకు-అనుదిన స్తుతి జేయున్ = జనక
కుమారాత్మలకు స్తోత్రము - ఘనతయు మహిమయు కలుగును గాక! ॥స్తుతి॥

## 11. విజయ సంస్తుతి

రా: బిలహరి (చాయ : స్తుతి చేయ రండి రండి) తా: త్రిపుట

విజయ సంస్తుతులే నీకు-ప్రేమాస్వరూపా! - విజయ సంస్తుతులు నీకు=
జయమే లభించు నీకు-విశ్వమంతట సర్వదీక్ష - ప్రజల వలన నిత్యమైన
- ప్రణుతులు సిద్ధించు నీకు ॥విజయ॥

1. నేడు మా పనులెల్లను - దీవించుము - నిండుగా [2]వర్ధిల్లును = చూడ
వచ్చిన వారికిని బహు - శుభకరంబుగా నుండు నటుల-కీడు బాపుచు
మేళ్ళను సమ - కూడ జేసిన నీకే కీర్తి ॥విజయ॥

2. ఆటలాడుకున్నను - నీ నామమున - పాటల్ పాడుకున్నను =
నాటకంబుల్ కట్టుకున్నను - నాట్యమాడుచు [3]మురియుచున్నను -
కూటములను జరుపుకున్నను - [4]నీటుగను నీ కేను కీర్తి ॥విజయ॥

3. పరలోకమున కీర్తి - దేవా! నీకే - ధరణి యందున కీర్తి = నరుల
హృదయము లందుకీర్తి - పరమదూతలందు కీర్తి - జరుగు
కార్యములందు కీర్తి - జరుగని పనులందు కీర్తి ॥విజయ॥

---

**1. జరుగును. 2. అభివృద్ధి కలుగజేయును. 3. సంతోషించుచున్న. 4. గొప్పగను.**

Bible Mission HQ Guntur

## 12. స్తుతి

స్తుతులు ఘన సంస్తుతులు నీకే – మతిలో నా తండ్రి = ప్రతి విషయ ప్రార్ధన సమయంబున – కృతజ్ఞతా స్తోత్రము తండ్రి ॥స్తుతులు॥

1. ప్రసవ వేదన ప్రార్ధన చేయు – [1]వాలిమ్ము తండ్రి = [2]ఇసువైన విజ్ఞాపన ప్రార్ధన – నేర్పు ప్రసాదించుము తండ్రి ॥స్తుతులు॥
2. ఆ స్థితి యుంచుము నెరవేరు [3]ప – ర్యంతము నా తండ్రి = దుస్థితి పోవుట భాగ్యములన్నిట–[4]దొడ్డ భాగ్యమె నా తండ్రి ॥స్తుతులు॥

## 13. స్తుతి

రా: బిలహరి (చాయ : హల్లెలూయయని పాడుడీ) తా: త్రిపుట

స్తుతి చేయరండి రండి–సోదరులారా –[5]స్మృతి స్తుతులు చేయ రండి= స్మృతుల వెంట స్తుతులు చేయ – స్తుతి కృతజ్ఞత ఊరును – మతి కడకు మోక్షంబు తట్టు –[6]మళ్ళునపుడు వెళ్ళగలము ॥స్తుతి॥

1. ఇక్కడ స్తుతి సాగదు – మనము వెళ్ళు – అక్కడ స్తుతి సాగును = ఇక్కడనె స్తుతి చేయసాగుట – కెంతయును [7]యత్నంబు చేసిన – ఎక్కడ లేనట్టి శ్రమలు – ముక్క ముక్కలై పోవు ॥స్తుతి॥

## 14. స్తోత్రార్హుడు

దేవా! నీవే–స్తోత్ర పాత్రుడవు–నీవు మాత్రమే–మహిమరూపివి ॥దేవా॥

1. కాబట్టి నేను నిన్ను స్తు–తించు చున్నాను = నిన్ను స్తుతించు [8]మతినే – యెంచు కొనుచున్నాను ॥దేవా॥
2. దేవదూతలు నిన్ను స్తు – తించు చున్నారు = వారే మహిమతో స్తోత్రించు చున్నారు ॥దేవా॥
3. పరలోక పరిశుద్ధులు నిన్ను స్తు – తించు చున్నారు = వారును మహిమతోనే స్తు–తించుచున్నారు ॥దేవా॥
4. మేము వారివలె స్తు – తించలేము = మేమింక [9]నటకు రానందున – అట్లు స్తుతించలేము ॥దేవా॥

---

1. అనుకూలత దయచేయుము. 2. శిశువు. 3. వరకు. 4. గొప్ప. 5. జ్ఞాపకం. 6. తిరుగునపుడు. 7. ప్రయత్నము. 8. మనస్సును సిద్ధపరచు. 9. అచ్చటకు (పరలోకమునకు).

Bible Mission HQ Guntur

5. అయినను మా స్తుతులు కూడ - కోరుకొను చున్నావు = గనుక నీ కోరిక కనేక - స్తోత్రములు ॥దేవా॥

6. యేసు ప్రభువును బట్టి మా - స్తోత్రములు = అందు కొందువని స్తుతి - చేయుచున్నాము ॥దేవా॥

## 15. నమ్మదగిన దేవుడు

దేవా! మేము నమ్మదగిన వారమా - సృష్టి కర్తా! నరుల హృదయము-నందు నీకు స్తోత్ర గీతము ॥దేవా॥

1. నాలోని అవిశ్వాసము పో - గొట్టు దేవుడవు = నా [1]సందేహమును - అణచు నట్టి దేవుడవు ॥దేవా॥
2. నాలో పుట్టు [2]సంశయము మా - న్పించు దేవుడవు = అపనమ్మికను [3]నిర్మూల - పరచునట్టి కర్తవు ॥దేవా॥
3. అనుమానము లేకుండా - జేయు ఆత్మవు = వెనుకాడు గుణము బెరికి - వేయు విజయశాలివి ॥దేవా॥
4. నీ ప్రేమను నమ్మని [4]నైజము - కూల్చు తండ్రివి = నీ శక్తిని నమ్మని బుద్ధిని [5]పరిమార్చు ప - రాక్రమశాలివి ॥దేవా॥
5. అవిశ్వాసపు సంగతులు - దహించు అగ్నివి = అవి నాలో నుండి తీసివేయు వి - శ్వాస పాత్రుడవు ॥దేవా॥
6. క్రీస్తును బట్టి ఈ మేలు - చేయు దేవా! = నా హృదయము నిండ ఉన్న స్తుతులు - అంగీకరించుము ॥దేవా॥
7. తండ్రికిని కుమారునికిని - పరిశుద్ధ ఆత్మకున్ = యుగ యుగముల వరకు మహిమ కలుగును గాక ॥దేవా॥

## 16. క్రిస్మస్ కీర్తనలు

రా: దేశాక్షి తా: చాపు

నేడు దేవుడు నిన్ను - చూడ వచ్చినాడు - మేలుకో - నరుడా మేలుకో= ఇదిగో - నేడు రక్షణ తెచ్చినాడు నీ కోసమై - మేలుకో - పాపము [6]చాలుకో ॥నేడు॥

1,2. అనుమానము 3. తొలగించు. 4. స్వభావము. 5. మార్చుచేయు. 6. చాలించుము.

1. దైవ కోపము నుండి – తప్పించు బాలుని – ఎత్తుకో – నరుడా ఎత్తుకో= తుదకు – నీవు మోక్షము చేరి – నిత్యముండుటకై ఎత్తుకో – బాలుని హత్తుకో ॥నేడు॥

2. నరకంబు తప్పించు – నరుడౌ దేవపుత్రుని – పుచ్చుకో – నరుడా పుచ్చుకో = మరియు –[1]దురితాలన్ గెల్పించు – పరిశుద్ధ బాలుని పుచ్చుకో – దేవుని మెచ్చుకో ॥నేడు॥

3. హృదయమను తొట్టెలో – నే యుండుమని మొర్ర–బెట్టుకో – మొర్ర బెట్టుకో = మనకు [2]ముదమిచ్చి [3]బ్రోచెడి–ముద్దు బాలకుని పట్టుకో – ముద్దుబెట్టుకో ॥నేడు॥

## 17. క్రిస్మస్ భక్తుల పంక్తి

రా: నవరోజు తా: ఆది

పంక్తిలోకి రండి – క్రిస్మసు పంక్తిలోకి రండి – క్రిస్మసు పంక్తిలోకి రండి ॥పంక్తి॥

1. [4]ఎరుక పరుప లెండి–క్రిస్మసు నెరుక పరుప లెండి – క్రిస్మసు నెరుక పరుప లెండి =
[5]వెరువకుడి శుభ – వార్త [6]యిదియం
దరకానంద – కరమైనది మీ
కొరకై రక్ష – కుండు బుట్టెనని =
ఎరిగించిన గబ్రి – యేలు దూత ॥పంక్తి॥

2. మహిమ పరుప రండి – దేవుని – మహిమ పరుప రండి –
దేవుని మహిమ పరుప రండి =
[7]మహికిన్ దేవ కు – మారుడు వచ్చిన
మహిమ కార్య [8]స – న్మానార్ధంబై
మహిమ [9]సంభవ – మగు దేవునికని =
మహిమగ పలికిన – మహిమ దూతల ॥పంక్తి॥

---

1. చెడ్డ లక్షణములను, పాపములను. 2. సంతోషాన్నిచ్చి. 3. కాపాడు. 4. తెలియ పర్చడం. 5. భయపడకు. 6. ఇది అందరికి ఆనందం కలుగజేయునది. 7. భూమికి. 8. స్తుతి చేయుటకు. 9. పుట్టుట, జన్మించుట, జనియించడం.

3\. దేవ ప్రియులగుడి - క్రిస్మస్ - దేవ ప్రియులగుడి క్రిస్మస్ - దేవ ప్రియులగుడి =
దేవుని కిష్టు - లౌ వారలకు
ఈ [1]వసుధను లభి - యించును శాంతి
ఈ విధముగ [2]వచి - యించిన [3]బుధజన =
సేవకాళియగు - దేవదూతల ॥పంక్తి॥

4\. మనసున జూడండి - బాలుని మనసున జూడండి - బాలుని మనసున జూడండి =
జనన వార్తను - వినిన వెంటనే
మనసున [4]భీతి - యణగిన వారై
మనసానందం - బును గలవారై =
[5]చని శిశువును చూ - చిన గొల్లల ॥పంక్తి॥

5\. చే కొనుడి వార్త - భద్రము చేసికొనుడి వార్త - భద్రము చేసి కొనుడి వార్త =
ఆ కాపరుల - యన్ని మాటలు
స్వీకరించి మది - చింతన చేయుచు
[6]శ్రీకర జన్మ వి - శేషంబులు హృది =
చేకొని భద్రము - చేసిన యామె ॥పంక్తి॥

6\. వింతగ చూడండి - శిశువును వింతగ చూడండి - శిశువును వింతగ చూడండి =
అంత దేవుడు - నరుడై వచ్చిన
వింత శిశువును - జూచుచు మదిని
[7]సంతస మొందుచు - నిశ్శబ్దముగ =
చెంతను గూర్చుండిన - యోసేపు ॥పంక్తి॥

7\. ఆరాధించండి - క్రీస్తును ఆరాధించండి - క్రీస్తును ఆరాధించండి =
రారాజగు ఇ - శ్రాయేల్ రాజౌ
ఈ రాజున్న - యింటికి చుక్క

---

**1\. భూమి యందు. 2. మాట్లాడిన. 3. పెద్దలు, జ్ఞానులు. 4. భయము పోగొట్టుకొనినవారై. 5. వెళ్ళి. 6. బాలుడు (యేసు). 7. ఆనందం పొందు.**

దారి జూపగా – జేరి మ్రొక్కుచు =
ఆరాధించిన – తూరుపు జ్ఞానుల ॥పంక్తి॥

8. మనకని నమ్మండి – క్రిస్మసు మనకని నమ్మండి – క్రిస్మసు మనకని నమ్మండి =
మనకై క్రీస్తు – మహిలో బుట్టెను
గనుక కృతజ్ఞత – కనపర చుటకై
మనసున [1]బాహ్య – మున క్రిస్మసు =
పనులు పూనుకొను – వారి సమాజ ॥పంక్తి॥

## 18. క్రిస్మస్

రా: దుర్గ తా: ఆది

యేసు జన్మించెన్ ఇలలో – యేసు జన్మించెన్ – పాపుల కొరకును, శుద్ధుల కొరకును – యేసు జన్మించెన్ = ఈ సంతసమగు వర్తమానము –ఎల్ల జనుల [2]వీనుల మ్రోగు గాక– విభునకు స్తోత్రము ॥యేసు॥

1. లోకము కొరకును నాకై నీకై – ఆ కాలమునకై – ఈ కాలమునకై – లోక రక్షకుడగు యేసుడు బుట్టెను – ఆ కైసరౌగుస్తు [3]అరయలేదు ప్రభున్ = ఇది ఆశ్చర్యము – ఎంతో విచారము – ఏల నతడు ప్రభు – నెరుగక పోయెనో ॥యేసు॥

2. భూజనాంగములకై నాకై నీకై – రాజులకై హే – రోదు రాజు కొరకై – రాజగు యేసుడు – [4]రంజిల్ల బుట్టెను – రాజగు హేరోదు ప్రభువు [5]నరయలేదు = ఇది ఆశ్చర్యము – ఎంతో విచారము – ఏల నతడు ప్రభు – నెరుగక పోయెనో ॥యేసు॥

3. సర్వ లోకమునకై నాకై నీకై–సర్వ [6]వేదజ్ఞులౌ–శాస్త్రుల కొరకై–[7]ఉర్విని యేసుడు– [8]ఉద్భవించెను – గర్వపు శాస్త్రులు ప్రభువు నరయ లేదు = ఇది ఆశ్చర్యము – ఎంతో విచారము – ఏల వారు ప్రభు –[9]నెరుగక పోయిరో ॥యేసు॥

---

**1.** లోకమున. **2.** చెవులలో. **3.** తెలుసుకొనలేదు. **4.** సంతోషింపజేయటానికి. **5.** వెళ్ళలేదు. **6.** వేద జ్ఞానం కలవారు. **7.** భూమి. **8.** పుట్టెను, జన్మించెను. **9.** తెలుసుకొనక.

4. నీవనుకొను ప్రతివానికై నాకై నీకై – దేవార్చకులకై – శాస్త్రుల కొరకై – [1]దేవనందనుడీ భువిలో బుట్టెను – ఈ వార్త చూసి వారు –ప్రభుని పూజింప లేదు = ఇది ఆశ్చర్యము – ఎంతో విచారము – ఏల వారు ప్రభు – నెరుగక పోయిరో ॥యేసు॥

5. ఆ ప్రాంతపు వారికి జ్ఞానులకు – ఈ ప్రభు జన్మ సు–వార్త విన బడియె – భూ ప్రజలీ వార్త – గ్రహియింప లేదాయె – ఆ ప్రజలకు చూచు–నాశయే లేదాయె=ఇది ఆశ్చర్యము–ఎంతో విచారము – ఎందులకీ వార్త – యెరుగక పోయిరో ॥యేసు॥

6. సకల మతస్థుల కొరకై నాకై–సుఖముగా జీవించు –నీ కొరకై ప్రభు – సుఖమును [2]త్యజియించి – [3]సుతుడై పుట్టెను – సకల మతస్థులు – స్వామి నెరుగ లేదు = ఇది ఆశ్చర్యము ఎంతో విచారము – ఏలవారు ప్రభు – నెరుగక పోయిరో ॥యేసు॥

7. అన్ని పల్లెలకై పట్టణములకై – కన్న బిడ్డలమగు నాకై నీకై – చిన్న కుమారుడై – శ్రీ యేసు బుట్టెను – అన్ని చోట్లకిపుడీ – వార్త తెలియు చుండెన్ = ఇది ఆశ్చర్యము – ఎంతో సంతోషము – ఇట్లు వ్యాపింప జేయు – దేవునికి స్తోత్రము ॥యేసు॥

## 19. క్రిస్మస్

మొదటి రాకడ

రా: నవరోజు (చాయ : లాలి లాలి) తా: ఖండజాతి

దేవ దేవ దేవ – దివినున్న దేవా!= [4]పావన స్తోత్రముల్ – పరలోక దేవా దేవ ॥దేవ॥

1. అన్ని లోకములకు – అవతలనున్న = ఉన్నత లోకాన – [5]సన్నుతులు గొన్న దేవ ॥దేవ॥

2. మహిమ లోకంబున – మహిమ పూర్ణముగ = [6]మహనీయముగ నుండు – మానకుండగను దేవ ॥దేవ॥

---

**1. దేవుని కుమారుడు. 2. విడిచిపెట్టి. 3. కొడుకు, పుత్రుడు, కుమారుడు. 4. పవిత్ర. 5. స్తుతులు. 6. గొప్పగా.**

3. నీ కిష్టులైనట్టి – లోకవాసులకు = రాక మానదు శాంతి – [1]రంజిల్లు వరకు దేవ ||దేవ||
4. [2]ధరణి మీదను – సమాధానంబు కలుగు = నరులకు నీ దర్శనం – బిచట కలుగు దేవ ||దేవ||

**రెండవ రాకడ**

5. వధువు సంఘమునకు – బాలుండు పుట్టు = [3]పృధిని సువార్తకు – పెరుగుట పట్టు దేవ ||దేవ||
6. ప్రసవ వేదన పొంది – వధువు సభ [4]అరసె = అసలైన మగబిడ్డ– [5]అదునుకు వెలసె దేవ ||దేవ||

## 20. క్రిస్మస్ ప్రవచనముల నెరవేర్పు

దేవ స్తోత్రగానముల్ పై – దివ్య స్థలములో–దేవ మారు గానముల్ భూ– దేశ స్థలములో = దేవలోక పావనులును– దీన నరులును [6]బోవ జూడ – [7]భువి దివి క్రిస్మస్ (లూకా 2:9–14) ||దేవ||

1. అవ్వకిచ్చినట్టి వాక్కు – అదిగో తొట్టిలో–[8]పవ్వళించి యున్న దేవ– బాల యేసులో = ఇవ్విధముగ సఫలమాయె – ఈ దినంబున– నవ్వు [9]మోము–నరుని [10]కబ్బెను (ఆది 3:15) ||దేవ||
2. షేము దేవ వందనంబు – చెప్పబడియెను – భూమి స్తుతుల నందు కొనెడి– పూజనీయుడు = భూమి పైన నరుడుగాను – బుట్ట వచ్చెను – భూమి క్రిస్మస్ – [11]భోగమొందెను (ఆది 9:26) ||దేవ||
3. అందరి వంశంబులు నీ – యందు దీవెన – బొందు నంచు అబ్రాము నకు – నందెను వాక్కు = అందె క్రీస్తు – యూదులకును అన్య జనులకున్ – విందు క్రిస్మస్ – విశ్వమంతటన్ (ఆది 12:3) ||దేవ||
4. [12]షీలో వచ్చు వరకు యూ – దాలో నిలుచుచు – నేలు [13]రాజ దండముండు–నెపుడు తొలగదు = నేల మీద నిత్యశాంతి పాలన జేయ – పాలకుండౌ – బాలుడు జన్మించెన్ (ఆది 49:10) ||దేవ||

---

1. సంతోషం. 2. భూమి. 3. బాలుని. 4. తెలిసికొని. 5. సరైన సమయము. 6. కాపాడుటకు. 7. భూమి, ఆకాశం. 8. పరుండి. 9. ముఖము. 10. పొందెను. 11. ఆనందం పొందు, సంతోషము పొందు. 12. సమాధానం. 13. రాజ్యాధికారం.

5. [1]అక్షయమగు చుక్క యొకటి – యాకోబులో – లక్షణముగ బుట్టవలయు – ను [2]ధాత్రి పై = రక్షణార్థులే [3]సదా ని – రీక్షించెడు నక్షత్రంబగు – రక్షకుడుదయించె (సంఖ్యా 24:17) ॥దేవ॥

6. పుట్టవలయు మోషే వంటి – పూర్ణ ప్రవక్త – ఎట్టి వారలైన నెరుగ – నట్టి ధర్మముల్ = దిట్టముగను స్థాపింప – దేవ పుత్రుడు – పుట్టెన్ గొప్ప – బోధకు డాయెను (ద్వితీ 18:18) ॥దేవ॥

7. మరియ పుత్ర నామము – ఇమ్మానుయేలగున్ – నరులకు దేవుండె తోడు–నిరతము వరకున్ = దరిని దేవుడుండు గాన–[4]వెరువ మెన్నడున్ – పరమ దేవుని సహ–వాసము లభించెన్ (యెష 7:14) ॥దేవ॥

8. మన నిమిత్తమైన శిశువు – మహిని బుట్టెను – [5]చనువుగ దరిజేర శిశువు–స్వామి యాయెను = [6]తనువు రక్షణను [7]గణింప–వెనుక దీయదు–[8]వినయ భూషణులకు – వేళవచ్చెను (యెష 9:6) ॥దేవ॥

9. మొలకలెత్త వలె యెష్షయి – మొద్దునందున–ఫలము లేని [9]మోడు నరుల – వంశ వృక్షము = విలువ గలుగు నిత్యజీవ – ఫలము లిడుటకై కళగల [10]జన్మార్థ – కరుడు వచ్చెను (యెష 11:1) ॥దేవ॥

10. [11]ఖలులు చీకటిన్ నడుచుచు – వెలుగు జూచిరి – పలు విధంబులైన యట్టి–పాప చీకటుల్ = తొలగ జేసి శుద్ధ కాంతి – కలుగ జేయును వెలుగుగా దేవుడు – వెలసె ధాత్రిలో (యెష 9:2) ॥దేవ॥

11. [12]అల్పమైన బేత్లెహేము – నందున క్రీస్తు – నిల్పవలెను తనదు జన్మ–నిజ చరిత్రను = అల్పులందు సైత మల్ప – మైన యూళ్ళలో– సల్ప రక్ష – స్థాపకుడై వచ్చె (మీకా 5:2) ॥దేవ॥

12. [13]ఆడి తప్పనట్టి దేవ – అనంత స్తోత్రముల్ –నాడు పల్కు వాగ్దా–నముల నన్నిటిన్ = నేడు నెరవేర్చినావు – నీ సుతు నంపి – కీడుల్ [14]బాపు– క్రిస్మసు గల్గె (౹౹కొరింథి 1:20) ॥దేవ॥

---

**1.** నాశనములేని. **2.** భూమి. **3.** ఎల్లప్పుడు. **4.** ఏ రోజు అయినను భయపడము. **5.** ప్రేమగా. **6.** శరీరం. **7.** లెక్కింప. **8.** వినయమును ఆభరణముగా ధరించినవారు. **9.** ఎండిపోయి ఫలించని **10.** జన్మకు అర్థం కలిగిన యేసు ప్రభువు. **11.** పాపులు. **12.** స్వల్పమైన (సామాన్యమైన). **13.** మాట ఇచ్చి నెరవేర్చుట. **14.** పోగొట్టు, తీసివేయు.

13. నీ నిజ [1]వాగ్దత్తములను–నిత్యము నమ్మి – వాని నెరవేర్పులు విని [2]వట్టివి యనక = [3]మానసమున ననుభవించు – మనసు నీయుమని – [4]దానామూల్య – జ్ఞాన మొసగుమీ (లూకా 2:29–32) ॥దేవ॥

14. [5]గగన మందు క్రిస్మసుండు–గాన కీర్తులౌ–జగతియందు క్రిస్మ సుండు [6]స్థవము [7]గల్గుత=యుగ యుగముల వరకు త్రైకు–డొందు ప్రణుతులు – [8]సొగసుగ [9]బరగెడు –[10]చోద్య గీతముల్ (లూకా 2:14) ॥దేవ॥

## 21. క్రిస్మస్

రా: కురంజి తా: తిశ్రజాతి

దేవలోక స్తోత్రగానమ్ – దేవాది – దేవునికి నిత్యదానమ్ = దేవలోక స్తోత్ర గానమ్ – దీనులకు సుజ్ఞానమ్ – గావించు వర్త మానమ్ – క్రైస్తవాళి కాలమానమ్ – క్రిస్మస్ జయ్ జయ్ ॥దేవ॥

1. భూమికిన్ శాంతి దానమ్– స్తోత్రంబు–పూర్తి చేయగల విధానమ్= భూమికిన్ శాంతి దానమ్ – బొందు [11]దేవేష్ట జనమ్ – క్షేమము సమాధానమ్–క్రీస్తు శిష్య కాలమానమ్–క్రిస్మస్ జయ్ జయ్ ॥దేవ॥

2. సర్వలోక రక్షణార్థమ్ – ఈ వార్త – చాటించుట ప్రధానమ్ = సర్వ లోక రక్షణార్థమ్ – చాటించుట ప్రధానమ్ – సర్వదేవ సన్నిధానమ్ – సర్వలోక కాలమానమ్ – క్రిస్మస్ జయ్ జయ్ ॥దేవ॥

3. దేవలోక సంస్థానమ్ – మహోన్నత – దేవుని మహిమ స్థానమ్= దేవలోక సంస్థానమ్ – దేవుని మహిమ స్థానమ్ – పావన కీర్తి ప్రధానమ్ –భక్త సంఘ కాలమానమ్ – క్రిస్మస్ జయ్ జయ్ ॥దేవ॥

4. జనక పుత్రాత్మ ధ్యానం–[12]నరాళి [13]జగతి చేయు తీర్మానం = జనక పుత్రాత్మ ధ్యానం – జగతి చేయు తీర్మానం – [14]నెనరు దెచ్చు [15]సంధానం – నీ నా కాలమానమ్ – క్రిస్మస్ జయ్ జయ్ ॥దేవ॥

## 22. క్రిస్మస్ ఉయ్యాల పాట

దేవలోకము నుండి ఉయ్యాలో ... దేవదూతలు వచ్చి రుయ్యాలో

---

1. వాగ్దానములు. 2. అబద్ధము. 3. హృదయమున, మనసున. 4. సకల ప్రజల కొరకై సిద్ధపరచబడిన రక్షణ. 5. ఆకాశం. 6. కీర్తి కలుగు, స్తుతి కలుగు. 7. కలుగుట. 8. అందం కలుగును. 9. చేయుచున్నారు. 10. ఆశ్చర్యము. 11. దేవునికి ఇష్టమైన. 12. మానవులందరు. 13. లోకము 14. ప్రేమ. 15. సమాధానం, కలయిక.

1. దేవలోకం బెల్ల ఉయ్యాలో ... [1]తేజరిల్లిపోయె ఉయ్యాలో
2. గగన మార్గం బెల్ల ఉయ్యాలో... గణ గణ మ్రోగెను ఉయ్యాలో
3. లోకము పరలోకము ఉయ్యాలో...యేకమై పోయెను ఉయ్యాలో
4. పరలోక దేవుండు ఉయ్యాలో ... ధరణిపై బుట్టెను ఉయ్యాలో
5. మహిమ బాలుండడిగో ఉయ్యాలో... మరియమ్మ ఒడిలోన ఉయ్యాలో
6. సృష్టికర్త యడిగో ఉయ్యాలో ... శిశువుగా నున్నాడు ఉయ్యాలో
7. పశువుల తొట్టదిగో ఉయ్యాలో ... పసి [2]పాలకుండడిగో ఉయ్యాలో
8. బాల రాజునకు ఉయ్యాలో ... పాటలు పాడండి ఉయ్యాలో
9. బాల రక్షకునికి ఉయ్యాలో ... స్తోత్రములు చేయండి ఉయ్యాలో
10. పరలోకమంతటా ఉయ్యాలో ... పరమ సంతోషమే ఉయ్యాలో
11. నా తండ్రి నాకోసం ఉయ్యాలో ... నరుడుగా పుట్టెను ఉయ్యాలో
12. ముద్దు పెట్టుకొనుడి ఉయ్యాలో ... ముచ్చట తీరంగ ఉయ్యాలో
13. [3]మురియుచు వేయండి ఉయ్యాలో...ముత్యాల హారములు ఉయ్యాలో
14. గొల్ల బోయలొచ్చి రుయ్యాలో ... గొప్పక మురిసిరి ఉయ్యాలో
15. తూర్పుజ్ఞాను లొచ్చి రుయ్యాలో ... దోసిలొగ్గి మ్రొక్కిరి ఉయ్యాలో
16. దూతలందరు కూడి రుయ్యాలో ... గీతములు పాడిరి ఉయ్యాలో
17. దేవస్థానమందు ఉయ్యాలో ... దేవునికి [4]సత్కీర్తి ఉయ్యాలో
18. యేసు బాలుండడిగో ఉయ్యాలో... ఎంత రమణీయుండు ఉయ్యాలో
19. క్రీస్తు బాలుండడిగో ఉయ్యాలో ... క్రిస్మసు పండుగ ఉయ్యాలో
20. యేసుక్రీస్తు ప్రభువు ఉయ్యాలో ... ఏక రక్షణ కర్త ఉయ్యాలో
21. అర్ధరాత్రి వేళ ఉయ్యాలో ... అంతయు [5]సంభ్రమే ఉయ్యాలో
22. అర్ధరాత్రి వేళ ఉయ్యాలో ... అంతయు సందడే ఉయ్యాలో
23. మధ్యరాత్రి వేళ ఉయ్యాలో ... మేలైన పాటలు ఉయ్యాలో

---

**1. ప్రకాశించిపోయె. 2. పరిపాలించేవాడు. 3. ఆనందించుచు. 4. మంచి పేరు, గొప్ప పేరు ప్రతిష్ఠతలు. 5. ఆశ్చర్యమే.**

Bible Mission HQ Guntur

24. మేల్కొని పాడండి ఉయ్యాలో ... [1]మంగళ హారతులు ఉయ్యాలో
25. [2]చుక్క ఇంటిపైన ఉయ్యాలో ... చక్కగా నిల్చెను ఉయ్యాలో
26. తండ్రికి స్తోత్రములు ఉయ్యాలో... తనయునికి స్తోత్రములు ఉయ్యాలో

## 23. క్రిస్మస్

1. దేవదూత క్రిస్మసు ..... దూత సేన క్రిస్మసు
గొల్లవారి క్రిస్మసు ..... తూర్పుజ్ఞాని క్రిస్మసు
2. చిన్న వారి క్రిస్మసు ..... పెద్ద వారి క్రిస్మసు
పేద వారి క్రిస్మసు ..... గొప్ప వారి క్రిస్మసు
3. పల్లె యందు క్రిస్మసు ..... పట్న మందు క్రిస్మసు
దేశమంత క్రిస్మసు .....లోకమంత క్రిస్మసు
4. క్రిస్మసన్న పండుగ ..... చేసికొన్న మెండుగ
మానవాత్మ నిండుగ ..... చేయకున్న దండుగ
5. క్రీస్తు దేవదానము ..... దేవ వాక్య ధ్యానము
క్రీస్తు శిష్యగానము ..... వీనికాత్మ స్థానము
6. కన్నవారి క్రిస్మసు ..... విన్న వారి క్రిస్మసు
క్రైస్తవాళి క్రిస్మసు ..... ఎల్లవారి క్రిస్మసు
7. పాప లోకమందున ..... క్రీస్తు పుట్టినందున
పాపికెంతో మోక్షము .....ఈ సువార్త సాక్ష్యము
8. క్రీస్తే సర్వభూపతి ..... నమ్మువారి [3]సద్గతి
మేము చెప్పు సంగతి ..... నమ్మకున్న [4]దుర్గతి

## 24. దైవ బాలుడు

రా: హిందుస్థాని తోడి తా: దేశాది

యేసు బాలుడ - యేసు బాలుడ - ఎంతయు వందనం = ఓ [5]భాసుర
దేవ కుమార - భక్తి వందనం ॥యేసు॥

---

1. గొప్పదైన ఆనందంతో. 2. నక్షత్రం. 3. మోక్షం. 4. నరకము. 5. ప్రకాశించు.

1. పశుల తొట్టిలోనే యప్పుడు – పండినావు = ఇపుడు – [1]వసుధ భక్తులందరిలోను – [2]వాసము జేతువు ॥యేసు॥

2. యూదులలోనే యావేళ – [3]ఉద్భవించితివి = ఇపుడు–యూదాది సకల జనులలో – ఉద్భవింతువు ॥యేసు॥

## 25. లాలి పాట

లాలి లాలి – లాలమ్మ లాలీ – లాలి శ్రీ మరియమ్మ పుత్ర – నీకే లాలి ॥లాలి॥

1. బెత్లెహేము పురవా – స్తవ్య లాలి = భూలోక [4]వాస్తవ్యులు చేయు – స్తుతు లివిగో లాలి ॥లాలి॥

2 పశుల తొట్టె నీకు – [5]పాన్పాయెను లాలి = ఇపుడు పాపులమైన మా – హృదయములలో పవళించుము లాలి ॥లాలి॥

3. పొత్తి వస్త్రములే నీకు – [6]పొదుపాయెను లాలి= మాకు మహిమ వస్త్రము –లియ్యను నీవు మహిలో పుట్టితివా ॥లాలి॥

4. పశుల పాకే నీకు – వసతి గృహమాయె = మాకు [7]మహిమ సౌధము – లియ్యను నీవు మనుష్యుడ వైతివా ॥లాలి॥

5. తండ్రి కుమార పరిశు – ద్ధాత్మల కే స్తోత్రం = ఈ నర లోకమునకు [8]వేం చేసిన శ్రీ – బాలునకే స్తోత్రం ॥లాలి॥

## 26. ప్రజాపతి కీర్తన

యేసు రాజు యేసే రాజు యేసురాజు – [9]ఈసా ప్రజాపతి క్రీస్తే రాజు ॥యేసు॥

1. రాక రాక వచ్చినాడు యేసు రాజు–రాక రాక వచ్చినాడు క్రీస్తురాజు ॥యేసు॥

2. లేక లేక కల్గినాడు యేసు రాజు – లోకమునకు కల్గినాడు క్రీస్తు రాజు ॥యేసు॥

---

1. భూమి. 2. నివసించుట. 3. జనియించితివి, పుట్టితివి. 4. నివసించువారు. 5. పడక. 6. కరువాయెను. 7. పరలోక నివాసములు. 8. విచ్చేసిన, వచ్చిన. 9. ఇశ్రాయేలీయుల ప్రజలకు రాజు.

3. గొల్లలకు కాన్పించె యేసురాజు – [1]ఎల్లరకు కాన్పించె క్రీస్తు రాజు ||యేసు||

4. జ్ఞానులకు కాన్పించె యేసు రాజు – అజ్ఞానులకు కాన్పించె క్రీస్తురాజు ||యేసు||

5. గగనమందు ఘనతనొందె యేసురాజు – జగతియందు ఘనత నొందె క్రీస్తురాజు ||యేసు||

6. గౌతముని ప్రవచనము యేసే రాజు – [2]భూతలమున గురువు రాజు క్రీస్తే రాజు ||యేసు||

7. మొదట [3]యెహోదీయులకు యేసే రాజు – [4]పిదప మనకందరకు క్రీస్తే రాజు ||యేసు||

8. హల్లెలూయ హల్లెలూయ యేసే రాజు –హల్లెలూయ హల్లెలూయ క్రీస్తే రాజు ||యేసు||

## 27. హల్లెలూయ

హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ – హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ||హల్లెలూయ||

1. హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ మా – ప్రభు వచ్చియున్నాడు హల్లెలూయ ||హల్లెలూయ||

2. హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ మా – ప్రభు విక్కడున్నాడు హల్లెలూయ ||హల్లెలూయ||

3. హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ మా – ప్రభువు వచ్చు చున్నాడు హల్లెలూయ ||హల్లెలూయ||

4. హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ మా – కెప్పుడును క్రిస్మస్సే హల్లెలూయ ||హల్లెలూయ||

---

**1. అందరకు. 2. భూమి మీద. 3. యూదులు. 4. తర్వాత.**

5. హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ మాకు - త్వరలోనే [1]రేప్చర్ హల్లెలూయ ॥హల్లెలూయ॥

## 28. క్రీస్తు ప్రభుని చరిత్ర

రా: బిలహరి తా: ఆది

యేసుక్రీస్తు వారి కథ వినుడి - దేశీయులారా - యేసుక్రీస్తు వారి కథ వినుడి = [2]దోసకారులన్ రక్షింప - దోసము లంటని రీతిగనె - దాసుని రూపంబుతో మన-ధరణిలో వెలసిన దేవుండౌ ॥యేసు॥

1. రోగులన్ కొందరిని జూచి-బాగుచేయనని యనలేదు-రోగముల [3]తీరది పరికించి - బాగుచేయ లేనన లేదు - రోగముల నివారణకైన- [4]యోగముల్ తాజెప్పలేదు = యోగ యోగుల మించు [5]వైద్య - యోగి తానని ఋజువు గొన్న ॥యేసు॥
2. పాపులను నిందించి యే విధ - శాప వాక్కుల్ పల్కలేదు - పాపులకు గతి లేదని చెప్పి - [6]పారద్రోలి వేయలేదు - కోపపడుచు పాపులను రా -కూడదని [7]వచియింపలేదు = పాపములు [8]పరిహారము చేసి - పరమ దేవుడు తానని తెల్పిన ॥యేసు॥
3. నరులకు దేవుడు తండ్రియను - వరుస [9]బైలు పరచినాడు - పొరుగు వారు సోదరులన్న - మరొక వరుస తేల్చినాడు - మరియు దేవున్ పొరుగు వారిన్ - సరిగ ప్రేమించు మన్నాడు = కొరత లేకుండ సర్వాజ్ఞల్ - నెరవేర్చి మాదిరి జూపిన ॥యేసు॥
4. వాక్కు విన వచ్చిన వారలకు - వాక్యాహారమున్ తినిపించె - ఆకలితో నున్న ఆ - యైదు వేలన్ గనికరించె - [10]మూకకు వండని రొట్టెలను -బుట్టించి తృప్తిగా వడ్డించె = లోకమంతకు పోషకుడు తా - నే కదాయని మెప్పు గాంచిన ॥యేసు॥
5. [11]దురితములను [12]తత్ఫలములను - దుష్టుడౌ సైతానును గెల్చె- [13]తరుణ మందు మృతులన్ లేపె - దయ్యములను దరిమి వైచె - నరుల భారమున్ వహియించి - మరణమొంది తిరిగి లేచె = తిరుగ వచ్చెద నంచు మోక్ష - పురము వెళ్ళి గూర్చున్న ॥యేసు॥

---

1. మేఘములో కొనిపోబడుట. 2. దోషములు చేసినవారు. 3. పద్ధతి. 4. ఉపాయములు. 5. పరమ వైద్యుడు (యేసు). 6. వెలి (వదిలి). 7. మాట్లాడలేదు. 8. సమాన విలువ చెల్లించు. 9. ప్రత్యక్ష. 10. జనసమూహమునకు. 11. పాపములను. 12. తద్వారా వచ్చు ఫలితములను. 13. అవకాశమందు, సమయమందు.

6. పాపులకు రోగులకు బీద – వారికి దేవుండు యేసే – ఆపదలన్నిటిలో నిత్య – [1]మద్దు పడు మిత్రుండు క్రీస్తే – పాపమున పడకుండ గా – పాడెడు [2]శిల యేసుక్రీస్తే = పాపులాశ్రయించిన యెడల – పరలోకమునకు [3]గొంపోవు ॥యేసు॥

7. మరల యూదుల్ దేశమునకు – మళ్ళుచున్నా రిదియొక గుర్తు – పరుగు లెత్తుచున్నవి కారుల్ – బస్సులు ఇది మరియొక గుర్తు – కరువులు మత వాదాలు భూ – కంపముల్ యుద్ధాలొక గుర్తు = గురుతులై పోయినవి గనుక–త్వరగ వచ్చుచున్న శ్రీ ॥యేసు॥

## 29. రక్షకుని చరిత్ర

రా: జంఝాటి తా: తిశ్రచాపు

రక్షకా నా వందనాలు – శ్రీ రక్షకా నా వందనాలు

1. ధరకు రాక ముందె భక్త – వరుల [4]కెరుక యైనావు (మీకా 5:2) ॥రక్షకా॥
2. ముందు జరుగు నీ చరిత్ర – ముందే వ్రాసి పెట్టినావు (జకర్యా 9:9) ॥రక్షకా॥
3. జరిగినపుడు చూచి ప్రవ – చనము ప్రజలు నమ్మినారు (మత్త 12:16–21) ॥రక్షకా॥
4. నా నిమిత్తమై నీవు – నరుడవై పుట్టినావు (లూకా 2:11) ॥రక్షకా॥
5. మొట్ట మొదట సైతాను– [5]మూల మూడ గొట్టినావు (మత్తయి 4:10) ॥రక్షకా॥
6. పాపములు పాపముల – ఫలితములు గెలిచినావు (1పేతురు 2:24) ॥రక్షకా॥

---

**1. కాపాడు. 2. బండ (యేసు). 3. కొనిపోవును. 4. బయలు పడినావు. 5. వేరుతో సహ తొలగించబడుట, వేరుతో సహ పెరికి వేయుట.**

7. నీవె దిక్కు [1]నరులకంచు – నీతిబోధ చేసినావు
(యోహాను 14:6) ||రక్షకా||

8. చిక్కు ప్రశ్న [2]లాలకించి – చిక్కులు విడ దీసినావు
(మత్తయి 22:21) ||రక్షకా||

9. ఆకలి గల వారలకు – అప్పముల్ కావించినావు
(యోహాను 6:11) ||రక్షకా||

10. ఆపదలో నున్నవారి ఆపద తప్పించినావు
(మత్తయి 8:26) ||రక్షకా||

11. జబ్బు చేత బాధనొందు – జనుని జూడ జాలి నీకు
(మత్తయి 9:36) ||రక్షకా||

12. రోగులను [3]ప్రభావముచే – బాగు చేసి పంపినావు
(మార్కు 5:30) ||రక్షకా||

13. మందు వాడకుండ జబ్బు – మాన్పివేయ గలవు తండ్రి
(మార్కు 2:12) ||రక్షకా||

14. వచ్చిన వారందరికి – స్వస్థత దయ చేయుదువు
(లూకా 4:40) ||రక్షకా||

15. అప్పుడును ఇప్పుడును – ఎప్పుడును వైద్యుడవు
(హెబ్రీ 13:8) ||రక్షకా||

16. నమ్మలేని వారడిగిన – నమ్మిక గలిగింప గలవు
(మార్కు 9:24) ||రక్షకా||

17. నమ్మ గలుగు వారి జబ్బు – నయము చేసి పంపగలవు
(మత్తయి 9:29) ||రక్షకా||

18. రోగిలోని దయ్యములను – [4]సాగదరిమి వేసినావు
(మత్తయి 17:18) ||రక్షకా||

---

**1. నరులకు అని. 2. విని. 3. శక్తి. 4. వెళ్లగొట్టి.**

19. దయ్యము పట్టిన వారి – దయ్యమును దరిమినావు
(మార్కు 5:13) ॥రక్షకా॥

20. బ్రతుకు [1]చాలించుకొన్న – మృతులను బ్రతికించినావు
(లూకా 7:15) ॥రక్షకా॥

21. పాపులు సుంకరులు ఉన్న – పంక్తిలో భుజియించినావు
(లూకా 15:2) ॥రక్షకా॥

22. మరల నీవు రాక ముందు – గురుతు లుండునన్నావు
(మత్తయి 24 అ) ॥రక్షకా॥

23. చంపుచున్న శత్రువులను – చంపక క్షమియించినావు
(లూకా 23:34) ॥రక్షకా॥

24. రాక వెన్క అధికమైన – శ్రమలు వచ్చునన్నావు
(మత్తయి 24:21) ॥రక్షకా॥

25. క్రూరులు చంపంగ నా – కొరకు మరణ మొందినావు
(1 థెస్స 5:10) ॥రక్షకా॥

26. పాపములు పరిహరించు – ప్రాణ రక్త మిచ్చినావు
(యోహాను 19:34, మత్తయి 27:50) ॥రక్షకా॥

27. పాప భారమెల్ల మోసి – బరువు దించి వేసినావు
(యెషయా 53:5) ॥రక్షకా॥

28. వ్యాధి భారమెల్ల మోసి – వ్యాధి దించి వేసినావు
(యెషయా 53:4) ॥రక్షకా॥

29. శిక్ష భారమెల్ల మోసి – శిక్ష దించి వేసినావు
(యెషయా 53:5) ॥రక్షకా॥

30. మరణ మొంది మరణ భీతి – మరలకుండ జేసినావు
(హెబ్రీ 2:14) ॥రక్షకా॥

---

**1. ముగించుకున్న.**

31. మరణమున్ జయించి లేచి - తిరిగి బోధ జేసినావు
(అపొ 1:3) ॥రక్షకా॥

32. నిత్యము నా యొద్ద నుండ - నిర్ణయించు కొన్నావు
(మత్తయి 28:20) ॥రక్షకా॥

33. సృష్టికి బోధించుడని - శిష్యులకు చెప్పినావు
(మార్కు 16:15) ॥రక్షకా॥

34. నమ్మి [1]స్నానమొంద రక్ష - ఐంబు కల్గు నన్నావు
(మార్కు 16:16) ॥రక్షకా॥

35. దీవించి శిష్యులను - దేవలోక [2]మేగినావు
(లూకా 24:51) ॥రక్షకా॥

36. నరకము తప్పించి మోక్ష - పురము సిద్ధపరచినావు
(యోహాను 14:3, ప్రకటన 20:14) ॥రక్షకా॥

37. మహిమ గల బ్రతుకునకు - మాదిరిగా నడిచినావు
(యోహాను 8:54, 1 పేతురు 2:21) ॥రక్షకా॥

38. దేవుడవని నీ చరిత్ర - లో వివరము చూపినావు
(యోహాను 20:28, రోమా 9:5) ॥రక్షకా॥

39. త్వరగ వచ్చి సభను మోక్ష - పురము [3]కొంచు పోయెదవు
(యోహాను 14:3) ॥రక్షకా॥

40. నేను చేయలేని వన్ని - నీవే చేసి పెట్టినావు
(యెషయా 53:11) ॥రక్షకా॥

41. యేసుక్రీస్తు ప్రభువ నిన్ను - యేమని స్తుతింప గలను
(1 తిమోతి 1:15) ॥రక్షకా॥

42. బైబిలులో నిన్ను నీవు - బయలు పర్చుకొన్నావు
(లూకా 24:44) ॥రక్షకా॥

---

**1. బాప్తిస్మము తీసికోవడం. 2. వెళ్ళినావు. 3. తీసికొని.**

43. భూమి చుట్టు సంచరించు - బోధకులను పంపినావు
(అపొ 1:8) ॥రక్షకా॥

44. సర్వ దేశాల యందు - సంఘము స్థాపించినావు
(అపొ 8:1) ॥రక్షకా॥

45. అందరకు తీర్పు రాక - ముందే బోధ చేసెదవు
(మత్తయి 24:14 ప్రకటన 20:12) ॥రక్షకా॥

46. పెండ్లి విందు నందు వధువు - [1]పీఠము నీ చెంత నుండు
(ప్రకటన 21:2) ॥రక్షకా॥

47. ఏడేండ్ల శ్రమల యందు - ఎందరినో త్రిప్పెదవు
(ప్రకటన 11:13) ॥రక్షకా॥

48. హర్మగెద్దోను యుద్ధ - మందు [2]ధ్వజము నెత్తెదవు
(ప్రకటన 16:15; 19:19) ॥రక్షకా॥

49. నాయకులను వేసెదవు - నరకమందు [3]తత్‌క్షణంబె
(ప్రకటన 19:20) ॥రక్షకా॥

50. సాతానును చెర - సాలలో వేసెదవు
(ప్రకటన 20:2-3) ॥రక్షకా॥

51. వసుధ మీద వెయ్యి సం - వత్సరంబు లేలెదవు
(ప్రకటన 20:4) ॥రక్షకా॥

52. కోట్ల కొలది ప్రజలను సమ - కూర్చి రక్షించెదవు
(ప్రకటన 20:12) ॥రక్షకా॥

53. వెయ్యి యేండ్లు నీ సువార్త - వినని వారి కుందు తీర్పు
(ప్రకటన 20:4) ॥రక్షకా॥

54. పడవేతువు సైతానున్ - కడకు అగ్ని గుండ మందు
(ప్రకటన 20:10) ॥రక్షకా॥

---

**1. సింహాసనము. 2. జెండా. 3. వెంటనే.**

55. కడవరి తీర్పుండు అంత్య – కాలమందు మృతుల కెల్ల
(ప్రకటన 20:13) ॥రక్షకా॥

56. నీకును నీ సంఘమునకు – నిత్యమును జయము జయము
(ప్రకటన 22:5) ॥రక్షకా॥

## 30. యేసు ప్రభువు చేసిన బోధ

రా: కళ్యాణి తా: తిశ్రచాపు

యేసు నామ మెంతో మధురం–మధురం మధురం మధురం ॥యేసు॥

1. దీన జనులు భాగ్యవంతుల్ – [1]దివి రాజ్యంబు వారిదన్న
(మత్తయి 5:3) ॥యేసు॥

2. సాత్వికులగు జనులు భూమిని – స్వతంత్రించు కొందురన్న
(మత్తయి 5:5) ॥యేసు॥

3. కనికరించు వారు ధన్యుల్ – కనికరంబు పొందెదరన్న
(మత్తయి 5:7) ॥యేసు॥

4. శుద్ధ హృదయులు ధన్యుల్ దేవుని – చూతురని బహిరంగపరచిన
(మత్తయి 5:8) ॥యేసు॥

5. శాంతికరులు ధన్యుల్ వారు – స్వామి సుతులై యుందురన్న
(మత్తయి 5:9) ॥యేసు॥

6. నా కొరకు హింసలను బొందు – మీకు దివి గొప్ప ఫలమని యన్న
(మత్తయి 5:12) ॥యేసు॥

7. మీ సత్ క్రియలు చూచి ప్రజలు – [2]మింటి తండ్రిన్ మెచ్చెదరన్న
(మత్తయి 5:16) ॥యేసు॥

8. నేను ధర్మ శాస్త్రమునకు – నెరవేర్పై యున్నానని యన్న
(మత్తయి 5:17) ॥యేసు॥

9. నేను [3]భవిష్యద్వాక్యములకు – నెరవేర్పై యున్నానని యన్న
(మత్తయి 5:17) ॥యేసు॥

---

**1. పరలోకము. 2. ఆకాశం (పరలోకం). 3. జరుగబోవు సంగతులకు.**

10. అన్యాయముగా కోపపడిన – హత్య కార్యమని వచించిన
(మత్తయి 5:22) ॥యేసు॥

11. ద్రోహివని నీ సోదరునన్న – ద్రోహివి నీవౌదువన్న
(మత్తయి 5:22) ॥యేసు॥

12. పాప క్రియలు లేకపోయిన – చూపె పాపమని బోధించిన
(మత్తయి 5:28) ॥యేసు॥

13. మీరు పరుల వల్ల కోరు – మేలు వారికి చేయుడన్న
(మత్తయి 7:12) ॥యేసు॥

14. అన్న పానాదుల విషయం – బైన చింత కూడదన్న
(మత్తయి 6:25) ॥యేసు॥

15. మొదట [1]దివి రాజ్యంబు వెదికిన – పిదప నన్నియు దొరుకునన్న
(మత్తయి 6:33) ॥యేసు॥

16. మొదట దేవనీతి వెదకిన – పిదప నన్నియు దొరుకునన్న
(మత్తయి 6:33) ॥యేసు॥

17. తీర్పు తీర్చరాదు అపుడు – తీర్పు నీకు రాదని యన్న
(మత్తయి 7:1) ॥యేసు॥

18. నా యొద్దకున్ రండి యనుచు – ఆయాస పడు వారి నన్న
(మత్తయి 11:28) ॥యేసు॥

19. మీ శత్రువులను ప్రేమించండి – మేలు చేయుచు నుండుడన్న
(లూకా 6:35) ॥యేసు॥

20. నిన్ను వలె నీ పొరుగువానిన్ – [2]నెనరుతోనే చూడు మన్న
(లూకా 10:27) ॥యేసు॥

21. దేవుడు మీ తండ్రి యనెడి – దివ్య బంధుత్వంబు దెల్పిన
(లూకా 11:13) ॥యేసు॥

---

**1.** పరలోకం. **2.** ప్రేమతోనే.

22. నరులు మీ సహోదరులను - వరుస బైలు పరచి యున్న
(యోహాను 10:16) ॥యేసు॥

23. రోగులకు గల వ్యాధుల్ మీరు - బాగు చేయవలె నని యన్న
(మత్తయి 10:8) ॥యేసు॥

24. ఉచితముగా పొందితిరి గనుక - ఉచితముగానే ఇయ్యుడన్న
(మత్తయి 10:8) ॥యేసు॥

25. ఏమి యడిగిన చేతునని - హిత వాక్యంబు పలికి యున్న
(యోహాను 14:14) ॥యేసు॥

26. తలుపు వేసి దైవ ప్రార్థన - [1]సల్పిన ప్రతి ఫలమని యన్న
(మత్తయి 6:6) ॥యేసు॥

27. ప్రార్థనమున వ్యర్థమైన - పలుకు [2]వల్ల పడదని యన్న
(మత్తయి 6:7) ॥యేసు॥

28. గలిగియున్న విశ్వాసంబు - వలన నీకు కలుగునన్న
(మత్తయి 9:29) ॥యేసు॥

29. కార్యసిద్ధికి ముందే నమ్మిన - కార్యసిద్ధి యౌనని యన్న
(మార్కు 11:24) ॥యేసు॥

30. పరుల [3]కెరుక పరుపగల [4]ఉప - వాసము చేయ రాదని యన్న
(మత్తయి 6:16) ॥యేసు॥

31. నా కుమారా! ధైర్య మొందుము - నీకు పాప క్షమయని యన్న
(మత్తయి 9:2) ॥యేసు॥

32. నిన్ను శిక్షింపను పొమ్ము మరల - నేరమున పడరాదని యన్న
(యోహాను 8:11) ॥యేసు॥

33. నశియించిన రక్షించుటకు - నర లోకమునకు వచ్చితి నన్న
(లూకా 19:10) ॥యేసు॥

---

**1. చేసిన. 2. వీలుకాదని, కుదరని. 3. తెలియుట. 4. దగ్గరగా నివసించుట.**

34. కుడి చేతితో చేయు ధర్మము - యెడమ చేతికి తెలియ రాదన్న
(మత్తయి 6:3) ||యేసు||

35. తక్కువ చందాను చూచి - ఎక్కువే యని మెచ్చు కొన్న
(లూకా 21:3) ||యేసు||

36. ఎక్కువ చందాను చూచి - తక్కువగనే యెంచి యున్న
(లూకా 21:4) ||యేసు||

37. లోకమందు మీకు శ్రమలు - లోకమును జయించితి నన్న
(యోహాను 16:33) ||యేసు||

38. నేనే పునరుత్థానమై యు - న్నానని ధైర్యంబు చెప్పిన
(యోహాను 11:25) ||యేసు||

39. నన్ను నమ్మి వాడు మృతుడై - నప్పటికిని బ్రతుకు నన్న
(యోహాను 11:25) ||యేసు||

40. బ్రతికి నన్ను నమ్మి వాడు - ఎప్పటికిని మృతి పొందడన్న
(యోహాను 11:26) ||యేసు||

41. ఒక్కచోటనే నేను మీరు - ఉందుమని ప్రవచించి యున్న
(యోహాను 14:3) ||యేసు||

42. మరల వచ్చి మిమ్ము మోక్ష - పురము [1]కొంచు పోదు నన్న
(యోహాను 14:3) ||యేసు||

43. నేనే మార్గము నేనే సత్యము - నేనే జీవ మని విన్పించిన
(యోహాను 14:6) ||యేసు||

44. నన్ను జూచిన దేవుని జూచి - నట్లే యనుచు వెల్లడించిన
(యోహాను 14:9) ||యేసు||

45. నా క్రియలకు మించు క్రియలు - నా విశ్వాసులు చేతురన్న
(యోహాను 14:12) ||యేసు||

---

1. తీసికొని.

Bible Mission HQ Guntur

46. పరిశుద్ధాత్మ మీయందు ని - వాసము చేయ పంపెదనన్న
(యోహాను 14:16) ॥యేసు॥

47. మీరు నాలో నేను మీలో - [1]మిళితమై నివసింతు మన్న
(యోహాను 14:20) ॥యేసు॥

48. నాకు వేరై మీరు ఏమియు - నడుప లేరని [2]నిరుకు చెప్పిన
(యోహాను 15:5) ॥యేసు॥

49. సర్వ సృష్టికి నా సువార్త - చాటు డంచు [3]నాన తిచ్చిన
(మార్కు 16:15) ॥యేసు॥

50. పరిశుద్ధాత్మ వచ్చు వరకు - ప్రకటనకు పోరాదని యన్న
(లూకా 24:49 అపో 1:4) ॥యేసు॥

51. యేసు వలెనె పల్కు వారు - ఎవరు లేరని పేరొందిన
(యోహాను 7:46) ॥యేసు॥

## 31. సిలువ ధ్యానము

రా: బిలహరి తా: తిశ్రగతి

పాప మెరుగనట్టి ప్రభుని బాధపెట్టిరి = శాప వాక్యములను బల్కి - శ్రమలు బెట్టిరి ॥పాప॥

1. [4]దరికి వచ్చు వారి జూచి - దాగ డాయెను = [5]వెరువకుండ వెళ్ళి తన్ను - [6]వెల్లడించెను ॥పాప॥

2. నిరపరాధి యైన తండ్రిని - నిలువ బెట్టిరి = [7]దొర తనము వారి యెదుట [8]పరిహసించిరి ॥పాప॥

3. తిట్టినను మరల వారిని - తిట్టడాయెను = కొట్టినను మరల వారిని - కొట్ట డాయెను ॥పాప॥

4. తన్ను జంపు జనుల యెడల - దయను జూపెను = [9]చెన్నుగ దొంగను రక్షింప - చేయి చాపెను ॥పాప॥

---

**1. కలిసిమెలిసి. 2. మార్గము. 3. ఆజ్ఞ యిచ్చిన. 4. దగ్గరకు. 5. భయపడకుండా. 6. బోధించెను. 7. దర్జా. 8. అవమానించిరి. 9. ప్రేమతో.**

5. కాలువలుగా రక్త మెల్ల - గారుచుండెను = పాలకుండౌ యేసు జాలి - [1]బారుచుండెను ॥పాప॥

## 32. సిలువ స్మరణ

యేసు క్రీస్తుని సిలువ - ఎపుడు ధ్యానము చేయు - మాశతోను సోదరా = మన [2]దోసంబు నెడబాపు - ఈ సంతాప మరణ వ్యాసంబుచే సోదరా ॥యేసు॥

1. ధీరుండై దీనుండై - [3]ధారుణ్య పాప భారంబు మోసెను సోదరా = తన్ను జేరిన వారిని - పారదోలనని - ఎవరు బల్కిరి సోదరా ॥యేసు॥
2. ఎండచే గాయములు - మండుచు నుండెను -నిండు వేదన సోదరా = గుండె - నుండి నీరు కారు - చుండె దు:ఖించుచు - నుండు వేళను సోదరా ॥యేసు॥
3. ఒళ్ళంత రక్తము - ముళ్ళ కిరీటము - తలపై బెట్టిరి సోదరా = ఒకడు - బళ్ళెంబుతో బొడవ - నీళ్ళు రక్తము గారె - [4]చిల్లు లాయెను సోదరా ॥యేసు॥
4. [5]కటకటా పాప సం -కటము బాపుట కింత-ఎటులోర్చితివి సోదరా = ఎంతో - కఠిన హృదయంబైన - అటు జూచి [6]తరచినా - కరిగి పోవును సోదరా ॥యేసు॥
5. [7]పంచ గాయములు నే- నెంచి తలంచ నా-[8]వంచన యిది సోదరా = నన్ను - వంచించు సైతాను - వల నుండి గావ తా - నెంచి బొందెను సోదరా ॥యేసు॥
6. మరణమైనప్పుడు - ధరణి వణికెను గుడి - తెర చినిగెను సోదరా = ఊరు - [9]గిరులు బండలు బద్ద - లాయె సమాధులు తెరువ బడెను సోదరా ॥యేసు॥

---

**1. కనపరచుచుండెను. 2. పాపము. 3. ధరణి. 4. రంధ్రము. 5. అయ్యయ్యో. 6. వెతికినా. 7. ఐదు గాయములు. 8. మోసం. 9. కొండలు.**

## 33. సిలువ

రా: పంతువరాళి తా: ఆట

ఎంత [1]గొప్ప బొబ్బ పుట్టెను – దానితో రక్షణ – యంతయును సమాప్త మాయెను = ఎంత గొప్ప బొబ్బ పుట్టెను – యేసునకు [2]గల్వరి మెట్టను – [3]సంతసముతో సిల్వగొట్టగ – [4]సూర్యుండంధకార మాయెను ॥ఎంత॥

1. [5]గలిబిలి గలిగె నొకప్పుడు – శిన్యారు [6]బాబెలు కట్టడమును కట్టు నప్పుడు = పలుకు భాషయు నొక్కటైనను – పలు విధములగు భాష లాయెను – నలు [7]దెసలకును జనులు పోయిరి – కలువరి పై కలుసు కొనిరి ॥ఎంత॥

2. పావనుండగు ప్రభువు మన కొరకై – యా సిలువ మీద చావు నొందెడు సమయ మందున = దేవుడా నా దేవుడా న – న్నేల చెయి విడిచి తివియని [8]యా – రావముగ మొర బెట్టెను యె – హోవ యను దన తండ్రి తోను ॥ఎంత॥

3. అందు [9]దిమిరము కమ్మ గడియయ్యె – నా నీతి సూర్యుని నంత చుట్టెను బంధకంబులు = నింద వాయువు లెన్నో వీచెను – అందు యేసుని [10]యావరించెను – పందెముగ నొక కాటు వేసెను – పాత [11]సర్పము ప్రభువు యేసును ॥ఎంత॥

4. [12]సొంతమాయె నటంచు బలుకుచు – ఆ రక్షకుడు తన స్వంత విలువగు ప్రాణమును వీడెన్ = ఇంతలో నొక భటుడు తనదగు –ఈటెతో ప్రభు ప్రక్క బొడువగ – చెంత చేరెడి పాపులను ర – క్షించు రక్తపు ధార గారెను ॥ఎంత॥

## 34. యేసు ప్రభుని సిలువ శ్రమలు

(చాయ : ఐదు గాయము లొందినావా)

రా: ముఖారి తా: ఆట

మూడు సిలువలు మోసితివా – నాకై మూడు – సిలువలు మోసితివా=
మూడు సిలువలు మోసి – మూటి వలన గలుగు–కీడు సహించితివా=
ఆ – కీడును నీ కాళ్ళ– క్రింద వేసి త్రొక్కి– ఓడించి లేచితివా ॥మూడు॥

---

1. పెద్దకేక. 2. గొల్గాతా కొండ. 3. సంతోషము. 4. సూర్యుడు చీకటియాయెను. 5. గందరగోళం. 6. తారుమారు. 7. దిక్కులకును. 8. గొప్ప ధ్వనితో. 9. చీకటి. 10. కమ్ముకొనెను. 11. పాము, సాతాను. 12. సమాప్తమైనది.

1. లోక పాపములను–ఏకంబుగా నీ–పైకి వేసి కొంటివా = నీకు – ఆ కాడి పెద్దదై–అధిక భారంబాయె–అది మొదటి సిలువాయెనా ॥మూడు॥
2. లేని నేరములు నీ – పైన దుష్టులు వేయగాను క్షమించితివా = నీకు – ఈ నేరములు గూడ – యెంతో భారంబాయె – ఇది రెండవ సిలువాయెనా ॥మూడు॥
3. [1]కలుషాత్ములు కఱ్ఱ –సిలువ నీ పై మోప–అలసి పోయి యుంటివా = అట్లు – అలసి పోయిన మోయ – నని చెప్పకుంటివి – అది మూడవ సిలువాయెనా ॥మూడు॥
4. నా నేరములు యేసు – పైన వేసికొన్న – నీ [2]నెనరునకు స్తోత్రము = నీకు – నేను చూపు ప్రేమ – నీ ప్రాణార్పణ ప్రేమ – నిధి యెదుట ఏ మాత్రము ॥మూడు॥
5. నా ఋణము తీర్చిన – నా దేవా! నా ప్రభువా! – నీ ఋణము తీర్చ గలనా = నీవు – నా ఋషివై బోధించి – నా బదులు చనిపోయి – నావని మరువగలనా ॥మూడు॥

## 35. ప్రభువు సిలువ మీద పలికిన ఏడు మాటల ధ్యానము

(చాయ : ఈలాటిదా యేసు ప్రేమ)

రా: ఆనంద భైరవి తా: ఆట

ఏడు మాటలు పలికి నావా = ప్రభువా – ఏడు ముఖ్యాంశములు – ఎరుక పరచితివా ॥ఏడు॥

1. దేవుండవు కాని యెడల – నిన్ను తిట్టి చంపువారిన్ – క్షమియింప గలవా = జీవమై యుండని యెడల – నిన్ను చావు దెబ్బలు గొట్ట [3]సహియింప గలవా (లూకా 23:34) ॥ఏడు॥
2. రక్షణ కథ నడిపి నావా – ఒకరిన్ – రక్షించి పరదైసు – కొని పోయి నావా = శిక్షితునికి బోధింపకనే – శాంతి – లక్షణము చూపుచు – రక్షించి నావా (లూకా 23:43) ॥ఏడు॥

---

**1. పాపాత్ములు. 2. ప్రేమ కలిగిన. 3. భరింపగలవా.**

3. తల్లికి నొక సంరక్షకుని - యిచ్చి - [1]ఎల్లరకు మాదిరి - కనపరచి నావా = తల్లికి సృష్టికర్తవై - ప్రేమ - తనయుండవై గౌర - వించి యున్నావా (యోహాను 19:26) ॥ఏడు॥

4. నరుడవు కాకున్న యెడల - దేవా - నన్నేల విడిచితి - వని యడిగి నావా = నరుడవును దేవుండవును - గాన - నా పూర్ణ రక్షకుడ - వని [2]ఋజువై నావా (మార్కు 15:34) ॥ఏడు॥

5. ఎన్నిక జనుల ద్వేషంబు-నీకు - ఎండ యైనందున-దప్పి గొన్నావా = ఉన్న ఎండకును బాధకును-[3]జిహ్వ - [4]కూట లేనందున - దాహ మన్నావా (యోహాను19:28) ॥ఏడు॥

6. పాపుల రక్షణ కొరకు - చేయ - వలసిన పనులెల్ల - ముగియించి నావా = ఆ పగలు పగవారి పగలు - తుదకు - [5]అంతము కాగా స - మాప్త మన్నావా (యోహాను 19:30) ॥ఏడు॥

7. కనుక నీ యాత్మన్ మరణమున - నీదు - [6]జనకుని చేతుల - కప్పగించితివా = జనులందరును యీ పద్ధతినే - కడను అనుసరించు నట్లు - అట్లు చేసితివా (లూకా 23:46) ॥ఏడు॥

## 36. ఈస్టరు

రా: నవరోజు తా: తిశ్రగతి

రండు విశ్వాసులారా - రండు విజయము సూచించు - చుండెడు సంతోషంబును గల్గి - [7]మెండుగ నెత్తుడి రాగముల్ = నిండౌ [8]హర్షము మనకు - నియమించె దేవుడు - విజయం, విజయం, విజయం, విజయం, విజయం ॥విజయం॥

1. [9]నేటి దివస మన్ని యాత్మలకును - నీటగు వసంత ఋతు వగును - వాటముగ చెరసాలను గెలిచె-వరుసగ [10]మున్నాళ్ నిద్రించి = సూటిగా లేచెన్ - యేసు సూర్యుని వలెన్ ॥విజయం॥

---

**1.** అందరకు. **2.** ఆనవాలు, గుర్తు. **3.** నాలుక. **4.** ఎండిపోవుట వలన. **5.** పూర్తియగుట. **6.** తండ్రి. **7.** ఎక్కువగా. **8.** సంతోషము. **9.** ఈ రోజు. **10.** మూడు రోజులు.

2. కన్ను కన్ను కానని చీకటి – కాలము క్రీస్తుని కాంతిచే – ఇన్నాళ్ళకు శీఘ్రముగా బోవు – చున్నది శ్రీ యేసుని = [1]కెన్నాళ్ళ కాగని – మన సన్నుతుల్ భువిన్ ॥విజయం॥

3. బలమగు మరణ ద్వార బంధ – ములు నిన్ బట్టక పోయెను –వెలుతురు లేని సమాధి గుమ్మ – ములు నిన్నాపక పోయెను = గెలువ వాయెను – [2]కావలియు [3]ముద్రయు ॥విజయం॥

4. [4]పన్నిద్దరి లోపల నీ వేళ – [5]సన్నుతముగ నీవు నిలిచి – యున్నావు మానవుల తెలివి – కెన్నడైన నందని = [6]ఔన్నత్య శాంతిని – అనుగ్రహింతువు ॥విజయం॥

## 37. ఈస్టరు

ఏమాయెను! ఏమాయెను! అపవాది యత్నాలు ఏమాయెను! ॥ ఏమా ॥

1. [7]మొదటి తల్లిని జూచి – మోస వాక్యంబులు
[8]వెదజల్లి దైవాజ్ఞ – విడుచునట్లు జేయ
పిదప వచ్చినవారు – [9]పెరుగంగ పాపాలు
ఎదిగి ఎన్నెన్నియో – విధములై వ్యాపింప
వదలించుటకు దైవ – వ్యక్తియైన యేసు
[10]పథమై రాగ మోక్ష – పథమును తప్పించి
తుదకు పాపములోకి – త్రోయ జూచిన [11]దుష్ట=
[12]వధకుడు పన్నిన – వరుస ప్రయత్నాలు ॥ ఏమా ॥

2. పరమాత్ముని యాజ్ఞ – పాటింప నందున
మరణంబు కల్గునను – మాట ప్రకారంబు
నరుడు పొందు రెండు – మరణముల్ రానుండె
మరణంబు ముక్తికి – మార్గమై నందున
మరణంబు ఆనంద – కరమైన స్థితి యాయె

1. ఏ రోజు ఆగని. 2. కాపలా కాచేవారు. 3. రోమా ప్రభుత్వము యొక్క అధికారాన్ని ధృవపరచే నమూనా. 4. పన్నెండుగురు. 5. దగ్గరగా. 6. గొప్ప. 7. హవ్వను. 8. వ్యాపింపజేసి. 9. అధికంగా, ఎక్కువగా. 10. మార్గమై. 11. అపవాదియైన సాతాను. 12. వధించేవాడు, సంహరించేవాడు.

నరకమను రెండవ - మరణంబు తప్పింప
మరణ మొందను సిద్ధ - మైయున్న రక్షకుని =
మరణింప జేసిన - మానవుల యత్నాలు ॥ ఏమా ॥

3. తల మీదను హస్త - ముల యందును పాద
ముల యందును [1]పార్శ్వ - ముల యందును రక్త =
ములు గారిన గాయ - ములును వేదన బాధ ॥ ఏమా ॥

4. రాతి గోడలు నాలుగు - ప్రక్క లందుండగను
మూతగ బండయు - ముద్రయు వేయగను
దూత వచ్చి రాయి - దొర్లించి నప్పుడు=
మా తండ్రి క్రీస్తు స - మాధి [2]యావత్తును ॥ ఏమా ॥

5. చావనై యున్నను - లేవనై యున్నట్టు
ఆ [3]వంచకుడు చెప్పె - జీవించి యున్నప్పుడు
కావున శిష్యుల - క్కడి శవము నెత్తుకొని
పోవుదు రప్పుడు - మొదటి వంచన కంటె
ఈ [4]వంచనయె చెడ్డ - దై [5]వెల్లడగునని
ఈ విధముగా చెప్పి - [6]ఈర్ష్యపరులు రాత్రి =
కావలి పెట్టిన - [7]ఘాటు జాగ్రత్తలు ॥ ఏమా ॥

## 38. పెంతెకోస్తు

రా: ముఖారి (చాయ : చూడరే క్రీస్తుని) తా: త్రిపుట

పండుగ పెంతెకోస్తు పండుగ - విశ్వాసులారా - పండుగ ఈవేళ
గొప్ప పండుగ = పండుగ పరిశుద్ధాత్మ - భక్త జనముల హృదయములలో
నిండుగానే [8]కుమ్మరింపై - నిలిచి వాసము చేసి నట్టి ॥పండుగ॥

1. నూట యిరువది మంది యొక్క - చోట [9]నొక్కరై యుండి = కూటమున
ప్రార్థించు చుండ - కుమ్మరింపు గలిగినట్టి ॥పండుగ॥

---

1. ప్రక్కలో. 2. సమస్తము, అంతయు. 3. మోసగాడు, సాతాను. 4. మోసం. 5. తెలియపర్చబడుట. 6. అసూయ కలవారు. 7. గొప్ప. 8,9. పరిశుద్ధాత్మతో నిండినవారై.

2. నేడు నందరు నేకముగనే – కూడుకొని యది తలంచుకొని =వేడుకొన్న యెడల ఆత్మ – విరివిగానే వచ్చునట్టి ॥పండుగ॥

3. ఆపదలపై ఆపదలు ని – న్నావరించు కొనును గాని = [1]ఆపశక్యము గాని యుత్సా – హంబు మది వ్యాపించునట్టి ॥పండుగ॥

4. ఆత్మ కుమ్మరింపె పరిశు – ద్ధాత్మ బాప్తిస్మంబు పరిశు =ద్ధాత్మాభిషేకంబు – ఆత్మ నొందుట ఆత్మ పూర్ణత ॥పండుగ॥

5. జీవ బోధలు చేయ గొప్ప – జీవ గలుంగును వాక్య మందలి = భావములు ఒక ప్రక్క నుండి–ప్రజల కర్ధ మగుచు నుండు ॥పండుగ॥

6. కుమ్మరింపు కలుగగానే – [2]కుమ్మరములు కూలిపోవును = ముమ్మరముగా చిక్కులెన్నో – ముంచుకొని పై బడెడు గొప్ప ॥పండుగ॥

7. జనములన్నియు ఆత్మ స్నానము–దిన క్రమమున నొందు గాక =జనక కుమారాత్మలకును – ఘనత మహిమ మహిమ మహిమ ॥పండుగ॥

## 39. బైబిలు (దావీదు మొదటి కీర్తన)

రా: యదుకుల కాంభోజి (చాయ : ఇది యెహోవా) తా: ఆది

ధన్యుడు దేవ మానవుడు – ధన్యుడు – ధన్యుడు దైవజనుడు = ధరణి జనులందరి కన్న –అన్యులెంతటి వారైనా అతనికి సాటి రారు ॥ధన్యుడు॥

1. చెడుగుల యోచనలందు – నడువని వాడై పాపులు = అడుగు బెట్టు దారుల – యందు నిలువని యతడు ॥ధన్యుడు॥

2. పరిహసించు వ్యతిరేక – ప్రజలు [3]గుమిగా గూర్చుండు = [4]దరిని గూర్చుండ నట్టి – నరుడెవ్వడో యతడు ॥ధన్యుడు॥

3. మరియు దైవాజ్ఞలున్న – పరిశుద్ధ శాస్త్రము జూచి = మురియుచు [5]రే బగళ్ళు – [6]స్మరియించు చుండు నతడు ॥ధన్యుడు॥

4. [7]అత డేటి యోర మొలిచి – ఆకు వాడనిదై తగిన = ఋతువున గాయు చెట్టై – హెచ్చురిల్లును గాన ॥ధన్యుడు॥

---

**1. హద్దులులేనట్టి. 2. గొడవలు. 3. గుంపుగా. 4. స్థలమునందు. 5. దివారాత్రములు. 6. ధ్యానించు. 7. అతడు ఏటి ఒడ్డున.**

5. అతడు తలపెట్టి చేయ - యత్నించు నెల్ల పనులు = [1]సతతము సంపూర్ణముగ - సఫలమగు చుండును గాన ॥ధన్యుడు॥
6. ఆలా గుండకను దుష్టుల్ - గాలి కొట్టిన పొట్టున్ = బోలిన వారై చెదరి - పోదు [2]రంతర్ధా నంబై ॥ధన్యుడు॥
7. కాన దుష్టుల్ తీర్పు - లో నిల్వ నే లేరు = హీనుల్ నీతి పరుల - లో నాగనే లేరు ॥ధన్యుడు॥
8. పరమ దేవునికి నీతి - పరుల మార్గంబు తెలియు = దురితుల [3]పన్నాగములు - సరిగా కీడునకే నడుపు ॥ధన్యుడు॥

## 40. బైబిలు

[4]బైలు పరచినావు - నీ - బైబిలు గ్రంథంబు = బైలుపరచి నందున - ప్రభువ వందనంబు ॥బైలు॥

1. బైలు పరచినావు - ఒక - వ్యక్తికే మొదట = బైలు పరచినావు - ఆ - కాల సభకు పిమ్మట॥ ॥బైలు॥
2. బైలు పరచినావు - వి - శ్వాస కూటములకు = బైలు పరచినావు - వి - శ్వాస శూన్య జనులకు॥ ॥బైలు॥
3. బైలు పరచినావు - ప్ర - పంచ దేశములకు = బైలు పరచినావు - రెండు - వేల భాషలకు॥ ॥బైలు॥
4. బైలు పరచినావు - నీ - వాసులమౌ మాకు = బైలు పరచినావు - [5]రెండు - వేల కాల జనులకు॥ ॥బైలు॥
5. అచ్చు పుట్టినప్పుడే - అది - అచ్చు వేయించి నావు = నచ్చినట్టి వారిలో - అది - [6]గ్రుచ్చి వేసినావు॥ ॥బైలు॥
6. బైలు పరుప గలవు - రా - వలసిన జనములకు = బైలు పరుప గలవు - యుగ - కాలముల వరకు॥ ॥బైలు॥

---

**1. ఎల్లప్పుడు. 2. కనబడకుండా పోవు. 3. ప్రయత్నములు. 4. తెలియపరచినావు. 5. రెండువేల సంవత్సరాల క్రితం. 6. భద్రపర్చినావు.**

7. జనక సుతాత్మలకు - మా - వినయ వందనములు = [1]అనయము సత్కీర్తి - యు - ఘనతయు స్తోత్రములు॥ ॥బైలు॥

## 41. బైబిలులోని పుస్తకముల పేర్లు

(ఛాయ : ఎవరు భాగ్యవంతులౌదు)

రా : యదుకుల కాంభోజి తా : ఆది

బైబిలులోని అరువది ఆరు పుస్తకాలేవనగా =ఈ [2]బిబ్లొస్ అనెడి గ్రంథము అన్ని - గ్రంథంబులలో శ్రేష్టంబగును ॥బైబిలు॥

1. ఆదికాండము నిర్గమ కాండము- లేవీయ కాండము = సంఖ్యా కాండము ద్వితీయోపదేశ కాండము - యెహోషువ న్యాయాధి పతులు ॥బైబిలు॥

2. రూతు సమూయేలు సమూ - యేలు రాజులు రాజులు = దిన వృత్తాంతములు దిన వృత్తాంతములు - ఎజ్రా నెహెమ్యా ॥బైబిలు॥

3. ఎస్తేరు యోబు కీర్తనలు - సామెతలు ప్రసంగి = పరమగీతము యెషయా యిర్మీయా - విలాపవాక్యములు ॥బైబిలు॥

4. యెహెజ్కేలు దానియేలు - హోషేయ యోవేలు = ఆమోసు ఓబద్యా యోనా - మీకా నహూము ॥బైబిలు॥

5. హబక్కూకు జెఫన్యా హగ్గయి - జెకర్యా మలాకీ = మత్తయి మార్కు లూకా యోహాను - అపొస్తలుల కార్యములు ॥బైబిలు॥

6. రోమీయులకు కొరింథీయులకు - కొరింథీయులకు = గలతీయులకు ఎఫెసీయులకు - ఫిలిప్పీయులకు కొలస్సయులకు ॥బైబిలు॥

7. థెస్సలోనీకయులకు థెస్స- లోనీకయులకు = తిమోతియ తిమోతియకు - తీతుకు ఫిలేమోనుకు ॥బైబిలు॥

8. హెబ్రీయులకు యాకోబు - పేతురు పేతురు = యోహాను యోహాను యోహాను - యూదా ప్రకటన ॥బైబిలు॥

---

**1. ఎల్లప్పుడు. 2. గ్రీకు భాషలో బైబిలు అని అర్థం.**

# 42. సువార్త

రా: ఆనంద భైరవి తా: ఖండజాతి

మిత్రుడా రా రమ్ము - [1]మైత్రితో [2]పార - మార్థికమైన - మాటల్
వచింతు [3]మన్ననతో విను ॥మిత్రుడా॥

1. పూర్వ జన్మము నందు - పూర్తిగా పాపిని అందుకే యీ బాధ -పొందుచు నున్నాను అని యిట్లు మనస్సులో-అనుకొననే వద్దు అది నిజమే యైన-అది కూడ పోగొట్టు రక్షకుడున్నాడు-తత్ క్షణమె రమ్ము ఆయన మానవు-డై నట్టి దేవుండు ఈ మాట నమ్మిన- ఎంత ధన్యుండవు = మనస్సులో ముద్రించు - కొని శాంతి పొందుము ॥మిత్రుడా॥

2. ఈ జన్మమున గూడ - ఎన్నెన్నో పాపాలు చేసి యున్నందున - చివరకు నరకంబె అని ఆత్మ యందున- ఆలోచనెందుకు అవి సిల్వపై యేసు [4]అంతరింప జేసె ఆ వృత్తాంతంబును - ఆనందముగ నమ్మి సుఖముగ నుండుము - సూక్ష్మ మార్గంబిది ఎందరెన్ని యన్న - ఏ మాటల్ వినవద్దు = దేవ వాక్కే నిజము - దిక్కులు చూడకు ॥మిత్రుడా॥

3. తల్లిదండ్రుల్ చేసిన -తగని కార్యంబులు నా మీదికే పొర్లి - నను జంపు చున్నవి ఆ శాపమును నేను - అడ్డగింప లేను అని పల్కుచును నీవు - [5]అదరిపోకూడదు పాపమని తెలియని - పాపాలు ఎన్నెన్నో చేయ బట్టి యిన్ని - [6]చిక్కులు నను జుట్టె అని లేని పోనట్టి - వనుకొనకుండుము = నీ పాపముల కంటె - నీ తండ్రి దయ గొప్ప ॥మిత్రుడా॥

4. నీ పాప శాపాలు - నీ సర్వ వ్యాధులు మోసికొన్నట్టి శ్రీ - యేసు దేవుడు ముందె నీ కీడు పోగొట్టి - నీ కెన్నియో మేళ్లు సంపాదనము చేసె - సర్వోప కారుండు దేవుండు మానవుడు - దివిలోన భువిలోన నిను బట్టి పాపివి - నిను జూడనే వద్దు -ప్రభు యేసుని బట్టి పరిశుద్ధుడవు నీవు = ఆయనను జూచిన అంతయు సరియౌను ॥మిత్రుడా॥

---

**1. ఆత్మీయమైన. 2. దైవ పరమైన 3. గౌరవముతో 4. నశింపజేసినారు. 5. భయపడ కూడదు. 6. శ్రమలు.**

5. ఇంటిలోని పోరు – ఇంకి పోవును గాక– వాదాలు భేదాలు –వాడి పోవును గాక – కలహాలు నీటను – కలిసి పోవునుగాక – యుద్ధాలు క్రమముగ – [1]ఉడిగి పోవును గాక– అన్ని పాపాలును – అంతరించును గాక–సర్వ దేశములందు – శాంతి కలుగును గాక –నాగరికత ప్రతి – నరుని కబ్బును గాక– దేవుని మ్రొక్కుట – తేజరిల్లును గాక ఆయన బోధ లే –[2]అలుము కొనును గాక ప్రజలందరికి దైవ – భక్తి పెరుగును గాక –మంచి జీవిని కనిక – రించు చుందురు గాక –పాడి పంటలు ప్రతి – వాని కుండును గాక –వెలుగు నీరు గాలి – కలుగ జేసిన తండ్రి = మన యందరి వలన – ఘనత నొందును గాక! ॥మిత్రుడా॥

6. దివ్య దేవుడు నిన్ను –దీవించును గాక –భూమి చేసిన వాడు – పోషించును గాక –రక్షకుండౌ క్రీస్తు – రక్షించును గాక –పరమ వైద్యుడు స్వస్థ – పరచు చుండును గాక – పనులన్నిటిని సఫల–పరచు చుండును గాక– దైవాత్మ ధైర్యంబు–తెచ్చు చుండును గాక–అంతాన మోక్షంబు అందజేయును గాక=విజయము ఈ పాట–వినువారి కామెన్ ॥మిత్రుడా॥

## 43. సువార్త (రెండు దారులు)

రా: మాయామాళవగౌళ (చాయ: కోరరైతిరి) తా : ఆది

చేరి జీవించుడి–దేవాది దేవుని–చేరి జీవించుడి = చేరి జీవనము చేసిన యెడల – కోరిన మోక్షము ఊరకె దొరుకును ॥చేరి॥

1. మంచినే చేరుడి – దానినే అనుస రించి జీవించుడి – మంచి మార్గమున ఆటంకములు – మాటి మాటికి వచ్చును గాని – [3]కించిత్తయినను మంచిని గూర్చి – వంచన దారియటంచు తలంపక – మంచి చెడ్డలన్ గుర్తింప గల – మనస్సాక్షిని ఇమ్మని దేవుని = [4]యెంచి ప్రార్థన చేయుచు స్తుతితో ॥చేరి॥

2. పాపముల్ మానుడి – ఆ చెడ్డదారి – వైపే చూడకుడి – పాపము పాప ఫలితమై యున్న – శాపము సాతాన్ అతని సైన్యము–చూపున కెంతో

**1. తగ్గిపోవును. 5. వ్యాపించును. 3. కొంచమైనను. 4. ఎన్నుకొని.**

[1]రమ్యములైన - ఆపదలును ఆ పాప మార్గమున - దాపరించి యుండును కావున - దాపున జేరిన అది నరకంబను = [2]కూపము లోనికి నడుపును గాన ॥చేరి॥

3. చేసి చూడరాదా - దైవ ప్రార్ధన - చేసి [3]తరచ రాదా = యేసు క్రీస్తు ప్రభువే మోక్షమునకు - యేసే మార్గము యేసే సత్యము - యేసే జీవము యేసే దేవుడు - యేసే సర్వము యేసే పాపికి - దోసముల పరిహారకుడు ఈ-వ్యాసము నిజమో కాదో తెలియ = జేసెడి ప్రార్ధన చేయుచు దేవుని ॥చేరి॥

4. మోకరింప రాదా - మన దేవుని యెదుట -మోకరింప రాదా = మోకరించి ప్రార్థించి యడిగిన - మీకే మనస్సున దేవుడు తెల్పును - లేకపోయిన మీ [4]జ్ఞానాక్షి కే - కన్పర్చి సత్యము నేర్పును - మీ కంటికి సృష్టిని గానంబడు - మేళ్ళ మూలముగ [5]స్ఫురింప జేయును - కాక పోయిన బైబిలనంబడు - గ్రంథమున పూర్తిగ జూపించును - ఏ కలలోనో దర్శనంబులోనో - కథ [6]నచ్చున్ ప్రదర్శించును - లోకైక రక్షకుడౌ క్రీస్తు = లో సమస్తము లభించు గాన ॥చేరి॥

5. [7]ఆని యుండరాదా = దైవ గ్రంథంబు - [8]నాని యుండరాదా -నానాటికి పాపాలు హెచ్చుయి-నరులను పాడు చేయుచున్నవి-నానా విధ రోగములు చేరి - మానవుల నవి చంపు చున్నవి - మానవు లందు సోదర ప్రేమ - లేనందున [9]కలహాలౌ చున్నవి - వానలు క్రమము తప్పినందున - పంటలు లేక కరువౌచున్నవి - లేనిపోని మత వాదాలున్నవి - దేనిలో నిజమో తెలియకున్నది - వీనికి [10]విరుగుడు దైవ ప్రార్ధన = గాన దేవుని సన్నిధి యందు ॥చేరి॥

6. చేయనే చేయను-తెలిసిన తప్పిదముల్ - చేయనే చేయను = చేయను ఎవ్వరు చెప్పిన గాని - చేయను [11]నైజము చెప్పిన గాని - చేసెదను తండ్రి నీ చిత్తము - చొప్పున చేసెదను తండ్రి - చేసెదను నీ చిత్తము చొప్పున = చేదుగ నున్నను చేసి తీరెదను ॥చేరి॥

---

**1.** అందములైన. **2.** లోయ. **3.** చూడరాదా. **4.** జ్ఞాననేత్రము. **5.** తెలియజేయును. **6.** ఉన్నది ఉన్నట్లుగా. **7.** ఆనుకొని. **8.** ఎక్కువ సమయం గడిపి. **9.** గొడవలు. **10.** మార్గము. **11.** మనస్సు.

## 44. యేసు చూపు సేవ

ఛాయ : జీవ మార్గమున్ (ఇంగ్లీషు రాగము)

1. యేసు చూపుము!
సేవ మార్గము
నీవు సేవ చేసినట్టి
సంఘ సేవ చేయు రీతి
మాకు నేర్పుము
ఆశ దీర్చుము

2. యేసు పాలకా!
సంఘ నాయకా
నీకు కీర్తి తెచ్చునట్లు
మేము సేవ చేయునట్టి
భక్తి ప్రేమయు
శక్తి నీయుము

3. యేసు వాక్యమా!
నిత్య జీవమా
పాపులెల్ల నీదు వాక్య
బోధమాదు సేవ బట్టి
బొందునట్లుగ
పోగు చేయుమ

4. యేసు పోషకా!
[1]దీన పక్షకా
మాకు నున్న బీదలెల్ల
నీదు నిండు చేత వల్ల
తృప్తి జెందను
సాయ మీయుమా

5. యేసు వైద్యుడా!
నీతి సూర్యుడా
మాదు సేవ యందు రోగుల్
నీదు [2] రెక్క వల్ల బాగు
నొందునట్లుగ
దీవెనీయుమా

6. యేసు శాంతుడా!
శాంతి కారుడా
కష్టమొందు వారు మాదు
సేవబట్టి నీ సహాయ
మొందునట్లుగా
[3]వీలు నీయుమా

7. సంఘ మంతయు
వృద్ధి చెందగ
తండ్రి పొందు
పుత్రుడొందు
ఆత్మబొందు నిత్య కీర్తి
హల్లెలూయయలు
హల్లెలూయయలు

---

**1. దీనుల సహాయకుడా. 2. హస్తము. 3. అవకాశం.**

## 45. సంఘము

రా : కళ్యాణి తా : తిశ్రగతి

షారోను మైదానముతో – సమమైన మైదానంబు = ఏ రాజ్యమందు లేదు – [1]ఎంచి చూడగా ॥షారోను॥

1. ప్రభు యేసు రూపే సంఘ – వధువు ధరియించె నామె = [2]విభవ మేమంచు నేను వివరింప గలను ॥షారోను॥

2. స్వీయ రక్తమున ప్రభువు – [3]చిన్ని కన్నియను శుద్ధి = జేయ పావురము వంటి – దాయె స్థిరముగను ॥షారోను॥

3. నిష్పక్ష పాతము తోడ – నిజము చెప్ప వలెనన్న = పుష్ప వన మిది యొకటియే – పూర్ణా ర్థంబున ॥షారోను॥

4. పరమార్థ కీర్తనంబు – పాడించి నదియె యీ = సరసమైన పుష్పాల – షారోను పొలము ॥షారోను॥

5. షారోను పుష్పము వంటి – సంఘ వధువునకు క్రీస్తు = ఏ రూప మిచ్చెనో నే – నెన్న గలనా ॥షారోను॥

6. నానా వర్ణాల పువ్వుల్ – నర దృష్టి నాకర్షించు = మానవ శుద్ధి ప్రభుని మది నాకర్షించు ॥షారోను॥

7. సర్వ పుష్పాల యందు – సంఘ వధువే పుష్పంబు = [4]ఉర్విని సిద్ధమౌను – ఉండు పరమందు ॥షారోను॥

8. సూర్యుండు పువ్వులకెంతో – సొగసైన రంగులద్దున్ = సూర్యుండై నట్టి యేసు – శుభ గుణము లద్దున్ ॥షారోను॥

9. ఆ [5]యద్దకంబు వాడి – అంతర్ధా నంబై పోవు = ఈ యద్దకంబు పోదు – ఇది శాశ్వత ముండు ॥షారోను॥

10. వివిధ [6]వర్ణములు గల – విశ్వాసులను పుష్పాలు = భువి మీద మొల్చునట్టి – పుష్ప సంఘంబు ॥షారోను॥

---

**1. వెతకి. 2. సంపద. 3. వధువు సంఘము. 4. ధరణి. 5. రంగు పొడిలో లేదా వేడి రంగు నీటిలో ఉడకబెట్టడం. 6. రంగులు.**

11. సభను గురించియు నా – ప్రభుని గురించి యున్న = శుభవార్త వినుచు చెప్పుచు – సుఖియింప గలను ॥షారోను॥

## 46. సంఘ ఘన కీర్తన

క్రైస్తవ సంఘమా – ఘన కార్యములు చేయు – కాలము వచ్చెను తెలుసునా – క్రీస్తు ప్రభువు నీ [1]క్రియల మూలంబుగ – కీర్తి పొందునని తెలుసునా – కీడు [2]నోడింతువు తెలుసునా – [3]కిటుకు విడ గొట్టుదువు తెలుసునా (మార్కు 16:17) ॥క్రైస్తవ॥

1. పరమ ధర్మంబులు – భాషలన్నిటి యందు – ప్రచురింతువని నీకు తెలుసునా – నరుల రక్షకుడొక్క నజరేతు యేసని నచ్చ చెప్పుదు వని తెలుసునా – నడిపింతు వని నీకు తెలుసునా – నాధుని జూపింతువు తెలుసునా (అపో 2:4) ॥క్రైస్తవ॥
2. లెక్కకు మించిన – [4]రొక్కము నీ చేత – చిక్కి యుండునని తెలుసునా ఎక్కడికైనను ఎగిరి వెళ్ళి పనులు – చక్క బెట్టుదువని తెలుసునా చక్క పరుతు వని తెలుసునా – సఫల పరతు వని తెలుసునా (యెషయా 45:3) ॥క్రైస్తవ॥
3. యేసుని విషయాలు – యెరుగని మానవులు – ఎచట నుండరని తెలుసునా – యేసులో చేరని ఎందరో యుందురు – ఇదియు కూడా నీకు తెలుసునా – ఇదియే నా దుఃఖము తెలుసునా–ఇదియే నీ దుఃఖము తెలుసునా (ప్రకటన 20:15) ॥క్రైస్తవ॥
4. నిన్ను ఓడించిన – [5]నిఖిల పాపములను – నీవే ఓడింతువు తెలుసునా – అన్ని ఆటంకములు [6]అవలీలగా దాటి – [7]ఆవలకు చేరెదవు తెలుసునా – అడ్డు రారెవరును తెలుసునా – హాయిగా నుందువు తెలుసునా (రోమా 16:20) ॥క్రైస్తవ॥
5. నీ తండ్రి యాజ్ఞలన్నిటిని – పూర్తిగ నీవు నెరవేర్తువని నీకు తెలుసునా – పాతాళము నీ – బలము ఎదుట నిలువబడ నేరదని నీకు తెలుసునా – భయపడునని నీకు తెలుసునా – పడి పోవునని నీకు తెలుసునా (మత్తయి 16:18) ॥క్రైస్తవ॥

---

**1. పనుల. 2. జయింతువు. 3. చిక్కు. 4. ధనము. 5. సమస్త. 6. తేలికగా, సులువుగా. 7. ఆ దరికి.**

6. ఒక్కడవని నీవు – [1]ఒడలి పోవద్దు నీ ప్రక్క ననేకులు తెలుసునా – చిక్కవు నీవెవరి చేతిలో నైనను – చిక్కి పోవని నీకు తెలుసునా– నొక్క బడవని నీకు తెలుసునా – [2]సృక్కి పోవని నీకు తెలుసునా (కీర్తనలు 91:11) ||క్రైస్తవ||

7. నేటి అపజయములు – నేటి కష్టంబులు – [3]కాటి పాలై పోవున్ తెలుసునా – [4]బూటకపు బోధకులు బోయి పర్వతాల – చాటున దాగెదరు తెలుసునా – చాటింప కుందురు తెలుసునా – [5]గోటు చేయలేరు తెలుసునా (ప్రకటన 6:15) ||క్రైస్తవ||

8. ఏ జబ్బు నైనను – యేసు నామము జెప్పి – ఎగుర గొట్టెదవని తెలుసునా – భూజనులు చావంగ – బోయి జీవము ధార – పోసి బ్రతికించెదవు తెలుసునా –[6]పూని బ్రతికించెదవు తెలుసునా – పునరుత్థాన మిదియే తెలుసునా (మత్తయి 10:8) ||క్రైస్తవ||

9. లేని వారందరికి – లెక్క  పంచి పెట్టి – [7]లేమిని తీర్చెదవు తెలుసునా – దాన బలముతోను ధనబలమును గూడ – తరుగక యుండును తెలుసునా – [8]దాతృత్వ  మెచ్చును తెలుసునా – [9]దారిద్ర్య ముండదు తెలుసునా (యెష 45:3; మార్కు 14:7) ||క్రైస్తవ||

10. లోక కార్యము లెల్ల – నీ కార్య ధాటికి – [10]లొక్కెయని నీకు తెలుసునా – ఏ కార్యమైనను ఎంచి చేసిన యెడల – ఏక రీతిని జరుగు తెలుసునా – ఎంతో చక్కగ జరుగు తెలుసునా – ఎంతో వింతగ జరుగు తెలుసునా (యోహాను 14:12–14) ||క్రైస్తవ||

11. నేటి సత్కార్యములు – నేటి గెల్పులు ముందు – నాటికి పెంపొందు తెలుసునా – [11]లోటులున్నను క్రీస్తులోని వారలు వాటిని – పాటింప రెప్పుడు తెలుసునా – [12]కేటించు చుందురు తెలుసునా – నాటింతురు జెండా తెలుసునా (అపొ 2:43–47) ||క్రైస్తవ||

---

**1.** అలసిపోవద్దు. **2.** తగ్గిపోవుట. **3.** తొలగిపోవును. **4.** మాయ. **5.** మోసము. **6.** మొదలు పెట్టి, ప్రారంభించి. **7.** పేదరికం. **8.** దానం చేసే గుణం. **9.** పేదరికముండదు. **10.** చిన్నాభిన్నము. **11.** కొదువలున్నను. **12.** చేర్చుచుందురు.

12. నీ మనవి వినగానే – నీ తండ్రి ఊ కొట్టి – నెరవేర్చు నంతయు తెలుసునా – నీ మదికి నీ తండ్రి నియమంబు లేనిదే – నెగ్గనిది రాదని తెలుసునా – నిరుకు లేనిది రాదు తెలుసునా – నీ యాత్మలో యాత్మ తెలుసునా (రోమా 8:14–17) ॥క్రైస్తవ॥

13. అన్ని దేశములలో – ఉన్న వీ దేశమున –ఉన్నవను సంగతి తెలుసునా – మన్ను గనులు చెట్లు మనుజులు జీవులు – మతములు గలవని తెలుసునా – ఎన్నిక మతమేదో తెలుసునా – యేసుక్రీస్తు మతమే తెలుసునా (ఎస్తేరు 1:1; 8:9) ॥క్రైస్తవ॥

14. ఎన్నిక జనులైన – ఇశ్రాయేలీయుల – ఏలిక ఎవ్వరో తెలుసునా – [1]మున్ను భారత దేశ – [2]మునుల ధ్యానములందే ఉన్న [3]ప్రజాపతియే తెలుసునా – అన్నిటికి ఆ యేసే తెలుసునా – ఎన్నో గురుతులు గలవు తెలుసునా (మీకా 5:2) ॥క్రైస్తవ॥

15. బిడియ మెందుకు నీకు – భీతి కలుగదు పరుల – పై తీర్పు తీర్చెదవు తెలుసునా – [4]పుడమి యంతట వ్యాప్తి – పొందెదవు నీ యెదుట బడి నిల్వ దాయుధము తెలుసునా – జడియు శత్రువు నీకు తెలుసునా – కడకు నీకే జయము తెలుసునా (యెష 54:14–17) ॥క్రైస్తవ॥

16. ఏ పాటి వారైనా – నీ పైన దోషా – రోపణ చేయరు నీకు తెలుసునా – నీ పాపముల నెల్ల – నీ తండ్రి క్షమియించె జ్ఞాపకము రావని తెలుసునా – శాపాలు గతియించె తెలుసునా – పాపము చేయవు తెలుసునా (యెషయా 41:11–13) ॥క్రైస్తవ॥

17. లెక్కకు మించిన – స్టీమర్లు ఓడలు – ఇక్కడికే వచ్చును తెలుసునా – ఎక్కడ లేనట్టి హితమైన బోధలు – ఇక్కడే విందువు తెలుసునా – ఇండియాలోనే విందువు తెలుసునా – ఇదియె ముఖ్య స్థలము తెలుసునా ॥క్రైస్తవ॥

18. [5]హోద్దు దేశముపైన – ఉన్న ఆకాశాన–ఓడలు తిరుగును తెలుసునా – యుద్ధ మేమియు లే – కుండ యెరూషలేము ఉచితంబుగా దొరికె తెలుసునా – సద్దు చేయకుండగ దొరికె తెలుసునా – హోద్దనగా ఇండియా అని తెలుసునా (ఎస్తేరు 1:1) ॥క్రైస్తవ॥

---

**1. పూర్వము. 2. ఋషులు. 3. యేసు రాజు. 4. భూలోకమంతట. 5. హిందూ దేశము.**

Bible Mission HQ Guntur

19. లెక్కకు మించిన - వ్యాఖ్యాన పత్రిక - లిక్కడనే లేచు తెలుసునా
అక్కర మాలిన అన్ని ప్రశ్నలకును- ఇక్కడనే [1]సొద్దు తెలుసునా -
గ్రక్కున నెమ్మది తెలుసునా - జ్ఞానమునకు వృద్ధి తెలుసునా ॥క్రైస్తవ॥

20. లెక్కకు మించిన - మ్రొక్కు బడుల సరుకు - ఇక్కడకే వచ్చు తెలుసునా
- మ్రొక్కు బళ్ళ సొమ్ము - ఒక్క దేవుని సేవ - కుపయోగ పడునని
తెలుసునా - అక్కర తీరును తెలుసునా - లెక్క వలన మహిమ తెలుసునా
॥క్రైస్తవ॥

21. ఎక్కడ నీవున్న - అక్కడకే జనము - ఎగిరి ఎగిరి వచ్చు తెలుసునా
-చక్కని నీ మాట [2]సబబుగా నున్నట్లు-సర్వ జనులందురు తెలుసునా
- [3]ధిక్కరింప లేరు తెలుసునా - వెక్కిరింపలేరు తెలుసునా ॥క్రైస్తవ॥

22. మృతులైన భక్తులు బ్రతికి రాగా నీకు - మేలైన సాయము తెలుసునా
- బ్రతికియున్న నీవు - బ్రతికిన వారితో బలముగా తిరుగుదువు
తెలుసునా - విలువ గల పని జరుగు తెలుసునా - హిందూ దేశములోనే
తెలుసునా ॥క్రైస్తవ॥

23. ప్రతి దేశమందున - బ్రాడ్ క్యాస్టులు వుండి - వార్తలు వినిపించు
తెలుసునా - మతి లేక దయ్యాలు - మాటి మాటికి పడును ఇదియు
కూడా నీకు తెలుసునా - [4]పాటు పాటునకు ఏడ్చును తెలుసునా -
అదియు కూడా నీకు తెలుసునా ॥క్రైస్తవ॥

24. దేవుని సృష్టిలో దేనినైనా ప్రభువు - [5]దిట్టముగ వాడును తెలుసునా
-ఏ వస్తువైనను - ఏ జీవియైనను- సేవ కుపయోగంబె- తెలుసునా
-నీ వలె పనిచేయు తెలుసునా-నిశ్చయమిది యని తెలుసునా ॥క్రైస్తవ॥

25. సాతాను దయ్యాలు - సంఘ కార్యములకు - [6]సాధనముగ నుండు
తెలుసునా - సాతాను మూలాన - స్వామి యేసు క్రీస్తు భూతలమున
వెలసెను తెలుసునా - పాతకులను చేర్చెను తెలుసునా - నీతి పరులుగ
మార్చె తెలుసునా ॥క్రైస్తవ॥

---

**1. సమాధానము. 2. సమంజసముగా. 3. ఎదిరించలేరు. 4. శ్రమ. 5. బలముగా. 6. పనిముట్టుగా.**

Bible Mission HQ Guntur

26. సాతాను శోధించు సమయాలు అతనికి - [1]సలుపు బాణపు పోట్లు తెలుసునా - పాతాళమున ఖైదు - జ్వాల నరక శిక్ష పశ్చాత్తాపము రాదు తెలుసునా - పాపులకును శిక్ష - తెలుసునా - ప్రభువునకే జయము తెలుసునా ॥క్రైస్తవ॥

27. సజ్జన పుత్రులు దుర్జన పుత్రులు-సభ చేయు చున్నారు చూచితివా = ఉజ్జీవ కూటాలు ఉద్రేకముగా జేయు చున్నారెంతో వింత-చూచితివా - [2]పజ్జకు పయనమై చూచితివా-పరిశీలన చేసి చూచితివా ॥క్రైస్తవ॥

*28. అందరికి కనబడి - అందరితో మాటలాడుట-నీకు తెలుసునా = విందును మీ మొరలు - విజ్ఞాపనము - నెరవేరునని - మీకు తెలియదా ॥క్రైస్తవ॥

*29. నా తండ్రి యింట -ననేక నివాసాలు-నేను వెళ్లుదును గియ్యో = నేను వెళ్ళిన వెనుక - నీవుండి పోదువు - నిత్య నరకము నీకు గియ్యో ॥క్రైస్తవ॥

30. పిత్రాత్మ జాత్మల - పేరొందు జయమని - పేర్మితో చాటుట తెలుసునా - స్తోత్ర కీర్తన సం - స్తుతుల రాగము హెచ్చు - శృతి పెట్టి పాడుట తెలుసునా - మతి పెట్టి పాడుట తెలుసునా - స్తుతికి స్తుతి చేర్చుట తెలుసునా ॥క్రైస్తవ॥

## 47. వధువు సంఘ కీర్తన

వధువు సంఘము వరుని కొరకు - ఎదురు చూచు చున్నది = [3]అధమ మొక్క పాపమైన - అంట కుండ నున్నది - అంట నీయ కున్నది - అంటు అంటను చున్నది ॥వధువు॥

1. వరుని ప్రేమ స్మరణతోనే - [4]పరిపూర్ణ మౌచున్నది = వరుని మీద నున్న ప్రేమ - పెరగ నిచ్చు చున్నది - తరగ నీయ కున్నది -వరుడు వరుడను చున్నది ॥వధువు॥

2. 'త్వరగ' ననగా గురుతులైన - తరువాత అనుచున్నది = గురుతులు జరిగిన [5]దొంతి - గురుతు పెట్టుచున్నది - వరుని గురుతున నున్నది - గురుతు గురుతను చున్నది ॥వధువు॥

---

* ఈ వచనములను 'పరమ దేవుండే నా పక్షమై యుండగ' అను కీర్తన రాగముతో పాడవలెను.

1. తీవ్రమైన బాధ. 2. సమీపమునకు. 3. చివరకు ఒక్క. 4. పూర్తిగా. 5. వరుస, క్రమము.

3. 'త్వరగ' నన్నది నరుని యాత్మకు – ప్రవచన మను చున్నది =ఇరువది వందల యేండ్లయినను – 'త్వరగనే' యను చున్నది–వధువు సిద్ధమను చున్నది – వధువు వధువను చున్నది ॥వధువు॥

4. గురుతులను ప్రవచనములను – [1]గుణియించు చున్నది = సరిగ నున్నవి రెండు ననుచు – మురియుచునే యున్నది – తరచు తరచు చున్నది – సరియె సరియను చున్నది ॥వధువు॥

5. [2]ఆడి తప్పని వాడు రాక – అట్టే యుండడను చున్నది = నేడు వచ్చి వేసినట్టే – పాడుకొనుచు నున్నది – కీడు చూడ కున్నది నేడు నేడను చున్నది ॥వధువు॥

6. వరుడు వధువు నొకటే గనుక – 'త్వరగ' నిజమను చున్నది ='త్వరగ' లో ఇద్దరు దంపతులుగా – [3]బరుగు చుంద్రను చున్నది – [4]నిరుకు బ్రతుకను చున్నది – నిరుకు నిరుకను చున్నది ॥వధువు॥

7. 'త్వరగ' కడ్డులు లేవను నర్థము – విరివిగా చెప్పు చున్నది = నరులు నపవాదియు నడ్డు – పరుప లేరను చున్నది – వరుడడిగో యను చున్నది – పాప [5]హరుడను చున్నది ॥వధువు॥

8. తేది రాక కున్నదన్న – లేదు లేదను చున్నది = తేది అపుడు తెలియు నన్న – తెలియనగు నను చున్నది – కాదు ఇపుడను చున్నది – తేది తేది యను చున్నది ॥వధువు॥

9. చేయదేమియు ప్రభువు సభకు – చెప్పనిదె యనుచున్నది = [6]ఆయత్తమౌ నాటికి తేది – అందు ననుచు నున్నది – [7]మాయ లేదను చున్నది – హాయి హాయి యను చున్నది ॥వధువు॥

10. ఇక్కడను పై నక్కడను – ఒక్క కుటుంబమే యగును = లెక్కకు రెండగును మరియొక – లెక్కకు నొక్కటియే యగును – ఒక్కటియే [8]మంద యగును – ఒక్కటియే సంఘ మగును ॥వధువు॥

---

**1. గణించు, లెక్కించు. 2. మాట తప్పనివాడు. 3. సిద్ధపడు. 4. ఇబ్బంది. 5. తొలగించువాడు. 6. సిద్ధమగు. 7. మోసం. 8. సమూహము.**

Bible Mission HQ Guntur

## 48. దైవిక స్వస్థత

రా : కేదార తా : ఆది

ఎందు కింత చింత నొందెదవు–వైద్యుడు లేనట్టు=అంది పుచ్చు కొన్నట్టి హృదయము–నందున నంతట–[1]నలుము కొని యున్నాడు ॥ఎందు॥

1. నీ రోగంబులు – నీ పాపంబులు – శ్రీ రక్షణకర్త – సిల్వపై మోసెన్= భార మెల్ల ప్రభు – పైన వేసికొను – మారోగ్యమౌ సౌఖ్య– మౌ భాగ్యము కల్గు ॥ఎందు॥
2. ఎన్ని శ్రమలో అన్ని దానము–లున్నవని విభు–సన్నుతించు మిలన్= [2]ఖిన్నుడవు గా – కున్న యెడల నీ – [3]విన్నైన అన్నైన – ఎన్నైన గెల్తువు ॥ఎందు॥
3. బాధలందున బోధ జేయుచు – నాధుడు నీ – నాధుడగు చుండెన్= శోధనలన్ గెల్చుటకా ప్రభువే – ఆధారమై ధైర్య – మై శౌర్యమై యుండు ॥ఎందు॥
4. నీ లోని సద్గుణాలు పైకిక– తేలు వరకు– కష్టాల [4]కొలిమి రాజున్ = ఏల [5]సణిగెదవు యేసు తండ్రి నిన్ – గాలించు పాలించు – నాలించు ప్రార్థనల్ ॥ఎందు॥
5. నీ లోని దుర్గుణాలు కరుగుచు – కూలు వరకు – కష్టాల కొలిమి కాలున్ = మేలు కొరకె గదా – మూలుగుటుల నిక – చాలించు చాలించు – చాలించుమో యాత్మ ॥ఎందు॥

## 49. దైవిక స్వస్థత

రా : కాంభోజి తా : ఆట

(ఛాయ : సిరులెల్ల వృధా కాగ)

వినరయ్య వినరయ్య – యేసు ప్రభావము – గనరయ్య క్రీస్తుని ఘన కార్యంబు = మనసు యేసుని కథ పై – [6]మలిపి యోచించిన – మహిమ కనబడు నీకు – అనుభవము దొరుకు ॥వినరయ్య॥

---

**1. నిండుకొని. 2. దు:ఖ ముఖుడవు. 3. ఇన్ని, అన్ని, ఎన్ని అయినను. 4. శ్రమలు (సమస్యలు, బాధలు). 5. వ్యర్థమైన మాటలు. 6. త్రిప్పి.**

1. [1]కుసుమ రోగియైన – [2]కోమలి యొకరు నీ – రసమై పోవుచు మిగుల – వ్యసన పడుచుండెన్ = బస విడిచి దారిలో – ప్రభు యేసునిన్ జూడ – [3]నిసు మంతైన సందే – హింప దాయె ॥వినరయ్య॥

2. పన్నెండేండ్ల నుండి – పరమ వైద్యుల యొద్ద – మందు బుచ్చుకొనిన – మానదాయె = ఇన్నాళ్ళకీ వేళ – యేసు [4]చెంగు ముట్ట –[5]నిడుమలన్నిటి నుండి – విడుదలాయె ॥వినరయ్య॥

3. తన జబ్బు పోవును – అని యామె యనుకొన్న – అనుకొనుట విశ్వాస – మాయె ముదిరి = అనుకొన్నట్టే జబ్బు –[6]అంతర్ధాన మాయె– అను కొనుటే కష్టంబా – అదరుట కన్న ॥వినరయ్య॥

4. *అట్టి విశ్వాసంబు – అమరిన రోగికి – ఎట్టి వ్యాధియైన – ఎగిరి పోదా = [7]బట్ట ముట్టుకొనుట – బహిరంగ కార్యంబె – గట్టి నమ్మిక మదిలో – గలుగు కార్యంబు ॥వినరయ్య॥

5. అనుకొన్న పిదప యే – సుని వెనుకకున్ జేరి – అటు పిమ్మట అంగీ – అంచంటు కొనియె = అనుకొమ్ము క్రీస్తుని – అండ జేరుము అంటు – కొనుము విశ్వాసంబు – అను చేయి చాపి ॥వినరయ్య॥

6. విశ్వాసము లేని – విసుగుదల సమయాన – విశ్వాస మిమ్మని వేడుకొనుము = విశ్వమంతటిని గా – వించిన నీ తండ్రి విశ్వాసంబును గా – వింప లేడా ॥వినరయ్య॥

7. ప్రతి సోమవారము – ప్రభు క్రీస్తు బోధలకు – ప్రతి వ్యాధి చిక్కు – పరిహారము = ప్రతివారు గుంటూరు – బయట కాకానిలో– స్వస్థిశాలను వెదకి – చూచి వెళ్ళండి ॥వినరయ్య॥

8. జనక కుమారాత్మ – లను దేవ స్తోత్రంబు – మనుజులు తక్కువ – మానవుల నంటు = కొన నియ్యరు నీవు – కోరిన నిన్ను అంటు – కొన నిచ్చి స్వస్థత – [8]గన నిత్తువు ॥వినరయ్య॥

---

**1.** రక్తస్రావ రోగి. **2.** స్త్రీ. **3.** కొంచమైనను **4.** పై వస్త్రము. **5.** శ్రమల నుండి.
**6.** మాయమాయె. **7.** వస్త్రము. **8.** చూపించెదవు.

* **1.** అట్టి విశ్వాసంబు – అమరిన పాపికి – ఎట్టి పాపమైన – ఎగిరి పోదా
* **2.** అట్టి విశ్వాసంబు – అమరిన పేదల – కెట్టి కొదువయైన – ఎగిరి పోదా
* **3.** అట్టి విశ్వాసంబు – అమరిన ఋణస్థులకు – ఎట్టి ఋణంబైన – ఎగిరి పోదా

# 50. స్వస్థత కీర్తన

రా: శంకరాభరణం తా: తి(శగతి

యేసు నామము* కంటే యేది - గొప్ప - యేసు నామము*
కంటే యేది ॥యేసు॥

1. పాపాలు హరియించి యున్న - నేడు- పాపాలు [1]హరియించు చున్న॥
2. మతిని శాంతి పరచి యున్న - నేడు -మతిని శాంతి పరచు చున్న॥
3. కండ్లకు చూపొసగి యున్న - నేడు -కండ్లకు చూపొసగు చున్న ॥
4. చెవుడు బాగుచేసి యున్న - నేడు - చెవుడు బాగు చేయుచున్న ॥
5. నత్తిని పోగొట్టి యున్న - నేడు - నత్తిని పోగొట్టు చున్న ॥
6. చేతులు సరిచేసి యున్న - నేడు - చేతులు సరి చేయు చున్న ॥
7. కాళ్ళను సరిచేసి యున్న - నేడు - కాళ్ళను సరి చేయు చున్న ॥
8. కుష్ఠ రోగము మాన్పి యున్న - నేడు - కుష్టు రోగము మాన్పుచున్న॥
9. జ్వరము నయము చేసియున్న - నేడు- జ్వరము నయము చేయుచున్న॥
10. సుఖ వ్యాధుల్ కుదిర్చి యున్న - నేడు- సుఖ వ్యాధుల్ కుదుర్చుచున్న॥
11. ఉబ్బురోగము నణచియున్న - నేడు- ఉబ్బురోగము నణచుచున్న॥
12. నీరసము తొలగించి యున్న- నేడు - నీరసము తొలగించు చున్న॥
13. దయ్యములను దరిమి యున్న - నేడు-దయ్యములను దరుముచున్న॥
14. ఇమ్ముగ యేసుని బట్టి - నేడు - నమ్మిన [2]సర్వాంగ పుష్టి॥
15. మృతులను బ్రతికించి యున్న - నేడు - మృతి రాకుండ చేయుచున్న॥
16. అన్ని బాగుచేసి యున్న - నేడు - అన్ని బాగు చేయుచున్న॥
17. మోక్ష ద్వారము తెరచియున్న - నేడు - మోక్ష ద్వారము తెరచుచున్న॥
18. ఈ సువార్త కంటె ఏది - గొప్ప - యేసు వార్త కంటె యేది ॥

---

***యేసు నామమునకు బదులుగా యేసు వాక్యము, మహిమ, ఆజ్ఞ, బోధ.. అనికూడా పాడుకొనవచ్చును.**

**1. తొలగించు. 2. శరీరావయములన్నియు బలం కలిగి ఉండటం.**

19. యేసు వాక్యము కంటె యేది – గొప్ప– యేసు వాక్యము కంటె యేది॥
20. యేసు మహిమ కంటె యేది – గొప్ప– యేసు మహిమ కంటె యేది॥
21. యేసు ఆజ్ఞ కంటె యేది – గొప్ప– యేసు ఆజ్ఞ కంటె యేది॥
22. యేసు బోధ కంటె యేది – గొప్ప– యేసు బోధ కంటె యేది॥ ॥యేసు॥

## 51. క్రీస్తు సర్వరోగ వైద్యుడు

రా: శంకరాభరణం (ఛాయ: దేవకుమారా – దీనోపకారా) తా: ఆది

### 1వ భాగము

యేసు ప్రభువా మా – హిత బోధకుండ
దోసములు క్షమియించు – దొడ్డ జనకుండ ॥యేసు॥

1. రోగములు మాన్పు – [1]రూఢి వైద్యుండ
బాగుచేసి పంపు – పరమ నాధుండ ॥యేసు॥

2. తలమీద గల వెంట్రు – కలు రాలు వ్యాధి
[2]అలుము కొన్నను అవి – మొలిపింప గలవు ॥యేసు॥

3. తలకున్న వ్యాధులు – తొలగించి ముదము
కలిగించి ముఖమునకు – కళ నియ్య గలవు ॥యేసు॥

4. నిదుర రాని వేళ – నిన్ను ప్రార్థింప
నిదుర రానిత్తువు – నిజ విశ్రాంతి దొరుకు ॥యేసు॥

5. [3]పీనసము నాసికను – పీడించు చుండ
దీనిని మొదలంట – దీసి వేయుదువు ॥యేసు॥

6. దంత వ్యాధులు నోటి – దరిని లోపల పైన
అంతట నున్నవి – అణచి వేయుదువు ॥యేసు॥

7. జలుబును దగ్గును – క్షయ రోగాదులను
నిలువ కుండ చేసి – నెమ్మది యిత్తువు ॥యేసు॥

---

**1. నిజము. 2. వ్యాపించు. 3. జలుబు.**

8. గొంతుక కాయలును – కంతులును వాపులును
అంతర్ధానము చేసి – ఆదరింతువు ||యేసు||

9. గుండె నొప్పులు లే – కుండ జేయుదువు
మందు మంటను ఆర్పి – మహిమ చూపుదువు ||యేసు||

10. [1]ఉదర వ్యాధుల నెల్ల – వదిలించి వేసి
కదలని దుస్థితి – విదిలింప గలవు ||యేసు||

11. పేగు ప్రక్కను చిన్న – పేగు మొలవంగ
సాగకుండ దాని – లాగి వేయుదువు ||యేసు||

12. మూత్ర వ్యాధులకు వి – ముక్తి దయచేసి
స్తోత్రంబు చేయగల – చురుకు దన మిత్తువు ||యేసు||

13. మూలశంక యే – మూల నుండకుండ
[2]మూలము పెరికి అను – కూల పరతువు ||యేసు||

14. చర్మ వ్యాధులు తత్ – సంబంధ బాధలు
నిర్మూలించి కుదురు – నెలకొల్ప గలవు ||యేసు||

15. పడిదెబ్బ తగిలిన – పగవారు కొట్టిన
పడిన గాయము మాన్పి – బ్రతికింప గలవు ||యేసు||

16. గుచ్చుకొన్నవి పైకి – వచ్చునట్లు చేసి
స్వేచ్ఛగ నిక తిరుగ – వచ్చునన గలవు ||యేసు||

17. పొడలు మచ్చలు కాల్పు – పులిపిరి కాయలు
[3]చిడుము కడిగి మరల – చేర నియ్యవు ||యేసు||

18. విరిగిన [4]శల్యముల్ – సరిగా చేసి యతికి
[5]కరుకు మను ధ్వనియైన – కలుగ నియ్యవు ||యేసు||

19. రక్తము తగ్గిన – రక్తము హెచ్చిన
రక్తము సరిజేసి – రంజిల్ల జేతువు ||యేసు||

---

**1. పొట్ట, జీర్ణాకోశం. 2. మొదలు. 3. గజ్జి, తామర లాంటి చర్మ వ్యాధి. 4. ఎముకలు. 5. గంభీరమైన.**

**2వ భాగము**

20. రక్త నాళములు నీ – రక్త బలముచే
శక్తి శుద్ధి పొంది – జయమొంద గలవు ॥యేసు॥

21. శ్రమలు రక్త ధార – [1]శస్త్రము లేని
క్రమమందు ఆరోగ్య – క్రమ మియ్యగలవు ॥యేసు॥

22. కలరా, పొంగును స్ఫోట – కములు బొబ్బలు తెగులు
కలిగియున్న ఆపు – దల చేయ గలవు ॥యేసు॥

23. పైత్య శ్లేష్మ మేహ – వాతములు మాన్పి
నిత్యారోగ్యంబు – నియమింప గలవు ॥యేసు॥

24. భూమిపై పడవేయు – మూర్ఛ రోగమును
ఏమియు లేకుండ – ఎగుర గొట్టుదువు ॥యేసు॥

25. సంతానము కొరకు – జట్టుగా వేడిన
సంతానము గ – ల్గింతువు ముదిమైన ॥యేసు॥

26. విలపించు గర్భిణుల – వేదనను మాన్పి
సుఖువుగా ప్రసవించు – సుఖమియ్య గలవు ॥యేసు॥

27. తల్లి గ్రహింపని – పిల్లల బాధలు
చల్లార్చి చిరకాల – సౌఖ్యము లిత్తువు ॥యేసు॥

28. స్త్రీలకు గల ప్రత్యేక – మౌ మొరలు
[2]ఆలించు తండ్రివిగ – నగపడ గలవు ॥యేసు॥

29. మగవారు ప్రత్యేక – మౌ బాధ లొంద
తెగ తెంపు చేసి శాం – తి నియ్యగలవు ॥యేసు॥

30. స్థలము ఋతువు తిండి – జలము గాలి వీని
వలన కలుగు హాని – [3]పరిహరింతువు ॥యేసు॥

31. పడని వస్తువులు లో – పట జొచ్చిన బయట
పడిపో జేసి రోగి – భయము తీర్చుదువు ॥యేసు॥

---

**1. శస్త్ర చికిత్స, ఆపరేషన్. 2. విను. 3. తొలగించెదవు.**

32. భయము వలన చింత - వలన వచ్చు వ్యాధి
నయము చేసి జీవ - నము కాపాడుదువు ॥యేసు॥

33. అనుకొనని రీతిగ - ఆరోగ్యము చెడగ
అనుకొనని రీతిగ - ఆరోగ్య మిత్తువు ॥యేసు॥

34. వృద్ధాప్యమున [1]మసల - వీలు లేనప్పుడు
[2]ఉద్ధరించు సహా - యుల నంప గలవు ॥యేసు॥

35. ఎన్నడు లేనట్టి - ఎన్నో జబ్బులు నేడు
ఉన్నను అవి కూడ - ఊడ్చి వేయుదువు ॥యేసు॥

36. గుంటలు రంధ్రముల్ - కుదుర గట్టుదువు
అంటు వ్యాధుల్ మాకు - అంట నీయవు ॥యేసు॥

37. జిల తీత తిమ్మిరులు - సలుపు చురుకులు పోట్లు
కలవాట్లు నిదుర నడ - కలు ఆపు చేతువు ॥యేసు॥

38. పాములు నాడ - పాములు ఏటిక
పాములను ఊడి - పడునట్లు చేతువు ॥యేసు॥

39. పొరబాటుగా మందు - పుచ్చుకొనుట వలన
దొరలి పడు జబ్బు - దొర్లించ గలవు ॥యేసు॥

40. కండ తగనిది పెరుగ - ఖండించి వేతువు
కొండ నాలుక బల్ల - ఉండ నీయవు ॥యేసు॥

41. సురుపుడు కాయలు - చుండ్రు [3]కురూపంబు
మరియు పెట్టు మందు - పరిహరింతువు ॥యేసు॥

42. మూల మూలనున్న - మురికి రక్తంబు
మాలోని రాళ్ళను - తోలి వేయుదువు ॥యేసు॥

43. [4]స్థూలము తగ్గించి - సుళువు చేయుదువు
శూల నొప్పులు అణచి - శోక మార్పుదువు ॥యేసు॥

---

**1. కదలించుటకు. 2. తోడ్పాటు నందించుట. 3. పొక్కులు, బొబ్బలు (గాయములు).
4. ఊబకాయం.**

### 3వ భాగము

44. [1]ఒడలు నీరు పట్ట - ఒడలి పోజేతువు
పడుచున్నట్టి రక్త - వాంతి కట్టుదువు ॥యేసు॥

45. బహిరంగముగ కన - బడుచున్న దయ్యము
విహరింపకుండను - వెళ్ళ గొట్టుదువు ॥యేసు॥

46. ఇట్టి రోగంబైన - అట్టి రోగంబైన
ఎట్టి రోగంబైన - యేసే బాగు చేయు ॥యేసు॥

47. పేరు లేని వ్యాధి - పేరు లేకుండను
వేరు లేకుండను - [2]పెల్లగింప గలవు ॥యేసు॥

48. అన్ని అవయవములం - దున్న వ్యాధులన్ని
కన్ను చూడకుండ - కడ తేర్చగలవు ॥యేసు॥

49. పరులు విన్న బిడియ - పడి భయము పడుచు
వెరువ కుండ నీకు - వివరించు కొందు ॥యేసు॥

50. ఒకదరిని జబ్బుండ - నొకదరిని మేలు
ప్రకటితంబుగ నే - ర్పరచు చున్నావు ॥యేసు॥

51. జబ్బు నిలువజేయు - సమయమునందు
[3]నిబ్బరమౌ భక్తి - నేర్పింప గలవు ॥యేసు॥

52. మూలికాదులు రోగ - ముల నివారణకై
నేలను మొల్పించు - నీకు స్తోత్రంబు ॥యేసు॥

53. పశ్వాదులకు వచ్చు - వ్యాధు లన్నిటిని
విశ్వాస ప్రార్థనచే - వెడల గొట్టుదువు ॥యేసు॥

54. పురుగులు జంతువులు - కరచిన విషము
హరియించి వేతువు - ఆనంద పర్తువు ॥యేసు॥

### 4వ భాగము

55. భూతాలు రాకుండ - [4]దూతాళి ఖడ్గాలు
చేత బట్టి నిలుచు - సేవకులై యున్నారు ॥యేసు॥

56. పరలోక దూతలు ప్రక్కనే - యుందురు
సరిగా నాకెపుడు పరి - చర్య చేయుదురు ॥యేసు॥

---

**1. శరీరము. 2. నిర్మూలించగలవు. 3. భయము లేకుండా. 4. దూతల వరుస క్రమము.**

57. నా శరీరము నందు – నా యాత్మయందు
నీ శక్తికి దయకు – నిత్య సంస్తుతులు ॥యేసు॥

58. రోగినై యుండగా – రోగ బాధితుల
బాగు కొరకు నేను – ప్రార్థన చేతును ॥యేసు॥

59. దేవుండ వైనను – దీనుల కోసమై
ఈ [1]వసుధపై నరుడ – వై [2]వెలసినావు ॥యేసు॥

60. పరలోక మందును – నరలోక మందును
పరిశుద్ధు లందును – స్థిర వందనములు ॥యేసు॥

61. నీ మతస్థులైన – ఏ మతస్థులైన
నీ మాట నమ్మగా – క్షేమ మిచ్చితివి ॥యేసు॥

62. ఆశీర్వదించుట – నీ శక్తి యిష్టంబు
ఆశీస్సు పొందుట – నా శక్తి యిష్టము ॥యేసు॥

63. యేసు క్రీస్తుగా దేవు – డిలకు వచ్చిన తండ్రి
నా సర్వమని నేను – నమ్మి కొన్నాను ॥యేసు॥

## 52. స్వస్థత

(ఛాయ : దేవా తండ్రి నీకు – దిన దిన స్తుతులు)

శ్రీ యేసు దేవా–మా యేసు దేవా=నీయంద జేరితి–నిత్య ప్రభావా!॥శ్రీ॥

1. ఎట్టి చిక్కులు నన్ను – చుట్టు కొన్నను నిన్నే = పట్టు కొను వాలిమ్ము – [3]ధ్వంశానికి మున్నె ॥శ్రీ॥

2. సేన దయ్యాల్ పిచ్చి – వానిగా జేసిన = వానికి నిను మ్రొక్కు – వాలిచ్చి యున్న ॥శ్రీ॥

3. నను దీవించి పంపు – నరులకు నీ మేలు = పని కట్టుకొని చెప్పి – వత్తు నది చాలు ॥శ్రీ॥

4. జనులకు రక్షణ – అనుభవము అనుభవము = జనక సుతాత్మలకు – [4]స్థవము జే జయము ॥శ్రీ॥

---

**1. భూమిపై. 2. జన్మించినావు. 3. నాశనానికి. 4. స్తుతి.**

## 53. పశ్చాత్తాపము

(తప్పిపోయిన కుమారుడు తిరిగి వచ్చుట)

రా: ముఖారి తా: త్రిపుట

నన్ను దిద్దుము చిన్న ప్రాయము – సన్నుతుండగు నాయనా = నీవు – కన్న తండ్రి వనుచు నేను – నిన్ను జేరితి నాయనా ॥నన్ను॥

1. దూరమునకు బోయి నీ దరి – జేరనైతిని నాయనా = నేను –కారు మూర్ఖపు బిడ్డ నైతిని – [1]కారు వనమున నాయనా ॥నన్ను॥

2. మంచి మార్గము లేదు నాలో–మరణ పాత్రుడ నాయనా = నేను – వంచి తుండనైతి నీ ప్ర – పంచ మందున నాయనా ॥నన్ను॥

3. చాల మారులు తప్పిపోతిని – మేలు గానక నాయనా = నా – చాల మొరల నాలకించుము – జాలిగల నా నాయనా ॥నన్ను॥

4. జ్ఞానమంతయు పాడు చేసి – కానవైతిని నాయనా = నీవు –జ్ఞానము గల తండ్రి వని – [2]జ్ఞప్తి వచ్చెను నాయనా ॥నన్ను॥

5. కొద్ది నరుడను దిద్ది నను నీ – యొద్ద జేర్పుము నాయనా = నీ – యొద్ద జేర్చి బుద్ధి చెప్పుము – [3]మొద్దు నైతిని నాయనా ॥నన్ను॥

6. ఎక్కడను నీ వంటి మార్గము – [4]నెరుగనైతిని నాయనా = నీ – రెక్క చాటున నన్ను చేర్చి – చక్కపరచుము నాయనా ॥నన్ను॥

7. శత్రువగు సైతాను నన్ను – మిత్రు జేయను నాయనా = ఎన్నో – [5]సూత్రములు గల్పించెను నా – నేత్రములకో నాయనా ॥నన్ను॥

8. వాసిగానే పాప లోకపు – వాసుడనో నాయనా = నీ దాసులలో నొకనిగా నను – జేసి [6]కావుమి నాయనా ॥నన్ను॥

---

**1. చీకటి మార్గమున, దట్టమైన అరణ్యమున. 2. గుర్తు. 3. ఫలింపని వృక్ష భాగం. 4. తెలుసుకోలేక పోయాను. 5. మార్గములు. 6. రక్షించు.**

# 54. ప్రార్థన

రా : తిల కాంభోజి　　　　　　　　　　　　తా: ఆట

బహుగా ప్రార్థన చేయుడి - ఇక మీదట - బహుగా ప్రార్థన చేయుడి=
బహుగా ప్రార్థన చేసి - బలమున్ సంపాదించి - మహిలో కీడును
గెల్వుడీ - దేవుని కెపుడు - మహిమ కలుగ నీయుడి ॥బహుగా॥

1. చెడుగెక్కువగు చున్నది - భూలోకమున చెడుగెక్కువగు చున్నది =
[1]చెడుగుపై మంచి పై - చేయ గలదౌనట్లు - విడువక ప్రార్థించుడి -
మీ ప్రార్థన - కడవరకు బోనీయుడి ॥బహుగా॥

2. వాగ్దానములు చూడుడి - దేవుని గ్రంథ - వాగ్దానములు జూడుడి =
వాగ్దా నములె జరుగ-వలసిన కార్యంబుల్ - వాగ్దానములు నమ్మిడి
- ఈ రీతిగా ప్రభువును సన్మానించుడి ॥బహుగా॥

3. [2]విన్దు నన్న దేవుని - వాగ్దానము - విందుగా ధ్యానించుడి = విందులో
నుండగా - వింతగా నెరవేర్పు - బొంది యానందింతురు - ఇది
రెండవ - విందంచు గ్రహియింతురు ॥బహుగా॥

4. విసుగుదల జెంద రాదు - ప్రార్థన నెర - వేర్పు తత్ క్షణమె రాదు =
విసుగున్నచో సిద్ధి - వెనుకకే పోవును - వసియించుడి దేవుని -
వాగ్దానమున - [3]భటుల వలె నిల్వుడి ॥బహుగా॥

5. [4]సంశయము పనికి రాదు - [5]లేశంబైన - సంశయము పనికి రాదు =
సంశయింపక దైవ - సన్నిధి యందు మీ - [6]యంశము విడ జెప్పుడి
- దానికి గొప్ప - యంశ బట్టనీయుడి ॥బహుగా॥

6. [7]సిద్ధి కనుపింప కున్న - వాగ్దానములో-[8]సిద్ధి యున్నది చూడుడి =
సిద్ధి యప్పుడు మీకై - సిద్ధమై వెడలి ప్ర - సిద్ధి లోనికి వచ్చును- మీ
నమ్మిక - వృద్ధి గాంచి నిల్చును ॥బహుగా॥

7. సంతోషమంద రారె - మన దేవుని - సంస్తుతి చేయ రారె = సంతోష
బలముచే - సర్వ కష్టములను - అంతరింప జేతుము -మన దేవుని -
సంతోష పరచెదము ॥బహుగా॥

---

**1.** పాపము. **2.** వినుము. **3.** సైనికులవలె. **4.** అనుమానం. **5.** కొంచమైన.
**6.** ప్రార్థనాంశం. **7,8.** నెరవేర్పు.

8. అంతయు మనదే గదా - యేసుని కున్న - దంతయు మనదే గదా = అంతయు మన ప్రభువు -[1]ఆర్జించి యున్నాడు - స్వంతమని అందుగొనుడి - మీ ఆత్మకు - శాంతి జెందనీయుడి ॥బహుగా॥

9. విజయ జీవనము మనదే - క్రీస్తిచ్చిన - విజయ జీవనము మనదె = విజయ జీవనము మనదె - విశ్వమంతయు మనదె - భజన సంఘంబు మనదె - దేవుండున్న - పరలోక మెల్ల మనదే ॥బహుగా॥

## 55. వేళ ప్రార్థన

రా : మాయామాళవగౌళ తా : ఆట

(ఛాయ : దేవ దేవుని గొప్ప పురము)

దేవ దేవుని మ్రొక్క లెండి - ఓ ప్రియులారా - దేవరాజుని గొల్వరండి= లేవంగానే త్వరగా - దేవుని స్మరియించి - ఆ [2]వెన్క మీ పనులు ఆరంభించుట మేలు ॥దేవ॥

1. మంచము దిగగానే మొదట - మోకాళ్ళూని - మన తండ్రిని తలంచు కొనుట = మంచి పనులన్నిటిన్ - మించిన పని యౌను - కొంచెమైనను [3]బద్ధ - కించుట సరి కాదు ॥దేవ॥

2. అన్నము తినుటకు ముందు - వందనములు - ఆచరించుట గొప్ప విందు = అన్ని దేవుడు మీకు - అందించునని నమ్ము - కొన్న యెడల అందు - కొందు రానందముతో ॥దేవ॥

3. పయనమై ప్రార్థించు కొండి - దేవుడు మిమ్ము - [4]పదిలమ్ముగా నడుపు నండి = భయము కల్గదు మీ - బాట చదునై యుండు - [5]రయముగా వెళ్ళుదురు - రంజిల్లు మీ మనస్సు ॥దేవ॥

4. ఆపదలో ప్రార్థించు కొండి - అది తప్పును - అపుడాయనను స్తుతించండి = మీ పైన దేవునికి - [6]మెండైన ప్రేమయని - యీ పనిలో మీరు గ్ర - హించు కొన వలయును ॥దేవ॥

5. ఇబ్బందిలో ప్రార్థించండి - అది తీరును - ఎంతో సంతుష్టి పొందండి= జబ్బులో ప్రార్థించి - స్వస్థత నొందండి - అబ్బును దేవుని - ఆశ్రయించెడి వాలు ॥దేవ॥

---

**1. సంపాదించి. 2. తరువాత. 3. నిర్లక్ష్యం చేయుట. 4. జాగ్రత్తగా. 5. త్వరగా. 6. అధికమైన.**

6. దేవుడే మన మానవుండై – యేసు క్రీస్తుగా – వెలసి తిరిగె నీయిల పై= చావొంది చావును – చంపి జీవించెను – కావున మనకు మో – క్షంబు నమ్మిన యెడల ॥దేవ॥
7. ఎన్ని తిరిగిన పోవు పోవు – పాపంబులు – ఎంత ఏడ్చిన పోవు పోవు= ఎన్నాళ్ళు పుణ్య క్రియ – లెన్ని చేసిన పోవు – అన్ని చేసిన క్రీస్తు – నందు నమ్మిన గాని ॥దేవ॥

## 56. సమర్పణ

రా : యదుకుల కాంభోజి తా : ఆది

తనువు నాదిదిగో గై – కొనుమీ యో ప్రభువా నీ – పనికి [1]ప్రతిష్టింపు మీ = దినములు క్షణములు – దీసికొని యవి నీదు వినుతిన్ ప్రవహింప జే – యను శక్తి నీయుమీ ॥తనువు॥

1. ఘనమైన నీ ప్రేమ – కారణంబున నీకై – పని చేయ జేతులివిగో = [2]అనయంబు నీ విషయ – మై సొగసుగా చురుకు – దనముతో బరుగెత్త – వినయ పాదము లివిగో ॥తనువు॥
2. స్వరమిదిగో కొనుమీ – వర రాజా నిను గూర్చి – నిరతమ్ము పాడ నిమ్ము = మరియు పెదవు లివిగో – మహానీయమైన నీ – పరిశుద్ధ వార్తతో – పరి పూర్ణముగ నింపు ॥తనువు॥
3. వెండి పసిడి యివిగో – [3]వీసమైనను నాకై – యుండ వలెనని కోరను= నిండైన నీ యిష్ట – నియమంబు చొప్పున – మెండుగ వాడ బరి – మితియౌ జ్ఞానంబిదిగో ॥తనువు॥
4. నా యిష్టమిదిగో యిది – నీ యిష్టముగ జేయ – నా యిష్ట మిక కాదది = నా [4]యిచ్ఛ యున్నట్టి – నా హృదయ మిదిగో నీ – కే యిది యె రాజా – కీయ సింహాసనమౌ ॥తనువు॥
5. ఉన్న నా ప్రేమ నీ – సన్నిధానమున నే – నెన్నడు ధారబోయన్ = నన్ను నీ వానిగా – నాథా గైకొను మపుడు – [5]చెన్నుగ నీ వశమై స్థిరముగ నుండెద ॥తనువు॥

---

1. సమర్పింపుము. 2. ఎల్లప్పుడు. 3. కొంచెమైనను. 4. కోరిక. 5. పూర్తిగా.

## 57. ప్రభువు ప్రార్థన

రా: శహనా తా: ఆది

పరలోకమందున - వసియించు మా తండ్రి = పరిశుద్ధ పరుప - బడు గాక నీ పేరు ||పర||

1. నీ రాజ్యంబు వచ్చు - [1]నీ చిత్తంబు [2]దివిని = ఏ రీతిని జరుగునో - ఆ రీతి [3]నిల జరుగు ||పర||

2. జీవనోపాధియై - [4]చేలగు మా యన్నము = నీవు మా కోసమై -నేడు దయ చేయుము ||పర||

3. మా ఋణస్థుల మేము - మన్నించు చున్నట్లుగా = మా [5]ఋణంబుల నీవు - మన్నించు చుండుము ||పర||

4. మము శోధనలోకి - మరల నీయకుము = మము కీడులో నుండి - [6]మళ్ళించు కొని పొమ్ము ||పర||

5. నీదె సామ్రాజ్యంబు - నీదే యౌను శక్తి = నీదె యౌను మహిమ - నిత్యంబును నామెన్ ||పర||

## 58. హృదయ శుద్ధి కీర్తన

రా : పంతువరాళి తా : ఆది

(ఛాయ : అయ్యో! ఇది యెంత దుఃఖము)

ఏకాంత స్థలము కోరుము - దేవుని ప్రార్థింప - ఏకాంత స్థలము చేరుము = ఏకాంత స్థలము - చేరి మోకాళ్ళ మీద వుండి - లోకాశలను మదికి - రాకుండ చూచు కొనుము ||ఏకాంత||

1. [7]ఊహలోని పాపములను - ఒప్పుకొనుము తండ్రి యెదుట = దేహము లోపల కవియె - దిగుచు నిన్ను బాధ పెట్టును ||ఏకాంత||

2. మాటలందలి పాపములను - మన్నించుమని వేడుకొనుము = ఆట పాటలందు మాట - లాడుటయు నేరంబులగును ||ఏకాంత||

---

**1. ఆలోచన. 2. పరలోకము. 3. భూమి. 4. వృద్ధి. 5. అపరాధములు 6. తప్పించు. 7. ఆలోచన.**

3. చేయబోయి మాను చెడ్డ - [1]చేతలన్ని ఒప్పుకొనుము = ఈ యత్న పాపంబు లెల్ల - [2]ఎన్నికలోనికి వచ్చును గాన ॥ఏకాంత॥

4. పాప క్రియలు అతి దుఃఖముతో - ప్రభుని యెదుట ఒప్పుకొనుము = పాపము మరల చేయనట్టి - ప్రయత్నంబుల్ చేయవలెను ॥ఏకాంత॥

5. ఎవరిని అల్లరి పెట్టినావో - వారి యొద్ద ఒప్పుకొనుము = ఎవరి యొద్ద చెప్పినావో - వారి యొద్ద ఒప్పుకొనుము ॥ఏకాంత॥

6. తప్పు వినుట సరదా యైన - తప్పే తప్పు ఒప్పుకొనుము = తప్పు తట్టు ఆకర్షించు - తగని ఆట పాట లేల ॥ఏకాంత॥

7. కలలో చేసిన తప్పులెల్ల - [3]కర్త యెదుట ఒప్పుకొనుము = తలపులో లేనిది యెట్లు - కల లోనికి వచ్చి యుండును ॥ఏకాంత॥

8. నిన్ను మరల సిలువ వేసి - యున్న పాప జీవినయ్యో = నన్ను క్షమియించుమని - యన్న నరులు మారు వారు ॥ఏకాంత॥

9. చెడుగు మాని మంచి పనులు - చేయకున్న పాపమగును =పడియు లేవకున్న గొప్ప - పాప మగును పాప మగును ॥ఏకాంత॥

10. దుష్టులు వర్ధిల్లుట చూచి - కష్టము పెట్టు కొనరాదు = కష్టము పెట్టుకొన్న నీవు - దుష్టుడవుగా మారినట్టే ॥ఏకాంత॥

11. భక్తి పరుల శ్రమలు చూచి - భక్తిహీనులని యనవద్దు = భక్తుల శ్రమలకు ముందు - [4]బహుమానంబు దొరుక గలదు ॥ఏకాంత॥

12. బీదల కాహారము బెట్ట - వెనుకదీసి పొమ్మన రాదు = నీ ధనము నీకే కాదు అది - నిను [5]గని దేహి!యను వారికిని ॥ఏకాంత॥

13. రోగులను దర్శింప బోవ - రోతయని భావింప వద్దు = బాగుపడు పర్యంతము వరకు - పరిచర్య చేయుట మెప్పు ॥ఏకాంత॥

14. ఎట్టి యబద్ధాలు పలుకు - నట్టి వారికి నరకమంచు=చిట్ట చివరి పుస్తకంబు - చెప్పునది [6]యోచన చేయుము ॥ఏకాంత॥

---

**1.** క్రియలన్ని. **2.** పరిగణలోనికి. **3.** దేవుడు. **4.** ఆశీర్వాదంబు. **5.** చూచి.
**6.** ఆలోచన.

15. జీవ రాసులను బాదుట - జీవహింస నేరమౌను = దేవుడు నిన్నడుగ జెప్పు - [1]తెగువ గలుగ గలదా నీకు ॥ఏకాంత॥

16. ఒకరి వంక మీద పెట్టి - ఒకరి ననుట పిరికితనము = ముఖము యెదుట అడిగి స్నేహ-మును గలిగించు కొనుట మెరుగు ॥ఏకాంత॥

17. గుడిలో కూర్చొని కార్యక్రమము - గుర్తింప కుండుట యశ్రద్ధ = చెడ గొట్టి వేయు చుండు - [2]పెడ చూపు మనో నిదానము ॥ఏకాంత॥

18. వాక్యాహారము తినని యెడల - బలమాత్మకు లభించు టెట్లు = వాక్య గ్రంథములోని దేవుని - పలుకు వినక నడుచుటెట్లు ॥ఏకాంత॥

19. దిన ప్రార్థనలు చేయని యెడల - దేవుని శ్వాస పొందు టెట్లు = మనసులోని స్వీయ శ్వాస - [3]మలినము పోవుట యెట్లు ॥ఏకాంత॥

20. పరులకు బోధించు సేవ - జరుపలేక యున్న యెడల = పరమ భక్తి పరులకైన - బహుమానంబు దొరుకుట యెట్లు ॥ఏకాంత॥

21. ప్రభువు కొరకు పని చేసిన - వారికి తాను బాకీ పడడు = సభ నిమిత్తము చేసినది తన - స్వంతము కన్నట్టె యెంచు ॥ఏకాంత॥

22. చందా నీది కాదు క్రీస్తు - సంఘాభి వృద్ధికే చెందు = చందా వేయుము ప్రభువు నీకే - చందా వేయును నీకు [4]అరోహి ॥ఏకాంత॥

23. యేసు నామ మందు మనము - యేది చేసిన [5]సఫలమగును = యేసు క్రీస్తు పేరున చేయు - నేదైన దేవునికి మహిమ ॥ఏకాంత॥

24. దేవా! నాకు కనబడు మన్న - దేవ దర్శన మగును నీకు = పావనంబగు రూపము చూచి-బహుగా సంతోషించగలవు ॥ఏకాంత॥

25. దేవా! మాటలాడు మన్న - దేవ వాక్కు వినబడు నీకు = నీవు అడిగిన ప్రశ్నల కెల్ల - నిజము తెలియ నగును నీకు ॥ఏకాంత॥

26. తప్పు వివరము చెప్పకుండ - తప్పు మన్నించు మని యన్న = తప్పు తప్పుగానే యుండు - తప్పు దారి వృద్ధి పొందు ॥ఏకాంత॥

---

**1. ధైర్యం. 2. నిర్లక్ష్యపు చూపు. 3. పాపము. 4. ఎదుగుటకు. 5. నెరవేర్పు కలుగును.**

27. ఏడు తరగతులున్నవి నీది - ఏదో తెలిసి కొనుము యిపుడే = కీడు
మాని మంచి చేసిన - క్రింది తరగతి దొరుకునేమో ॥ఏకాంత॥

28. నరుల మీద ప్రేమ క్రీస్తు - వరుని మీద ప్రేమయున్న = పరలోకమున
వరుడు ఉన్న - పై తరగతిలోనే చేరుదువు ॥ఏకాంత॥

29. ఆలోచింప కుండ ప్రశ్న - అడుగ వద్దు నరుడు కాడు = నీ లోని
జ్ఞానము వలన - [1]నిరుకు తెలసిన వడుగ నేల ॥ఏకాంత॥

30. [2]మోటు మాటలాడ వద్దు -మోటు పనులు చేయ వద్దు = చాటున
చేసిన పాపములు - సమయ మపుడు బైలు పడును ॥ఏకాంత॥

31. ఉత్తర మాలస్యముగా వచ్చిన - ఉత్తర మసలే రాక యున్న=ఉత్తమ
విశ్వాసమును ప్రార్ధన - ఉత్తవియై పోవును విచారము ॥ఏకాంత॥

32. వ్యర్ధమైన ఊహలు మాటలు - పనులు నిన్ను వ్యర్థపర్చును = [3]తీర్ధము
వలెనే పాపము త్రాగిన - తీర్పు శిక్ష సహింప జాలవు ॥ఏకాంత॥

33. ఏ పాపమున కైన పరుల - కే శిక్షయును రాకుండెను = నా పాపము
లకు శిక్ష కలుగు - నా? యన్న అజ్ఞాన మగును ॥ఏకాంత॥

34. ఉదరమునకు శరీరమునకు - ఉండవలెను శుద్ధి గాని=హృదయ శుద్ధి
చేసి ప్రభుని - ఎదుటికి రావలెను సుమీ్మ ॥ఏకాంత॥

35. సభకు వేళ రానప్పుడు - ప్రభువే రాత్రి భోజన మిచ్చు = సభకు వేళ
వచ్చినపుడు - సభతో కలిసి పుచ్చుకొనుము ॥ఏకాంత॥

36. ఎంత ఎన్ని శ్రమలు రాగా - యేసుని బట్టియైన మేలే = సంతోషించుము
అంతము వరకు - సహియించిన [4]ధన్యత కలుగు ॥ఏకాంత॥

37. ఇల్లు వాకిలి సామానులు-యెల్ల శుద్ధిగ నుండ వలెను=ఉల్లాసముతో
దేవుని సన్నిధి - నూరకె యుండ వలెను విసుగక ॥ఏకాంత॥

38. కోపము ద్వేషము తప్పుడు భావము-కుట్రా లోచనతో కూర్చుండుట =
శాపారోపణ తిక్క యిట్టి - సకల దుర్గుణములు [5]ముప్పే ॥ఏకాంత॥

---

**1. మార్గము. 2. మూర్ఖపు. 3. నీరు. 4. మేలు. 5. ప్రమాదమే.**

39. దిద్దుకొనుము నిన్ను నీవే – దిద్దగలవు సభను పిదప = దిద్దుకొనని నీ కంటిలో – పెద్ద దూల మందురు కొందరు ||ఏకాంత||

40. సన్నిధి యందె అన్నియు పరి–ష్కారమగును తెలిసి కొనుము= సన్నిధిలో నీవున్న యెడల – సన్నిధి నీలో వుండును సుమ్మీ ||ఏకాంత||

41. ప్రార్ధన వాలు రానప్పుడు – ప్రార్ధన ఎక్కువ చేయ వలెను = ప్రార్ధన యేసు నామ మందు – అర్ధములతో బైలు దేరును ||ఏకాంత||

42. ఎక్కువ పనులు వున్న నాడే – ఎక్కువ ప్రార్ధన చేయ వలెను = ఎక్కువ పని లోని సగము – అక్కడపుడే [1]సఫల మగును ||ఏకాంత||

43. నీవు నా పని మీద వెళ్ళుము – నేను నీ పని మీద వెళ్ళుదు = ఈ విచిత్రమైన మాట – యేసు ప్రభువు పలుకు చుండు ||ఏకాంత||

44. జనకునికి తెలియదా? అనుచు – [2]మనవి చేయుట మానరాదు= మనవి విందునన్న తండ్రి – మనవి మానివేయు మనెనా? ||ఏకాంత||

45. ఎప్పుడు చెడుగు నీ లోనికి – ఎగిరి వచ్చునో అప్పుడే = అప్పుడె నరక మార్గమందు – అడుగు బెట్టిన వాడ వగుదువు ||ఏకాంత||

46. ప్రతిదియు నీ మనస్సులోనే – ప్రార్ధనలోనికి పెట్టవలయు = [3]మతికి జవాబిచ్చును తండ్రి – స్తుతులుగ మార్చుము ప్రార్ధన లెల్ల ||ఏకాంత||

47. చిన్న పాపమైన ఆత్మ – జీవమున్ తగ్గించు చుండు = చిన్ని చిల్లి పాత్ర నీటిన్ – చివరకు లేకుండా జేయును ||ఏకాంత||

48. దేవ దూతలు నీ యొద్ద – [4]కావలిగా నుందురు గాని = కావలి లేదను సైతాను సే – వకులు కూడ ఉందురు సుమ్మి ||ఏకాంత||

49. నీకు మోక్షము లేదను మాట – నిత్యము వినబడుచు నుండు = నాకు క్రీస్తుని బట్టి మోక్షము – లేకుండ పోదనుచు నుండుము ||ఏకాంత||

50. కష్టాల మేఘముల వెనుక – కలడు నీతి సూర్యుడు క్రీస్తు = దృష్టించు చున్నాడు నిన్ను – దిగులు పడకు దిగులు పడకు ||ఏకాంత||

---

**1. నెరవేర్పు అగును. 2. ప్రార్ధన. 3. ఆలోచన. 4. రక్షణగా.**

51. నరలోక పాపాలు చూడు – నరకమునకు నిను దిగ లాగు = పరలోకము వైపు చూడు – పైకి నిన్ను ఎత్తు చుండు ॥ఏకాంత॥

52. జనక సుతాత్మలకు తగినట్టు – సంస్తుతి చేయలేము మనము = మనకు చేత నై నంత – మట్టునకు చేయుదము లెండి ॥ఏకాంత॥

## 59. విశ్వాసికి ఏ కొదువయు లేదు ( దా. కీర్తన 23)

### 1వ భాగము

రా : అసావేరి తా : త్రిపుట

నాకేమి కొదువ – నాధుడుండ – ఇక = శ్రీకరుండగు దేవుడే నా శ్రేష్ఠ పాలకుడు – నా – యేక రక్షకుడు ॥నాకేమి॥

1. ఎన్నటికైన – ఎండనట్టి = సన్న పచ్చిక వంటి తరుగని – సదుపాయంబుల్ – నా – కెన్నో చేయున్ గనుక ॥నాకేమి॥

2. [1]తనివి తీరన్ మే – ళ్ళనుభవింప = నను సదా మేళ్ళనెడి పచ్చిక – నడిమి [2]మృదువుగ – పండు – కొనజేయును గనుక ॥నాకేమి॥

3. ఎంత శోధన – యెండ యున్న = ఎంతకు [3]న్నోరిగరదెపుడు – శాంత జలములు – నా – చెంతనే యుండున్ గనుక ॥నాకేమి॥

4. తప్పిపోయిన నన్ – దారిన్ బెట్టి = తెప్పరిల్ల చేసి నాకు – తీర్చు నలసటను – నా – తప్పు మన్నించున్ గనుక ॥నాకేమి॥

5. నీతి మార్గమునన్ – నిల్పును నన్ను = నీతి లేని నాకు తన సు – నీతి దయ చేయున్ – స్వ – నీతినిన్ ద్రుంచున్ గనుక ॥నాకేమి॥

6. చావు చీకట్ల – శక్తియుండు = లోయలో బడి పోవలసినను – నే [4]వెరవకుండ – నా – దేవుడే తోడు గనుక ॥నాకేమి॥

7. కష్టంబులను చీ – కటి లోయలో = స్పష్టముగ ఘన సౌఖ్యమును నా – దృష్టికిం జూపి – నా –నష్టముల్ దీర్చున్ గనుక ॥నాకేమి॥

8. మీద పడునట్టి – శోధనలన్ = నా దరికి రానీక [5]దండము – నన్ను లాగుచును – నా – కాదరణ యౌను గనుక ॥నాకేమి॥

---

**1. తృప్తి తీరా. 2. సున్నితముగా. 3. నోరు ఎండిపోదు. 4. భయపడకుండా. 5. చేయి.**

9. పగవారల్ సిగ్గు – పడునట్లుగా = జగతి యెరుగని సౌఖ్య భోజన – మగు పరచుచున్ – హా! – తగినదే పెట్టున్ గనుక ॥నాకేమి॥

10. తన యాత్మనంద – తైలంబుతో = అను దినము తలయంటి విసుగు – కొనక తడుచును – నా – కను నీళ్ళన్నీ గనుక ॥నాకేమి॥

11. పలు విధములైన – భాగ్యములతో = వెలుపలికి దిగ వెడలు నట్టి – వెలగల గిన్నె – నా – కలిమిగా జేయున్ గనుక ॥నాకేమి॥

12. బ్రతుకంతటన్ కృ – పా క్షేమములు = వదల కుండగ వచ్చు నాతో – సు దినములు గల్గు – [1]నా – పదలు సంపదలౌ గనుక ॥నాకేమి॥

13. [2]దురితంబు లుండు – ధరణి నాకు = [3]ఇరవు కాదిక నెప్పటికి నా – పరమ దేవుని – మం – దిరమె – నా ఇల్లు గనుక ॥నాకేమి॥

**2వ భాగము**

14. కావలసిన వెల్ల – కనబడ గలవు = ఏవి యడిగిన వాని నిచ్చి– వేయును తండ్రి – ఇచ్చి ॥నాకేమి॥

15. ధన సహాయంబు – మనకు గల్గు = అనుదినంబు –తండ్రి మనకు [4]అక్కరలు తీర్చు – మన ॥నాకేమి॥

16. బస ఏర్పాటులు మా – ప్రభువే చేయున్ = బస దిగిన స్థలమందు మా – ప్రభువే నివసించున్ – మా ॥నాకేమి॥

17. ప్రభువు దూతలును – పరిశుద్ధులున్ = [5]విభవముగ మన మధ్య [6]మసలుచు – వెలుగు చుందురుగా – హా ॥నాకేమి॥

18. జనకుని యిష్ట – జనము వచ్చు = తనకు యిష్టము గాని జనమును – [7]దరికి రానీయడు – ఈ ॥నాకేమి॥

19. మా మిత్రులైన – మహిమ దూతలే = క్షేమమునకై మా చుట్టు – చేరి [8]కాయుదురు – చుట్టు ॥నాకేమి॥

20. అందరు మేళ్ళు – అనుభ వింప = విందుగా సమకూడు వార్తలు – విని పించును – తండ్రి ॥నాకేమి॥

---

**1. ఆపదలు. 2. పాపాత్ములుండు. 3. చోటు. 4. అవసరాలు. 5. వైభవముగా. 6. తిరుగుచు, సంచరించుచు. 7. దగ్గరకు. 8. కాపాడుదురు, రక్షించుదురు.**

21. ప్రభుని శరీర – రక్తములు= [1]ఉభయ జీవితములకు మేలై – ఉండును నాకు – మేలై ॥నాకేమి॥
22. నైజ పాపములు – నశియించుటకే = భోజనము వడ్డించును – రాజే స్వయముగా – దేవ ॥నాకేమి॥
23. నీ మనసు లోనివి – నెర వేరును = క్షేమముగనే ఉండ వలయు – చింత లేకుండ – నీవు ॥నాకేమి॥
24. నాకు నా తండ్రి – నర రూపముతో = త్రైకుని రీతిగ కనబడి – ధైర్య మిచ్చును – నాకు ॥నాకేమి॥
25. జనక సుతాత్మ – లను దేవుడు = ఘనముగా యుగ యుగములన్నిట – వినుతు లొందును – నేనా – యన గొర్రెనే గనుక ॥నాకేమి॥

## 60. యేసే విశ్వాసికి ఆధారము

రా: మోహన తా: మిశ్రచాపు

నీవే యని నమ్మిక – యేసు నాకు – నీవే యని నమ్మిక = నీవే మార్గంబు నీవే సత్యంబు – నీవే జీవంబు – నీవే సర్వంబు ॥నీవే॥

1. పెడదారిని బోవగా – నా మీదికి – [2]ఇడుమ లెన్నియో రాగా = అడవిలో బడి నేను – [3]అడలుచు నుండగ – తడవకుండ దొరుకు – ధన్యమౌ మార్గంబు ॥నీవే॥
2. [4]తడవని దారి దొరుక – దానింబడి నే – నడుచు టెట్లో తెలియక= జడియు చుండగ నన్ను – జాగ్రత్తగా కడకు – నడిపించు కొని వెళ్ళు – [5]నయ మార్గ దర్శివి ॥నీవే॥
3. [6]కారు మేఘము పట్టగ–నా మనస్సులో–[7]కటిక చీకటి పుట్టగా = ఘోరా పదల జేరి – దారి యని భ్రమ పడగా – తేరి చూడ గల్గు [8]తేజోమయ మార్గంబు ॥నీవే॥
4. లేనిపోని మార్గంబు–లెన్నో యుండ–జ్ఞానోప దేశంబు=[9]మానుగ జేయుచు – వానిని ఖండించి – నేనే మార్గంబన్న – నిజమైన మార్గంబు ॥నీవే॥

---

**1.** **"ఉభయ" అనగా రెండు ఇహ (ఈ) లోక జీవనం, పరలోక జీవనం. 2. కష్టం. 3. భయపడుతుండగా. 4. తెలియని మార్గం. 5. నూతన గమ్యం చూపేవాడివి. 6. నల్లని. 7. ఘోరమైన, భయంకరమైన. 8. ప్రకాశమానమైన. 9. మాన్పింప.**

5. ఎటు జూచిన మార్గములే – మోసము చేయు – హీన శత్రు వర్గములే= ఎటు బోవ వలయునో నే – నెరుగని వాడనై – [1]కట కటయని యేడ్వ – ఘన మోక్ష మార్గంబు ॥నీవే॥

6. జబ్బు మరల [2]ముదరగా – కల ధైర్యంబు – జారి గుండె లదరగా= [3]నిబ్బర ముగా మనసు – నిలువక యున్నపుడు – [4]దబ్బున నను జేర్చు – దయగల వైద్యుడవు ॥నీవే॥

7. నరలోకము నుండి – పరలోకంబు – వరకు నిచ్చెనగా నుండి = నరులకు ముందుగా – నడచుచు ముక్తికి – సరిగా కొనిపోవు సు – స్థిరమైన మార్గంబు ॥నీవే॥

8. ధైర్యంబుగా నుండుము – ఓ విశ్వాసీ! – ధైర్యంబుగా నుండుము= ధైర్యంబు తో దేవుని – ఆత్మతో స్తుతియించి – వచ్చిన శ్రమలలో – ఆనందించుము ॥నీవే॥

9. నీకు తోడై యుంటిని – నీ మనవిని – [5]ఆలించి యుంటిని = అన్నిటి నుండి నిన్ – ఆదరించిన తండ్రిన్ – ఆనందముతో – స్తోత్రించు చుండుము ॥నీవే॥

## 61. దేవుడే నా పక్షము

రా: హరి కాంభోజి తా: ఆట

పరమ దేవుండే నా [6]పక్షమై యుండగా – నరుడేమి చేయగలడు – ఆ= పరమ జనకుండే నా – పట్టై యుండగ పాప – పరుడేమి చేయ గలడు ॥పరమ॥

1. రక్షకుండే నా పక్షమై యుండగ – శిక్షించు వాడెవ్వడు – నన్ను = రక్షించు ప్రభువే నా – శిక్ష పొందగ నన్ను– భక్షించు వాడెవ్వడు ॥పరమ॥

2. దైవాత్మయే నా తనువులో నుండ సై – తానింకేమి చేయును –ఆ= జీవాత్మ యే నా – జీవమై యుండగ [7]ని – ర్జీవుడేమి చేయును ॥పరమ॥

3. దైవ దూతలే నా దరిని నుండగ నన్ను – దయ్యాలేమి చేయును– [8]సావ = ధానంబుగ కావలి యుండ – పిశాచులేమి చేయును ॥పరమ॥

---

**1. అయ్యో! అయ్యో! 2. అధికముగా. 3. ధైర్యముగా. 4. వెంటనే. 5. విని. 6. సహాయకుడై. 7. జీవం లేనివాడు. 8. ఏకాగ్రతతో కూడిన.**

4. కీడు కేవలముగా కీడంచు భావించి – ఖిన్నుడనై పోదునా – ఆ= కీడు చాటున ప్రభువు క్రీస్తు దాచిన మేలు –చూడ కుండగ నుందునా ॥పరమ॥
5. శత్రువు లెల్ల నను జంప జూచిన [1]లే – శంబైన నే [2]జడియను –నా= మిత్రులౌ భక్తుల మేలైన ప్రార్థనల్–మించున్ ధైర్యము విడువను ॥పరమ॥
6. పరమ ధర్మము లెల్ల పట్టించినావు గదా – నీకు వరాలకేమి ఇబ్బంది = వాక్యము విడదీసి – నేర్చుకొన్న నీకు ఏమి ఇబ్బంది ॥పరమ॥
7. నీ దరిని పరలోక సంబంధమైన దొరలయొక్క సిబ్బంది = నీ వద్దనున్నది ఏమి భయము? మనకు లేదు ఇబ్బంది – ఉన్నది [3]సిబ్బంది ॥పరమ॥

## 62. క్రీస్తే విశ్వాసికి ప్రోత్సాహము

రా: కాంభోజి తా: త్రిపుట

నాకింత ప్రోత్సాహా – నందముల్ గల్గుట – కే కర్త ఘనమైన – [4]హేతువై యుండు = నాకు గల యున్నత కారణమే – నాధుడగును నేను మరియు–శ్రీ కరంబగు నామ మేది–సిల్వబద్ధ యేసు క్రీస్తే ॥నాకింత॥

1. ఎవరు నా భక్తికి – [5]హితమైనట్టి పునాది – ఎవరు నా కంఠంబు–నెత్తెన్ పాటలతో = ఎవరు నా పాపముల భారము–నెత్తుకొని దేవునికి– నాకును – చివరకున్ స్నేహంబు కల్పిరి – సిల్వబద్ధ యేసు క్రీస్తే ॥నాకింత॥
2. నేను నా విధులెల్ల–నిశ్చయంబుగ నెరుగ–జ్ఞాన మిచ్చుచు నుండు– జ్ఞాని యెవ్వారు= వాని యెడల నను యదార్థ–పరునిగా గా–వించి యవి నా–చే నెరవేర్పించు నెవరు–సిల్వబద్ధ యేసు క్రీస్తే ॥నాకింత॥
3. ఎవరు నా శత్రువు–నెదిరించి గెల్చిరి–ఎవరు నా శోకంబు–నెగుర గొట్టిరి=ఎవరు నా హృదయంపు మూర్ఛను–నీడ్చి సేద దీర్చి మనసు – చివుకు మను గాయంబు మాన్పిరి–సిల్వబద్ధ యేసు క్రీస్తే ॥నాకింత॥
4. మరణంబులో నాకు–చిర జీవ మెవ్వారు–మరణంబునకై గొప్ప – మరణ మెవ్వారు=[6]విరివి లేని మహిమ సేనలు–దరిని నుండగ నన్ను చెంతను – స్థిరముగా స్థాపించు నెవరు – సిల్వబద్ధ యేసు క్రీస్తే ॥నాకింత॥

---

**1. కొంచమైనను. 2. భయపడను. 3. దూతల సైన్య సమూహం. 4. కారణము. 5. మంచిదైనటువంటి. 6. అధికమైన, ఎక్కువైన.**

Bible Mission HQ Guntur

5. నన్ను రక్షింప మర–ణం బొందియు సమాధి–నెన్నటికిని గెల్చి – యున్న ప్రభునందు = ఉన్న విశ్వాసంబె నాకు – ఉత్సవంబును గలుగ జేయును – [1]చెన్నుగా నా ప్రభుని కెవ్వరు – సిల్వబద్ధ యేసు క్రీస్తే ॥నాకింత॥

## 63. శ్రమలోని విలువ (యోబు చరిత్ర)

రా: మోహన తా: చాపు

మానవుడు శ్రమను – పొందక దైవ – మానవుడెటు కాగలడో= [2]కానక పడిన – వానిని దైవ మానవునిగ చేయంగ–శ్రమలు [3]పరమా శ్రమము చేసె ॥మానవుడు॥

1. కాలకుండ నే – [4]మేలిమి యగునే – [5]కనకము [6]కొలిమి యందు = కాలిన [7]మష్టు – రాలిపోవును – కలుగును విలువగు కాంతి– ఆలాగుననే – ఈ లోకమున ॥మానవుడు॥

2. విజయుడు యోబును–ఋజువు చేయనై– [8]వృజినమూర్తి కిడె సెలవు = నిజ సౌఖ్యంబు – నిలిచి పోయెను – భుజములపై శ్రమలున్న – భక్తి పోదు – [9]రక్తి పోదు ॥మానవుడు॥

3. పశువులు భాగ్యము – బిడ్డలు పోయి – నష్టము కలిగిన గాని = [10]అసువు లూడిన – విసుగు పడునె –[11]యశము [12]గణింపడె యోబు–సణగ కెపుడు – సంతోషించుము ॥మానవుడు॥

4. నిందలు అవమా – నములు దూషణ – గందర గోళములున్నా= నెందును దేవుని – దూషింపక కడు – భూషించెను గదా యోబు –[13]సందియములు –చాలించు మిక ॥మానవుడు॥

5. హితుల [14]తర్కము –[15]సతి దూషణములు – [16]నతి కల్పన లుండినను= అతని భక్తి – అధికంబాయె – అదియే గదా! నిజ భక్తి – మతి దలంచి – [17]నుతి చేయుమిక ॥మానవుడు॥

6. శ్రమలుపకారం – శ్రమలే హారం – శ్రమలాత్మకు [18]శృంగారం =శ్రమల వల్లనే – సకల స్వనీతి – సమసి పోవును గాన – శ్రమల యందే సంతోషించుము ॥మానవుడు॥

---

1. ఎదుర్కొనువాడైన. 2. తెలియక. 3. అధికముగా ఆశ్రయింప. 4. శ్రేష్ఠమైన. 5. బంగారం. 6. నిప్పుల గొయ్యి. 7. మట్టి. 8. అపవాది. 9. అనురాగం. 10. ప్రాణాలు పోయిన. 11. కీర్తి. 12. లెక్కించడు. 13. సందేహములు. 14. వాదము. 15. భార్య. 16. అధికమైన. 17. స్తుతి. 18. సౌందర్యం.

7. ఎన్ని శపించిన - తన జన్మమునే - తననె శపించును గాని = ఎన్నడు దేవుని - ఏమియు ననడు - ఎంతటి [1]దొడ్డబుద్ధి - బుద్ధి గలిగి - పూజింపు మిక ||మానవుడు||

8. మహిని యేసే - మహా శ్రమ పొంది-మహిమకు వెళ్ళెను గాదే! = మహిమ కోరని - మనుజుడెవ్వడు - మర్యాదగా నెవడిచ్చు - శ్రమలు లేక - స్వర్గము లేదు ||మానవుడు||

9. శ్రమల మార్గమే - విమల మార్గము - శ్రమ భక్తుని కాశ్రమము= శ్రమలే సంపూ - ర్ణంబగు దైవ -మానవునిగ జేయు గదా - శాంతి గలుగు - కాంతి వెలుగు ||మానవుడు||

10. పేద క్రైస్తవుడా! - సేద దీర్చుకో - నీదే గదా [2]యాముక్తి = బాధలు పొందిన - [3]ఖేదము పొందకు - వాదము లాడకు మరల - [4]మోద మొందుము - మోక్ష మొందుము ||మానవుడు||

## 64. స్థిమితము లేని బ్రతుకు

స్థిమితము లేదు గదా - మానవునికి -[5]క్షితి యందు శ్రమలే గదా =
శ్రమలే ఎచ్చోటను - శ్రమలే ఏ వేళను
శ్రమలు పోగా క్రొత్త - శ్రమలు వచ్చు చుండును
శ్రమలే మనము బ్రతుకు - సమయంబు పొడుగున
శ్రమ పెట్టుచున్నవి - సౌఖ్యమేది మనకు =
తమలో కొందరిట్లు - తలచుకొనుచున్నారు ||స్థిమి||

1. మంచు రాత్రులు హాని - పిమ్మట వచ్చు - మండు వేసవి హాని =
వానా కాలము హాని - వరద దినములు హాని
గాలివాన హాని - ధూళి మేఘము హాని =
ప్రతి కాలమును హాని - బ్రతుకంత యును హాని ||స్థిమి||

2. [6]నీటి యోడలు హాని - ప్రయాణములో - [7]నింగి యోడలు హాని =
బండ మీద హాని - వంతెనపై హాని

---

**1.** గొప్ప బుద్ధి. **2.** మోక్షం, పరలోకం. **3.** దు:ఖము. **4.** సంతోషము. **5.** ఉర్వి. **6.** నీటిపై ప్రయాణం చేసే ఓడలు. **7.** ఆకాశంలో ప్రయాణం చేసే విమానాలు.

గనులలోను హాని - పనులన్నిటను హాని
బాట యందున హాని - ఆట యందున హాని
ఒంటి యందున హాని - ఇంటి యందున హాని =
యుద్ధభూమి హాని - యుద్ధాయుధము హాని ॥స్థిమి॥

3. [1]ద్రవ్య భాగ్యము హాని - ఇబ్బందులును - దారిద్ర్యంబును హాని=
దొంగ దోపిడి హాని - [2]దూబరి తనము హాని
అప్పు చేయుట హాని - అప్పు తీర్చక హాని
జబ్బు వల్ల హాని - చావు వల్ల హాని =
ప్రతి స్థితియును హాని - బ్రతుకంతయును హాని ॥స్థిమి॥

4. వేని వలన మేలో - వాని నమర్చి - పెట్టి యున్నాడు తండ్రి=
గాని ఆది లోనే - మానవ జాతిలో
కాని గుణము చేర - గానే కీడే ప్రతి
దానిలో చొర బడుచు - మానవ హృదయాల =
లో నున్న దైవాభి - మానమున్ తొలగించె ॥స్థిమి॥

5. విషపు పురుగులు హాని - దూరాన గల-[3]విపిన మృగములు హాని=
పెంపుడు జీవులగు - పిల్లి కుక్క హాని
శత్రువులును హాని - మిత్రులును హాని
బంధువులును హాని - పర జనులును హాని
అధికారులు చేయు - అన్యాయము హాని
వారి మీదను తిరుగు - బాటు చేయుట హాని
రాలు కొండలును లో - హాలు ఇసుకయు హాని
కాయగూరలు వృ - క్షాదుల్ మూలికల్ హాని
అన్నియును హాని - అందరును హాని=
అన్ని వేళల హాని - మనకందరకు - అన్ని ప్రక్కలను హాని ॥స్థిమి॥

6. భూమి శాపము బొందె - ముండ్లందు చేతనే =
చెమటోర్చి పురుషుండు - [4]సేద్యంబు జేయును
ప్రసవ వేదన స్త్రీకి - ప్రాణ భీతిగ నుండు
బిడ్డలు లేకున్న - [5]బిడియముగా నుండు

---

**1.** ధనం కలిగి ఉండటం. **2.** వృధా ఖర్చు. **3.** అరణ్యము. **4.** వ్యవసాయము. **5.** సిగ్గు.

భార్య భర్తల మైత్రి – పాడై పోవుచు నుండు
ఎంత జాగ్రత్త యున్న – యేదో యొక జబ్బుండు
ఎప్పటికైనను – తప్పదు మరణంబు
వాన కురియ కున్న – పంట పండదు కరువు
వాన అధికమైన – పంట నాశనమౌను
పిడుగు తప్పుకొనెడి – వీలు లేక యుండు =
భూకంపమున పారి – పోవు [1]గడువుండదు ॥స్థిమి॥

7. [2]వాదాలు అలల వలెనె – జన సముద్రాన – వాగుచున్నవి [3]ఘోష =
భేదాభి ప్రాయములు – ఛేదించు చున్నవి
వేదించు మనస్సున – విశ్రాంతి యుండదు
సాధించి పంతాలు – సఫలులౌ చుందురు
మాది సరియైనది – మీదే సరిగాదంచు
వేదాలలో నుండి – వివిధ వచనా లెత్తి =
బోధింప [4]నుభయులకు – పోరాటములు గల్గు ॥స్థిమి॥

8. దేవుడే ఉన్న యెడల – మనకి కష్ట – స్థితులుండుట యెందుకు?=
సాతానును ఏల – చంపి వేయలేదు?
[5]పాపమాది నేల – ఆపు చేయలేదు?
పాప [6]విసర్జన – బలమేల ఇయ్యడు?
పడు వరకును ఉండి – పడగ, పడగ, పడగ,
నరకమున వేయుట – న్యాయమై యుండునా!
పాపములు చేయించు – వాడు నతడె అతడె
చేసిన తరువాత – శిక్షించు వాడతడె
ఇది యేమి న్యాయంబు – ఎవరి కిది సరిపడును =
ఈ రీతిగా తప్పు – [7]లెంచు చున్నారకట ॥స్థిమి॥

9. దేవ వ్యక్తియే లేడు – మోక్షము లేదు – దేవ దూతలును లేరు=
సాతాను లేడు పి – శాచములు లేవు

---

**1.** సమయమందు. **2.** గొడవలు. **3.** శబ్దం. **4.** ఇద్దరకును. **5.** ఆదిలోనే. **6.** పూర్తిగా వదలి వేయటం. **7.** లెక్కించుచున్నారు.

శాశ్వత మగు నరక - స్థలము లేనే లేదు
మనసు సబబుగ నెంచు - పనులు చేయవచ్చు
నరులిన్ని శ్రమ లందు - నలిగిపోవు చుండ
తండ్రి ఊరు కొనుట - దయకాదు దయకాదు
అనుచు కొందరు బో - ధన చేయు చున్నారు
ఇన్ని మాట లేల - ఇదిగో మీకొక సలహా =
ధ్యానములో నుండండి - జ్ఞానమిచ్చును సలహా ॥స్థిమి॥

10. పాపంబు భువికి వచ్చె - దాని వలన - శాపంబు గూడ [1]జొచ్చె=
పాపంబుల కన్నా - పాప ఫలితంబులే
ఎక్కువ బాధగా - ఎంచు చుందురు జనులు
పాప పరిహారము - శాప పరిహారంబు
కోరువారు త్వరగా - మారు మనసు పొంది
మోక్ష లోకము జేర - మొదట స్పష్టమైన =
ఆది దేవుని కృపను - ఆశ్రయించిన మేలు ॥స్థిమి॥

11. అందరకును దేవుడు - అడిగిన యెడల - [2]అగుపడడు ఎందుకు?=
అగుపడుచును, మాట - లాడకుండుట యేల?
కలలు దర్శనములు - [3]కల్ల కల్ల కల్ల
లేని దేవుని తలచి - లేని వారైనారు
దేవుడు లేడనుట - అస్థిరమైనట్టి బోధ
పాటుపడిన మనకు - బ్రతుకు [4]వర్ధిల్లును
ప్రార్థనల వల్ల - ఫలమేమియును లేదు =
కొంద రిట్లు విసుగు - కొనుచు అనుచున్నారు ॥స్థిమి॥

12. వివిధ మతముల వల్లనే - సహవాసము - [5]విచ్ఛిన్నమై పోయెను=
బోధలలో చాలా - భేదాలు కనిపించు
ఒకరిట్లను చున్నారు - ఒకరట్లను చున్నారు
ఏది సత్యంబో తల - ఎగిరి పోవు చున్నది
మత భేదము లితర - మత భక్తులను చంపె

---

**1.** ప్రవేశించే. **2.** కనిపించడు. **3.** అబద్ధం. **4.** అభివృద్ధి పొందును. **5.** విడిపోయెను ముక్కలుగా.

తండ్రి దొాక మత మాయె - తనయుని దొాక మతమాయె
మతము వల్ల ఈ - మనుజుడు చెడిపోయె
మతము లెందుకు మనకు - మతి చెడుటకే గాని
అని కొందరు యిట్లు - అడుగు చున్నారయ్యో
మతములన్నియు నొక్క - మతముగ గల్పిన =
నేడు మన కందరకు - [1]నిండు నెమ్మది దొరుకు ॥స్థిమి॥

13. పరిశుద్ధ దేవుడెట్లు - కారకుడౌను - పాపంబులకు ఫలములకు=
పరిశుద్ధుడే నరుని - పాపానికి నడిపిన
పరిశుద్ధుడే గొప్ప - పాపాత్ముడై యుండు
తల్లి తను కని యున్న - పిల్లన్ చెడ గొట్టునా!
సృష్టికర్త యేల - సృష్టిన్ చెడగొట్టును?
పరిశుద్ధ దేవుని - పద్ధతుల్ విషయాలు
సరిగ తెలియకున్న - [2]సద్దణిగి యుండుట
నరునికి క్షేమంబు - నరునికి సౌఖ్యంబు
ఉన్న దేవుడు లే - దన్న మాట విన్న
ఉన్నా డని నమ్మ - కొన్న చూడ బోగా
ఉన్న పరలోకమున - ఉత్సహింప గలము =
ఉన్న లేదన్న యెడల - ఉండ కుండునా [3]క్షోభ ॥స్థిమి॥

14. తన దివ్య లక్షణములు - దేవుడాదిన్ - మనలో పెట్టి వేసెను=
సరిగా వాటిని వాడు - స్వాతంత్ర్య మిచ్చెను
అది వాడ నప్పుడు - అపరాధము గలుగు
తప్పు తెల్పు జ్ఞాన - [4]దారుధ్యము గలదు
గనుక దేవుని [5]వేడ - గల్గును విజయంబు
దేవునిలో తప్పు - [6]దేవినా కనపడదు
అందుచే దేవునికి - వందనార్పణ తగును
అపరాధ కాలమున - అడ్డు వచ్చిన యెడల

**1. సంపూర్ణమైన సమాధానం. 2. గొడవ పడకూడదు. 3. వేదన. 4. శక్తి. 5. ప్రార్థించినను.**
**6. వెతికినా.**

ఇచ్చిన స్వాతంత్ర్య - మియ్యనట్టే యగును
కొన్నిటిలో ఊరు - కొనడు [1]హేతువు గలదు
ఊరకె ఉండుట - ఊరుకొన కుండుట =
కనిపెట్టి దేవుని - [2]ఘన పర్చుట మేలు ॥స్థిమి॥

15. లోకాలు వాటికవియె - కల్గెను గాని - ఏ కారకుడును లేదు=
అని కొందరను కొనుచు - హర్షించు చున్నారు
దైవమును తనకు - తానే కల్గినాడు
అని ఎందు కనరాదు - అని అడుగుట [3]సబబు
సృష్టి నైజంబు మన - దృష్టికి అగపడును
దేవ నైజంబు మన - దృష్టికి కానకుండు
[4]తలపులు కూడ మన - కన్నులకు కాన కుండు
కనబడనివి లే - వని చెప్పవచ్చునా!
దేవుండు పావనుండు - దేవుండు జ్ఞానియును
శక్తిమంతుడునై - సర్వ కార్యంబులు
క్రమము ననుసరించి - కలిగించి యున్నాడు
మానవుని పోలిన - మానవుండు లేడు
జంతువును పోలిన - జంతువును లేదు
పక్షిని పోలిన - పక్షియును లేదు
వృక్షమును పోలిన - వృక్షమును లేదు
వస్తువును పోలిన - వస్తువును లేదు
దేవుడెంత గొప్ప - దేవుడై యున్నాడు =
స్తోత్రముల వెంబడి - స్తోత్రములు చేయుదము ॥స్థిమి॥

16. తమది ఏ మతమును కాదు-అని కొందరు - తరచుగా అనుచున్నారు=
అట్లు అనుట వారి - అనుకూల మతమగును
ఏ నలుసు మతమైన - లేని నరుడే లేడు
సమ్మతమే మతమన్న - సామెత గలదొకటి
జ్ఞానమే సంగతులు - మానవునికి తెల్పును

---

**1. కారణము. 2. కీర్తించుట, స్తుతించుట. 3. న్యాయము. 4. ఆలోచనలు.**

తన [1]మనసాక్షియే - అనుమతించును వాటిన్
ఈ రెండును మనకు - హితబోధ చేయును
గాని ప్రతి దినమును - ధ్యానింప వలయును
అప్పుడు మనశ్శాంతి - ఆవరించు కొనును
ప్రతి తలంపునకును - ప్రతినోటి మాటకును =
ప్రతి కార్యమునకును - ప్రతి ఫలముండును ॥స్థిమి॥

17. నరులకు స్వాతంత్ర్యము - దేవుడిచ్చు - వరములలో ముఖ్యము=
పనిలో వరములు వాడు - కొనుటకది సాధనము
ఎవరి మతము వారు - వివరించు కొనవచ్చు
గాని భేధమున్న - [2]కలహింప కూడదు
ఏ మతమునైనను - ఏ మనుష్యునైనను
[3]తుంచనాడుట మిగుల - దోషమై యుండును =
[4]సహమానవుల నెల్ల - సన్మానింప వలయు ॥స్థిమి॥

18. బోధలన్నిటి కన్నను - ఎక్కువైన - బోధ వినిపింతు నిప్పుడు=
దినమున కొక గంట - మనసున మీ అంశ
మును ధ్యానమున బెట్టి - కనిపెట్టు చుండిన
అనుకొన్నవి మీకు - [5]అవలీలగా దొరుకు
హిందూ దేశములోని - ఋషులు దీర్ఘ ధ్యాన
కాలము నెంతయో - గౌరవించి రనుట
అతిశయోక్తి కాదు - ఆనంద కరమైన
వృత్తాంతముగ నెంచి - వివరించు కొన వలయు
చెప్పవలసిన వన్ని - చెప్పినాము ధ్యాన =
మాపకున్న పార - మార్థికు లౌదురు ॥స్థిమి॥

## 65. ఆనందకరమైన బ్రతుకు

ఆనందకర మైనది - మన బ్రతుకెంతో - ఆశ్చర్యకర మైనది
మన బ్రతుకెంతో - అద్భుత కర మైనది - మన బ్రతుకెంతో-

**1. ఆత్మసాక్షి. 2. గొడవపడకూడదు. 3. అవమానించే విధముగా మాటలాడుట. 4. తోటి మానవులు. 5. సులువుగా.**

ఉపయోగకర మైనది = జ్ఞాని నేత్రములకు [1]ఆనున్ గాని
ఇతర - మానవుని నేత్రాల - [2]కానుటకెట్లుండును! ॥ఆనంద॥

1. భూమి మన గృహ మాయెను - ఆకాశ మీ - భూమికి కప్పాయెను=
ఆ [3]మింట సూర్య చం - ద్రాదులు దీపాలు
యే మనుజుడైనను - ఎప్పుడు నార్పలేడు
భూమి నాకాశము - పూర్తిగ మార్చేడు
స్వామియె మనకు శా - శ్వతమైన దీపంబు =
ఈ మానవ పాపి - ఎంత ధన్యుండాయె ॥ఆనంద॥

2. సృష్టియంతటి లోను - మనమే వింత - సృష్టిగ నేర్పడి నాము=
సూర్యుడు చంద్రుడు - చుక్కలు మన కొరకే
నీడ నిచ్చు మబ్బు - నింగియు మన కొరకే
కంటికి కనబడని - గాలియు మన కొరకే
ఆకారముండని [4]దూ - తాళియు మనకొరకే
దప్పి తీర్చు వర్ష - ధారయు మన కొరకే =
మనమెంత ధన్యులము - మనమెంత ధన్యులము ॥ఆనంద॥

3. భూమి మన ఇల్లాయెను - దాని యందు - యే మున్న సొత్తాయెను=
భూమి లోపలి గనులు - [5]భోషాణపు ధనమాయె
భూమి మూలికల్ రోగ - ములకు ఔషధమాయె
భూమి మన్నును రోగ - ములకు మందాయె
భూమిపైని పంట - భోజనా స్పదమాయె =
భూమి మనకు స్వేచ్ఛ - గ [6]మసలు స్థల మాయె ॥ఆనంద॥

4. రంగు పూసిన పక్షులు - పాటలు పల్కు - సంగీత సామాజికులు=
శృంగార వనములు - చెట్లపై ఫలములు
నింగి కిరణాలెన్నో - రంగులద్దిన పువ్వుల్
వంగి నీళ్ళు త్రాగు - పశువులు మృగములు
పొంగి ప్రవహించెడి - పొడుగు నదులు వాగుల్ =
మంగళ ధ్వనులతో - మహిమ పర్చుడి తండ్రిన్ ॥ఆనంద॥

---

**1. తెలియును. 2. చూడటానికి ఎలా తెలియును! 3. ఆకాశము. 4. దూతల వరసయు. 5. ఖజానా. 6. సంచరించు.**

5. విసన కర్రతో తండ్రి – మన కందరకు – విసరు చున్నాడా యేమి! =
విసరకున్న త్వరగ – విశ్వము నశియించు
బస యెక్కడో గాలి – పరుగెక్కడికో గాని
[1]ఇసుమంతయు మన – [2]మెరుగ కున్నాముగ
విసుగుదల యెందుకు – విసరు చలువ గాలి =
మసలు చున్నప్పుడే – మహిమ పర్చుడి తండ్రిన్ ॥ఆనంద॥

6. అందరకును నిత్యము – కావలసిన – వన్ని గలవు సృష్టిలో=
అందించు మన తండ్రి – అందుకొనుట మనము
వందనము చేయుట – అందుకొనుట లెక్క
కందని నక్షత్రా – లన్ని సరకులె మనకు
ఎందరు వాడిన – ఎన్నో మిగిలి యుండు =
అందించిన వందిన – అందరము ధనికులమే ॥ఆనంద॥

7. ఎండకు [3]పన్ను లేదు – అది ఉచితంబు – ఎవరును పన్నడుగరు=
వెన్నెలకు పన్నులేదు – విభుడడుగడు పన్ను
గాలికి పన్ను లేదు – [4]ఏలికడుగడు పన్ను
వర్షానికి పన్ను లేదు – [5]వారసుడడుగడు పన్ను
మొలుచుటకు పన్ను లేదు – [6]ముఖ్యుండడుగడు పన్ను
జన్మానికి పన్ను లేదు – జనకుడడుగడు పన్ను
వయస్సునకు పన్ను లేదు – పరమాత్మ డడుగ బోడు
ధరకు పన్ను లేదు – తండ్రి పన్నడుగడు
తగిన స్తుతి చేయుటే – తండ్రి కిచ్చు పన్ను
తగినట్లు నడుచుట – తండ్రి కిచ్చు పన్ను
తన వారిన్ జూచుటే – తండ్రి కిచ్చు పన్ను =
తండ్రిన్ ప్రకటించుటయే – తండ్రి కిచ్చు పన్ను ॥ఆనంద॥

8. ఇన్ని నీకై చేసిన – నీ తండ్రి నీ – వేమి యడిగిన ఇయ్యడు! =
ఎన్ని సృజించెనో – అన్నీ వాగ్దానాలే
ఇన్నిటిలో నీకు – ఎన్ని కావలయునో

---

**1. కొంచమైనను. 2. తెలియక. 3. కప్పము. 4. యెహోవా తండ్రీ. 5. కుమారుడు యేసుక్రీస్తు. 6. పరిశుద్ధాత్మ.**

Bible Mission HQ Guntur

అన్నియు నీ తండ్రి - అందించు చుండును
ఎన్ని సందేహాలు - ఉన్న త్రోసి వేసి
నిన్ను నమ్మిన తండ్రిన్ - నీవు నమ్మ వలయు
ఇన్నిటిలో నీవే - ఎక్కువ తండ్రికి
నిన్ను బట్టి లోక - నిర్మాణము చేసె
అన్నిటి కన్న నీ - కధికుండు నీ తండ్రి =
[1]ఖిన్నుడవై యుండ - కున్న జరుగును అన్ని ॥ఆనంద॥

9. జీవాంతమందు మనకు - పరలోకమున - జీవాభివృద్ధి కలుగు=
చావు వెన్క వేరు - చావే యుండబోదు
దేవదూతలలోను - దివ్యస్థితి యందున్న
[2]పావను లైనట్టి - భక్త వరులతోను
జీవించు చుందుము - చిర కాలము వరకు =
దైవ సన్నిధి మనకు - స్థానమై యుండును ॥ఆనంద॥

10. దేవదూతలు సృష్టికి - ప్రజలందరకు - కావలి బంటులైరి =
దేవుని నిత్యంబు - దీక్షతో కొల్తురు
ఏవేవి ఆయన - యెంచి చెప్పునో వాటిన్
ఆ వెంటనే చేసి - ఆనంద పర్తురు
పావనునిగ మారు - పాపిన్ గూర్చి మంచి
భావంబుతో గొప్ప - పండుగ జేతురు
ఆ [3]విమల శీలులు - ఆత్మ స్వరూపులు
గావున కంటికి - కానరా కుందురు
దేవుని ప్రార్థించి - దృష్టింప వచ్చును
చావు వేళను వచ్చి - సంతోషముగ మనలన్
ఈ విపత్తుల నుండి - ఎత్తుకొని వెళ్ళుదురు
ఎవరి వశము కా - నివి వారు చేతురు
ఈ విధముగ స్నే - హితులౌదురు వారు
సేవకులన్నను - స్థిర బంధువులన్నను =
దేవదూతలె దేవ - దేవునికి సత్కీర్తి ॥ఆనంద॥

---

**1. దు:ఖ ముఖుడవై. 2. పరిశుద్ధులైనట్టి. 3. గొఱ్ఱెపిల్ల రక్తంలో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొన్నవారు.**

11. పరమందున్న మా తండ్రీ - నీ నామము - పరిశుద్ధనీయ మగును=
[1]అరుదెంచు నీ రాజ్యము - పరమున నీ కోర్కె
జరుగునట్లు జరుగు - ధరణిపైన గూడ
జరుపు మన్నను నేడు - క్షమియించు మమ్మును
పరులకు మేము క్షమా - ర్పణ యొసగు రీతిని
దురితంబు లోనికి - జరుగనీయకు మమ్ము
మరలింపుము కీడు - దరి నుండి మమ్ములను
మరియు రాజ్యము బలము - మహిమ యనంతంబు =
వరకు నీవి గానే - బరగును [2]తథ్యంబు ॥ఆనంద॥

## 66. యేసు నామ స్మరణ

యేసునామ స్మరణ చేయండి - ప్రియులారా క్రీస్తు - యేసు నామ
స్మరణ చేయండి=
యేసు నామ స్మరణ వలన - ఎట్టి కష్టమైన తొలగును
యేసు నామ స్మరణ వలన - ఎట్టి [3]సౌఖ్యమైన కలుగును =
యేసు నామ స్మరణ వలన - ఏది పోదు ఏది రాదు?॥

1. యేసు నామ స్మరణ మానకుడి - ప్రియులారా క్రీస్తు - యేసు
నామ స్మరణ మానకుడి=
యేసు నామ స్మరణ వలన - ఎట్టి పాపమైన పోవును
యేసు నామ స్మరణ వలన - ఎట్టి వ్యాధియైన కుదురును
యేసు నామ స్మరణ వలన - ఎట్టి [4]కొదువయైన గడుచును
యేసు నామ స్మరణ వలన - ఎట్టి ఆమెకైన శిశువులు=
యేసు నామ స్మరణ వలన - ఎట్టి భూతమైన వదలును॥

2. క్రీస్తు నామ స్మరణ చేయండి - ప్రియులారా యేసు - క్రీస్తు
నామ స్మరణ చేయండి=
క్రీస్తు నామ స్మరణ వలన - వాస్తవంబు బైలుపడును
క్రీస్తు నామ స్మరణ వలన - స్వస్థి స్థితులు దొరుకు చుండును

---

**1. వచ్చును. 2. ఆమెన్. 3. సుఖమైన. 4. తక్కువ, లేమి.**

క్రీస్తు నామ స్మరణ వలన – సుస్థిరంబగు భక్తి [1]యబ్బును
క్రీస్తు నామ స్మరణ వలన – ఆస్తి పరమునందు నుండును =
క్రీస్తు నామ స్మరణ వలన – క్రియకు అన్నియు లభ్యమగును॥

3. యేసు క్రీస్తు స్మరణ మానకుడి – ప్రియులారా క్రీస్తు – యేసు నామ స్మరణ మానకుడి=
యేసు క్రీస్తు స్మరణ వలన – ఎట్టి దు:ఖమైన ఉండదు
యేసు క్రీస్తు స్మరణ వలన – ఎట్టి చింతయైన ఉండదు
యేసు క్రీస్తు స్మరణ వలన – ఏ నిరాశయైన ఉండదు
యేసు క్రీస్తు స్మరణ వలన– ఎట్టి అజ్ఞానమును ఉండదు=
యేసు క్రీస్తు స్మరణ వలన – ఎట్టి భీతియైన ఉండదు॥

4. యేసునే ధ్యానించు చుండండి – ఏకాంత మందు – యేసునే ధ్యానించు చుండండి =
యేసుని ధ్యానించుటచే – ఏమియును సమయంబు పోదు
యేసుని ధ్యానించుటచే – ఏమియును విశ్రాంతి పోదు
యేసుని ధ్యానించుటచే – ఏమియును పని వెనుక బడదు
యేసుని ధ్యానించుటచే – ఏమియును సుఖంబు తగ్గదు =
యేసుని ధ్యానించుటచే – ఏమియును ఖర్చై పోదు॥

5. ఇట్టి ధ్యానము చేయు చుండిన – మీ లోని భక్తి – గట్టి పడును కాల క్రమమున=
ఇట్టి ధ్యానము వలన మీకు – ఎట్టి అప్పులైన తీరును
ఇట్టి ధ్యానము వలన మీకు – ఎట్టి [2]వ్యాజ్యమైన గెలుచును
ఇట్టి ధ్యానము వలన మీకు – ఎట్టి నిందయైన అణగును
ఇట్టి ధ్యానము వలన మీకు – ఎట్టి కలహమైన ఆగును=
ఇట్టి ధ్యానము వలన మీకు – వట్టి మాట వట్టి దగును॥

6. మనుష్య కుమారుండు మనుష్యుడే – ఆ పద్ధతిని – దేవుని కుమారుడు కూడ దేవుండే =
దేవ కుమారుని బట్టి – దేవుని బిడ్డలము మనము

---

**1.** అలవాటుగను. **2.** వివాదం.

వాగ్దానము బట్టి దేవుని - [1]వారసులమై యున్నాము
యేసు ప్రభువు ప్రవక్తయనిన - ఏది చెప్పిన నమ్మ వలెను
ఏ మతస్థులైన నమ్మిన - యేసు మేలు చేయుచుండును
యేసు దేవుడు మన నరుండు - ఎంతగానో [2]మురియ వలెను
బైబిలు నందున్న క్రీస్తుని - పావన చరిత్ర చదువుడి
యేసు మనలో నున్నాడు - యేసులో మనమున్నాము =
యేసునకు మనమె మనకు - యేసే యుండును ఏమి తక్కువ! ॥

7. యేసు క్రీస్తు చరిత్ర వినరండి - భూజనులారా - యేసు క్రీస్తు
చరిత్ర విన రండి =
యేసు దేవుడు నరుడు భూ - వాసి యాయెను బోధించెను
ధర్మముల మార్గము నందు - తానె నడచి దారి చూపెను
మందు లేకుండగనె జబ్బుల్ - మాన్పె మృతులకు జీవ మిచ్చెను
నరులలోని దయ్యములను - దరిమి వేసి సౌఖ్య మిచ్చెను
పాపములను గెల్చి వేసెను - పాపుల కాదరణ యిచ్చెను
ఆకలితోనున్న వారికి - [3]అప్పములు కల్పించి పెట్టెను
ఆపద యందున్న వారి - ఆపద తప్పించి వేసెను
లెక్క లేకుండగను నిత్యము - లెక్కలేని మేళ్ళు చేసెను
వాటినెల్లను వ్రాయబూనిన - వయసు చాలదు [4]వసుధ పట్టదు
పాప పరిహారంబు కొరకు - ప్రాణ రక్తము బలిగ పెట్టెను
మరణ మొందియు తనకు తానే - మరల బ్రతికి పరము వెళ్ళెను
తిరిగి వచ్చి భక్త జనులను - పరమునకు [5]కొంచుకొని పోవును=
ఇట్టి దేవుడు ఇట్టి నరుడు - ఎవరును ఎక్కడను లేని॥

8. యేసు క్రీస్తు సంఘ దేశాలు - మన కాలమందు - ఇలకు చేయు
మేళ్ళు విన రండి =
గ్రంథ ముద్ర కచ్చు కూర్పులు - క్రైస్తవ దేశాల పనులే
గ్యాసు లైట్లు మెరుపు దీపాల్ - క్రైస్తవ దేశాల పనులే

**1. కుమారులు. 2. సంతోషింపవలెను. 3. రొట్టెలు. 4. పృథ్వి. 5. తీసుకొని.**

కార్లు ట్రైన్లు బైసికిళ్ళు - క్రైస్తవ దేశాల పనులే
గాలి యోడలు స్టీమర్లు - క్రైస్తవ దేశాల పనులే
కళాశాలలు వైద్యశాలలు - క్రైస్తవ దేశాల పనులే
కడను తెచ్చు [1]దుర్భిణీలు - క్రైస్తవ దేశాల పనులే
కడను వ్రాయు టెలిగ్రాములు - క్రైస్తవ దేశాల పనులే
కడను అద్దు టెలి విజన్లు - క్రైస్తవ దేశాల పనులే
గ్రామ ఫోనులు బ్రాడ్ క్యాస్టులు - క్రైస్తవ దేశాల పనులే
కండ్ల అద్దాల్ యక్సరేలు - క్రైస్తవ దేశాల పనులే
కలములు మందులు మరలు - క్రైస్తవ దేశాల పనులే
గడియారాల్ ఫొటో గ్రాఫులు - క్రైస్తవ దేశాల పనులే
ఇవియు పూర్వమందె గలవని - యెరిగిన వారన్న యెడల
అవి అప్పుడే మనకు లేవు - మనకవి కండ్ల యెదుట ఉన్నవి
ఇవియె వాడుక యందు గలవను - ఇచ్చు [2]ప్రత్యుత్తరము సబబు
క్రీస్తు యేసను నీతి సూర్యుని - కీ నీడ స్థలములెన్నో =
యేసు క్రీస్తుని బట్టి సంఘము - ఎట్టి మేలైనను చేయుగాన॥

9. లక్ష యాభై వేలు వచ్చును - నీ పేరు మీద - లక్ష యాభై వేలు
వచ్చును =
లక్ష యాభై వేలు రాగా - రక్షణార్ధమైన పనులకు =
లక్షణముగా వాడినప్పుడు - లక్షలాది వచ్చు చుండు॥

10. నామ ప్రార్థన చేయు చుండండి - రక్షకుని కున్న - నామ ప్రార్థన
చేయు చుండండి=
యేసు అనగా రక్షకుండు - ఎవరినైనను రక్షించును
క్రీస్తు అనగా [3]నియమితుండు - కేవల మేర్పాటు పురుషుడు
దేవుడొకడె క్రీస్తు నొకడె - దేవుని గ్రంథంబు నొకటె
సంఘ మొకటె ఐక్య మొకటె - సత్య సిద్ధాంతమును ఒకటె=
మహిమజీవన మొకటె మోక్ష-మందిరమును ఒకటె ఆమెన్ ॥యేసు॥

---

**1. టెలిస్కోపులు. 2. సమాధానం. 3. నియమింపబడినవాడు.**

## 67. యేసు నామధారులు ధన్యులు

యేసు నామ ధారులందరు – ఎంతో ధన్యులు
వారు – [1]భాసుర మైనట్టి స్థితిలో – బ్రతుక జూతురు॥

1. ఆదాము హవ్వల వలెనె – ఐక్య మొందుదురు
వారు – భేదమేమియు లేకుండగనే – పెరుగు చుందురు॥

2. హేబెలు వలెనె ప్రభునకు మంచివి – ఇచ్చి వేతురు
వారు – ఆ బాలుని వలెనె దేవుని – అనుమతి పొందుదురు॥

3. హానోకు వలెనె దేవుని – హత్తి యుందురు
వారు – ఏనాడో ఒకనాడు పైకి – ఎగిరి పోదురు॥

4. నోవహు వలెనె క్రీస్తుని – నావను జేరుదురు
వారు – ఏ విధమైన [2]ప్రళయంబును – ఎరుగ కుందురు॥

5. షేము వలెనె దేవుని గలిగి – సిద్ధు లౌదురు
వారు – తాము తలంచు దేవునికి వం – దనము చేయుదురు॥

6. అబ్రాము వలెనె పిలుపు – అందు కొందురు
వారు – శుభ్రముగా యిలు విడిచి వేరు – చోటున చేరుదురు॥

7. ఇస్సాకు వలెనె చావు – నెదురు కొందురు
వారు – [3]డస్సిపోరు వెనుకాడరు – దాగి యుండరు॥

8. యాకోబు వలెనె దీవెనలెన్నో – ఆర్జింపగలరు
వారు – [4]త్రైకునితో పోరాడి పగను – దించి వేయుదురు॥

9. యూదా వలెనె పరులకొరకు – వాదింప గలరు
వారు – వేదన గలవారికై క్రీస్తుని – వేడుకొనగలరు॥

10. యోసేపు వలెనె శోధన – లున్న గెలుతురు
వారు – ఏ సమయ మందైన మంచి – [5]ఏలిక లౌదురు॥

11. మోషే వలెనె దేవుని ముఖా – ముఖిగా జూతురు
వారు – మోషే వలెనె విద్యకు ప్రా – ముఖ్యు లౌదురు॥

---

**1. ప్రకాశమానమైన. 2. వరద ప్రవాహములు ముంచుకు రావడం. 3. భయపడరు 4. త్రిత్వ దేవునితో. 5. పరిపాలకులు అవుదురు.**

12. యెహోషువ వలె [1]వాగ్దేశ – మేగుదురు త్వరలో
వారు – మహా శూరులై [2]వైరి యడ్డు – [3]మడ ద్రొక్కుదురు॥

13. న్యాయాధి పతుల వలెనె – న్యాయము తీర్తురు
వారు – ఆయా ఆపద లందు ప్రజల – నాదరింతురు॥

14. రూతు వలెనె పాతక జనుల – జాతిని విడుతురు
వారు – నీతి సభలో జేరి క్రీస్తు – నియమితు లౌదురు॥

15. సమూయేలు వలె ప్రార్థన సమా – జములు పెట్టుదురు
వారు – క్రమపరతురు జన సంఘములో – కలహము లేకుండ॥

16. రాజుల వలెనె నేటి దేవ – రాజ్యా సీనులు
వారు – రాజులు యాజకులు శాంతి – రాజ్య ప్రచారకులు॥

17. నెహెమ్యా వలెనె పడిపోయినవి – నిలువ బెట్టుదురు
వారు – నెహెమ్యా వలెనె ప్రజలను దిద్ది – నేర్పుదురు బుద్ధి॥

18. ఎజ్రా వలెనె మరచిన బోధ – [4]ఎరిగింప గలరు
వారు – ఎజ్రా వలెనె శాస్త్రము నందు – ఎదిగింప గలరు॥

19. ఎస్తేరు వలెనె స్వంత వారి – [5]స్వస్థి కోరుదురు
వారు – ఎస్తేరు వలె [6]హత్యాదులు – ఎత్తి వేయుదురు॥

20. యోబు వలెనె కష్టాలెల్ల – ఓర్చు కొందురు
వారు – ఏ బాధ యందైన దేవుని – హెచ్చుగ జూతురు॥

21. దావీదు వలెనె దేవుని – సేవకు లౌదురు
వారు – పావన కీర్తనల కవులై – ప్రబలు చుందురు॥

22. సొలొమోను వలె జ్ఞానంబు – కలిగి యుందురు
వారు – [7]కలిమి గలిగి క్రొత్త పనులు – కల్పన చేయుదురు॥

23. [8]ముగ్గురు బాలుర వలెనె మండు – అగ్గికి జడియరు
వారు – అగ్గిని కాల్చి అగ్గి నుండి – [9]దిగ్గున లేతురు॥

---

**1.** వాగ్దాన దేశం. **2.** శత్రువులను. **3.** అణగ ద్రొక్కుదురు. **4.** జ్ఞాపకం చేయగలరు. **5.** క్షేమము. **6.** సంహరించడం మొదలైన. **7.** సంపద. **8.** షద్రకు, మేషాకు, అబెద్నెగో. **9.** వేగంగా.

24. దానియేలు వలెనె శ్రమలో - ధైర్య వంతులు
వారు - ఆ నిమిషమందె ప్రార్థన - అధికము జేతురు॥

25. ప్రవక్తల వలెనె దేవ - వాక్కు చెప్పుదురు
వారు - ప్రవచనముల అర్థము లెల్ల - వివరింప గలరు॥

26. మరియాంబ వలెనె క్రీస్తుని - ధరియింప గలరు
వారు - పరిశుద్ధ వార్త హృదయమున - భద్ర పరతురు॥

27. పేతురు వలెనె స్వజనులకు - [1]ప్రేషితు లౌదురు
వారు - [2]రాతి పునాదు లౌదురు - నూతన సభలందు॥

28. పౌలు వలెనె పరజనుల సు - వార్తికు లౌదురు
వారు - పౌలు వలెనె సిలువను నొక్కి - ప్రజలకు జూపుదురు॥

29. స్తెఫను వలెనె ఎదురాడని - తెలివిని చూపుదురు
వారు - అపరాధులు కాకున్నను హత -సాక్షు లౌదురు॥

30. యోహాను వలె మూడు లోకా - లుండుట జూతురు
వారు - యోహాను వలె మూడు కాలా - లుండుట జూతురు॥

31. యేసు వలె అద్భుతాలు - చేసి చూపుదురు
వారు - దాసులగుట చేత రక్షణ - దారి చూపుదురు॥

32. క్రీస్తు వలె నడువ గలుగు - క్రియలు చేయుదురు
వారు - వాస్తవమైన వన్ని ఋజువు - పరుప నేర్తురు॥

## 68. పట్టు పాట

**"నీవు నాకుండగా లోకములోనిది ఏదియు నా కక్కరలేదు" కీర్త. 73:25.**

ఎవరు కావలె నాకు - ఎవరు కావలె = యేసు తప్ప బ్రతుకు
నందు - ఎవరు కావలె॥

1. ఏమి కావలె నా - కేమి కావలె = యేసు పేరు తప్ప నా-కేమి కావలె॥

2. ఏమి కావలె నా-కేమి కావలె=యేసు దర్శనంబు తప్ప నా- కేమి కావలె॥

---

**1. సంతోషితులు. 2. బండ మీద సంఘమును కట్టువారు.**

3. ఏమి కావలె నా–కేమి కావలె= యేసు వాక్కు తప్ప నా– కేమి కావలె॥
4. ఏమి కావలె నా – కేమి కావలె = యేసుని చరిత్ర తప్ప–ఏమి కావలె॥
5. ఏమి కావలె నా – కేమి కావలె=యేసుని గ్రహింపు తప్ప ఏమి కావలె॥
6. ఏమి కావలె నా– కేమి కావలె=యేసుని సంఘంబు తప్ప– ఏమి కావలె॥
7. ఏమి కావలె నా–కేమి కావలె=యేసు ప్రసాదంబు తప్ప–ఏమి కావలె॥
8. ఏమి కావలె నా–కేమి కావలె=యేసు కోరు సేవ తప్ప –ఏమి కావలె॥
9. ఏమి కావలె నా–కేమి కావలె= యేసు జత తప్ప నా – కేమి కావలె॥
10. ఏమి కావలె నా–కేమి కావలె=యేసు సిలువ దీక్ష తప్ప– ఏమి కావలె॥
11. ఏమి కావలె నా– కేమి కావలె=యేసు జయము తప్ప నా–కేమి కావలె॥
12. ఏమికావలెనా–కేమి కావలె=యేసులోనే అన్నియును–[1]ఇమిడియుండగా॥
13. ఏమి కావలె నా–కేమి కావలె=యేసులోనే సంపదలు–ఇమిడియుండగా॥

**2వ భాగము**

14. ఎవరు కావలె నా–కెవరు కావలె=యేసను క్షమకర్త తప్ప–ఎవరు కావలె॥
15. ఎవరు కావలె నా–కెవరు కావలె=యేసను వైద్యుండు తప్ప ఎవరుకావలె॥
16. ఎవరు కావలె నా–కెవరు కావలె = యేసను పోషకుడు తప్ప– ఎవరు కావలె॥
17. ఎవరు కావలె నా– కెవరుకావలె=యేసను రక్షకుడు తప్ప–ఎవరు కావలె॥
18. ఎవరు కావలె నా–కెవరుకావలె=యేసను బోధకుడు తప్ప–ఎవరు కావలె॥
19. ఎవరుకావలె నా–కెవరు కావలె=యేసను మార్గంబు తప్ప–ఎవరు కావలె॥
20. ఎవరు కావలె నా – కెవరు కావలె = యేసులోనే అందరును – [2]ఇమిడి యుండగా॥
21. క్రియకు క్రీస్తేగా తుదకు – క్రియకు క్రీస్తేగా = దయకు యేసుక్రీస్తేగా – [3]తరచి తరచగా॥

---

**1.** దాగి. **2.** కలిసిమెలసి. **3.** వెతికి వెతికి చూడగా.

22. క్రీస్తు క్రీస్తేగా - యేసు క్రీస్తు క్రీస్తేగా = వాస్తవమై యున్న వ్యక్తి - క్రీస్తు యేసేగా॥
23. ఎవరు పోయినా - ఏమి పోయినా = యేసునకు యేసే యుండు- ఏమి కావలె॥
24. ఎవరు కావలె నా - కెవరు కావలె = యేసను దేవుండు తప్ప - ఎవరు కావలె॥
25. ధరణి యందున - పరము నందున = పరమ వాసి యేసు తప్ప - పరులు లేరుగా॥
26. ఏమి కావలె నా - కేమి కావలె = పరమ దేవ గ్రంథమైన -బైబిలుండగా॥
27. నన్ను అందరు-అన్ని విడిచిన=ఎన్నడును విడువ నట్టి-యేసే కావలె॥
28. జనక సుతాత్మల్ - శాశ్వతంబుగా = పావన స్తుతు లొందుదురు -పట్టు పాటతో ॥ఎవరు॥

## 69. అబ్రాహాము దర్శనమందు అందించిన అంశము

శత్రువులు గెల్వగలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు మిమ్మును శపియించు నపుడు - స్తోత్రించుడి దేవుని - సూత్రాను సారముగ॥ (ఆది 1:1)

1. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు యెహోవాను శపియించునపుడు - స్తోత్రించుడి యెహోవాను - [1]శృతిపెట్టి శృతి పెట్టి॥ (ఆది 9:26)
2. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు మెస్సీయాను - శపియించునపుడు - స్తోత్రించుడి మెస్సీయాను - [2]శోభిల్లు నట్లుగా॥ (యోహాను 4:25)
3. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు తండ్రిని - శపియించునపుడు - స్తోత్రించుడి తండ్రిని - శుభ లక్షణములతో॥ (యోహాను 14,15,16 అ.)

1. రాగము. 2. ప్రకాశించునట్లుగా.

4. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు యేసును - శపియించునపుడు - స్తోత్రించుడి యేసును - [1]శోకము భీతి మాని॥ (మత్తయి 1:21)
5. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు క్రీస్తును - శపియించునపుడు - స్తోత్రించుడి క్రీస్తును - సుఖ జీవనంబుతో॥ (లూకా 2:11)
6. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు యేసు క్రీస్తును - చంపినను బ్రతికెన్ - స్తోత్రించుడి యేసు క్రీస్తును - సుస్థిర రక్షకుడంచు॥ (అపో 10:36)
7. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు బైబిలును - శపియించునపుడు - స్తోత్రించుడి శుద్ధాత్ముని - శుద్ధమౌ మనస్సుతో॥ (2 పేతురు 1:21)
8. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు సంఘమును - శపియించునపుడు - స్తోత్రించుడి త్రైకుని - శుద్ధుల మోక్షము మనదె॥ (మత్తయి 28:19)
9. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు భక్తులన్ - శపియించునపుడు - స్తోత్రించుడి కిరీటము - తొడుగు తండ్రి నీ మదిలో॥ (అపో 7:57)
10. శత్రువులు గెల్వ గలరా - మనలన్ నేడు - శత్రువులు గెల్వ గలరా = శత్రువులు సువార్తికుని - [2]సత్కరింప నపుడు- స్తోత్రించుడి పంపిన -సుతుని ఫలితము నెంచి॥ (అపో 1:8)
11. పొదలో కొమ్ములు చిక్కిన-పొట్టేలును-వదలించెను నా తండ్రి= [3]సొదలో నున్న నన్ను - సూక్ష్మంబుగా లాగి - బదిలియై పగవారి- బంధకములు విప్పెను॥ (ఆది 22:13)
12. యాకోబునకు లాబాను - కీడు చేయ -లేక వెళ్ళి పోయెన్ = [4]మూకతో ఏశావు - ముందునకు వచ్చియు - [5]కాక పడక తమ్ముని - కౌగలించుకొనియెను॥ (ఆది 31:29, 33:4)

---

**1. బాధ, భయము. 2. గౌరవింపునపుడు. 3. బాధలో, దు:ఖములో. 4. సమూహముతో. 5. గొడవ పడక.**

13. దేవ జనులను ఐగుప్తు - దేశీయులు - త్రోవలో తరిమినను =త్రోవ సముద్రములో -దొరికినను వారిని - [1]ఆవలి యొడ్డున - అందు కొన లేరైరి॥ (నిర్గ 14:23-25)

14. మన సైన్యమే ఎక్కువ - మన శత్రువుల - ఘన సైన్యము కన్నను = అని ఎలీషా తన సేవ - కునికి చెప్పిన మాట - మనస్సులోనికి తెచ్చు - కొనిన ధైర్యము కలుగు॥ (2 రాజులు 6:16,17)

15. దేవునిన్ క్రీస్తు ప్రభుని -బైబిలులోని-భావమును మత సంఘమును = [2]సావ ధానంబుగ - [3]సాంతముగా తెలిసి కొన్న - దీవెనలు దీవెనలు- దీవెనలు దీవెనలు॥ (ఎఫెసీ 3:7-11)

16. పగవారిన్ క్షమియించుడి - వారి కొరకు - ప్రార్ధనంబు చేయుడి= పగ వారిని దీవించుడి - అని యేసు రక్షకుడు - తగిన బోధ చేసి తానే మాదిరి చూపెను॥ (లూకా 6:27,28)

17. మునికోలను తన్నుట - నీకు హాని - అని క్రీస్తు పలుకగ = విని పౌలు క్రైస్తవు - లను హింసించుట మాని - ఘన బోధకుండాయె- [4]ఖండముల రెంటికిని॥ (అపొ 26:14)

18. సాతాను గెల్వగలడా - అతనికున్న-[5]దూతాళి గెల్వ గలదా= పాతకములు వాటి - ఫలితములు గెల్చునా - పాతాళము గెల్చునా ప్రభుని సభకే గెల్పులు॥ (ప్రకటన 20:9-10) ॥శత్రువులు॥

## 70. విశ్వాసికి ఎప్పుడూ జయమే

జయము కీర్తనలు- జయ శబ్దముతో [6]రయముగ పాడండి - జయము జయ మాయెను లెండి - జయమే క్రీస్తుని చరిత్ర యంతట - జయమే మరణమున - గూడ జయమే నిత్యమును [7]సద్విలాస్ ॥జయము॥

1. యేసు క్రీస్తు ప్రభువొందిన జయమే - ఎల్లవారికొౌను - కోరిన యెల్ల వారికౌను - వేడిన యెల్లవారికౌను - నమ్మిన యెల్ల వారికౌను= యేసు పేరే మీ [8]చిక్కుల పైన వేసికొన్న జయము - జయమని వ్రాసికొన్న జయము సద్విలాస్ ॥జయము॥

---

**1.** అవతల. **2.** ఏకాగ్రతగా. **3.** పూర్తిగా. **4.** ఆసియా, ఐరోపా ఖండములు. **5.** దూతల వరుస, సమూహము. **6.** వేగముగా, త్వరగా. **7.** మంచి స్థితి. **8.** సమస్యలపైన

2. జయము రాక పూర్వంబే – జయమను జనులకు జయమౌను – స్తుతించు జనులకు జయమౌను – [1]స్మరించు జనులకు జయమౌను – ప్రకటించు జనులకు జయమౌను = జయము జయమని – కలవరించిన జయమే బ్రతుకెల్ల –ఇక నపజయ పదమే కల్ల సద్విలాస్ ॥జయము॥

3. [2]అక్షయ దేహము దాల్చితి వీవు – ఆనంద మొందుమీ = లక్షల కొలది శ్రమలు వచ్చినా – లక్ష్యము పెట్టకుమీ – నీవు లక్ష్యము పెట్టకుమీ – సద్విలాస్ ॥జయము॥

4. తుపాకి బాంబు కత్తి బల్లెము – తుక్కు తుక్కు తుక్కు = అపాయ మేమియు రాదు నీకు – అది నీకు లొక్కు నిజముగ – అది నీకే లొక్కు సద్విలాస్ ॥జయము॥

5. వచ్చి వేసిన దేవుని సభకు – చేరుదము రండి = త్వరలో యేసును కలిసికొని విని – దొర లౌదము రండి – నిజముగ దొర లౌదము రండి సద్విలాస్ ॥జయము॥

## 71. జయ కీర్తన

(ఛాయ : యెహోవా సన్నిధిని)

1. సర్వలోక ప్రభువునకు – సంపూర్ణ జయము
సర్వలోక ప్రభువు గనుక – నిశ్చయమైన జయము

2. తన పోలికను నరుని చేసిన – తండ్రికి జయము
తానుద్దేశించినది – [3]నిష్ఫలము కాని తండ్రికి జయము

3. నరులలో గుడారము వేసిన – తండ్రికి జయము
అందరిని ఆకర్షించు – తండ్రికి జయము

4. సృష్టి మీద [4]రెక్కలు చాచు – తండ్రికి జయము
లోకము చేత అన్నియు – ఒప్పించు తండ్రికి జయము

5. తండ్రి చిత్తము జరుపు – దూతలకు జయము
నరులకు కావలియుండు – పరిచారకులకు జయము

---

**1. ధ్యానించు. 2. క్షయము కానటువంటి శరీరము. 3. ఫలితము లేకపోయిన. 4. హస్తములు, చేతులు.**

6. రాజ్య సువార్త ప్రకటించు - సభకు జయము
క్రీస్తులో అన్ని చోట్ల - వారికి జయము

7. తండ్రికిని కుమారునికిని - పరిశుద్ధాత్మకును జయము
ఇహపరముల యందు - శాశ్వత కాలము జయము

## 72. క్రీస్తు ప్రభుని పునర్వాక్కులు

### ఇది నాకే కాదు విశ్వాసులందరికి చెందును

రా: సౌరాష్ట్ర (ఛాయ: మనసానందము బొందుటకన్నను) తా: ఆట

మనో విచారము కూడదు నీకు - మహిమ తలంపులె కావలెను = దిన
క్రమాన దివ్య గుణంబులు - దేవుడే ఇచ్చుచుండును ॥మనో॥

1. ఆలస్యమై నంత మాత్రమున - అవి నెరవేర వనవద్దు = కాలము
[1]పరిపూర్ణంబు కాగా - ఖచ్చితముగ అన్నియు నెరవేరును ॥మనో॥

2. నిత్యానందము సత్యానందము - నీ లోనే నే నమర్చితి = [2]అత్యానందము
అగపడు చుండును - ఆలోచించు చున్న కొలది ॥మనో॥

3. కోరవు నీకు కావలసినవి - ఊరకనె నీ కిచ్చెదను = [3]ధారాళముగా
ఇచ్చుటకు నా - ధన నిధి వస్తువు లన్నియు గలవు ॥మనో॥

4. [4]నీరస పడకుము నీరస పడకుము - నీవే నా ఆస్తి గదా = నా రక్తముతో
సంపాదించితి - నన్ను నీ ఆస్తిగ గైకొనుము ॥మనో॥

5. ఆనందతైలముతో నిన్ను - అభిషేకించి యున్నాను = స్నానము ప్రభు
భోజనము ప్రజలకు - జరుపుట సరియని అను చున్నాను ॥మనో॥

6. నీకు కావలసినవి అడుగుము - నేను తప్పక ఇచ్చెదను =నీకు ఇచ్చుట
నాకానందము - నీవు అడుగుట ముచ్చట నాకు ॥మనో॥

7. నీ కష్టములు నీ కోరికలు - నా కెరుకే అవి యుండవుగా = లేకుండగా
జేసెదను అప్పుడు- లేడి వలె గంతులు వేయుదువు ॥మనో॥

8. నీ కవసరమైనవి కావలసిన -[5]నిఖిల వస్తువుల కాజ్ఞాపింతును = కాకుల
కాజ్ఞ యిచ్చి ఏలి - యాకు ఆకలి తీర్చలేదా ॥మనో॥

**1. సంపూర్ణమైనప్పుడు. 2. అమితమైన ఆనందము. 3. సమృద్ధిగా. 4. నిరుత్సాహ పడకుము. 5. సమస్తమైన.**

9. సైకిళ్ళు స్టీమర్లు బండ్లు – [1]సంచారమునకు అవసరమా! = [2]లోకులు కోరిన యెడల అవియు – నీ కవి సుళువుగ లభియించు ॥మనో॥

10. ఎండయు, చలియు, వానయు, గాలియు – ఏమియు చేయనేరవు నిన్ను= తిండికి, బట్టకు, బసకు, శుద్ధికి–తీరికకు యే కొదువయె యుండదు ॥మనో॥

11. జంతువు, పశువు, పురుగు, పక్షి – జబ్బు ఏమియు చేయవు నీకు = సంతోషముతో నా సందేశము – చాటగ అవియు చాటుచు నుండును ॥మనో॥

12. నీ బలహీనత [3]తట్టు చూడకు – నా బలము తట్టిదిగో చూడుము = నీ బలమునకు మించిన పనులు – నా బలమే గదా చేయవలసెను ॥మనో॥

13. పాపివని నీ కెవడు చెప్పెను – పావనుడవై యుండగను = శాప మరణము రాదు నీకు – చావును చంపిన జీవము నేనే ॥మనో॥

14 నా రూప లావణ్యములు – నీ రూప లావణ్యము లగును= నా రక్తము ప్రతి నిమిషము నీలో–[4]ధారగ ప్రవహించును అది జీవము ॥మనో॥

**శత్రువులు**

15. నేను నీ కొరకు నీ యొద్ద – లేనప్పుడు ఉన్నాను = నేను కలుగ జేసిన సృష్టిలో – నుండుట నా కిష్టము కాదా! ॥మనో॥

16. నా దూతలు పరలోకపు శుద్ధులు – నరలోకమునందలి విశ్వాసులు = నా దరిని నిలిచి నీ కొరకు – నను ప్రార్థింతురు ఏమి భయము ॥మనో॥

17. శత్రువుల పత్రికాదులు నా – సన్నిధి లోనికి వచ్చినవి = స్తోత్రము చేయుము అపుడవి ధూళి – ధూళి క్రింద నెగుర గొట్టివేతును ॥మనో॥

18. నీ హత్య వార్తకు [5]జడియకుము – నిన్నది యేమి చేయగలదు?= నా హస్తము తోడైయుండగ – దేహము ఆత్మ స్థిరముగ నుండును ॥మనో॥

19. [6]శత్రు పటాలము కన్నా నీ – సైనికులే యెక్కువ మంది = నేత్రాల్ తెరువ బడిన ఎలీషా – నిజ సేవకుని వలె చూతువు ॥మనో॥

---

**1. ప్రయాణమునకు. 2. పరులు. 3. వైపు. 4. అధికముగా. 5. భయపడకు. 6. శత్రు సైన్య సమూహం.**

20. ఇదివరలో యెవ్వరును నాపై – ఎదురు ప్రశ్నలు వేయను లేదు = ఇది వరలో నిర్భయముగ [1]చనువుగ – నెవరును సలహా లీయనులేదు ॥మనో॥

21. నిన్నెవరైనను ఏమియు అన్నను – నేను ఊరు కొందునా = నన్నన్నట్టె భావించు కొని – నరులకు తీర్పు విధింపనా ॥మనో॥

22. యెవరేమియు నిన్నన్నను నీవు–ఏమియు అనకు [2]బెదరకు వినకు=అవి విని ప్రార్ధించుము క్షమియించుము– ఆశీర్వాదమిమ్ము మనసున ॥మనో॥

23. పగవారి యత్నములు చూచి – పక పక నవ్వు చుండుము = తెగ నరుకునది నీలో యున్నది–లెమ్ము వాడుము శూరుని వలెనె ॥మనో॥

24. పగవారు హాని చేయుటకై – పట్టు కొందురు అయినను నీవు = ఎగిరి పోదువు గనుక వారు – యేమియు చేయ లేరు నిన్ను ॥మనో॥

## సైతాను

25. వెలుగు దూత వలె సైతాను – కలలో మాటలాడును = పలుకును రూపును బట్టి అతనిని – పారదోలుము పారిపోవును ॥మనో॥

26. సాతానును మృత్యువును పాప – శాపాదులను గెలిచితిని = నా తర్వాత వీటిని గెల్వ – నా సభకు [3]సత్తువ నిచ్చితిని ॥మనో॥

27. నీకు తెలియకుండ నిన్ను – నేలను పడవేయును సైతాను = ఆ కార్యంబు నీ యపరాధ – మై యుండదు క్షమియింతును నేను ॥మనో॥

28. మరల ఆ స్థితి తట్టు నీవు – మరల రాదు మరలిన యెడల = బురదను కడిగిన జీవి మరల–బురదను పొరలిన దుస్థితి యబ్బును ॥మనో॥

29. పేతురు పడెను తనకు తెలియదు– కూత వినబడె కోడి కూయగ =నా తట్టు చూచి విలపించెను–ఆ [4]తరుణ మందె క్షమియించితి ॥మనో॥

30. అవిశ్వాసులతో [5]అత్తియుండకుము –అది నీ కెంతయు అపాయము=ఇవి [6]బుజువులతో వివరించినను–ఎంత చెప్పినను నమ్మనే నమ్మరు ॥మనో॥

31. వివిధము లైన [7]చెడుగులు మాని – వేయుచు నడుచు కొనవలెను= ఎవరైన నను మాత్రమె ఆశ్ర – యించిన మోక్షములో చేర్చెదను ॥మనో॥

---

**1. ప్రేమతో. 2. భయపడకు. 3. బలం. 4. సమయము నందె. 5. హత్తుకొని ఉండవద్దు. 6. గుర్తులుతో. 7. పాపములు.**

Bible Mission HQ Guntur

32. నా మాటలు గల బైబిలు చొప్పున - నడచుచు మాదిరి చూపుము =
ఏ మానవుని కైనను సరియె - యెంతయైనను బోధించుము ॥మనో॥

**సేవ**

33. యెన్నో అద్భుతములు నీ చేత-యేసును స్వయముగ చేయింతు =సున్న
చుట్టుదు వ్యతిరిక్తములకు-చూచుకొనుము నాశక్తి ప్రభావము ॥మనో॥

34. నీ చేత మంచి పనులెన్నో - నేను చేయించు చున్నాను = ఈ చిత్రము
నీ కేమియు తెలియదు - ఇప్పుడే గంతులు వేయగలవు ॥మనో॥

35. పనులు జరుగుట లేదని అను - కొనవద్దు అనవద్దు = మన మిద్దరము
నందరము నా - పనిలోనుండగ ఫలమెట్లుండదు ॥మనో॥

36. బహిరంగముగ ఫలితములు కన - బడకున్నవని అనవద్దు = బహుగా
అంతరంగము నందలి - ఫలములు నాకు కనబడుచున్నవి ॥మనో॥

37. వాదములు కలహములు మాని-వరుసగ సత్యము విన వలెను= వాదము
వలన భేదము పెరిగి-వరుసయె [1]మొదలంటును చెడిపోవును ॥మనో॥

38. ఎన్ని ప్రార్ధనలు చేసిన కొందరు - ఏమియు మారనే మారరుగా=
[2]ఖిన్నుడవై యుండకుము నీదీ - క్రీస్తుదీ నేరము కాదు కాదు ॥మనో॥

39. ఎలియాజరును కార్యసిద్ధి-స్థలమునకు నడుపింప లేదా= తెలుప కుండనె
విశ్వాసులను-[3]తిన్నగ పనికి నడిపింప లేనా! ॥మనో॥

40. అన్ని భాషలతో నా వార్త - అందరికి అందింతువు = ఇన్ని భాషలు
ఎక్కడ నేర్చు - కొన్నారని ప్రజలందురు ॥మనో॥

41. పెంతెకోస్తు పండుగ నాడాత్మ - పేతురాది శిష్యులకు = వింతగ నొక్క
నిమిషములోనే - విదేశ భాషలు నేర్ప లేదా ॥మనో॥

42. నేను పనులు చెప్పిన వారికి-నేను సొమ్ము యిచ్చెదను = నేను చెప్పని
పనులు నావి - యైనను చేసిన క్షమియించెదను ॥మనో॥

43. పాపము పాప ఫలితము చెప్పి - భయపెట్టుట మంచిదె కాని = పాపులు
చెదిరి పోవుదురు నా -[4]పంచకు రానే రారు ॥మనో॥

---

**1. పూర్తిగా. 2. దు:ఖముఖుడవై. 3. నెమ్మదిగా. 4. వద్దకు.**

44. పడినను పడిపోతి నన వద్దు–[1]పడిగా లెమ్ము రమ్ము రమ్ము = పడినా వన్న సైతానునకు – వశము చాడీ చెప్పును నాకు ॥మనో॥

45. [2]ముమ్మరముగ బోధించిన బలవం–తమ్ముగ ప్రజలను తేగలవు= ముమ్మరముగ మేళ్ళు చేసిన బలవం– తమ్ముగ ప్రజలను తేగలవు ॥మనో॥

46. నేను నీలో నీవు నాలో – లీనమైనట్టే యను కొనుము = గాన నీకు లేని దేది – పోని దేది రాని దేది ॥మనో॥

47. సమస్త దేశములలో జీవ–సౌకర్యము కలుగును నీకు= [3]అమాంతముగా దేశస్థులు నిన్ను–అన్నిచోట్ల కెత్తు కొని పోదురు ॥మనో॥

48. అక్షయ దేహము దాల్చితి వీవు – ఆనంద పడవేల = శిక్షలు రక్షణ సాధన ములని – [4]శీఘ్రముగ గ్రహియింప వేల? ॥మనో॥

49. అడిగిన వివిగో అని అన్నాను – అందుకొనక ఊరకనే యుంటివి= గడిచెను యిట్లు ఎన్నో దినములు–కష్టములు తీరలేదు అయినను ॥మనో॥

50. నీ వస్తువులను యెక్కడికైన – దేవదూతలు కొని పోగలరు = నీవు కోరిన వీలును బట్టి – నిన్ను కూడను కొని పోగలరు ॥మనో॥

51. ఎల్లవారిని రక్షించుటకు – ఎన్నో తిప్పలు పడుచున్నాను = అల్లరిగా మాట్లాడు కొందురు – [5]అన్యులు ఈ సంగతి గ్రహింపక ॥మనో॥

52. సంసోను బలము నీకిచ్చెద – సంతోషించుము సంతోషించుము= హింసలన్నియు ప్రోగు చేయుము – [6]ధ్వంసము చేయుము ధ్వంసము చేయుము ॥మనో॥

53. ఘనతయు కీర్తియు గలుగును నీకు – గానము చేయుము గానము చేయుము = [7]వినయమును భూషణముగ దాల్చి – ఘనపర్చుము నా నామ మంతట ॥మనో॥

54. నిన్నాయాస పెట్టెడి వార్త – విన్నా బెదర కున్నా శాంతి = నిన్నా సమయ మందున నా కన్ను చూచు చున్న నీకు విశ్రాంతి ॥మనో॥

---

**1. వేగముగా. 2. అధికముగా. 3. ఉన్నపాటుగా. 4. వెంటనే, త్వరగా. 5. ఇతరులు. 6. నాశనము. 7. వినయమును అలంకారముగా.**

55. నా బోధలు కొందరికి కొన్ని - నచ్చ జెప్పిన ముగియునా = మీ భూగోళమంతటికి అవి - మిగుల త్వరగా పంపలేవా! ॥మనో॥

56. నేను నీ పాపములు క్షమింతును - గాని నరులు క్షమింతురా = గాన నీ తల వారి చేతుల - లోనికి వెళ్ళ నీయుదునా ॥మనో॥

57. నీ పాపముల తట్టు చూడను - నీలోనున్న ఆశను జూతును = పాప క్షమాపణ కొరకై వేడుము - నా పరిశుద్ధత వైపే చూడుము ॥మనో॥

58. ఆకాశము భూమియును పోయిన - నాకు పోయిన దేమియు లేదు = నాకు నీవొక్కడవే యున్న - నాకు సమస్తమున్నట్టే ॥మనో॥

59. నా [1]యవతారమునకు ముందే - నీ అపరాధములు మోసితిని= నీ యతి క్రమాలు గెల్చితిని - నీకు బదులై నాను గనుక ॥మనో॥

60. రక్షణ పత్రిక లెన్నో కోట్లు - రాజ్యములన్నిట చల్ల వలెన్ =శిక్ష ప్రజలకు తొలగింపుము నీ - సిద్ధాంత బోధనల వలన ॥మనో॥

61. అర్ధము కాని విషయములకు నీ - [2]వాందోళన పడకు చింతింపకు= అర్థమైన సంగతులను బట్టి - ఆనందించుము అనుసరించుము ॥మనో॥

62. నేను పరిహారంబు చేయ - లేని కీడు లేనే లేదు = నేను భువిలో దివిలో చేయ - లేని మేలు లేనే లేదు ॥మనో॥

63. ప్రవచన రూప మందు పూర్వమె - ఇవి అన్నియును గెలిచితిని= భువికి వచ్చి [3]బాహాటముగా - ఇవి యన్నియును గెలిచితిని ॥మనో॥

64. గురువులలో భేదము గలదు అది - సరి యగును సరి కాకుండు= గురువుల కన్న గురుతులే గొప్ప - గురువులని యనుచున్నాను ॥మనో॥

65. నన్ను నమ్మి విద్య నేర్చు - కొన్న యెడల పండితులే = అన్నిటిలో నీ అపజయమే జయ - మగును జయమును జయ మగును ॥మనో॥

66. నమ్మని మృతుల సంగతి ఎందుకు-నా వశమందున్నారు వారు= [4]ఇమ్మహి నున్న వారికి చెప్పుము - నమ్మినను నమ్మకపోయినను ॥మనో॥

---

**1. జన్మించుటకు. 2. కంగారు. 3. గొప్పగా. 4. ఈ భూమి మీద.**

67. నిన్ను రక్షించిన నేను నీ [1]స్వ – జనులను కూడ రక్షింతు = కనిపెట్టి చూడుము నీకందరి – నను గ్రహింతు నద్భుత రీతి ॥మనో॥

68. నావకు అందరు చేరు వరకు – నీ వేల నిలువ వలసినది = [2]ఆవల ఆవలె నీవు వచ్చి – ఆ వారిని అర్పించుము నాకు ॥మనో॥

69. అందర కుద్దేశించిన రక్షణ అందింతు వది నీకు జయము = అందు కొనక [3]తృణీకరింతు – రది వారలకు అపజయము ॥మనో॥

70. నా యందతిశ యించు మపుడు – నాకు మహిమ నీకు మేలు = నీ యందతిశయించిన యెడల – నీకు కీడు నా కవ మానము ॥మనో॥

71. సమస్త దేశములందు నీకు – సదుపాయము లెన్నో యుండున్= సమాధానము దానికి తోడుగ – సాగిపోవుచునే యుండును ॥మనో॥

72. లక్షలాది వెదచల్లి చల్లి – భిక్షకులను పోషించెదవు = రక్షణ మార్గము చూపుచు వారికి – శిక్ష మార్గము తప్పించెదవు ॥మనో॥

73. పాపములున్న మనోవిచారము – పనికి వచ్చును పనికి వచ్చును= పాప క్షమాపణ పొందిన వెనుక – పనికి రాదు పనికి రాదు ॥మనో॥

74. నీ మనవి విన నందులకు నా – మీద కోపము పడవద్దు = నీ మేలునకే అట్లు చేసితిని – నా మీద ప్రేమ నీకుండుటకు ॥మనో॥

75. మనో నిదానము కలిగియుండిన – మనవులు సిద్ధముగా సిద్ధించు = మనో విచారము వలన మనవులు–మంటను కలసి నశియించు ॥మనో॥

76. (ఎ) అనుకొనుట విశ్వాసమైన– అగుపడదా నీ కంటికి = అనుకొన్నట్టి ఎలియాజరునకు – అగుపడ లేదా కన్నియ రిబక్కా ॥మనో॥

(బి) అనుకొనని యాకోబునకు లే – యా జతగా ఏర్పడలేదా = అనుకొనని ధన్యత నేనెరుగుదు – అది నీకు సమకూడి రాదా ॥మనో॥

77. విచారమునకు [4]సబబుగా నుండు – వేర్వేరు కారణములు గలవు= విచారణ చేయుచు నను చూచి – విదల్చివేసి సంతోషించుము ॥మనో॥

---

**1. తన ప్రజలను. 2. అవతలి ఒడ్డు, ఆ దరిని. 3. నిర్లక్ష్యపరతురు. 4. న్యాయముగా.**

78. షారోను పురము విశ్వాసుల– [1]కారోహణ స్థల మగును తగును = చేర వలసిన వారు నేడే– చేరిన యెడల క్షేమంబు ॥మనో॥

79. బోధలు పూర్తిగ వినగోరిన సం – బోధన లేకుండగనే రండి = శోధనలు కష్టములు ఉన్నను – [2]శోధించి చూచుటకు రండి ॥మనో॥

80. నేను దేవుడనని నను గూర్చి – నిజము చెప్పినవి భూతములు= గాన నీ సాక్ష్యములు నంత – కన్న ఎక్కువ కావలెను గదా ॥మనో॥

81. పక్షులు నన్ను ప్రార్ధించునని– బైబిలు గ్రంథమునందు గలదు=వృక్షములు నను స్తోత్రించునను–వృత్తాంతమును అందును కలదు ॥మనో॥

82. గొప్ప కష్ట సుఖములు చెప్పు – కొని కోర్కె ప్రార్ధన చేయుదువా= అప్పుడు చిన్నవి కూడ చెప్పిన– అవి మాత్రమునే వినవా యేమి ॥మనో॥

83. నీ శరీరము నలిగిపోయిన – నా శరీరము కలదు నీకు = నీ శబ్దము నను రమ్మన కున్నను – నీ యెద్దకు నేనే వచ్చెదను ॥మనో॥

84. నా మూలమున హింస గలిగిన – [3]ఆమోదించుము ఆనందించుము = క్షేమము కలుగును పరలోకమున–చిరకాల బహుమానము దొరుకును ॥మనో॥

85. నాడు నేడు రేపు ఇంకను–కీడును గెల్చు శూరుడను=వేడుకొని నమ్మిన యెడల యే – విన్నపమైనను ఆలకింతును ॥మనో॥

86. (ఎ) సాతానుపై కట్టు కట్టిన అతనిని బంధించి యుందు = భూతల వాసులనేకు లాతని – బోధకు లొంగి పోయిరయ్యో ॥మనో॥

(బి) సాతానుపై కట్టు కట్టుమని – సర్వ జనులు నను వేడిన యెడల = పాతాళమున మట్టు వుండని–గోతిలో అతని ఇప్పుడే వేసెద ॥మనో॥

87. నరులకు ఇంత ధన్యత తెచ్చిన–నన్ను నమ్మరు ఈ నరులు= [4]దురితము, మరణము, నరకము తెచ్చిన–దూతను నమ్ముదు రీ నరులు ॥మనో॥

88. స్వస్థిశాలలు స్థాపన చేసిన –పాపులకు, రోగులకు మేలు=వస్తున్న చందా సొమ్ము నా – పనులకు వాడుము [5]ఆర్జింపకుము ॥మనో॥

---

**1. ఎత్తబడు. 2. పరీక్షించుటకు. 3. అంగీకరించుము. 4. పాపము. 5. సంపాదించకుము.**

89. నరులకు సాధ్యము కానివి గలవు – నా కవి సాధ్యములగును గదా!= పరులను నీ మది పలుకు పలుకులు – పాటింపక నిర్భయముగ నుండుము ॥మనో॥

90. సోదెకత్తెయు యొక రోగిని నా – పాదము నొద్దకు పంపె గదా = నీ దరి నున్న వారినెల్ల – నా దరికి పంపింప లేవా ॥మనో॥

91. ఎక్కువ అద్భుతకరముగ నున్న–తక్కువయై పోవును విశ్వాసము= ఇక్కడ యిప్పుడు జరుగని వెందుకు –ఎవరికి గావలె ననవద్దు ॥మనో॥

92. పేతురు నీడకే రోగులు బాగై – వేసిరి గంతులు సంతోషముతో = నా తలంపు తోనే రోగులు – నయమై గంతులు వేయరా? ॥మనో॥

93. అక్షయ దేహము దాల్చితి విక్కడ – ఆనందపడుట మానకుమీ= అక్షయ స్తుతి దీపమును శోధన – ఆర్పనీయ వద్దు వద్దు ॥మనో॥

94. నా సింహాసన స్తుతిని నీవు –తీసికొనుట మంచిది కాదు= నీ సంగతులు స్తుతిగా కూర్చి – నీ తండ్రిని స్తుతించు చుండుము ॥మనో॥

95. [1]యావత్తు సృష్టి స్తుతించు – నని ప్రకటన పుస్తకమున నున్నది=ఈవిధ స్తుతి మూలముగా మాకు–యెల్ల కాలము జయమే ఉండును ॥మనో॥

96. నీవు నన్ను ఎట్లు [2]తలంతువో –నేను అట్లే కనబడుదున్ = భావ శుద్ధి చేసి కొనగా – ప్రత్యక్ష మగుదును స్పష్టముగ ॥మనో॥

97. నను తలంచిన విధముగ నేను – కనబడి మాటలాడెదను = నను తలంపని వారికి కూడ – కనబడి మాటలాడెదను ॥మనో॥

98. సిద్ధ పరచితిని ఎన్నో నీకవి – సినిమాగా చూపించెదను = వద్దనక వందింతువు గనుక – వందింతును నిన్ను నేనే ॥మనో॥

99. ఎన్ని ప్రార్ధనలు చేసిన నా – యెదుట ఊరకె కనిపెట్టనిచో = ఎన్నడును సత్యము సంతుష్టి – ఎరుగవు కనిపెట్టుము కనిపెట్టుము ॥మనో॥

100. మోషే వేయించిన గుడార – మును పోలినది వేసెదవా! = మోషేతో మాట్లాడిన విధముగ – [3]మోదముతో నీతో మాట్లాడెద ॥మనో॥

---

**1. సమస్తమైన. 2. గుర్తు చేసికొందువో. 3. సంతోషముతో.**

101. నేను సృజించిన నరులతోను – ప్రాణులతో, వృక్షాదులతో =మానక
మాటలాడుచు వాటి – మనవులు ఆలకింతును ॥మనో॥

**రాకడ - సిద్ధపడుట**

102. వార్తా పత్రిక లందు రాకడ–గురుతులు తెలిసికొన గలవు = గురుతులు
తెలిసిన యెడల భక్తుల – కూడికలో సిద్ధ పడగలవు ॥మనో॥

103. నేటి గురుతులు రెండవ రాకడ–నిజముగ వచ్చునని యను చున్నవి=
నాటిచరిత్ర కూడ నిజమని–నేటి గురుతులే ఋజువై యున్నవి ॥మనో॥

104. సిద్ధపడు వారికి తోడ్పడుటకు – సిద్ధము గానే యున్నాను = సిద్ధ
పడుదుమని గడిపిన ఇకను–సిద్ధము సిద్ధమెయను చున్నాను ॥మనో॥

105. నన్ను సిద్ధము చేయు మనుచు – నరుడు అడిగిన తోడ్పడనా?=నన్ను,
నా వాక్యమును, సభను–మన్నన చేసిన కొనిపోనా! ॥మనో॥

106. మనసున నెమ్మది గాంచిన యెడల –మహిమ శరీరము [1]దాల్చెదవు =
అనుమానములను అణచి వేయుచు – [2]ఆయత్తము చేసెదను నిన్ను
॥మనో॥

107. నేను వచ్చు వరకు ఇచ్చట–నిలకడ గలిగి నిలిచి యుండుము =నేను
వచ్చి రెప్పపాటు – లోనే నిన్ను కొనిపోయెదను ॥మనో॥

108. నా రాకడకు ఎదురు చూడుము – నీ రాకడకు ఎదురు చూతును=
నా రాకడయు నీ రాకడయు – నా రాకడలో ఒకటే యగును ॥మనో॥

109. సభను ప్రాణముతో కొనిపోవు – సమయము [3]శీఘ్రముగా వచ్చు =
శుభ వచన మిదియే నా సభకని – సుళువుగ బోధింపగ వచ్చు ॥మనో॥

110. వచ్చితినని నమ్మిన వారలు ఇక – వచ్చెదనని నమ్మరు ఏల?= వచ్చి
అనేకులకు నేడు కన – బడుచున్నది నమ్మరు ఏల? ॥మనో॥

111. తీరా వచ్చిన రెప్ప పాటున – చేర గలరా మేఘములో! = ధారుణిపై
[4]శేషించిన వారికి – కలుగు శ్రమలు సహించుదురా? ॥మనో॥

---

**1. పొందెదవు. 2. సిద్ధము. 3. వెంటనే, త్వరగా. 4. మిగిలిన.**

112. ఏలియా యెహేజ్కేలు ఫిలిప్పు - ఎగిరి ప్రయాణము చేసిన [1]రీతి =
గాలిలో ఆత్మ నిన్ను గూడ - [2]గ్రక్కున గొనిపోవుట కష్టంబా ॥మనో॥

**పరలోకము**

113. సిలువయె నీకిక్కడ గద్దె నా - సిలువయె దానిపై నుండు = సిలువలు
రెండు నిన్ను పై గద్దెకు - సిద్ధము చేయును యుద్ధ సమాప్తి ॥మనో॥

114. ఇది వరకె పరలోకపు గద్దె-ఇచ్చి వేసి యున్నాను నీకు = అది క్రియగా
కనబడు పర్యంతము -ఆత్మ కంటితో చూచుచు నుండుము ॥మనో॥

115. నీవు నన్ను ఒప్పుకొని యు-న్నావని తండ్రికి చెప్పుదును=దేవ దూతలు
విని స్తుతి చేయగ-దివి యంతయును-మ్రోగి పోవును ॥మనో॥

116. దేవ లోకమున, దూత లోకమున-దివి లోకమున నేనే యుందును =
నా వలన రక్షణ పొందిన-నరులు దూతల వలెనె యుందురు ॥మనో॥

117. పరలోకమున తక్కువ చోటని -[3]పరితాపము పొందుదురు కొందరు=
సరియగు స్థితియని కంటి నీటిని-సరిగానే తుడిచివేసెదను ॥మనో॥

118. ప్రతి సేవకుని పనులెల్ల కన - బడకున్నవని అనవద్దు = మతికెప్పుడు
తోచని గొప్ప బహు - మతులను అక్కడ అందింతు ॥మనో॥

119. ఏమి చూచి నీ వసహ్యించితివో - వానిని అక్కడ చూడవుగా = వేనిని
కోరితివో అవియు, వే - రైనవి, క్రొత్తవి అక్కడ చూతువు ॥మనో॥

**రాకడ తర్వాత జరుగునవి**

120. సజీవ సంఘారోహణ మప్పుడు- జరుగును విందు ఏడేండ్లు = [4]ప్రజేతర
సంఘము బహు శ్రమల - పాలై పోవును ఎంతో దు:ఖము ॥మనో॥

121. [5]బిలమందలి సాతానును నేను- విడుదల చేసెద నప్పు డతడు= ఇలపై
నాతో యుద్ధముచేసి - గెలువ లేక నరకము పాలగును ॥మనో॥

122. ఇప్పుడు కాదు నా శుభవార్త-[6]ఇలయంతట ప్రకటన యగుట= అప్పుడు
వెయ్యి యేండ్ల కాల-మందు వెంటనే అంతము వచ్చును ॥మనో॥

---

**1. విధముగానే. 2. వెంటనే. 3. వేదన. 4. రాకడకు ఎత్తబడని ప్రజలు. 5. పాతాళ మందలి. 5. భూమియంతట.**

123. సేవ ముగింపక ముందే మోక్షము - చేర వలసె ననవద్దు = [1]భావిని
ఎక్కువ కాలము ఎక్కువ -సేవ చేసెదవు ఇది నా పద్దు ॥మనో॥

124. భూగోళ మంతటను నా-బోధయు ఆరాధనయు నగును= నా గుళ్ళు
పరలోకపు మహిమతో-గనగనమని వెలుగుచు నుండును ॥మనో॥

125. నరకమున బడు వారిని జూచి - పరిశుద్ధాత్మ విలపించున్ = నరుల
కాదరణ యగు తండ్రిన్ - నరులెట్లాదరింపగలరు? ॥మనో॥

126. నరులు నా కృప కాల మంతయు -[2]పరిత్యజించి వేసినారు=ఎరిగియు
శిక్షకు లోనైనందున - ఎల్ల కాలము నాకే జయము ॥మనో॥

127. భూమి పై సైతానును అతని-పురుగే లేకుండగ చేసెదను=నా మనుష్యులే
ఉందురు వారి - [3]నడుమ నివాసము చేసెదను ॥మనో॥

**బైబిలు మిషను**

128. భూలోక మంతటికి సువార్త- పోవుట కిందియా ప్రధానము=పై లోకంబు
నుండి వచ్చిన - బైబిలు మిషనును ఎత్తి చూపుము ॥మనో॥

129. నేను చెప్పగ బైబిలు మిషను - లోనికి వచ్చిన క్షేమములు = జ్ఞానము
మనస్సాక్షియును చెప్పిన - నేనేమియు ఆటంకము చేయను ॥మనో॥

130. నేను రమ్మనగా వచ్చి ఏ - వాని కడకు పో రాదు = నా నియమిత
కార్యములు మాత్రమె - నడుపుము మాను కొన రాదు ॥మనో॥

131. బైబిలు మిషనును నేను బైలు - పరచిన సంగతి నమ్మని వారు =
[4]ప్రాబల్య బోధలు విని నన్ను - ప్రార్థన జేసి కనుగొన రాదా ॥మనో॥

132. క్రొత్త విషయములు లేనిదే ఈ - క్రొత్త మిషను ఎందుకు రావలెను =
క్రొత్తవి రాగా అన్ని మిషనులు-గొప్పగ పెరిగి మేఘం బెక్కును ॥మనో॥

133. అందరికి కనబడి మాట్లాడుదు-ననుటయె ఈ మిషను విశ్వాసము =
కొందరి బోధలు వేరుగ నుండును - అందుకే మాట లాడను నేను
॥మనో॥

134. నీ జన్మ దినము నిమిత్తమై - నేనెంతో కనిపెట్టి యుంటి = ఈ జగతికి
నీవు రాగానే - ఎంతో ఆనందించి యుంటి ॥మనో॥

---

**1.** భవిష్యత్ కాలం. **2.** విడనాడి. **3.** మధ్య. **4.** ప్రాముఖ్యమైన, ప్రశస్తమైన.

135. ఈ కీర్తన నాకే నాకే యని – ఎవరన గలరో వారికే చెల్లును = ఈ కాలమునకు తగినవి చెప్పితి – యెరిగి సహించు కొన దగును ॥మనో॥

136. జనక సుతాత్మ లను త్రైకునికి–సంస్తుతులు అని అనుకొనుము= అను దినము నీ యాత్మీయ జీ– వనము వృద్ధియగును నమ్ముము ॥మనో॥

## 73. దేవుడు న్యాయస్థుడు

రా : నవరోజు తా : ఆది

చేసి కొనరాదు – [1]అపార్థము చేసి కొనరాదు – దేవుని నపార్థము చేసికొన రాదు – పరిశుద్ధు నపార్థము చేసి కొనరాదు ॥చేసి॥

1. పరమ దేవుడే ప్రేమం – పరమ న్యాయ [2]సంధానం–గురుతర శక్తి విధానం – [3]నిరుపమాన సుజ్ఞానం = వరగుణ ధీరోధారీ – స్థా – వరగుణ ధీరోధారి గాన ॥చేసి॥

2. [4]సర్వ వ్యాపకత్వుండు – నిర్వికార దేవుండు – [5]నిర్వచన సజీవుండు –[6]సర్వత్ర స్వతంత్రుండు = సర్వ [7]సు లక్షణధారి – శ్రీ – సర్వ సులక్షణ ధారి గాన ॥చేసి॥

3. నిత్యమౌ మహాత్యంబు–అత్యధిక ప్రభావంబు–ప్రత్యక్ష పరాక్రమంబు –సత్యమైన తేజంబు= నిత్య సు లక్షణధారి – ఔ – నిత్య సులక్షణ ధారి గాన ॥చేసి॥

4. దైవ ప్రేమ కొనియాడ – దైవ న్యాయమును [8]బాడ – దైవ శక్తి గొని వేడ – దైవజ్ఞాన [9]మొనగూడ = జీవ సు లక్షణధారి – స – జీవ సు లక్షణ ధారి గాన ॥చేసి॥

5. కష్టము వచ్చిన గాని–నష్టము వచ్చిన గాని–ఇష్టము లేకపోనీ –[10]భ్రష్టుడ వైనను గాని= స్రష్టనుట మేలా–నీ–దృష్టి కిదియన వీలా గాన ॥చేసి॥

6. ప్రార్థనాలకించినను – ప్రార్థన వినకుండినను – వ్యర్థంబై పోయినను అర్థముగా కుండినను = సార్థక పరచుముగాని – అ –పార్థము చేయుట హాని గాన ॥చేసి॥

---

**1.** అర్థం చేసికొనకపోవడం. **2.** మిళితము. **3.** అసమానమైన. **4.** అంతటా విస్తరించినవాడు. **5.** చెప్పుటకు శక్యము కాని. **6.** అంతట. **7.** మంచి లక్షణములు కలిగినవాడు (యేసు). **8.** నెరిగి, తెలిసికొని. **9.** చేకూర్చడం. **10.** పనికిరానివాడు.

7. ఇబ్బందులు రోగములు - సిబ్బంది వలె శ్రమలు - అబ్బో భూకంపములు - మబ్బు వంటి దురితములు = [1]తబ్బిబ్బు చేసిన గాని - హా - తప్పు తలంచుట హాని గాన ॥చేసి॥

8. ఆకాశంబులన్నీ-లోకానందము లన్నీ-నీకై యిచ్చిన వన్నీ-[2]ప్రాకట ముగ పోదన్ని= నాకేమి యిడె నటంచు-నీ-కేకలు-మాని తలంచు గాన ॥చేసి॥

## 74. దేవుడు కలుగ జేయనివి

రా : కళ్యాణి తా : రూపకం

కలుగజేయ లేదు - ఘన దేవుండైన తండ్రి - కళ లేనట్టివి, మన కన్నుల కందగ నట్టివి = మలిన పదార్థంబులు, చేతుల కంట - రానట్టివి, బలహీనము లైనట్టివి - దుష్ఫలములు, దుర్బుద్ధులు ॥కలుగ॥

1. దేవుండు లేడనుట-యే వస్తువునైన మ్రొక్కుట-దేవుని దూషించుట [3]సద్భావము లేకుండుట = దేవుని గూర్చి య పార్థము-[4]ధిక్కరించి మెలగుట సేవలు పూజలు మానుట-యీ విధంబు దుర్బుద్ధులు ॥కలుగ॥

2. గౌరవింపక పెద్దవారిని- ఎదిరించుట చేరి పరుల తిట్టుట- [5]పెర వారి చంపి చంపుకొనుట = ఊరకనె సోమరిగా - గూర్చుండుట - త్రాగుట [6]పేరాశ - నిరాశ యసూయ - కౄరత్వంబు నశుభ్రత ॥కలుగ॥

3. బిడియము చెందుట - మోహము పడి వ్యభిచారము - ద్రోహము బడి కొట్టు కొనుట = స్వలాభము కొరకై పాటు పడుట - గుడి గోపురము నైనను - తడివి కొని దొంగి లించుట - చెడి జూద మాడుటయు - పైబడి లంచాలు తీసికొనుట ॥కలుగ॥

4. పరుల పేరు చెడ గొట్టుట - మరి చాడీలు చెప్పుట - కరుణ లేక నన్యాయము = దొరలించి యసత్య మాడుట - చిరు నవ్వుతో ముఖ స్తుతి చేయుట - త్వర పడి యను మానించుట = [7]వెరువక నబద్ధ సాక్ష్యము - కొరకరిగెడి దుర్బుద్ధులు ॥కలుగ॥

---

**1. అల్లకల్లోలం, గజిబిజిగా. 2. ఖచ్చితంగా. 3. మంచి ఆలోచన. 4. ఎదిరించి. 5. పగవారు. 6. అత్యాశ. 7. భయపడక.**

5. కృతజ్ఞత లేని స్థితి - మతిలేని తనంబు మరుపు - మత వాదములు అజ్ఞానము = అతి సౌఖ్యంబు - గర్వంబును స్తుతి చేయ - మాని వేయుట - మృత విశ్వాసము కలుగుట - ప్రతి విషయంబున అనాగరికత గలిగిన దుర్బుద్ధులు ॥కలుగ॥

6. పాప ఫలితములైన శాపములు -[1]నవర్థములు భూఫలములు నాశనమగుట - ముండ్ల తుప్పలు మొలుచుట - [2]తాపము భూకంపము - [3]సంతాన విహీనము భోజన లోపము - విష జంతువుల [4]ప్రతాపము - ఇబ్బంది కరువులు ॥కలుగ॥

7. మనస్సు వేదన గ్రుడ్డి తనము-పిచ్చి చెవుడు కుంటి తనము-వాతములు కాకలును క్షయ ఉబ్బసము=తనువున కుష్టి మసూచికమును -జ్వరమును వాంతి భేదియును రక్తస్రావమును-అతిసారము అజీర్తి ॥కలుగ॥

8. నిజముగ దేవుడు పాపపు నైజంబును - మనుజులలో [5]సృజియించిన పాపియని - పించుకొనడా యోచించుము = సజ్జనుల కష్టంబును గూర్చి రక్షించు దేవుడు విజయము చేసెను క్రీస్తుగ - వృజినమ్ము కలుగ జేయునా! ॥కలుగ॥

## 75. విశ్వాసికి ఆదరణ

రా : దేవ గాంధారి తా : ఆది

భయపడరాదు - క్రీస్తు విశ్వాసి -భయపడి దిగులు - పడరాదు సుమీ - భయపడుటెందుకు - బైబిలునందున - నయమగు వాగ్దానంబులు గలవు = భయపడకు డనెడి పలుకులు నీకు-జయము గలుగ మూడు వందల అరువై - అయిదు గలవు ఏ - డాది పొడుగున-భయపడకు నిరాశ పడకు మెందున ॥భయ॥

1. చిమ్మ చీకటులు - కమ్మిన రీతిగా -[6]ఇమ్మహి కష్టము-లెన్నో గలుగగ - నమ్మించు ద్రోహము నష్టము దు:ఖము - సొమ్ము సిల్లు నటుల చుట్టు కొనంగ = నమ్మిన వారికి వెలుగుగ నక్ష - త్రమ్ముల వలె [7]వేనవేలు

1. విపత్తులు. 2. బాధ. 3. సంతానం లేకపోవడం. 4. కోపం, అవేశము. 5. నిర్మించిన. 6. భూమి పై. 7. వేలకొలది.

వాగ్దా - నమ్ములుండ ద్రోసి కీడు నిను - దూరమ్ము చేయ దొమ్మిగ రాగలదా ॥భయ॥

2. నీవే స్వయముగ - నీ కష్టములలో -దేవాయని ప్రార్ధించుచు నుండగ - దేవుని [1]వాగ్దా - నావళి నానుకొని - దీవెన కొరకై - దిటవుగ వేడగ = దైవ గ్రంథమందు నున్న వాక్యము - లే వరాల మూటయంచు దానిలో - జీవ మొంద నీవు చేయు ప్రార్ధన - నే విధాన దాటి కీడు రాగలదా ॥భయ॥

3. పాటలు ప్రార్ధన-వాక్య పఠనము-[2]ధాటియౌ శుభవార్త ప్రకటనలు -దీటగు కానుకల్-తెచ్చు సమర్పణ-నీటుగ జేసిన-నిలబడగలవు =లోటు లేక యీ యాచారములను -[3]మేటి యనగ నీవు చేయుచుండగ- వీటినెల్ల నడ్డగించి నిజముగ - దాటి మీదకి కీడు రాగలదా ॥భయ॥

4. దిన దినమును ప్రా - ర్ధించి నీ కొరకు - మనవులు విజ్ఞాపనలు చేయుటకు - ఘనులగు భక్తులు - పని బూనిరి గదా - విని వర్ధిల్లుము - విశ్వాసముతో = కనికరించి తండ్రి వాక్యమున నరు - లనయ మటులు చేయుమనిన విజ్ఞా - పనలను భక్తుల - [4]నెగసి దాటుకొని - నిను చిక్కు బెట్ట రా గలదె కీడు ॥భయ॥

5. గాలి తుఫాను - బోలిన శ్రమలును - వేల దురాత్మలు తూల జేయగను - వేల వేల సైన్యాల దూతలు - తోలివేతురు ద - య్యాలను దూరము= భూలోకుల కంటే గూడ యోధులు - కాలజ్ఞాను లాత్మ రూపులాదూ - తాళి నంత ఢీకొనుచు కీడు ఈ - వేళ నీ పైకి దండెత్త గలదా ॥భయ॥

6. పరలోకంబున - పరిశుద్ధులు నీ - కొరకై ప్రార్ధన -[5]నిరతము చేయగ - [6]అరమర యేలను - మురియుచు నుండుము - గురిదరి లేనట్లు - వెరువగ నేల = ధరణిలోన వారు కూడ నీ వలె - మరి మరి కష్టంబు లొంది నేడీ - [7]తరుణమందు ప్రార్ధించు ప్రార్ధనలు - దొరలించి పైకి కీడు రా గలదా ॥భయ॥

---

**1. వాగ్దానముల వరుస. 2. వేగవంతమైన 3. గొప్పవి. 4. ఎగిరి. 5. ఎల్లప్పుడు. 6. సందేహము. 7. సమయమందు.**

7. శోధనలందున –బాధల యందున–ఆదరించు పరిశు–ద్ధాత్మ యుండగా
–మోద మొంద రా–బోవు సంగతులు–నీ [1]దౌర్భల్యము నెరిగి వచించుచు=
వేద మందు చెప్పి యున్న విధముగ–నీదు హృదయమందు నిండియు
– బోధ చేయు నాత్మ తోడ కీడు–వాదులాడి నీ దరికి రాగలదా ॥భయ॥

8. దిక్కైనట్టి – దేవుడే నరుడై – మిక్కిలి ప్రేమతో – మేలు చేయుచు –ఇక్కడ
ఎన్నో హింసలు పొంది–ఎక్కడ లేని మృతిజెంది బ్రతికి=ఎక్కి వెళ్ళి
పరమందు తండ్రి కుడి – ప్రక్కనుండి ప్రార్థించు రక్షకుని – చక్కని
విజ్ఞాపనల నెల్లను – [2]ధిక్కరించి కీడు రా గలుగునా ॥భయ॥

9. నేను సృజించిన–ఈ నరులందరు–మానక ప్రార్థనల్–గానముల్ చేయగ
– [3]ఏను వినక పో – యిన నా సృష్టిని – నేనే నాశము చేసినట్లుండును
గాన వారి ప్రార్థనాల కించెద–పూని కృపను జూపించెద నంచు–ఏనాటికి
విడువ ననెడి తండ్రిని–గాన కుండ కీడు దుమికి వచ్చునా ॥భయ॥

10. శ్రమలు ఇబ్బందులు – సకల శోధనలు – విమల మార్గము గా వించు
సాధనములు – [4]సుమతి [5]యోబొందిన – శోధన లన్నియు –
సమయము రాగా – సాగి పోయెను = విమలాత్మ స్నాన మొందిన
నీకు–శ్రమలలోన గలిగినట్టి యను – భవము [6]నిరర్థకముచేసి నీ సమీ
– పమునకైన కీడు చేర గలదా ॥భయ॥

## 76. సన్నిధి

రా : మోహన తా : మిశ్రచాపు

దేవరాజ పుత్రులమై – తేజరిల్లుదము = దేవ పుత్ర స్వాతంత్ర్యముతో –
దేవుని చేరుదము – దేవుని చేరుదము – దేవుని చేరుదము ॥దేవ॥

1. హృదయవాంఛలన్ని ప్రభుని – ఎదుట పారవేయుదము = [7]ముదముతో
ఆ ప్రభుని చూచి – ముద్దు బెట్టు కొందాము – ముద్దు బెట్టుకొందాము
– ముద్దు బెట్టుకొందాము ॥దేవ॥

---

**1. పాపస్థితి. 2. ఎదిరించి. 3. నేను. 4. మంచి మనస్సుతో. 5. యోబు పొందిన. 6. వృథా. 7. సంతోషముతో.**

2. *ప్రభువు వచ్చియున్నాడడిగో - **ప్రార్థనల్ చేయండి = ఉభయుల మేకీభ వించి - ఒక్కరముగ వేడుదాము - ఒక్కరముగ వేడుదాము - ఒక్కరముగ వేడుదాము ॥దేవ॥
3. చేసిన పాపములన్ని - చెప్పి వేయుదము = [1]దోసములు క్షమియించు మనుచు - [2]దోసి లొగ్గి వేడుదాము - దోసి లొగ్గి వేడుదాము - దోసి లొగ్గి వేడుదాము ॥దేవ॥
4. కన్నీళ్ళతో కఠిన మనస్సు-కరిగించు కొందము = అన్ని పాపము లను విడిచి- ఆత్మను బొందుదాము - ఆత్మను బొందుదాము- ఆత్మను బొందుదాము ॥దేవ॥
5. చేసిన పాపంబుల్ మరల-చేయక నిల్చుదము = యేసు ప్రభుని అడిగి బలము-ఎపుడును పొందుదాము-ఎపుడును పొందుదాము- ఎపుడును పొందుదాము ॥దేవ॥
6. యేసు ప్రభువు నిన్ను చూచి - రమ్మనుచున్నాడు = నీవు రాక వెనుక తిరిగి - చూచుచున్నావు-చూచుచున్నావు - చూచుచున్నావు ॥దేవ॥

## 77. సన్నిధి

యేసూ! నీ [3]తలపె నాకు - ఎంతో హాయి - ప్రభు = యేసు నిను [4]తలంపగానే - హృదయ మానందముతో నిండున్ - నీ [5]సముఖమున ముఖము జూచుచు- వాసము చేసి నపుడెట్లుండునో ॥యేసూ॥
1. నీ నామ స్వర మాధుర్యంబు - నా నాలుక పాడం జాలదు= [6]మానసము వర్ణింప నేరదు - జ్ఞానశక్తి కనుగొన జాలదు ॥యేసూ॥
2. విరిగిన మతి కాశ వీవే - వినయుల కానంద మీవె = దొరలి పడిన నెత్తుదు వీవె - దొరుకు వాడ వీవె వెదకిన ॥యేసూ॥

---

* ప్రభువు అను మాటకు బదులుగా ఈ క్రిందివి వాడు కొనవచ్చును
1. తండ్రి. 2. యేసు. 3. రాజు. 4. ఘనుడు. 5. ప్రియుడు. 6. కర్త. 7. స్రష్ట. 8. దాత 9. ఆత్మ.
** ప్రార్థన చేయండి అను మాటకు బదులుగా ఈ ఐదును వాడుకొనవచ్చును
1. స్తోత్రములు చేయండి. 2. వందనములు చేయండి. 3. అర్పణలు చేయండి. 4. గానములు చేయండి. 5. మన్ననలు చేయండి.

1. పాపములు. 2. చేతులు జోడించి. 3. ఆలోచన. 4. జ్ఞాపకము చేసుకొనగానే. 5. సన్నిధిని. 6. హృదయము.

Bible Mission HQ Guntur

3. నిన్ను గల్గిన వారిమాట – యెన్న లేము [1]జిహ్వాయు [2]కలమున్ =నిన్ను ప్రేమతో జూచువారికి – నీదు ప్రేమ యేమియో తెలియును ॥యేసూ॥
4. యేసూ మా సంతోషము నీవే–నీవే మా బహుమతివై యుందువు =[3]భాసు రంబుగ మా మహిమవై – బరగుచుండుము నిత్యము వరకు ॥యేసూ॥

## 78. కానుకల పండుగ

రా : మోహన తా : మిశ్రచాపు

నీకు ఏమి యివ్వగలను – లోక స్రష్ట ప్రియుడా! జనకా! =నాకు జీవాళికి ఏ కొదువ – లేకుండ దయచేయుమో దేవా ॥నీకు॥

1. నాకు నీ విచ్చినవే మరల–నీకు చందాగా వేసెదను = ప్రాకటముగా నీ [4]యీవుల కై – వందనము లర్పింతును తండ్రి ॥నీకు॥
2. నీ కుమారునిన్ నా కొసగి – నిత్య రక్షణను గల్గించి = లౌకికు లకు లేని మోక్ష – లోక భాగ్య మిచ్చి నావు ॥నీకు॥
3. జీవమును నా జీవంబునకై – సిల్వపై నర్పించిన యేసూ = దేవా నేను నీ ఋణంబు – తీర్చ గలనా ఎన్నటి కైన ॥నీకు॥
4. ఎందుచేత ఈ పాపిపై – ఇంత ప్రేమ యుండ గలదో = [5]డెందము గ్రహింప లేదు – వందనము ఇమ్మానుయేలా ॥నీకు॥
5. దాన శక్తి నిమ్ము నాకు – దైవాత్మా మోక్ష పావురమా! = మానవ భక్తాళికెల్ల – మంచి వరము లిచ్చు నాథా ॥నీకు॥
6. తను వంతటి నీ కిచ్చువేయు – ధర్మగుణము దయచేయుము = పనికి వచ్చినట్లు నన్ నీ – పనికి వాడుకొమ్ము తండ్రి ॥నీకు॥

## 79. విశ్వాసి కృతజ్ఞతార్పణ

రా : జంఝూటి (ఛాయ : సిరులెల్ల వృధా కాగా) తా : ఆట

స్తుతియు మహిమయు నీకే– [6]క్షితికిన్ దివికిన్ నీటి – [7]వితతికిన్ కర్తవై – వెలయు మా దేవా = ప్రతి వస్తువును మాకు బహుమతిగా నిచ్చు – హితుడా మా ప్రేమ నీ – కెట్లు చూపుదుము ॥స్తుతియు॥

---

**1. మాటలు. 2. వ్రాతలు. 3. ప్రకాశమానమైన. 4. బహుమానములకై. 5. హృదయము, మనస్సు. 6. భూమికి. 7. సమూహమునకు.**

1. పసిడి వర్ణపు టెండ - భాగ్య ధారల వాన - విసరు మంచి గాలి - విరియు పుష్పములు = రసమొల్కు పండ్లు నీ -రమ్య ప్రేమన్ చాటున్ ప్రసరించు కోతలో - ఫల నొందు నీవు ॥స్తుతియు॥
2. నెమ్మదిగల యేండ్లు - నిజ సౌఖ్య కాలములు - [1]ఇమ్మహి ఫలియించు - నైశ్వర్యాధికముల్ = ఇమ్ముగ గలిగిన - హృదయులమై వంద-నమ్ములు ఋణపడి - యున్నాము నీకు ॥స్తుతియు॥
3. [2]దురితంబు లొనరించి - దౌర్భాగ్య స్థితి నున్న - ధరణికిన్ నీ పుత్రున్ - ధర్మంబుజేసి = నరుల కీ ధర్మమున - కొరత దీర్చెడు సర్వ - వరము లమర్చిన - పరమోపకారి ॥స్తుతియు॥
4. జీవంబు ప్రేమను - జీవను గల్గించెడు - పావనాత్మను మాకై - పంపితి వీవు = దీవెనలేడు రె - ట్లా వరింపను మమ్ము - నీ విమలాత్మన్ మాలో గుమ్మరించు ॥స్తుతియు॥
5. నరులకు [3]విమోచ - నము గల్గె పాపంబుల్ - పరి హారమాయె కృ-పా సాధనములు = దొరికె మోక్షాంశంబు - స్థిరమాయె మేము నీ - కొరకేమి తేగలము - పరిపూర్ణ జనకా! ॥స్తుతియు॥
6. మాకై వాడుకొనెడి - [4]రూకల్ వ్యర్థంబగును - నీకై అప్పుగ ఇచ్చు [5]నిఖిల వస్తువులు = శ్రీకరంబగు నిత్య - శ్రేష్ట ధన నిధియై పై - లోకంబు నందుండు - లోపంబు లేక ॥స్తుతియు॥
7. జీవంబు వస్తువులు = శ్రేయస్సు దాన స్వ - భావంబు శక్తియు-భాగ్యంబులు = నీ వలననే లభ్య - మై వెలయు చున్నవి - నీవాసమే మాకు - నిత్యానందంబు ॥స్తుతియు॥

## 80. బాప్తీస్మము

రా : మోహన తా : తిశ్రలఘువు

ఘనపర్చుడీ దేవుని - త్రైక - జనకుడౌ యేకాత్ముని = మనయొద్ద నివసించు - మనసున్న తండ్రిని - మనసున ఘనపర్చుడీ - బాహ్యమున గూడ ఘనపర్చుడీ ॥ఘన॥

---

1. ఈ భూమి. 2. పాపం తొలగించి. 3. విడుదల. 4. సంపదలు. 5. సమస్తమైన.

Bible Mission HQ Guntur

1. మన తండ్రిగా నుండను – మనలను–తన బిడ్డలుగ జేర్చను = తన పుత్రుని ద్వారా – మును బాప్తిస్మాచార – మును నేర్పరచి యుండెను – తండ్రి – [1]చనువను గ్రహించెను ॥ఘన॥

2. బహిరంగ సంఘమునకు – పరిశుద్ధ – బాప్తిస్మమే ద్వారము = ఇహ లోక మందున్న – ఈ మార్గమున్ మహా – మహిమగ భావించుడి – దైవ – సహ వాసమున్ [2]గాంచుడి ॥ఘన॥

3. పై యాచారముల వలన – దైవ – భక్తి యభ్యాసమౌను = ఆ [3]యభ్యాసము చేత – అంతరంగ సభకై [4]యాయత్త పడుదుము – అప్పుడు – [5]శ్రేయమౌ స్థితి గల్గును ॥ఘన॥

4. క్రీస్తు నామము దాల్తుము – స్నాన – క్రియ జరుగు సమయంబున = క్రీస్తు నామము లేని – క్రియలన్ని వ్యర్థంబు – వాస్తవమే ప్రభునకు – జన్మ – [6]వారసుల మౌదుము ॥ఘన॥

5. స్నాన మాత్మీయ జీవి – తమునకు – జన్మస్థితి వంటిది = నా నాట నీ జీవ – నము వృద్ధి నొందును – స్నానేత రాచారముల్ – క్రమముగ – జరుపుచున్న యెడలను ॥ఘన॥

6. పరలోక పరిశుద్ధులు – ఈ – నరలోక పరిశుద్ధులు = పరమార్థ విషయాల – బంధు వర్గమౌట – పరిశుద్ధ బాప్తిస్మమే – మొదటి – ప్రాముఖ్య సాధనము ॥ఘన॥

## 81. సంస్కార భోజన కీర్తన

ప్రభు సంస్కారపు విందు – ప్రభు సంస్కారపు విందు – పరుగెత్తు కొని రండి – ప్రభువే మన విందు = ప్రభువు జతకిదే సందు –పాప వ్యాధికి మందు – సభలన్నిటి యందు – సంతుష్టి పెంపొందు ॥ప్రభు॥

1. అందుకొను రొట్టెతో – ఆయన శరీరము – నందుకొందుము [7]మర్మ – మది యద్భుతంబు = యెందరెన్నో [8]మార్లీ – వందల ఏండ్లలో – వందించి తిన్నను – బాళియు తరుగు లేదు ॥ప్రభు॥

---

**1. ప్రేమను. 2. చూడుడి. 3. నేర్చుకొనుట. 4. సిద్ధపడుదము. 5. క్షేమ స్థితి. 6. కుమారులు. 7. రహస్యము. 8. సార్లు.**

2. అందుకొను రసముతో – ఆయన రక్తము – నందు కొందుము మర్మ – మది యద్భుతంబు = యెంద రెన్నో మార్లీ – వందల ఏండ్లలో– వందించి త్రాగినను – బాళియు తరుగు లేదు ॥ప్రభు॥

3. మన రక్షకుడు [1]దేవ – తనయుండు రండని – కనిపెట్టు చున్నాడు గనుకనే రండి = మనసులోని అడ్డు – లను [2]నొత్తిగించి మీ – మనసు ప్రభువున – కిచ్చి – వెనుకాడకను రండి ॥ప్రభు॥

4. పాపాత్ములందరికి – ప్రభువే స్వయంబుగా – బంతి భోజనము యే – ర్పరచి యున్నాడు = [3]పాపులేక సహ – వాసులై యేసుని – దాపున నొక సభగా – ధన్యులౌ విందిదియె ॥ప్రభు॥

5. పాపి పాపియంచు–ప్రభువు [4]కలవరించు –ప్రభువు ప్రభువని కలవరించు చుండుము = నా పాపి విందునకు–నడిచి రాకున్న నా–[5]తాపమెంతో చెప్ప –దగునా యను చున్నాడు ॥ప్రభు॥

6. భోజన వస్తువులు – భుక్తికి గుర్తులు–భోజన వస్తువులు – ముక్తి సాధన ముల్ = రాజు మన తండ్రి ఈ – రాత్రి భోజన కర్త–యే జన విశ్వాసికిని – యేసును వడ్డించును ॥ప్రభు॥

7. ఇది మోక్ష మందున–యికను జరుగ బోవు – వధువు సంఘ [6]వై – వాహికపు విందున్ = మదిని జ్ఞప్తికి తెచ్చు – మహిమానందము నిచ్చు – [7]పదిలంబుగ సిద్ధ – పడుచు రండి రండి ॥ప్రభు॥

8. ప్రభు భోజనము వలన – పాప పరిహారంబు – ప్రభు భోజనము వలన – స్వస్థ కార్యంబు = ప్రభుని బల్లకు తెల్ల – పావురము లన్నట్టు శుభముతో భక్తులు – [8]శోభిల్లుచుందురు ॥ప్రభు॥

9. మనము ప్రభుని ముట్టు – కొను భోజన పంక్తి – మనల నాయన ముట్టు – కొను భోజన పంక్తి = మన తండ్రితో ఇంత – చనువాయెను ఈ – చనువు చనువు మోక్ష – స్థలము వరకు పెరుగును ॥ప్రభు॥

10. సరిగా నుండి భో –జనము గైకొనుచున్న –నరకమను రెండవ–మరణము లేదు = మరి కొన్నాళ్ళకు వచ్చు– మరణము పరలోక – పురమునకు [9]ద్వారమై – మరణ మని పింపదు ॥ప్రభు॥

---

**1.** దేవుని కుమారుడు. **2.** తొలగించి. **3.** పాపము లేనివారిగా. **4.** పదే పదే తలంచు కొను. **5.** దాహము. **6.** పెండ్లి భోజనము. **7.** జాగ్రత్తగా. **8.** వర్ధిల్లుచుందురు. **9.** మార్గమై.

11. రెండవ రాకడ - కుండువారికి చావు - ఉండనే ఉండదు - ఉండు జీవంబు = నిండు మహిమ యుండు - నిజ శరీరము దాల్చి - యుండి యెగుర గలము - [1]ఊర్ధ్వ లోకమునకు ॥ప్రభు॥

12. జనక కుమారాత్మ - లను త్రైక దేవుండీ - దినమున మనలను - దీవించు చుండు = మన మనస్సులను బట్టి - జనక త్రైకు డొందు - ఘనత మహిమ సోత్ర్త - గానముల్ [2]సత్కీర్తి ॥ప్రభు॥

## 82. సంవత్సరాది

రా : నవరోజు తా : ఆది

జీవనాథ జీవరాజా - శ్రేష్ఠదాన కారుడా! = మా [3]వినుతుల నందు కొనుము - మహిమ రూప ధారుడా ॥జీవ॥

1. ఎన్ని మేళ్ళో -యెంచి చూడ -[4]ఇలను ఎవరి శక్యము = అన్ని మేళ్ళు మరువ కున్న -అధిక మౌను సౌఖ్యము ॥జీవ॥
2. ఆపదల్ - మమ్మావరింప - ఆదరించి నావుగా = ఆపదల్ రానిచ్చి మమ్ము - ఆదుకొన్నావుగా ॥ప్రభు॥
3. నీదు చిత్త - మందు నాకు - నిజ విశ్రాంతి గలుగుగా = చేదుగా నున్నప్పటికిని - శ్రేష్ఠ మైన దదియెగా ॥జీవ॥
4. నిన్న నేడు - రేపు మాపు - నీవే యుందు మందుము = [5]పన్నుగ ఈ యేట మమ్ము - [6]పదిలముగ గావుము ॥జీవ॥
5. యుగ యుగముల - యందు నీకు - నుండు చుండు సంస్తుతి= జగమునందు పరము నందు - జరుగుచుండు సన్నుతి ॥జీవ॥

## 83. క్రొత్త సంవత్సరము

రా : యమునా కళ్యాణి తా : ఆది

[7]ఉపకారీ నుతి నీకౌ - ఉపకారులన్ మించిన = ఉపకారి వీవే కావా -[8]నెపముల నెంచకనె - కృప నధికముగ - జూపించు మా - అపకారములను [9]మాపు ॥ఉప॥

1. పై లోకమునకు. 2. మంచి పేరు ప్రతిష్ఠలు. 3. ప్రార్థనలు, మనవులు. 4. ఈ భూమి మీద. 5. పన్నాగము. 6. భద్రముగా, జాగ్రత్తగా. 7. మేలులు చేసేవాడు. 8. కారణములు. 9. తొలగించు.

1. [1]రేయి యంతటను మేము – హాయిగా నిదుర బోవ = కాయునట్టి దూ – తను మా – కై ఏర్పరచినావు – ఏ యపాయము నైనను రా – నీయ నట్టి గొప్ప ||ఉప||
2. మంచు కురియు కాలమున – సంచరింప లేము స్వేచ్ఛన్ = ఎంచుకొనిన పనుల్ – సాగవు సరిగా – మంచివారికి [2]సహితంబు–పొంచి యుండు న –నారోగ్యంబు – త్రుంచి వేయ గలమా ||ఉప||
3. ఎండకు [3]గాడ్పులు కొట్టు – మండుచు పొక్కును కాళ్ళు = ఉండ నందున నీ – రెక్కడను నోరు – ఎండుకొని పోవును – అండ యుండదు – ఇండ్లు కాలి – [4]గండములను దాటించు ||ఉప||
4. వానకు [5]పడిసెము పట్ట – నానుపు వరదలు రాగా = మానవులెందరో – మరణము కాగా – ఈనాడు మా చేత – గానములు చే – యించుట కొరకై – హానిని పరిహరించిన మా ||ఉప||
5. కలహములు వ్యాధులును – పలు విధములైన లేముల్ = నిలువున మ్రింగు భూకంపములు – పలుమారు [6]దుర్వార్తలు – కలుగుట వలన కలిగిన కలతలు – తొలగించుచు వచ్చిన మా ||ఉప||
6. [7]దురితాత్మల పీడలను – నరుల వలన వచ్చు బాధల్ = తిరిగెడు మృగముల వలన కీడు – పురుగుల కాటును మరి – జలచర పక్షుల –వలన హాని – దొరలగ దొర్లించిన మా ||ఉప||
7. పాపకారకు డపవాది – [8]పాప నైజమొక యపవాది = పాప ఫలితంబు నొక యపవాది – శాపమొక యపవాది – పాపశోధన – యొక యపవాది – ఆపుచు వచ్చుచున్న మా ||ఉప||
8. జీవితము మేలొంద – నేవి కలుగ జేసితివో = ఆ వస్తువుల వలననే మాకు – చావు వచ్చె [9]నకటా! – నీ [10]వాక్యాతి – క్రమ ఫలమిదియే – మా విచారము బాపు ||ఉప||
9. జనక సుతాత్మల ప్రభునకు – [11]అనయము మహిమ భక్తులో = మనుజులలో దూ – తలలో మోక్ష – జనులలో నా మదిలో – తనదు సృష్టియంతటి లోను – ఘనత లభించును గాక ||ఉప||

---

1. రాత్రి కాలమున. 2. కూడా. 3. బలమైన వేడి గాలులు. 4. శ్రమలు. 5. జలుబు. 6. చెడు వార్తలు. 7. చెడు ఆత్మలు. 8. పాపలక్షణం. 9. అయ్యో! 10. వాక్యాన్ని నిర్లక్ష్యపరచుట. 11. ఎల్లప్పుడు.

## 84. వివాహ కీర్తనలు

రా : శంకరాభరణము తా : ఏక

ఘన వందనమో - ఘన దేవా! ప్రభూ!

1. మంగళ దినము దం - పతులకును సభకున్ = [1]సంగతికై - యిడి నందునకై ॥ఘన॥
2. వరునకు వధువును - వధువునకు వరుని = గరుణ చొప్పున - యిడి నందునకై ॥ఘన॥
3. భార్య భర్త లేకమై - భక్తిని నిలుప శుభ = కార్యము గ - ల్పించి నందు నకై ॥ఘన॥
4. [2]వీరుభయులను నీ - వేళ నీవొక యింటి = వారిని జేయు - చున్నందు నకై ॥ఘన॥

## 85. త్రియేక దేవునికి ప్రార్థన (సామె 19:14)

రా : ముఖారి తా : ఆది

శ్రీ పావన త్రైకుడ! తండ్రీ - మంగళమ్ యేసూ! మంగళమ్ - ఆత్మ మంగళమ్ = ఇప్పు - డీ పెండ్లికి విజయంబు చేయుము - నీ పరిశుద్ధ వరంబులతోడ, జూపుము నీదు కృపను మాకు - గాపాడుము మమ్మన్ని విధంబుల ॥శ్రీ పావన॥

1. ఆదియం [3]దేదేను వనమున - నాదా మొంటరి [4]నుంట జేసి =సాధన మైన [5]తోడేర్పరుప - నాదాము నిద్రించినపుడు - నీ దివ్య జ్ఞానంబుతో సూక్ష్మంబుగా - నద్భుతంబుగా - బహు శుద్ధంబుగా– నెముకను నాదాము - ప్రక్కలో నుండి తీసితి - స్త్రీని జేసితి [6]జతనొ - నర్చితి - లిద్దరు = నీ దంపతులను జతగా జేసి - యీదుటకై జీవిత సముద్ర - మేదినమున సాయంబు నీవై - నీ దారిని నడిపించు చుండుము ॥శ్రీ పావన॥
2. ధారగ నొప్పు [7]నుదకం బా శృం - గారా [8]రామార్థంబై పార = హో! రమ్య పుష్ప ఫలంబు - [9]ల్భూరి సువాసన పరిమళింప - [10]బారిశుద్య

---

1. సహవాసమునకై. 2. వీరు ఇద్దరును. 3. ఏదేను తోటలో. 4. ఉండజేసి. 5. సహోవాసము సిద్ధపర్చు. 6. జతను ఏర్పాటు చేసితివి. 7. నీరు. 8. వనమంతయు ప్రవహించుచుండగా. 9. వృక్షము, చెట్టు, తరువు. 10. పరిశుద్ధమైన.

సృష్టిలో శుభ - కార్యము సౌందర్యము నా - శ్చర్యముదాల్చియే- రీతి శుభమొందెనో యా - రీతిని శుచియౌ ప్రీతిని - ప్రభువు నీతిని మరియు - బారిశుధ్యంబైన యలం - కారంబు ధరియింప = జేయు -మీరోజున బెండ్లికి; దంపతులౌ-వీరికి సుఖజీవన మిడుము ॥శ్రీ పావన॥

3. పరిపూర్తిగ బెండ్లి ననుమతింప -పరిశుద్ధ బరుప, మన్నింప= స్థిరపరుపను వెళ్ళి-పరదైసు నందు యెహోవ-[1]నరునెముకను స్త్రీ-గా జేసిన వి-ధంబుగా నద్భుతంబుగా-ప్రత్యక్షంబుగ వట్టి నీరు ద్రాక్షరసమొ-నర్చితి - తీసితి కొరత; కృపను; జేసితి వింత=ఈ రోజున [2]గొరతలు లేకుండ-నీ రాకను బెండ్లిని బహు తరము-గా రంజింపజేయుము; భువిని-వీరిద్దరి నభి వృద్ధిగ జేయుము ॥శ్రీ పావన॥

4. లోకము వలె గాక మిగుల శ్రేష్ఠత నే - కడపట నవసరమున=కిడువాడా! కానాలో శ్రేష్ఠత శూన్యం - బౌ కొద్ది ప్రయత్నంబగు జలమును - నే కొదువ పరాభవములే - కుండగ దృప్తి, నిండగు గన్నుల - పండుగ వీనిచే కలిగించు నసాధారణ - రసంబుగా శ్రేష్టంబుగా - సత్ఫలంబుగా మార్చితి; = నీవీ కార్యములందును గావింపుము - ఈ కార్యము నీవును నీ శిష్యులు లేక - సదా మిక్కిలి దు:ఖ కరం - బౌ కార్యంబును బోల నీయకుము ॥శ్రీ పావన॥

5. [3]సంబరమగు వరంబుల నుచి - తంబుగా నిడు నాత్మా! = య దార్థంబను గృహంబు, భావ - నంబను సామాగ్రి; కనిక - రంబను [4]ననలంబు, సంతో - షంబను దీ - పంబును, - [5]సచ్చిత్తంబను - [6]గవాక్షంబు, దీవనను [7]గృహచ్ఛాద - నంబును సుగుణంబను - నగ, వాక్యంబను ఖ = డ్గంబు, బ్రార్థనం బను శ్వా - సంబు, - [8]ననురాగంబను బం - ధంబు, గౌరవమనెడు [9]నాసనం - బును దంపతుల కిమ్ము ॥శ్రీ పావన॥

## 86. దేవుని బిలచుట

రా: సురటి తా: ఏక

దేవా! రమ్ము నీ - రాక క్షేమంబు = దివ్య - నియమంబు మంచి - ప్రేమంబు - [10]వాసంబౌ నిట ॥దేవా॥

---

1. ఆదాము పక్కటెముక. 2. కొదువ, తక్కువ. 3. సంతోషకరమైన. 4. ముఖము. 5. మంచి మనసు. 6. కిటికి. 7. ఇంటి పైకప్పు. 8. ప్రేమయను కట్టు. 9. సింహాసనం. 10. ఇక్కడ నివాసమైన.

1. ఓ మహాజనకా! యా - దామున కవ్వ నిడి - యె మొదట ఇల్లు-భూమిపై గట్టితి; = నీ మైత్రి నరులకును [1]నూత్నంబౌ - క్షేమ ప్రద గృహంబును - బ్రసాదింప ||దేవా||
2. దేవపుత్రా! యేసు! - దేవ మానుష్య స్వ - భావము లొక్కటిగ నీవు నీలో గల్పి = తీ వధూ వరుల హస్తముల్ గల్పి; [2]స - ద్భావైక్య విశ్వాసముల్ - గడింపను ||దేవా||
3. ఓ పవిత్రాత్ముడా! పాప బలాఢ్యము - బాప దంపతులపై - జాపి నీ రెక్కలు = చూపి జీవంపు త్రోవను వాక్యంబను-దీపంబుతో [3]బ్రోవను-నిత్యంబు ||దేవా||

## 87. త్రిగుణాశీర్వాదార్థమగు ప్రార్థన

రా: దేవగాంధారి తా: అది

[4]త్రిగుణాశీర్వాదం బిడుమా! త్రియేక దేవ! ||త్రిగుణా||

1. నిరతంబును ముగ్గురు నొకరు నొ - క్కరు ముగ్గురుగను -[5]బరగెడు దేవా!=మరణము వరకిర్వురు నొకటిగ- సన్మార్గాన వర్ధిల్లనీ ||త్రిగుణా||
2. వరుడు వధువును, వధువు వరుని వధూ - వరులు నిన్నును - సరిగ హత్తుకొని = యిరుగు పొరుగు సోదరులతో [6]పొత్తుగ - నే కాలాన [7]వర్తింప ||త్రిగుణా||
3. [8]అమిత జీవనార్థ - మగు సౌఖ్య మర - ణము గాక యపా - ర్థము, కష్టము, కల = హము, శోధన, దు:ఖము, ఆపద, [9]యి - త్యాదుల్ విభజింపకుండ ||త్రిగుణా||
4. నిను వీరు లుభయు - లు నెపుడు హత్తు - కొనిన, నొకరి నొక - రిని బ్రేమించు = కొనుచుందురు; కావున వీరు నిన్ను - [10]గూర్మింగూడి జీవింప ||త్రిగుణా||

## 88. ప్రభువా! ఈ పెండ్లికి రమ్ము

రా: అపురూపు తా: ఏక

రమ్ము! నేడీ పెండ్లికి - దేవ!

---

1. క్రొత్తదైన. 2. మంచి ఆలోచన. 3. కాపాడు. 4. మూడు రెట్లు దీవెన. 5. బయలుదేరెను. 6. కలిసిమెలసి. 7. ప్రవర్తించునట్లు. 8. నిత్య జీవము. 9. మొదలైనవి. 10. ప్రేమ.

1. కరుణ – దయచేయు – మదియాదరణ – విశ్వాసమందు = [1]మరణ పర్యంతము నీ – స్మరణజేయు సాయమీయ ॥రమ్ము॥
2. ఈ వ – ధూవరులను – దేవ – భక్తుల జేసి = జీవ – నంబౌ గృహాన బ్రోవ జీవాధిపతీ! ॥రమ్ము॥
3. లిలియ – పుష్పంబు వలెనె – వెలయు – కష్టాదులచే = [2]నలయకుండ, నిన్నెప్పుడు, నీలోనె కలియు – [3]గృపాదానార్థమై ॥రమ్ము॥
4. నీతి – మార్గంబున బ్ర – ఖ్యాతి – గా బావురంబు = రీతి [4]నిష్కపటులై నీ చేతి – నీడన్నిల్చుటకై ॥రమ్ము॥
5. ఇలను – మానవాళి యె – డలను నీ హద్దుల లో = పలను సకల – నీతి వి – ధులను – నెరవేర్పించి నడుప ॥రమ్ము॥
6. చేరి – యున్న యీ సభవారి – దంపతులగు = వీరి – బోధకులగు వారి – నాశీర్వదింపను ॥రమ్ము॥

## 89. జయ మంగళము

రా: ముఖారి తా: ఏక

జయ మంగళమ్ – మహో – త్సవ మంగళమ్ – పెండ్లి –నయ పూరితము – జీవ – నము నిరతము ॥జయ॥

1. ఆది దంపతులైన – యాదాము – హవ్వల ఆది ప్రేమాదులను – నను సరించి = యే దివసమందును – నేక దేహాత్ములై – [5]పాదుకొను జీవితము – పాలించిన ॥జయ॥
2. అబ్రహాము శార – యనురాగ ఘననీయు – లై బ్రదికి [6]వార్గ – త్తాళిబొంది= హెబ్రీయ వంశాది – హిత దంపత వరులై – హెబ్రోనులో నున్న – ట్లే యుండిన ॥జయ॥
3. [7]ఈసాకు రిబెకయను – నీ యిరువురి పవిత్ర – మౌ సాదృశ్య [8]జీవ – నౌన్నత్యము = కోసంబు ప్రార్థించు – కొని మాదిరిగ నుండ – భాసు రాశీస్సును – బడయునేని ॥జయ॥

---

**1.** మరణమువరకు. **2.** అలసిపోకుండా. **3.** కృపనిచ్చుటకై. **4.** కపటం లేనివారై. **5.** మొదలుకొను. **6.** అనేకమైన అశీర్వాదాలు. **7.** ఇస్సాకు. **8.** జీవితంలో ఉన్నతమైన స్థితి.

4. యాకోబు మనసులో – ననుకొనని లేయాను – శ్రీకరుండు యెహోవ – స్థిరము చేసి = లోక సంపదలు బర – లోక సౌభాగ్యములు – నేకముగ [1]భువి నిడినట్టు – లిచ్చునేని ॥జయ॥

5. జకరియ ఎలీశబెతు – జంటగా దేవుని – సకలాజ్ఞలలో సదా – చారములలో = [2]నకళంకునగుచు [3]నీ – త్యాత్ములై బ్రతికిన – ప్రకటితంబగు బ్రతుకు– [4]ప్రాప్తించిన ॥జయ॥

6. కానా వధూవరులు – కడు నద్భుత కరుని – దానాద్భుతము సన్ని–ధానంబు = ధ్యానాంశముగ జీవి – తమున పొందిన రీతి – గానె వీరును బొంద – గలిగిన మహా ॥జయ॥

7. శుభకరముగ వీరు – శోభిల్లునట్లుగా – అభయ హస్తంబిచ్చి – హర్షమొసగి = ఉభయులునేకమై – ఉండునట్లుగ జేసి – సభయందు స్థిరముగ – స్థాపించుమీ ॥జయ॥

8. శోభిల్లు క్రైస్తవ – సూత్ర జీవితమెల్ల – శోభిల్లు శారీర – సుఖజీవనము= శోభిల్లు మాదిరి – చూపెడి జీవము – శోభిల్లు సేవ సం – స్తుతులు తోడ ॥జయ॥

9. షారోను ప్రార్ధన–శాలలో గూడిన–వారలందరకును–వచ్చు మహిమ= రారాజు పెండ్లి–కుమారుని రాకడ–ధారిత్రి యంతట–జేరు గాక ॥జయ॥

10. పెండ్లి కొడుకైన మన – ప్రియ ప్రభువు యేసును – పెండ్లి కూతురైన – ప్రియ సభను = కండ్లతో మోక్షమున – గాంచి కలియు వరకు–బెండ్లి దంపతుల కుం – బ్రీతి యున్న ॥జయ॥

11. ఈ వివాహ కార్య – మిది వరకునైన భ – క్తావళి పెండ్లిండ్ల –యందు జేరి = పావన గృహముల లో – పల వీరి గృహమొక – టై వెలుగ గృప యున్న – ట్టైన గొప్ప ॥జయ॥

12. జనక కుమారాత్మ లను త్రైక దేవుడు – ఘనతనొందు చుండు – గాక వీరి = అను దిన జీవిత – మాయన సన్నిధి – వినయ పూరితమై – వెలయుగాక ॥జయ॥

---

**1. భూమి చీల్చబడినట్లుగా. 2. కళంకములేని, దోషములేని. 3. నీతి గల ఆత్మతో. 4. లభించిన.**

Bible Mission HQ Guntur

## 90. వివాహ సంబంధికుల కెల్లరకును శుభము

రా: కాపి తా: ఏక

ఈ జీవనార్థము–పై జీవనార్థము–[1]సౌజన్య వర్ధన మంగళం ॥ఈ జీవ॥

1. శుభకార్య సహాయులకు – శుద్ధారాధన [2]భాగులకు – నుభయుల గూడు కా – ర్యోత్సాహులకు – [3]నభయ దాయకులకు – నాప్త బంధువులకు – సభాసదు లకు సకల – వివాహములకు మంగళం ॥ఈ జీవ॥
2. వరుడౌ పెండ్లి కుమారునకు – వధువగు పెండ్లి కూతురునకు – [4]సరవిగ – బెండ్లిని జరుపు బోధకునకు – పరిశుద్ధ సభకు – పందిటి గృహమునకు – వర కార్యంబునకు – వధూ వర స్నేహ – కారకులకు మంగళం ॥ఈ జీవ॥
3. పాటలు పాడు హర్షాత్ములకు – ప్రార్థనలు సలుపు భక్తులకు – ఆటలు క్రమముగ – ఆడు పిల్లలకు – [5]వాటముగ [6]నిటకు వచ్చువారలకు – కూట [7]ప్రసంగ – కోవిదాదులకు మంగళం ॥ఈ జీవ॥

## 91. క్రైస్తవ వివాహము ధన్యమైనది

రా: కేదార తా: ఆది

(ఛాయ : ఎందు కింత చింత – నొందెదవు)

వాస్త వైశ్వర్యాన– వెలుగునుగా– క్రైస్తవ శుభ కార్యము = క్రీస్తు తెచ్చిన ప్రశస్తమైన ఘన–[8]నిస్తర తాన్వయ–నియమముల గలిగి ॥వాస్త॥

1. బంధురమైన ని – బంధన ప్రేమాను – బంధము దేవుని – మందిరారాధన = యందు బెండ్లి సాక్ష్యము – వాక్య వచన – బృందంబు హర్షించు – [9]డెందంబు బొందుచు ॥వాస్త॥
2. వాటంబులైనట్టి – పాటలు మన్నించు – నాటలు, బోధన – మాటలు మంగళము = చాటు నట్టి స్వాగతంపు – మాటలు భక్తుల – [10]కూటలు దానొంది ॥వాస్త॥

1. మంచితనమును వృద్ధిచేయు. 2. పాల్గొనువారు. 3. ధైర్యమిచ్చువారు. 4. క్రమముగా. 5. వీలుగ. 6. ఇక్కడకు. 7. ప్రసంగము చేయువారు. 8. రక్షణకు సంబంధించిన. 9. హృదయము. 10. గుంపు.

3. భూ శుద్ధ వర్గంబు - పై శుద్ధ [1]శ్రేణి ప్ర - కాశించు ధూతాళి -శ్రీ శుద్ధ త్రియేకుని = యాశ సఫల సాన్నిధ్యంబు - నాశీర్వాదాసీన- [2]మౌశోచిసు గల్గి ॥వాస్తు॥

4. ధారుణి సంసార - [3]నారమందు దన పేరు - నొకటిని [4]యారగ దెలిపెడి = సారమైన పుస్తకమున - నారాధనాంతాన - పేరు తా లిఖించి ॥వాస్తు॥

5. [5]ఇంబుగ నిర - తంబు యేసున - కుంబుడమి సభ - [6]కుంబరకు సంబం = ధంబు ననురాగంబు వివా - హంబను శుద్ధ నా - మం బొంది నందున ॥వాస్తు॥

## 92. ఈ పెండ్లి ఆత్మార్ధములను గూడ సూచించును

రా: సురటి తా: ఆది

(ఛాయ : కూడుకొని యున్నామో)

మంగళ [7]ప్రమోదము - వివాహము - మంగళ వినోదము =మంగళకర మిది - మన యేసు ప్రభువైన మంగళనాయక - మహిమబట్టి = శృంగారాచార - సిద్ధాంతము లాత్మ - సంగతులను సూ - చనగా దెల్పుచు నుండు ॥మంగళ॥

1. పందిటి నీడ తల - పయి నున్నట్లు మన - యందరిపై [8]దేవ - హస్తచ్ఛాయ = పొందుగ నున్న శుభో - జయమును చలవ - జెంది సుఖించు మన జీవన మంతయు ॥మంగళ॥

2. పలువురతో బెండ్లి - పంక్తిలో గూర్చున్న - వెల లేని రక్షణ -విందు నందు = గల కాలంబు మో - క్షంబున భక్త దూ - తల గూడి యుండుట - తలంపునకు వచ్చు ॥మంగళ॥

3. కళ దెచ్చెడు నలం - కారంబులు క్రీస్తు - వలన గలుగు నీతి - వర్తనములం = గలిగి పెండ్లి [9]శృంగా - రింపంబడి [10]తదా - జ్ఞలనెల్ల బాలింప - జ్ఞాపకంబు చేయు ॥మంగళ॥

---

**1. వరుస. 2. తేజస్సు. 3. జన సమూహము. 4. పూర్తిగా. 5. ఇంపుగా. 6. ఆకాశము. 7. సంతోషము. 8. దేవుని చేతి నీడ. 9. అలంకరింపబడి. 10. ఆయన ఆజ్ఞలు.**

4. గుమ గుమ వాసన - గొట్టగ ప్రార్థ - నములు, స్తుతులు, నర్ప - ణములు, [1]ఆహ్వా = నము దేవునికి [2]స - న్నాహమౌ పరిమ - ళములై యుండ వలయు - నని యనిపించు ॥మంగళ॥
5. నీరు పాత్రల నిండ - నింపిన కథ భక్తు - [3]లారు రాతి బాన లందు మన = సార ధ్యానముంచి -[4]యక్షయ మోక్ష ద్రా - క్షారస నిరీ - క్షణ [5]సంత సింతురు ॥మంగళ॥
6. మన తోటివారికి - మా యింట పెండ్లి రం - దని శుభలేఖను - పంపుదుము = మనకు గూడ దేవ - మహిమైఖ్యత లభిం - పను రక్షణాహ్వాన - పత్రిక వచ్చెద ॥మంగళ॥

## 93. వివాహము ఘనమైనది

రా: దుర్గా తా : ఆది

ఆనంద వివాహంబీ ధరణన్ - అహో! మహోత్త-మంబన్నిటిలో=మానవ విశ్వాసాత్మకులారా! మానక ఘన పరచుడి [6]పరిణయమున్ ॥ఆనంద॥

1. [7]నర కుల మంతటి కాది కార్యమే - వర వివాహమే జరిగెను జగతిన్= పరిణయము లేనిదే నర కుల ముండదు - ధరన్ ఘనత కర్హం బిదియె కదా ॥ఆనంద॥
2. దేవ దేవుని సంకల్పంబిది - దివ్యమైన లోకాదారం బిది = పావనంబుగా భావించెను ప్రభు- భావము నెరిగియు-ఘనముగ నెంచుడి ॥ఆనంద॥
3. ఆది వివాహము నా ప్రభు జేసెను - ఆ సమయంబున సర్వ జీవులును= [8]మోదమొందె పరిశుద్ధత తోడను - ఏదెన్ వనంబున నిది ఘనమయ్యెన్ ॥ఆనంద॥
4. న్యాయమైన వివాహములందున - [9]నీయవనిన్ ప్రభు నానందించును= [10]ఆయభవుండా రంభించిన యీ - ఆచారంబు సాగుచు నున్నందున ॥ఆనంద॥
5. దేవుడు నరుడై కానాన్ పెండ్లిలో - దిటమగు తొలి అద్భుతమును జేసెను = ఆ వరుడే భువి నన్ని వివాహముల్ - స్థిరముగ చేసెను ఘనమని యెంచుడి ॥ఆనంద॥

---

**1.** పిలుపు. **2.** సిద్ధము. **3.** ఆరు రాతి నీటి తొట్టెలు, కుండలు. **4.** నశించని. **5.** ఆనందింతురు. **6.** వివాహము. **7.** నరజాతి. **8.** సంతోషం. **9.** ఈ భూమియందు. **10.** ఆ దేవుడు.

6. సంఘము వధువుగ [1]సార్ధకమయ్యెన్–సంఘ వరుడు శ్రీ యేసుం డయెన్= సంఘము క్రైస్తవ సాహసమమరెన్ – సంతోషమున ఘనపర్చుడి దీనిన్ ॥ఆనంద॥
7. నీ వివాహమున నీ దంపతులగు – [2]నీ ....కును [3]నీ....కున్ = [4]దైవోద్దేశపు దీవెనలన్నియు – ధరన్ విరివిగ కలుగును గాక ॥ఆనంద॥
8. శుభకార్యంబును జూడ జేరిన – సోదర సోదరీమణులకు మంగళ= విభవంబును నా నందపు జీవిత – [5]విమలపు స్థితి లభియించును గాక ॥ఆనంద॥
9. పరిణయమును జతపర్చిన పితకున్ – స్థిరము జేసిన దేవ సుతునకున్= [6]ఉరు సాయంబిడు పరిశుద్ధాత్మకు – యుగముల నెప్పుడు కలుగును స్తోత్రము ॥ఆనంద॥

## 94. పెండ్లి యేర్పాటు కృపాద్భుత భరితమైనది

రా: కళ్యాణి తా: ఆట

ఎన్నతరంబే యిది – పెండ్లి యేర్పా – టెంతో యద్భుత మైనది=మన్ను తీసి పురుషుని ని – ర్మాణము చేయుటె [7]వింత – పన్నుగా నాతని యెముకతో – భార్యను చేయుట యంత = కన్న వింత, వీరి వలన – క్రమముగ నిందరిని [8]ను – త్పన్నముగా వించు దేవుని – పనిని నేమని పలుకగలము! ॥ఎన్న॥

1. పురుష పాదము నుండి – స్త్రీ [9]వెడల నె – ప్పుడు ద్రొక్కబడుచు నుండు= శిరసు నుండి సృజింప పడిన – స్త్రీ యధికురాలౌను గనుక – నర శరీరము నెడమ ప్రక్కను – [10]నారి కలిగెను; గాన భర్తకు = సరి సమాన సతిగ హృదయము సరసున కుదిరి ప్రీతి – కరముగ నొప్పుచును [11]త – త్కరము క్రిందనే పోషిత యగును ॥ఎన్న॥
2. ఒకటి కన్నను రెండు–మే లుభయు–లొన గూడుబలమై–యుండు=సకల దేహాత్మల వి–షయము లందేకమై–యొకరి కొకరు తోడై యొకటె యారా

1. ధన్యమాయ్యెను. 2. వరుడు పేరు. 3. వధువు పేరు. 4. దేవుని చిత్తము. 5. గొప్ప ఆశీర్వాదం. 6. గొప్ప. 7. ఆశ్చర్య కార్యం. 8. పుట్టించుట. 9. తీయబడిన. 10. స్త్రీ. 11. అతని చేతి క్రిందనే.

ధన - యొకటె విశ్వాసము నిరీక్షణ-నొంది స్త్రీ పురుషులు ధరణిని =
[1]వికసితులుగ వసింప బెండ్లిని-విభుడు నియమించెను కృపామతి ॥ఎన్న॥

3. పాపంబు భువి జొచ్చెను - తత్పరిహార - పరుడౌ యేసు వచ్చెను=పాపి యాత్మకు మోక్ష సం - బంధమగు హర్షంబు రక్షణ; -ఇయౌ పవిత్ర విమోచకుండీ - యిలను గల సంతోషములలో = [2]వ్యాపనంబున శు భమగు వి - వాహ మందె రక్షణ కర - మౌ పనికి నారంభమైన - యద్భుతము తొలిసారి జేసె ॥ఎన్న॥

4. [3]పతనమప్పుడు పల్కిన - శాప మందున - బహుగా నున్నది దీవెన = సతి ప్రసవ కష్టమును దీర్పను - [4]సంతతిని నొసంగు దేవుడు - పతి పొలము నంబడు శ్రమమునకు - ఫలము భూమి పంట గద జన = [5]వితతి బ్రోవను వనిత వంశజ - వీరునిగను బురుష రూపిగ - [6]హిత విమోచకు నంపె స్రష్ట - యిదియె స్త్రీ పురుషులకు గొప్ప ॥ఎన్న॥

## 95. క్రీస్తు నీ కొరకే

రా: ఆనంద భైరవి తా: ఆట

(ఛాయ: యేసు నామమె పావనము)

యేసు నీ కొరకే రా గోరెను క్రీస్తు - యేసు నీ కొరకే రానుండెను - యేసు నీ కొరకే రావలయును = యేసు నీ కొరకే రానున్న కబురు - చేసి పూర్వ ప్రవక్తల చేత - వ్రాసిరది వారలాత్మా వేశము చేత ॥యేసు॥

1. యేసు నీ కొరకే జన్మించెను - క్రీస్తు యేసు నీ కొరకే నరుడాయెను-యేసు నీ కొరకే భువి జేరెను = యేసు నీ కొరకే బోధ వినిపించె-యేసు నీ కొరకే మాదిరిని చూపె-యేసు నీ కొరకే నడచి చూపించెను ॥యేసు॥

2. యేసు నీ కొరకే స్వస్థపరచె - క్రీస్తు యేసు నీ కొరకే ఆకలి తీర్చె - యేసు నీ కొరకే ఆపద నణచె = యేసు నీ కొరకే దయ్యముల దోలె - యేసు నీ కొరకే మృతులను బ్రతికించె - యేసు నీ కొరకే అన్నియును జేసె ॥యేసు॥

---

**1. వర్ధిల్లుచు. 2. అధిక. 3. ఆజ్ఞాతిక్రమ సమయం. 4. సంతానం. 5. మిక్కిలిగా కాపాడు. 6. యేసుక్రీస్తు.**

3. యేసు నీ కొరకే నిందలొందె –క్రీస్తు యేసు నీ కొరకే హింసలొందె–యేసు నీ కొరకే సహనమొందె = యేసు నీ కొరకే సిలువను మోసె – యేసు నీ కొరకే [1]రక్త మోడ్చెను – యేసు నీ కొరకే భారమోడ్చెను ॥యేసు॥

4. యేసు నీ కొరకే క్షమ నొసంగె–క్రీస్తు యేసు నీ కొరకే దయను జూపె– యేసు నీ కొరకే ధైర్యమిడెను =యేసు నీ కొరకే రక్షణ యిచ్చెను –యేసు నీ కొరకే శాంతి యిచ్చెను – యేసు నీ కొరకే జీవమిచ్చెను ॥యేసు॥

5. యేసు నీ కొరకే చంపనిచ్చె – క్రీస్తు యేసు నీ కొరకే బ్రతికివచ్చె–యేసు నీ కొరకే ముక్తినిజొచ్చె=యేసు నీ కొరకే సాతానును గెల్చె–యేసు నీ కొరకే పాపమును గెల్చె– యేసు నీ కొరకే పాప ఫలమును గెల్చె ॥యేసు॥

6. యేసు నీ కొరకే అన్నాడుగా–క్రీస్తు యేసు నీ కొరకే ఉన్నాడుగా –క్రీస్తు యేసు నీ కొరకే విన్నాడుగా=యేసు నీ కొరకే యేసు నీ కొరకే –యేసు నీ కొరకే యేసు నీ కొరకే – యేసు నీ కొరకే యేసు నీ కొరకే ॥యేసు॥

7. యేసు నీ కొరకే నిజ దేవుండు–క్రీస్తు యేసు నీ కొరకే నిజ మానవుడు యేసు నీ కొరకే ఘనరిక్తుండు=యేసు నీ కొరకే [2]యేసైయున్నాడు యేసు నీ కొరకే [3]క్రీస్తైయున్నాడు–యేసు నీకొరకే [4]సకలమై యున్నాడు ॥యేసు॥

## 96. యేసు అన్నిటి నుండి విడిపించును

(ఛాయ: యేసు నన్ను ప్రేమించినావు – పాపినైన)

1. యేసు నన్ను విడిపించినావు–దయ్యముల నుండి నన్ను విడిపించినావు॥
2. యేసు నన్ను విడిపించినావు – కష్టముల నుండి నన్ను విడిపించినావు॥
3. యేసు నన్ను విడిపించినావు – భయము నుండి నన్ను విడిపించినావు॥
4. యేసు నన్ను విడిపించినావు – [5]వేదన నుండి నన్ను విడిపించినావు॥
5. యేసు నన్ను విడిపించినావు – శిక్షల నుండి నన్ను విడిపించినావు॥
6. యేసు నన్ను విడిపించినావు – [6]మందము నుండి నన్ను విడిపించినావు॥

---

**1. రక్తము చిందించెను. 2. రక్షకుడైయున్నాడు. 3. అభిషిక్తుడైయున్నాడు. 4. సమస్తమై యున్నాడు. 5. శ్రమ. 6. సోమరితనము.**

7. యేసు నన్ను విడిపించినావు - ఆపద నుండి నన్ను విడిపించినావు॥
8. యేసు నన్ను విడిపించినావు - కొదువల నుండి నన్ను విడిపించినావు॥
9. యేసు నన్ను విడిపించినావు - [1]లోభము నుండి నన్ను విడిపించినావు॥
10. యేసు నన్ను విడిపించినావు - వ్యాధుల నుండి నన్ను విడిపించినావు॥
11. యేసు నన్ను విడిపించినావు - నరకము నుండి నన్ను విడిపించినావు॥
12. యేసు నన్ను విడిపించినావు - నష్టముల నుండి నన్ను విడిపించినావు॥
13. యేసు నన్ను విడిపించినావు - నాశనము నుండి నన్ను విడిపించినావు॥
14. యేసు నన్ను విడిపించినావు - మృత్యువు నుండి నన్ను విడిపించినావు॥
15. యేసు నన్ను విడిపించినావు - మరణము నుండి నన్ను విడిపించినావు॥
16. యేసు నన్ను విడిపించినావు - నిందల నుండి నన్ను విడిపించినావు॥
17. యేసు నన్ను విడిపించినావు - దూషణ నుండి నన్ను విడిపించినావు॥
18. యేసు నన్ను విడిపించినావు - పాపినై యున్న నన్ను విడిపించినావు॥

## 97. వధువు విన్నపము

రా: ఆనంద భైరవి తా: ఆది

(ఛాయ : పరదేశమిదిగో)

త్వరగా రానున్న యేసూ! - త్వరగానే రమ్ము తండ్రీ = త్వరగా వచ్చు
ప్రభువా [2]చురుకు - తనమిమ్మునే త్వరపడగలను ॥త్వరగా॥

1. నేనిక సిద్ధంబుగా - లేనని తెలిసినది [3]నిరుకు = గానన్ పరిశుద్ధాత్మయె
నన్ను - కడకు సిద్ధము జేసికొనును ॥త్వరగా॥

2. రాకడ [4]సామీప్యమన్న - లోకము హేళన చేయు = లోకముతో నీ
సంఘము కూడ - ఏకమాయెను ఏమి చేతును ॥త్వరగా॥

3. ప్రతివాని మతికి రాకడ - ధ్వని వినిపించుమో రాజా! = [5]క్షితి నిమిత్త
మిదియే ప్రార్థన - స్తుతి చేతును నీ కనుదినంబును ॥త్వరగా॥

4. విశ్వాసులె నేటి రాకడ - విశ్వసింపరంచు జెప్పి = విశ్వాసము పోగొట్టు
కొనక - విశ్వాసము చే పట్టుకొందును ॥త్వరగా॥

---

**1. పిసినారితనం. 2. వేగము. 3. మార్గము. 4. సమీపము, దగ్గర. 5. ఉర్వి.**

5. ప్రభువైన యేసూ రమ్మను - ప్రార్థన నేర్పుమో ప్రభువా! = సభలకు మాత్రమే కాక ఇతర - జనులకు కూడ నిదియే ప్రార్థన ॥త్వరగా॥
6. రాకడ నమ్మిక [1]అరిగి - పోక ముందె రమ్ము తండ్రీ! = రాకడకు సిద్ధము గాకున్న - లోకము హేళన చేయక మానదు ॥త్వరగా॥
7. జనక సుతాత్మలకు స్తుతులు - సంఘ వధువు వల్ల భువిని = మనసున స్తుతి కార్యము తప్ప మరి - పని యేమున్నది భక్త జనాళికి ॥త్వరగా॥

## 98. రెండవ రాకడ

రా: యదుకుల కాంభోజి తా: ఆది

(ఛాయ : ఎవరు భాగ్యవంతు లౌదు)

యేసు ప్రభువు వచ్చుచున్నా - రిదిగో వినరండి = పూర్వ - దోసకారులు చంపిరి బ్రతికెను - [2]దొడ్డ వరుడై వచ్చునండి (ప్రకటన 22:12; హెబ్రీ 10:37) ॥యేసు॥

1. యూదులు పాలస్తీన వెళ్ళు - చున్నారను మాట = నిజము - ఈ దినాలలోనే - క్రీస్తు యేసు వచ్చుట (యెష 5:26; జెఫ 3:10) ॥యేసు॥
2. కారులు బస్సులు సంచరించు - కాల మిదే గదా = గనుక -ఆ రక్షకుని రాకకు సిద్ధ - మౌ సమయంబునిదే గదా (నహూము 2:4) ॥యేసు॥
3. పని పాటులకు కరువైనట్టి - దినము వచ్చినది =క్రీస్తు-తన విశ్వాసులను కొనిపోవు - [3]తరుణము వచ్చినది (జెకర్యా8:10) ॥యేసు॥
4. లోకమంతయును కలత - లోబడి బోయినది = క్రీస్తు - రాకడ గడియ ఇపుడన్నట్టు - రానైయున్నది (మత్త 24:3-14) ॥యేసు॥
5. నమ్మువారికి చావే యుండదు -[4]నవ రూపము గలుగు = వినక-[5]ఇమ్మహి మిగిలిన వారికి గొప్ప-హింసలు [6]చెల రేగు (రోమా 8:9-11; 1కొరింథి 15:50-52; ఫిలి 3:21; 1థెస్స 4:13-18) ॥యేసు॥
6. వినుట విశ్వసించుట ఆజ్ఞకు-[7]విధేయులై మనుట= ఈ పనులు - మూడు చేయు వారే - పరలోక వాస్తవ్యులగుట (రోమా10:17; 1కొరింథి 11:2) ॥యేసు॥

---

**1. తరిగి, తగ్గి. 2. గొప్ప. 3. సమయము. 4. క్రొత్త. 5. ఈ భూమి. 6. అధికమగు. 7. లోబడుట.**

7. మారు మనస్సు పొంది దేవుని – మాట వినకున్న = భువిని – పేరొందిన విశ్వాసులైన – చేరుకొనుటయే సున్న (మత్తయి 25:1-13) ॥యేసు॥

8. నేడే ప్రభువు వచ్చు ననుకొను – వాడే ధన్యుడు = ప్రభువు – కూడ మేఘమెక్కి – వెళ్ళకుండ నుండడు (లూకా 12:35-40) ॥యేసు॥

9. రాకడకై సిద్ధంబౌటకు న – నేకమందికి = క్రీస్తు – ఈ కాలమున– శుద్ధాత్మతో – ఇచ్చును బాప్తిస్మమ్ (యోవేలు 2:28,29) ॥యేసు॥

10. ఈ వేళ ప్రభువు వచ్చునని–ఎవరను కొందురో=వారు–దేవ పుత్రుని రాకడ ఇచ్చు – దీవెన లొందుదురు (మత్తయి24:42-46) ॥యేసు॥

11. మహిమ తోడ కప్పివేయు – మహిమ కొరకు సిద్ధపర్చు = మహిమ – జీవులనుగా మార్చి – మహిమలోకి చేర్చుకొనును (2కొరింథీ 3:18) ॥యేసు॥

12. మరనాత యనగా మన ప్రభువు – మరల వచ్చుట =దీనిన్ తరచుగా [1]సలాముగ వాడు – నరులు ధన్యులు (1కొరింథీ16:22) ॥యేసు॥

## 99. రాకడ పండుగ

రా: జంఝూటి తా: తిశ్రగతి

శ్రీ యేసు క్రీస్తు నాథుడు – [2]శీఘ్రముగా వచ్చును = ఆ – యంశము పైపండుగ– చేయ లెండి రండి ప్ర – సిద్ధిగావించుచు ॥శ్రీ యేసు॥

1. త్వరగా యేసు వచ్చు నంచు–దైవ వాక్యమనుచు నుండ = త్వరగ ననియె నమ్ముచున్న– ధన్యుడవై సి – ద్ధంబు కాగలవుగా ॥శ్రీ యేసు॥

2. త్వరగ క్రీస్తు వచ్చునంచు – దైవ వాక్యమనుచు నుండ=త్వరగ రాడు [3]కాలయా–పనము చేయునన్న నా–పద గలుంగు వెళ్ళవు ॥శ్రీ యేసు॥

3. యేసుక్రీస్తు ప్రభువు భువికి–నెపుడు వచ్చినన్ గాని =ఈ సమయమునందె యంచు – నెపుడు నమ్ముచున్న యెడల–నెగిరి వెళ్ళగలవుగా ॥శ్రీయేసు॥

4. మొదటి రాక వచ్చు నన్న – పదము [4]సిద్ధించెను = ఇదియు సిద్ధించును – యేసు త్వరగ వచ్చును – ఎత్తబడును సంఘము ॥శ్రీ యేసు॥

---

**1. నమస్కారము. 2. త్వరగా. 3. సమయమును వ్యర్థం చేయడం. 4. ఫలించెను.**

5. నమ్మరాదనుచు యే – నరుడు చెప్పుచున్నను = నమ్ముచుండుము దేవుని
–వ్రాత వాక్యము సత్యమంచు–[1]నెమ్మది నీ కపుడె కల్గు ॥శ్రీ యేసు॥

6. నమ్మరాదనుచు మ – నస్సు చెప్పుచున్నను = నమ్ముచుండుము దేవుని
– వ్రాత వాక్యము సత్యమంచు–నెమ్మది నీ కపుడె కల్గు ॥శ్రీ యేసు॥

7. నమ్మరాదనుచు జ్ఞా – నమ్ము చెప్పుచున్నను = నమ్ముచుండుము దేవుని
– వ్రాత వాక్యము సత్యమంచు – నెమ్మది నీ కపుడె కల్గు ॥శ్రీ యేసు॥

8. నమ్మరాదని యపవాది–నచ్చుజెప్పు చున్నను = నమ్ముచుండుము దేవుని
– వ్రాత వాక్యము సత్యమంచు – నెమ్మది నీ కపుడె కల్గు ॥శ్రీ యేసు॥

9. నమ్మరాదనుచు దర్శ – నమ్ము చెప్పుచున్నను = నమ్ముచుండుము దేవుని
– వ్రాత వాక్యము సత్యమంచు – నెమ్మది నీ కపుడె కల్గు ॥శ్రీ యేసు॥

10. నమ్మరాదనుచు స్వ – ప్నమ్ము చెప్పు చున్నను =నమ్ముచుండుము దేవుని
– వ్రాత వాక్యము సత్యమంచు – నెమ్మది నీ కపుడె కల్గు ॥శ్రీ యేసు॥

11. నమ్మరాదనుచు [2]భా– ష్యమ్ము చెప్పుచున్నను = నమ్ముచుండుము దేవుని
– వ్రాత వాక్యము సత్యమంచు – నెమ్మది నీ కపుడె కల్గు ॥శ్రీ యేసు॥

12. నమ్మమన్న మాట – యర్ధమ్ము గాకపోయినన్ =నమ్ముచుండుము దేవుని
– వ్రాత వాక్యము సత్యమంచు – నెమ్మది నీ కపుడె కల్గు ॥శ్రీ యేసు॥

13. రాక కొరకు నెదురు చూచి – రాకముందె మృతుడవైన = రాక
కాలమందు భూ – లోక భక్తు లెల్ల నీతో –[3]ఏకమైపోదురు ॥శ్రీ యేసు॥

14. గురుతుల సమాప్తి రాక–గురుతని గ్రహింప వలెను= గురుతులలో కెల్ల
గొప్ప–గురుతు విశ్వాసము ఈ –గురుతు గలిగియుందము ॥శ్రీ యేసు॥

15. జనక కుమారాత్మలను – జనక త్రైక వ్యక్తికి = ఘనత మహిమ కీర్తియు
– కాల యందు [4]సర్వత్ర – గలుగు గాక ఆమెన్ ॥శ్రీ యేసు॥

---

**1. సమాధానము. 2. జరుగబోవునవి. 3. కలిసిపోవుదురు. 4. ఎల్లప్పుడు.**

## 100. రాకడ నిరీక్షణ

రా: హుసేని తా: చాపు

(ఛాయ : శృంగార మౌనగిరి)

మహిమ లోకంబునకు – మళ్ళినావా! – [1]మహిలో నను బెట్టి – ప్రభూ=
[2]ఇహమందు పరవాసి – నై యింటి కెడముగ – విహరించు చుందు
నా – [3]విహితులెవరన శ్రమలే ॥మహిమ॥

1. ఎన్నాళ్ళుండగవలె – నింటికి దూరముగ – కన్ను చూడదు నిన్ను –
గాని ప్రార్ధన జూచున్ – పన్నుగ నిట్టూర్పు –పరలోకమునజొచ్చి –
నిన్ను జేరుచు నుండు – నేను వచ్చు వరకు ॥మహిమ॥

2. అప్పుడా పరమార్ధ – మనుభవించుచు నుందు – నెప్పుడు మన మికను–
[4]నెడబాయ కుందుము – ఇప్పుడమి వేదన – లిక నుండ నేరవు –
[5]అప్పురిన్ భక్తులతో ఆనం – దముగ నుందు ॥మహిమ॥

3. అచ్చట రాత్రియు – హానియు నుండదు – ఎచ్చట ధనమో యట –
హృదయంబు నుండును = [6]విచ్చలవిడిగా నా – విజయ రక్షకునితో –
ముచ్చటలాడుచూ – [7]మురియుచు నుందును ॥మహిమ॥

4. ఏ రీతిన్ వెళ్ళితివో – ఆ రీతిన్ వచ్చెదవు – ఏ రోజున వచ్చెదవో –
యెరుగనే యెరుగను = ఊరకుండక వేడుచు – నూరుకొని యుందును
– నీ రాక కోసమై – నిత్యంబు జూతును ॥మహిమ॥

5. [8]ఈవు వచ్చునప్పు – డిట్లుండ గల్గెడి – పావన మానవుడు –
భాగ్యవంతుడౌను = నీ వాగ్దానము బట్టి – నీ తండ్రి యింటను–చావులేని
స్థితి శా – శ్వత మహిమ యతనిదే ॥మహిమ॥

## 101. పది యాజ్ఞలు

రా: జంఝూటి తా: త్రిపుట

(ఛాయ : పోయెగ పోయెకాలము)

పాపవృత్తిని మానుకొనుమీ – మనసా = శాపాలు నరకంబు –
సహియింప లేవు ॥పాప॥

---

**1. భూమి. 2. ఈ లోకము. 3. క్షేమము కోరేవారు. 4. విడువబడక ఉందుము. 5. పరలోక పట్టణమందు. 6. యధేచ్ఛగా. 7. ఆనందముగా. 8. యేసుప్రభువు.**

1. ఎంత పాపమైన – ఎట్టి పాపమైన = అంతయు దేవుని – [1]కవగాహనంబె ||పాప||
2. అనుకొన్న పాపాలు – అన్నీ దేవుని కెరుకే = పని గట్టుకొని మాన – వలెను మరువకుమీ ||పాప||
3. [2]నీ వాడు ప్రతి మాట – నీవు మరతువు గాని = దేవుండు మరచునా– తీర్పుండు సుమా ||పాప||
4. కాని మాటలు లేని – పోని మాటలు నీకు = హాని తెచ్చును అవ – మానంబు గలుగు ||పాప||
5. దేవుని విడిచియు – దేవుండు చేసిన = ఏ వస్తువునైన – ఎంచి మ్రొక్కకుము ||పాప||
6. కష్టాలలో సృష్టి – కర్తపై విసుగకు = నష్టాలలో ప్రభుని – నమ్మి కనిపెట్టు ||పాప||
7. ఆరాధన దినంబు – ఆచరింపగ వలయు = ఏ రోజు కన్నను – ఈ రోజే గొప్ప ||పాప||
8. తలి దండ్రులన్ మర్యా – దస్తులన్ పెద్దలన్ = ఇల దీర్ఘాయువు గల్గ – నెంచు ఘనముగను ||పాప||
9. కల్లు సారా బ్రాంది – ఇల్లు [3]నొడల గుల్ల = తల్లి పిల్లలు నీవు – దారిద్ర్యము పాలు ||పాప||
10. తిట్టులాడుట తుదకు – కొట్టులాడుట యగును = ఇట్టి మాదిరి పిల్లల – కెట్టి మాదిరియౌ ||పాప||
11. [4]యౌవనేచ్ఛలు పరి – హారంబు చేయుడి = [5]భావశుద్ధి గడింప – బ్రతుకు వర్ధిల్లు ||పాప||
12. దొంగబుద్ధి [6]చెరకు – త్రోవజూపును నీకు = అంగీకరింపరు – ఆత్మబంధువులే ||పాప||

---

**1. తెలుసును. 2. నీవు మాట్లాడు. 3. ఒళ్ళు (శరీరం). 4. యవ్వనమందు కలుగు కోరికలు. 5. మంచి ఆలోచన. 6. కారాగారంనకు.**

Bible Mission HQ Guntur

13. పాపాలన్ గెల్చిన - ప్రభు యేసు నడిగిన = పాపాల నోడించు - బలమిచ్చు నీకు ॥పాప॥

14. [1]పడుచువారలారా! - పడుచువారిని జూచి = చెడు బుద్ధులను మీలో చేరనీయకుడి ॥పాప॥

## 102. పాపమును గూర్చిన కీర్తన

పాపంబులను విడువు మనసా - యింకా పాపివై యెన్నాళ్ళు బ్రతికెదవే మనసా = పాపాత్ములకు నరక - [2]కూపమున్నది గనుక - పాపంబునకు పశ్చాత్తాప పడు ఓ మనసా ॥పాప॥

1. [3]పాపకలితము భయంకరము = నీ పాప రక్షకు లెవరో - [4]పరికించవె ఓ మనసా ॥పాప॥

2. ఆపద మ్రొక్కులు నిన్ను మనసా = నరక మాపజాలునో లేదో - అది [5]గనవె ఓ మనసా ॥పాప॥

3. ఆత్మ స్వరూపుండే అతడు = పైపై ఆచారముల నటన - అదియు గైకొనడు ఓ మనసా ॥పాప॥

4. నమ్మి జీవించుము మనసా = ప్రభుని నమ్మిన వారి పని -[6]నయమే ఓ మనసా ॥పాప॥

5. [7]కలుష కలితము భయంకరము = అయ్యో [8]అలవి గానిది నరక - మది దు:ఖకరము ఓ మనసా ॥పాప॥

## 103. బూర వాడునప్పుడు

రా: కేదార గౌళ తా: ఏక

(ఛాయ : దిక్కు లేనివాడనో ప్రభు)

పుణ్యకథలు ఆలకించండి - దేశీయులారా - పుణ్యకథలు ఆలకించండి= పుణ్య కథలు విన్న యెడల - పోవును మీ పాప రాశి - నాణ్యమైన దేవ వాక్కు - నరులను రక్షించు వాక్కు ॥పుణ్య॥

---

**1. యవ్వనస్థులారా. 2. లోయ. 3. దోషము చేయడము. 4. తెలుసుకొనవె. 5. చూడవె. 6. శుభమే, మంచిదే. 7. పాప సహవాసము. 8. సహింప.**

1. ఆలకించు చెవుల-నిచ్చెను- దేవాది దేవుడు-ఆలకించు శక్తి నిచ్చెను= ఆలకించు తెలివి గలిగి - అన్నియు పరీక్ష చేయు వాలు తెలిసి - దైవ సత్యము - బైలుపడును పూర్తిగాను ॥పుణ్య॥

2. ఆలకించుచున్న వారిని - [1]పగవాడు చూచి - ఆలకింపకుండ జేయును= మేలు మాటలాలకించి - మిగత మాట లాలకింప జాలకందనట్టి తెల్వి - జన్మమందె దేవుడిచ్చె ॥పుణ్య॥

## 104. బూర వాడునప్పుడు

(ఛాయ : కోరరైతిరి)

నమ్మి జీవించుడి-శ్రీ యేసు క్రీస్తున్-నమ్మి జీవించుడి=నమ్మిన వారికి నరకము తప్పును - నమ్మిన వారికి మోక్షము దొరుకును ॥నమ్మి॥

1. నెమ్మదిగా యిది యంతము విన్న - నమ్మగలరు [2]ఈ నరుడి కథలు= [3]నమ్మిక కొరకు ప్రార్ధన చేసిన-నమ్మిక వరమై నడుచును గాన ॥నమ్మి॥

## 105. బూర వాడునప్పుడు

భయపడరాదు - జనాంగమా-భయపడరాదు జనాంగమా = భయపడ రాదు మిమ్ము - భయపెట్ట రాలేదు-దయతో దీనిని విని [4]దలచుకొనండి ॥భయ॥

1. [5]బ్రతుకు దెరువైనట్టి - పాటలు మాటలు-మతికి వినోదమౌ - మహిమ కథ ఆలించండి = అదరిపోరాదు మరియు - బెదరిపోరాదు - [6]సదమలముగ విని - మదిని ధ్యానించుడి ॥భయ॥

## 106. మెళకువగా నుండండి

రా: మాండు తా: తిశ్రలఘువు

మెళకువగా నుండండి ప్రియులారా!-మీ మీద కీడున్నది ప్రియులారా! ॥మెళ॥

---

1. అపవాది. 2. యేసయ్య చేసిన కార్యములు. 3. విశ్వాసము. 4. జ్ఞాపకము చేసికొనండి. 5. జీవించడానికి చేసే పని. 6. చక్కగా

1. ప్రక్కనే యున్నాడు పగవాడు –మన [1]చక్కికి జేరెను [2]శనిగాడు॥ ॥మేళ॥
2. ఎవ్వరేమన్నను ప్రియులారా తిరిగి – ఏమియు అనవద్దు ప్రియులారా॥ ॥మేళ॥
3. అమావాస్య చీకటి ప్రియులారా దాని – కధికారమున్నది ప్రియులారా॥ ॥మేళ॥
4. లోకమంతయును ప్రియులారా–[3]లో పరచుకొన వలయును ప్రియులారా॥ ॥మేళ॥
5. గోడలకు చెవులుండు ప్రియులారా బహు – గోలగోల అగుచున్నది ప్రియులారా॥ ॥మేళ॥

## 107. క్రిస్మస్ పాట (లూకా 2వ అధ్యాయము)

**(క్రిస్మస్ రోజులలోను, బాప్తిస్మ సమయములలోను పాడదగిన వీధి పాట)**

1 దేవాది దేవునికి స్తోత్రమ్
జీవాధి కారికి ॥
అనాది దేవునికి ॥
అనంత దేవునికి స్తోత్రమ్

తండ్రియగు తండ్రికి స్తోత్రమ్
పుత్రుడగు తండ్రికి ॥
ఆత్మయగు తండ్రికి ॥
త్రైక దేవునికి స్తోత్రమ్

2. దైవావతారునికి వందనమ్
మనుష్యావ తారునికి ॥
మరియమ్మ బాలునికి ॥
కన్యకా పుత్రునికి ॥
యోసేపు సుతునికి ॥
దావీదు సుతునికి ॥
దేవ పుత్రునికి ॥
మానవ పుత్రునికి వందనమ్

3. బెత్లెహేము వాసికి కీర్తనమ్
నజరేతు వాసికి ॥
తొట్టి నివాసికి ॥
పొత్తి [4]వస్త్రార్థికి ॥
గుర్తున్న శిశువునకు ॥
లెక్కబడు దేవునికి ॥
మ్రొక్కబడు దేవునికి ॥
యూదుల రాజుకు కీర్తనమ్

---

1. ప్రక్కకి. 2. అపవాది. 3. జయించవలెను. 4. వస్త్రములను అడిగిన.

Bible Mission HQ Guntur

4. శ్రీ మెస్సీయాకు సంస్తుతి
యేసు బాలునికి ॥
క్రీస్తు బాలునికి ॥
క్రిస్మస్ బాలునికి ॥
సంతోష కారికి ॥
కాపరుల కాపరికి ॥
రక్షణ కర్తకు ॥
సర్వజన స్వామికి సంస్తుతి

5. నర సహవాసికి కీర్తి
శిశువైన తండ్రికి ॥
రాజగు తండ్రికి ॥
బాల యువరాజుకు ॥
ఆశ్చర్యకరునికి ॥
[1]యోచన కర్తకు ॥
శక్తిగల దేవునికి ॥
నిత్యుడగు తండ్రికి కీర్తి

6. శాంతాధిపతికి వినుతుల్
[2]గద్దెగల రాజుకు ॥
నీతిపాలకునికి ॥
సర్వోన్నతంబగు స్థానముల్
దేవునికి మహిమ ॥
[3]అచ్చోట దేవునికి కీర్తి
[4]దేవేష్ట జనములకు శాంతి
ఈ నేల పైని ॥

7. కన్యక మరియమ్మదే క్రిస్మస్
పరిశుద్ధ వంతులదే ॥
నీతి యోసేపుదే ॥
నీతి మంతులదే ॥
మంద కాపరులదే ॥
సంఘ కాపరులదే ॥
తూర్పు జ్ఞానులదే ॥
వాక్య జ్ఞానులదే క్రిస్మస్

8. ఆరాధికులదే క్రిస్మస్
[5]వార్తా వాహులదే ॥
స్తుతి చేయువారిదే ॥
విశ్వాస పరులదే ॥
దేవ దూతలలోను ॥
మోక్ష వాసులలోను ॥
ధరణి వాసులలోను ॥
ఈ పాట ద్వారాను ॥

9. ఆరాధన ద్వారాను క్రిస్మస్
ఆచరణ ద్వారాను ॥
ప్రార్థనల ద్వారాను ॥
స్తోత్రముల ద్వారాను ॥
ధ్యానాల ద్వారాను ॥
బహుమతుల ద్వారాను ॥
శుభవాక్కు ద్వారాను ॥
క్రిస్మసు ద్వారాను ॥

---

**1. ఆలోచన కర్త. 2. సింహాసనం గలిగిన. 3. పరలోకం. 4. దేవునికి ఇష్టమైన.**
**5. వార్తలను మోసుకొని పోవువారు.**

8. ఆరాధికులదే క్రిస్మస్
వార్తా వాహులదే ॥
స్తుతి చేయువారిదే ॥
విశ్వాస పరులదే ॥
దేవ దూతలలోను ॥
మోక్ష వాసులలోను ॥
ధరణి వాసులలోను ॥
ఈ పాట ద్వారాను క్రిస్మస్

9. ఆరాధన ద్వారాను క్రిస్మస్
ఆచరణ ద్వారాను ॥
ప్రార్ధనల ద్వారాను ॥
స్తోత్రముల ద్వారాను ॥
ధ్యానాల ద్వారాను ॥
బహుమతుల ద్వారాను ॥
[1]శుభవాక్కు ద్వారాను ॥
క్రిస్మసు ద్వారాను క్రిస్మస్

10. [2]అంధకారములోను కాంతి
దేవ రాజ్యమునకే వ్యాప్తి
తండ్రికి దివ్యమౌ సన్నుతి
ఆత్మకు దివ్యమౌ ॥
త్రైక దేవునికి ॥
నేడును నిత్యము ॥
యుగ యుగములందు ॥
అన్ని స్థలములలో సన్నుతి

11. బోధ వినువారికి క్రిస్మస్
గ్రహించు వారికి ॥
నమ్మిన వారికి ॥
ధైర్య శాలురకు ॥
మార్పున్న వారికి ॥
బాప్తిస్మ పరులకు ॥
క్రొత్త క్రైస్తవులకు ॥
ఆమెన్ ఆమెన్ ఆమెన్

## 108. క్రిస్మస్ పాట

1. అదిగో రమణీయ తార అదే–[3]విహార్లు వెంట వచ్చిరి – అది దారి వెళ్లెను –శిశు వాసము మీదుగ ఆగెను = నక్షత్రమా! ప్రభున్ దర్శించు కొఱకై – [4]ప్రయాసాన నీతో పయనము చేతుము ॥అదిగో॥

2. కడు తూర్పున రాత్రి [5]ఛాయను–నీ [6]వినూత్న కాంతి చూడగా–ఇల పైకి వచ్చెను ప్రభువంచును తెల్పితి వీవెగా = నక్షత్రమా! ప్రభున్ దర్శించు కొఱకై – ప్రయాసాన నీతో [7]పయనము చేతుము ॥అదిగో॥

3. [8]పసిడిన్ మరి సాంబ్రాణిన్ పయిగా – [9]బోళంబునున్ ముదంబుతో = ప్రభు పాద సన్నిధి నిడ కాన్కగ – దెచ్చితియే మిదే నక్షత్రమా! ప్రభున్ దర్శించు కొఱకై – ప్రయాసాన నీతో పయనము చేతుము ॥అదిగో॥

---

**1.** సువార్త. **2.** చీకటిలోను. **3.** జ్ఞానులు. **4.** శ్రమలతో కూడిన. **5.** నీడ. **6.** నూతనమైన. **7.** ప్రయాణము. **8.** బంగారం. **9.** గోపరసము.

Bible Mission HQ Guntur

## 109. "దేవ పూజాంజలి"

నిన్ను గొలిచెద రావయ్యా - నా యేసన్నా! - నిన్ను గొలిచెద రావయ్యా = [1]హృదయ దేవళ మందు - ముదమున నిన్ను నిల్పి - భక్తి పుష్పములచే - భజియించి పూజించి ॥నిన్ను॥

1. పాడు కొందును రావయ్యా - నీ ప్రేమను - వేడుకొందును రావయ్యా = అన్న వస్త్రము లేక - అల్లలాడిన నాకు - [2]అన్నా నీ [3]వొసగిన - అన్న వస్త్రములకై ॥నిన్ను॥

2. చెప్పు కొందును రావయ్యా - నా పాపంబుల్ - ఒప్పు కొందును రావయ్యా = పాప క్షమాపణ - శాప విమోచన - పాప బంధితు నాకు - చూపిన ప్రేమకై ॥నిన్ను॥

3. శుభ్ర పరచితి రావయ్యా - నా హృదయము - భద్రపరచితి రావయ్యా = నీతి సూర్యుడా! నీవు - ఉదయించు నంతనే - [4]కుదురౌ నా ప్రాణము - సదయాత్మా - పరమాత్మా! ॥నిన్ను॥

4. దాచు కొందును రావయ్యా - నీ రూపము - చూచు కొందును రావయ్యా = [5]దోషాత్ముడను నాదు - దోషమంతయు [6]బాపి - రూప మేర్పరచి నా - దాపు నుండిన రాజా! ॥నిన్ను॥

## 110. బైబిలు మిషను పాట

రక్షకా నా వందనాలు - శ్రీ రక్షకా నా వందనాలు

1. బైబిలు మిషను నీవే - బయలు పరచియున్నావు॥
2. నీవే స్థాపించితివి - నీవే పోషించెదవు॥
3. నీవే స్థాపించితివి - నీవే నడిపించెదవు॥
4. నీవే స్థాపించితివి - నీవే కనబడెదవు॥
5. నీవే స్థాపించితివి - నీవే మాట్లాడెదవు॥
6. నీవే స్థాపించితివి - నీవే వాక్కిచ్చెదవు॥
7. నీవే స్థాపించితివి - నీవే దీవించెదవు॥

---

**1.** హృదయమనెడి దేవాలయము నందు. **2.** అడిగిన. **3.** ఇచ్చిన. **4.** నిలకడౌ. **5.** పాపాత్ముడను. **6.** తీసివేసి, తొలగించి.

8. నీవే స్థాపించితివి - నీవే తప్పు చూపెదవు॥
9. నీవే స్థాపించితివి - నీవే [1]సవరించెదవు॥
10. నీవే స్థాపించితివి - నీవే క్రమపరచెదవు॥
11. నీవే స్థాపించితివి - నీవే నేర్పించెదవు॥
12. నీవే స్థాపించితివి - నీవే [2]ప్రభల పరచెదవు॥
13. నీవే స్థాపించితివి - నీవే జనులను పిలిచెదవు॥
14. నీవే స్థాపించితివి - నీవే మహిమ చూపెదవు॥
15. నీవే స్థాపించితివి - నీవే [3]కొట్లు విప్పెదవు॥
16. నీవే స్థాపించితివి - నీవే ధనమిచ్చెదవు॥
17. నీవే స్థాపించితివి - నీవే ఆత్మనిచ్చెదవు॥
18. నీవే స్థాపించితివి - నీవే భాష నేర్పెదవు॥
19. నీవే స్థాపించితివి - నీవే వరము లిచ్చెదవు॥
20. నీవే స్థాపించితివి - నీవే బలపరచెదవు॥
21. నీవే స్థాపించితివి - నీవే ధరలో త్రిప్పెదవు॥
22. నీవే స్థాపించితివి - నీవే నిలువ బెట్టెదవు॥
23. నీవే స్థాపించితివి - నీవే జయమిచ్చెదవు॥
24. నీవే స్థాపించితివి - నీవే [4]కొంచుకొని పోయెదవు॥
25. నీకును నీ మిషనుకును - నిత్యమును జయము జయము॥

## 111. సృష్టిలో ఉన్న దేవుని మహిమ

(విశాఖపట్టణ సముద్ర తీరమున అయ్యగారు రచించిన కీర్తన)

రా: ముఖారి తా: ఆది

ఎవ్వారు గమనింప గలరు - మన దేవుని మహిమ - ఎవ్వారు
వివరింప గలరు ! = బూరకాండ్లు గలవారలు సముద్రపు -వారను
నిలుచుట కెప్పుడు వత్తురు ॥ఎవ్వారు॥

1. సరిచేయుదువు. 2. విస్తరింప. 3. ఆకాశపు వాకిళ్ళు. 4. తీసుకొని.

Bible Mission HQ Guntur

1. ఎంతో గంభీరమైన [1]ఘోష - జనులతో మాట్లాడు - సంతోష భరితమైన భాష = గంతులు వేయుచు [2]కెరటాల్ భజనను - సంతోషముతో సలుపుచున్న పను ॥ఎవ్వారు॥

2. [3]అంభోనిధి చూడ నాశ్చర్యంబు - ఇది మన దేవుని చేతి - గాంభీర్యమైన ఘన కార్యంబు = అంభోనిధి రాత్రింబగళ్ళు స్తో - త్రంబుతో దేవుని తలచుచున్న పను ॥ఎవ్వారు॥

3. [4]చలువ ప్రదేశము వాల్తేరు - జనుల సౌఖ్యార్ధమై దొరలూ - వాసము చేయు చక్కని యూరు = చలువ గాలి బహు చక్కగ వీచును - అలసిన ప్రాణికి హాయిగ నుండును ॥ఎవ్వారు॥

4. కాచిన నెండ [5]మెండుగాను - కొండ దిబ్బ మీద-వీచున్ వాయువు మెండు గాను = వాసిగ రాజ మహేంద్ర వరము ని - వాసుడు దేవదాసు బల్కెను ॥ఎవ్వారు॥

## 112. (ఛాయ : యేసు యాత్మ ప్రియుడా)

1. యేసు నీకు వందనాల్ = యేసు వందనీయుడా యేసు కార్యకారుడా యేసు [6]సర్వోపకారా

2. దోసములు నావన్నియున్ -వేసికొన్నావు నీపై = తీసివేసి యుంటివి యేసు దివ్య రక్షకా

3. నా [7]సర్వావస్థ వ్యాధులు- మోసి కొన్నావు నీపై = తీసివేసి యుంటివి యేసు నాకు వైద్యుడా

4. నా సమాధాన శిక్ష - వేసి యుండె నీ మీద = నా [8]సౌఖ్యాధారం నీవే యేసు శాంతి దాయకా

5. జనక కుమారాత్మలు -మనుజుల మనసులలో = [9]అనయ మన్ని చోట్లను ఘనత నొందుదు రామెన్

---

**1. శబ్దము. 2. అలలు. 3. సముద్రము. 4. చల్లని. 5. ఎక్కువగాను. 6. అన్ని మేళ్ళు చేయువాడు. 7. అన్ని బాధలు. 8. సుఖసంతోషాలు. 9. ఎల్లప్పుడు.**

## 113. (ఛాయ : దైవ ప్రేమ పృథ్విలోని )

1. ఎంత రాత్రి కాపరీ దాని ఛాయలే మనున్ – పొందుడా [1]నగంబుపై వెల్గు చుక్క జూడుమా = దాని రంగు జీరలు ముదము నాశజూప – నా ఇశ్రాయేలు రాజును తెచ్చిపెట్టనయ్యవి
2. ఎంత రాత్రి కాపరీ చుక్కపైకి ఎక్కుచు – మేలు కాంతి శాంతిని సత్యమున్ వచించును = నేలవన్నె [2]హేతువు చుక్క మాత్రమేనా – [3]ఆయుగాలు కూడను చూడ చుక్క నంతటన్
3. ఎంత రాత్రి కాపరీ తెల్లవారు చున్నది – పారిపోవు చీకటి [4]శంక [5]చీకిపోవును = బాటసారి ఆగుమా వేగ ఇంటికేగుమా – దేవ పుత్రుడైననీ శాంతి రాజు వచ్చెను

## 114. (ఛాయ : దేవలోక స్తోత్ర గానం – దేవాది దేవునికి నిత్య దానం)

1. విశ్వాస దివ్వెదే ప్రభుండు గాచు కాంతిని – అమావాస్య నాడు వెల్గును విశ్వాస దివ్వెదే
2. ప్రేమింపు దివ్వెదే వెల్గింతు విశ్వాసంబుతో – జీవంబు దారి వెల్గును ప్రేమింపు దివ్వెదే
3. నిరీక్షణ దివ్వెదే వెల్గించు కొందు ప్రేమతో – దివారాత్రులు వెల్గును నిరీక్షణ దివ్వెదే
4. ఆనంద దివ్వెదే వెల్గింతు నా [6]నిరీక్షణతో – పై కెత్తి పట్టి యుందును ఆనంద దివ్వెదే
5. ప్రశాంత దివ్వెదే ఆనంద జ్వాల పట్టుచు – వెల్గింతు శాంతి దీపము ప్రశాంత దివ్వెదే
6. కటాక్ష దివ్వెదే సహించు వెల్గుచుండగా – [7]కటాక్షమై వెల్గును కటాక్షదివ్వెదే

---

**1.** మోము పై. **2.** కారణం. **3.** తరతరాలు. **4.** అనుమానం. **5.** నశించిపోవును. **6.** ఎదురుచూపు. **7.** అనుగ్రహం.

## 115.

(ఛాయ : ఎంతో వింత - ఎంతో చింత - యేసు నాథున్ - మరణమంత)

ఎందుకింత - చింత చింత - ఎందు కింత - చింత చింత =
ఎందుకింత - చింత చింత - ఎందుకింత - వంక వంక ॥ఎందు॥

1. ఎందుకింత - భీతి భీతి - ఎందుకింత - భీతి భీతి ఎందుకింత - భీతి భీతి - ఎందుకింత - చింత వంతా ॥ఎందు॥

2. ఎందుకింత - పరుగు పరుగు - ఎందుకింత - పరుగు పరుగు ఎందుకింత-మెరుగు మెరుగు-ఎందుకింత-మెరుగు మెరుగు ॥ఎందు॥

3. ఎందుకింత- [1]కరుకు కరుకు- ఎందుకింత - కరుకు కరుకు ఎందుకింత- అనుమానంబు-ఎందుకింత-అనుమానంబు ॥ఎందు॥

4. ఎందుకింత - [2]దుడుకు దుడుకు - ఎందుకింత -దుడుకు దుడుకు ఎందుకింత- [3]జాగు జాగు - ఎందుకింత - జాగు జాగు ॥ఎందు॥

5. ఎందుకింత - వెనుకాడుట - ఎందుకింత - వెనుకాడుట ఎందుకింత - కునికిపాటు - ఎందుకింత - కునికిపాటు ॥ఎందు॥

6. ఎందుకింత - మరుగు మరుగు - ఎందుకింత - మరుగు మరుగు ఎందుకింత - [4]ఊగులాట - ఎందుకింత - ఊగులాట ॥ఎందు॥

7. ఎందుకింత -దు:ఖ ముఖము - ఎందుకింత - దు:ఖ ముఖము ఎందుకింత - నిద్ర నిద్ర - ఎందుకింత - నిద్ర నిద్ర ॥ఎందు॥

## 116. సైతాను నెదిరించు కీర్తన

పోపోవె ఓ సాతానా - జాగ్రత్త సుమీ - [5]నీగుట్టు మాకు చిక్కెను =
నిన్ను చితుకగొట్టు [6]ఘన సూత్రాలు మాకు = మా తండ్రి
నేర్పించి - మమ్ము సిద్ధపరచెను॥ ॥పోపోవే॥

1. ఆదికాలము మొదలుకొని - నేటివరకు ఆడితివి బహునేర్పుగా - అద్భుతరీతిగా ఆత్మతండ్రి నీదు - [7]ఆయువు పట్టును అందించెను మాకు॥ ॥పోపోవే॥

---

1. కఠినం. 2. తొందరపాటు తనం. 3. ఆలస్యం. 4. రకరకాల ఆలోచన.
5. నీ రహస్యాలు. 6. గొప్పవైన మార్గాలు. 7. శిరస్సు, తల.

2. మట్టులేని గొయ్యిగా – నీ కష్టమెల్ల – గట్టెక్కె పనిలేదుగా – సమ యములేదని సన్నిధిపరులను = చెదరగొట్టుట కీవు కనిపెట్టు చున్నావు॥ ॥పోపోవే॥

3. కరుణా సముద్రుండైన – త్రిత్వదేవుని – కృప మమ్ము వెంబడించు – ఏదో ఒక సూత్రాన రక్షించుచుండును = భక్షించు నీచేతికి – చిక్కనిచ్చునా మమ్ము ॥ ॥పోపోవే॥

## 117. విశ్వాసులకు ఆత్మ మరణము లేదు రాకడ విశ్వాసులకు శరీర మరణము లేదు

మరణము కాదీ బాధ – మార్గము విడి చనిపోవ = పరమ భక్తులకు – మరణము కానే కాదు ॥మరణము॥

1. పరిశుద్ధుల సహ – వాసము పట్ట [1]దేవ = పురి కేగుట – మరణము కానేరదు ॥మరణము॥

2. తరచుగా కన్నీళ్ళుండు – తడి కన్నులు మూసి = తెరచుట పైన – మరణము కాజాలదు ॥మరణము॥

3. నిరతము మేల్కొని యుండ–నిజ మహిమ విశ్రాంతి=విరివిగ నొంద – మరణము కాదు కాదు ॥మరణము॥

4. పాపపు త్రాళ్ళు త్రెంచి – బాధలు దీర్చు చావు = మాపయి బడుట – మరణముగా నుండదు ॥మరణము॥

5. పరలోకమున స్వేచ్ఛన్ – దిరుగుటకై కొనిపోవు = మరణము రాగా – మరణముగా చెల్లదు ॥మరణము॥

6. దురిత శరీరమైన – ధూళి విదల్చి నీతి = పరులను జేర – మరణముగా మారదు ॥మరణము॥

7. [2]చిర జీవాధికారీ – శ్రీ యేసు! నియమిత = నరులకు నిత్య – మరణము లేనేలేదు ॥మరణము॥

8. స్థిరముగ నీతో నేల – మరి శోధన నీ వలెనే = ధర గెల్చెదరు – మరణమే కానరాదు ॥మరణము॥

---

**1. దేవలోకం, దేవ పట్టణం. 2. శాశ్వతమైన.**

## 118

యెహోవా నా మొర లాలించెను - తన మహా దయను నను [1]గణించెను = మహోన్నతుండగు మనుష్యులను యీా - గృహాన - జేర్చును - యెహోవా తండ్రి॥

## 119

(ఛాయ : ఉన్నపాటున వచ్చుచున్నాను)

నిన్ను తలచిన నాడే - నీటన్ గలియును కీడు - నన్ను దలచిన నాడే - [2]నా వెల్లన్ పాడు = నిన్న రేపటి దినము నేడు - నీవు నాకు ఉన్న తోడు - సన్నుతి కీర్తనలు పాడుకొన్న - మేళ్ళు సమకూడు॥

## 120

(ఛాయ : యేసుని ప్రేమ - నే మారకను)

తలగడ లేదు మోకాళ్ళ క్రింద - తలగడ లేదు
తలగడ లేదు కుర్చీ - స్థలము లేదు యేసు తండ్రికి॥

## 121

(ఛాయ : ఏ పాపమెరుగని - యో పావన)

1. రక్తంబు నాపైకి - ప్రవహించు చున్నది - రక్షకా నీకు స్తోత్రం = భక్తితో ఈ కథ - భాగ్యంబు గైకొను - భాగ్యమిమ్ము స్తోత్రము॥
2. నీ ప్రేమ నీ దయ-నీ జాలి నీ మనసు-నీ ముఖ బింబమున గలదు= నీ ప్రభావం బెల్ల - నీ ప్రయాసములోనే - నెగడుచు గన్పడ గలదు॥

## 122

(ఛాయ : భయము నొందకుము క్రైస్తవ)

భయము నొందకుము - నీ తండ్రి నీ ప్రార్ధనల్ వినెను = భయము నొందకుము - నీ ప్రార్ధన నెరవేరున్ = [3]రయముగా నిన్ను యువ-రాజెత్తు కొని పోవున్ ॥భయము॥

---

**1. సంపాదించెను. 2. నావన్నియు. 3. వేగము.**

## 123

గేటు వద్ద దేవ దూతల – [1]ఘాటు వున్నది – అది [2]దాటి దయ్యాల గుంపు రాకున్నది – రాలేకున్నది = కావలి గల విశ్వాసీ! కలత పడకుమీ – కావలి గల విశ్వాసీ! [3]కలత పడకుమీ – కావలి గల విశ్వాసీ! కలత పడకుమీ – మదిని కలత పడకుమీ॥

## 124

(ఛాయ : పరమ దేవుండే నా పక్షమైయుండగ)

1. పరమ ధర్మము లెల్ల పట్టించినావు గదా – నీకు వరాలకేమి ఇబ్బంది = వాక్యము విడదీసి–నేర్చుకొన్న నీకు ఏమి [4]ఇబ్బంది ॥పరమ॥
2. నీ దరిని పరలోక సంబంధమైన దొరలయొక్క [5]సిబ్బంది = నీ వద్దనున్నది ఏమి భయము? మనకు లేదు ఇబ్బంది – ఉన్నది సిబ్బంది ॥పరమ॥

---

**1.** శక్తి. **2.** దయ్యాల గుంపు బదులు. **3.** కంగారు. **4.** సమస్య. **5.** పని చేయువారు.

**1.** చోరుల గుంపు. **2.** హంతకుల గుంపు. **3.** మృగాల గుంపు. **4.** పై నుండి పిడుగు. **5.** ప్రవాహము. **6.** భూకంపాలు. **7.** హాని ఏమియు. **8.** పాపమేమైన. **9.** పగవారి గుంపు. **10.** విష జీవుల గుంపు అని పాడుకొనవచ్చును.

# వర్ణాది క్రమము


| పాట | పాట నెం. | పుట (పేజి) నెం. |
|---|---|---|
| అదిగో రమణీయ తార | 108 | 144 |
| అనాది పురుషుండైన | 2 | 1 |
| ఆనందకరమైనది | 65 | 83 |
| ఆనంద వివాహంబీ | 93 | 130 |
| ఈ జీవనార్థము | 90 | 128 |
| ఉపకారీ నుతి నీకౌ | 83 | 121 |
| ఎంత గొప్ప బొబ్బ | 33 | 34 |
| ఎంత రాత్రి కాపరీ | 113 | 148 |
| ఎందుకింత చింత నొందెదవు | 48 | 53 |
| ఎందుకింత చింత చింత | 115 | 149 |
| ఎన్న తరంబే యిది | 94 | 131 |
| ఎవరు కావలె | 68 | 93 |
| ఎవ్వారు గమనింప గలరు | 111 | 146 |
| ఏకాంత స్థలము | 58 | 66 |
| ఏడు మాటలు పలికినావా | 35 | 35 |
| ఏమాయెను ఏమాయెను | 37 | 37 |
| కలుగ జేయలేదు | 74 | 112 |
| క్రైస్తవ సంఘమా | 46 | 47 |
| గేటువద్ద దేవదూత | 123 | 152 |
| ఘనపర్చుడీ దేవుని | 80 | 118 |
| ఘనవందనమో ఘన దేవా | 84 | 123 |
| చేరి జీవించుడి | 43 | 43 |


Bible Mission HQ Guntur

| పాట | పాట నెం. | పుట (పేజి)నెం. |
|---|---|---|
| చేసికొనరాదు అపార్థము | 73 | 111 |
| జయ మంగళమ్ | 89 | 126 |
| జయము కీర్తనలు | 70 | 97 |
| జీవనాధ జీవరాజా | 82 | 121 |
| తలగడ లేదు | 120 | 151 |
| తనువు నాదిదిగో | 56 | 65 |
| త్వరగా రానున్న యేసూ | 97 | 134 |
| త్రిగుణాశీర్వాదం బిడుమా | 87 | 125 |
| దేవదూత క్రిస్మను | 23 | 19 |
| దేవ దేవ దేవ | 19 | 14 |
| దేవ దేవుని మ్రొక్క లెండి | 55 | 64 |
| దేవ యెహెూవా స్తుతి | 8 | 6 |
| దేవరాజ పుత్రులమై | 76 | 115 |
| దేవలోక స్తోత్ర గానం | 21 | 17 |
| దేవలోకము నుండి ఉయ్యాలో | 22 | 17 |
| దేవ సంస్తుతి | 4 | 3 |
| దేవస్తోత్ర గానముల్పై | 20 | 15 |
| దేవా తండ్రీ నీకు | 3 | 2 |
| దేవాది దేవునికి స్తోత్రము | 107 | 142 |
| దేవా నీవే స్తోత్ర పాత్రుడవు | 14 | 9 |
| దేవా మేము నమ్మతగిన | 15 | 10 |
| దేవా! రమ్ము నీ రాక క్షేమంబు | 86 | 124 |
| దైవాత్మ రమ్ము | 9 | 7 |

| పాట | పాట నెం. | పుట (పేజి) నెం. |
|---|---|---|
| ధన్యుడు దేవ మానవుడు | 39 | 39 |
| నన్ను దిద్దుము | 53 | 62 |
| నమ్మి జీవించుడి | 104 | 141 |
| నాకింత ప్రోత్సాహానందముల్ | 62 | 75 |
| నాకేమి కొదువ | 59 | 71 |
| నిన్ను గొలిచెద రావయ్యా | 109 | 145 |
| నిన్ను తలచిననాడే | 119 | 151 |
| నీవే యని నమ్మిక | 60 | 73 |
| నీకు యేమి ఇయ్య గలను | 78 | 117 |
| నేడు దేవుడు నిన్ను | 16 | 10 |
| పంక్తిలోకి రండి | 17 | 11 |
| పండుగ పెంతెకొస్తు | 38 | 38 |
| పరమ ధర్మము | 124 | 152 |
| పరమ దేవుండే నా పక్షమై | 61 | 74 |
| పరలోకమందున | 57 | 66 |
| పాపంబులను విడువు | 102 | 140 |
| పాప మెరుగనట్టి | 31 | 32 |
| పాప వృత్తిని మానుకొనుమీ | 101 | 138 |
| పుణ్యకథలు ఆలకించండి | 103 | 140 |
| పోపోవే ఓ సాతానా | 116 | 149 |
| ప్రభు సంస్కారపు విందు | 81 | 119 |
| బహుగా ప్రార్థన | 54 | 63 |
| బైబిలులోని అరువది ఆరు | 41 | 41 |
| బైలుపరచినావు | 40 | 40 |
| భయపడరాదు క్రీస్తు విశ్వాసి | 75 | 113 |
| భయపడరాదు జనాంగమా | 105 | 141 |
| భయము నొందకుము | 122 | 151 |

| పాట | పాట నెం. | పుట (పేజి) నెం. |
|---|---|---|
| మంగళ ప్రమోదము | 92 | 129 |
| మంగళ స్తోత్రార్పణలు | 6 | 5 |
| మనో విచారము కూడదు | 72 | 99 |
| మరణము కాదీ బాధ | 117 | 150 |
| మహిమ లోకంబునకు | 100 | 138 |
| మానవుడు శ్రమను | 63 | 76 |
| మిత్రుడా రా రమ్ము | 42 | 42 |
| మూడు సిలువలు మోసితివా | 34 | 34 |
| మెళకువగా నుండండి | 106 | 141 |
| యేసు క్రీస్తుని సిలువ | 32 | 33 |
| యేసుక్రీస్తు వారి కథ | 28 | 22 |
| యేసు చూపుము | 44 | 45 |
| యేసు జన్మించెన్ ఇలలో | 18 | 13 |
| యేసు నన్ను విడిపించినావు | 96 | 133 |
| యేసు నామ ధారులందరు | 67 | 91 |
| యేసు నామము కంటే ఏది | 50 | 55 |
| యేసు నామమెంతో మధురం | 30 | 28 |
| యేసు నామ స్మరణ | 66 | 87 |
| యేసు నీకు వందనాల్ | 112 | 147 |
| యేసు నీ కొరకే రాగోరెను | 95 | 132 |
| యేసూ నీ తలపే | 77 | 116 |
| యేసు ప్రభువా మా | 51 | 56 |
| యేసుప్రభువు వచ్చుచున్నా | 98 | 135 |
| యేసు బాలుడ యేసు బాలుడ | 24 | 19 |
| యేసురాజు యేసురాజు | 26 | 20 |
| యెహోవా నా మొర | 118 | 151 |
| రండు విశ్వాసులారా | 36 | 36 |

| పాట | పాట నెం. | పుట(పేజి) నెం. |
|---|---|---|
| రక్షకా నా వందనాలు (రక్షకుని చరిత్ర) | 29 | 23 |
| రక్షకా నా వందనాలు (బైబిలు మిషను పాట) | 110 | 145 |
| రక్తంబు నా పైకి | 121 | 151 |
| రమ్ము నేడీ పెండ్లికి | 88 | 125 |
| లాలి లాలి | 25 | 20 |
| వధువు సంఘము | 47 | 51 |
| వాస్తవైశ్వర్యాన వెలుగునుగా | 91 | 128 |
| విజయ సంస్తుతులే | 11 | 8 |
| వినరయ్య వినరయ్య | 49 | 53 |
| విశ్వాస దివ్విదే | 114 | 148 |
| శత్రువులు గెల్వగలరా | 69 | 95 |
| శుభాకరా! శుద్ధాకరా! | 1 | 1 |
| శ్రీ పావన త్రైకుడ తండ్రి | 85 | 123 |
| శ్రీ యేసు క్రీస్తు నాధుడు | 99 | 136 |
| శ్రీ యేసు దేవా | 52 | 61 |
| శ్రీ సభా వధూవరాయనమః | 7 | 6 |
| షారోను మైదానముతో | 45 | 46 |
| సర్వలోక ప్రభువునకు | 71 | 98 |
| స్థిమితము లేదు గదా | 64 | 77 |
| స్తుతి చేయ రండి రండి | 13 | 9 |
| స్తుతి జేతుము నీకు | 10 | 8 |
| స్తుతియు మహిమయు నీకే | 79 | 117 |
| స్తుతులు ఘన సంస్తుతులు | 12 | 9 |
| స్తోత్రము చేయుము | 5 | 5 |
| హల్లెలూయ హల్లెలూయ | 27 | 21 |


Bible Mission HQ Guntur